# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, నవంబరు 12, 2002

11వ శా. స. IX స. వాల్యూం -- VIII నంబరు -- 2

శక సంవత్సరము - 1924, కార్తీకం - 21

## TUESDAY, THE 12th NOVEMBER , 2002

**11 L.A. IX S. VOL-- VIII No. - 2**

21 - KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( తొమ్మిదవ సమావేశము : రెండవరోజు )
మంగళ వారము, నవంబరు **12, 2002**
సభ ఉ. గం. **8.30** ని. లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. ప్రకటన
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. సభా సమక్షంలో పెట్టిన పత్రము
5. ప్రభుత్వ బిల్లులు
    1. 2002, హైదరాబాదు నగర పాలక సంస్థ (సవరణ) బిల్లు
    2. 2002, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు
       (ప్రవేశపెట్టబడినది)
6. లఘుచర్చ
   ''రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితి మరియు ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల'' గురించి

--------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## గుంటూరు జిల్లాలో పైనుషాపు యజమాని బాల కార్మికుడిని చిత్రహింసలు పెట్టుట

ప్రశ్న నెం.**11(5206-ఇ)**

సర్వశ్రీ కె.ఆర్ .సురేష్ రెడ్డి(బాలకొండ), జి . చిన్నారెడ్డి (వనపర్తి), శ్రీమతి జి . కుతూహలమ్మ(వేపంజేరి), శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి)– గౌరవనీయులైన హోంశాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) కస్టమర్లకు లిక్కర్‌ను సరఫరా చేయడానికి వైన్‌షాపులో బాల కార్మికుడుగా పని చేస్తిన్నట్టి గుంటూరు జిల్లా, చేబ్రోలు, కొత్తరెడి పాలెంలోని చిన్నారెడ్డి కాలనీకి చెందిన 10 సంవత్సరాల వయస్సు గల బాలుడిని రూ. 10/- లు దొంగతనం చేశాడనే నేరంపై వైన్‌షాపు యజమానులు క్రూరంగా చిత్రహింసలుకు గురి చేశారనే ఇ విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, ఈ విషయంలో వైన్ షాపు యజమానులపై తీసుకున్న చర్య ఏమిటి?

**హోంశాఖామంత్రి (శ్రీ టి . దేవేందర్ గౌడ్ ) :-**

(అ) చేబ్రోలులోని ఎస్.ఎస్ . వైన్‌షాపులో 11 సంవత్సరాల వి . మోహన్‌ను బాల కార్మికుడుగా పనిలో పెట్టుకున్న విషయం వాస్తవమేనండి .
(ఆ) 1979, ఆంధ్రప్రదేశ్ బాలల చట్టంలోని 47 స్సి (ఐ) విభాగం, ఐపిసి 34తోపాటు 304, 342, 238 విభాగాల క్రింద వైన్‌షాపులో బాల కార్మికుడుగా పనిలో పెట్టుకున్నందు కోసం 10-7-2002 తేదీన చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో నేరం నెం . 88/02 లో ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి, రిమాండుకు పంపడం జరిగింది .

SRI K.R. SURESH REDDY : Madam Speaker, the Hon'ble Minister had accepted the fact that the said incident had taken place. Madam Speaker, Andhra Pradesh State has a dubious distinction of having the maximum number of child labour cases. Of course, day-in and day-out, Government is coming out with lot of proposals to eradicate child labour, but inspite of that, this activity is continuing and reminding us of the need to deal with it seriously. What has happened in Guntur is just a tip of an ice-berg. ఇటువంటి సంఘటనలు, ప్రతిజిల్లాలో, ప్రతిచోట జరుగుతున్నాయి . మీరు ఏమి చేశారంటె, రొటీన్‌గా ఏక్షన్ తీసుకున్నారు . చట్టం ద్వారా ఏమి చర్య తీసుకోవాలో అది తీసుకున్నారు కాని సోషల్ అవేర్‌నెస్‌కొరకు ఏమి చేశారు? ఈ చైల్డు లేబరు ఎరాడికేషన్ కొరకుగాని, ఎడ్యుకేషన్ అవేర్‌నెస్‌కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టారు . ఆ సమయంలో, ఎవరు అయితే చైల్డు లేబరును ఎంప్లాయి చేస్తున్నారో , వారిని డిసిగ్రేస్ చేయడానికి మీరు జన్మభూమి కార్యక్రమాలలోగాని, చదువుల పండగ కార్యక్రమంలోగాని, స్కూల్ ఎడ్యుకేషన్ కమిటి ద్వారా గాని అటువంటి వారిపై ఏమైనా సోషల్ ఎక్టివిటిస్ ప్రభుత్వం తరఫున టేకప్ చేశారా? రెండవది, వైన్‌షాపు డీలర్ లైసెన్సు రద్దు చేశారా? ఇటువంటి చర్య చాలా అవసరం . ఇటువంటి ఇవారిపై ఏక్షన్ తీసుకోవడానికి చట్టాలు లేకుంటె, పవర్స్ లేకుంటె, శాసనసభ ముందు పెట్టి ఇంకా అధికారాలు తీసుకోండి? Make sincere efforts to curb the practice of child labour. మా విజ్ఞప్తి అధ్యక్షా .

డా. జి . చిన్నారెడ్డి– అధ్యక్షా, రాష్ట్రంలో బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నది . ఈ పిల్లవాడు చైల్డు లేబరుగా పనిచేస్తున్నటువంటి షాపు యజమానిపై కేసుపెట్టారని చెప్పారు . ఈ పిల్లవాడిని రిహాబిలిటేషన్ చేయడానికి రెసిడెన్షియల్ స్కూల్సులో చేర్పించడంగాని, జరిగిందా? 9-14 సంవత్సరాల పిల్లలను బ్రిడ్జి స్కూలులో చేర్చుతున్నారు . అటువంటిది ఏమైనా ప్రభుత్వం చేసిందా?

డా. జి. కుతూహలమ్మ – అధ్యక్షా, ఈరోజు కు కూడా ఏది మాట్లాడినా, స్వతంత్రం వచ్చి ఎన్నో రోజులు అయినా కూడా కాంగ్రెసు పార్టీ పరిపాలించినా సాంఘిక వ్యవస్థలో మార్పు తేలేదని చెప్పుతుంటారు . ఇప్పుడు, పరిస్థితి అయితే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ముమ్మరంగా చర్యలు చేపట్టారు . చదువుల పండగ పెట్టారు . 10 సంవత్సరాలు పైబడిన వారికి 14 సంవిత్సరాల లోపు వారికి విద్యను ఉచితంగా నేర్పిస్తున్నారు . అనేకకోట్ల రూపాయిలు దీనిపై

పెచ్చిస్తునానరు . ఈ సందర్భంలో చట్టం వచ్చి 23 సంవత్సరాలు అయింది . అయినా కూడా ఇప్పుడు దాని మీద ప్రతేక శ్రద్ధ చూపి సక్రమంగా అమలు పర్చాలని నిర్ణయం తీసుకున్న సందర్భంలో కూడా ఇటువంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరం . దీని విషయంలో ఆలో చించవలసింది ఏ మిటి అంటె, వారు ఏ కులానికి చెందిన వారు – సామాజికంగా వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఆ చర్య తీసుకున్న తరువాత చట్టబద్ధంగా రిమాండుకు పంపించారు అని హోం మినిష్టరుగారు చెప్పారు . వారి కుటుంబ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చడానికి ఎటువంటి చర్య తీసుకున్నారు? ఈ పిల్లవాడిని షాపు నుంచి తొలగించిన తరువాత రిహబిలిటేషన్ కొరకు చర్య తీసుకోకుంటె, వారి కుటుంబం ఎలా వుంటుంది . ఆ కుటుంబం ఈ అబ్బాయి మీద ఆధారపడి వుందాయని చూడాలి .

డా. జి. ఉమ(తెనాలి) – అధ్యక్షా, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను . ఇది కేవలం గుంటూరు జిల్లాలోనే కాదు అనేక ప్రాంతాలలో ఆర్థిక ఇబ్బంధుల వల్ల జరుగుతున్నది . తల్లిదండ్రులు పసిపిల్లలను ఈనాడు కార్మికులుగా అక్కడ వైన్‌షాపుల్లో ముఖ్యంగా, బంగారు షాపుల్లో, వెల్డింగు షాపుల్లోకి పంపిస్తున్నారు . వారిని బ్రిడ్జి స్కూలుకు పంపించడమే కాకుండా, టెక్నికల్ ట్రయినింగు కోర్సు లాంటిది ఏర్పాటు చేసి, కుటుంబాన్ని తరువాత ఆర్థికపరంగా సహకారం కల్పించాలి . పిల్లలకు టెక్నికల్ ట్రయినింగు ఇవ్వడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకుంటున్నది మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – మేడమ్ స్పీకర్‌గారు, క్వశ్చన్ ఒక బాల కార్మికునికి సంబంధించింది . ఏక్షన్ తీసుకున్నాము . గౌరవ శాసనసభ్యులు కె .ఆర్. సురేష్‌రెడ్డిగారు, ముఖ్యంగా సోషల్ అవేర్‌నెస్ గురించి చెప్పారు . ప్రస్తుతం వున్న చట్టాలు సరిపోకపోతే అవసరం అయితే శాసనసభలో కొత్త చట్టాన్ని అయినా తీసుకొచ్చి ఆ వ్యవిస్థను మనమందరం కూడా నిర్మూలించాలని ప్రయత్నం చేయాలని చెప్పారు . మీకందరకు తెలుసు . గత సంవత్సర కాలం నుంచి ప్రభుత్వ పరంగా మళ్లీ బడికి పోదాము కార్యక్రమం కింద పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఒక ఉధ్యమ రూపంలో దీనిపై అవేర్‌నెస్ కొరకు చేయడం జరిగిందా . కొన్ని వేలాది మంది బాల కార్మికులను బడిలో చేర్పించాము . బ్రిడ్జి స్కూలులో చేర్పించాము – ఈ విధంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది . అయినా, అక్కడక్కడ ఈ వ్యవిస్థ ఇప్పటికీ కనిపిస్తున్నది . దానిపై గవర్నమెంటు ఏక్షన్ తీసుకుంటున్నది . రెగ్యులర్‌గా ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రతి డిపార్టుమెంటు రెవ్యూ మీటింగులో చాలా స్పష్టంగా అధికారులకు చెప్పుతున్నారు . దానిపై అవేర్‌నెస్ తీసుకురావడానికి కలక్టర్ల కాన్‌ఫరెన్సులో డిస్కస్‌చేశాము . ఇవన్నీ జరుగుతున్నాయి . శ్రీ జి . చినారెడ్డిగారు మాట్లాడుతూ రిహబిలిటేషన్ చేశారాయని అడిగారు . నార్మల్‌గా అయితే పోలీసు డిపార్టుమెంటులో ఒక ప్రాజెక్టు వుంది . అందులో మూడు వేల మంది పిల్లలను (స్ట్రీట్ చిల్డ్రన్‌ను ) ఇళ్ల నుంచి పారిపోయిని వారిని, డా . రెడ్డీస్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో, రిహబిలిటేషన్‌ను తీసుకోవడం జరిగింది . ఇలా ఒక మంచి ప్రోగ్రామ్ చేస్తున్నాము . రాష్ట్రంలో అన్ని జిల్లాలలో కూడా చేయాలని స్వచ్ఛంద సంస్థల కొఆర్డినేషన్ ద్వారా ఆ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేయాలని సీనియర్ పోలీసు ఆఫీసర్ల కాన్‌ఫరెన్సులో నిర్ణయం తీసుకోవడం జరిగింది . దాని ప్రకారం అన్ని జిల్లాలలో కూడా ఈ విధంగా రిహబిలిటేషన్ చేయడానికి కార్యక్రమాలు చేపడుతున్నాము . శ్రీమతి కుతూహలమ్మగారు కాంగ్రెసును అంటారని అన్నారు . నేను ఏమి అనకుండానే వారు అన్నారు . దానిపై నేను ఏమి అనదల్చుకోలేదు . సమాజంలో వున్న వారందరిపై ఈ విషయంలో బాధ్యత వుందని నేను అంటున్నాను .

ఉ. 8.40

కనుక మొదటి నుంచీ వస్తోంది. ఇప్పటికీ ఉంది. పూర్తిగా పోయిందని చెప్పను. ఇది చాలా పెద్ద సమస్య. కొన్ని లక్షల మంది పిల్లల సమస్య. వారిని రీహ్యాబిలిటేట్ చేసి మళ్లీ స్కూలులో చేర్చి, సమాజంలో అందరితో సమానంగా తీర్చిదిద్దడం చాలా పెద్ద సమస్య.అందరం కలసి ఉంటే తప్పు కాదు. ఎవరో ఒకరు చెయ్యడమో, ప్రభుత్వం చెయ్యడమో కాదు, అందరం కలసి చెయ్యాలి.

మొన్నటి కార్యక్రమంలో అందరూ సహకరించారు. భవిష్యత్తులో కూడా అందరూ సహకరిస్తే తప్ప ఈ సమస్య పోదు. డా. ఉమ గారు అడిగారు. ట్రెయినింగ్ కార్యక్రమం గురించి చెప్పారు. బ్రిడ్జి స్కూల్స్‌లో పిల్లలకు ప్రత్యేకంగా కోర్సులను ప్రవేశపెట్టాము. ఆ తరువాత రెగ్యులర్‌గా నార్మల్ పిల్లలతో వేస్తారు. బ్రిడ్జి స్కూల్స్‌లో పిల్లలను చూశాను. ఎవరికీ తీసిపోనంత షార్ప్‌గా ఉన్నారు. ఆ విధంగా వారిని రెగ్యులర్ స్కూల్స్‌లో వెయ్యడం జరుగుతుంది. టైం ఉంటే హౌస్‌లో దీని మీద డిస్కషన్ పెట్టి, ఉన్న యాక్ట్స్ చూసి, చేసే కార్యక్రమాల మీద ఇంకా అవేర్‌నెస్ కోసం చెబుతున్నాను. చాలా విషయాలు డిస్కస్ చేస్తున్నాము. ఇది చాలా ముఖ్యమైన అంశం, నాకు నచ్చే అంశం కూడా. లక్షలాది మంది పేద పిల్లలకు సంబంధించిన సమస్య. ప్రభుత్వపరంగా దీని మీద అవేర్‌నెస్ బిల్డప్ చేసినా, దీని మీద చర్చ పెడితే, లొసుగులు, సూచనలు అన్నీ కూడా ప్రభుత్వపరంగా తీసుకోడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నాము. ఈ సమస్య పరిష్కారం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశం కూడా.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డిః అవేర్‌నెస్ కోసం అందరి సహకారం కావాలని కోరారు. తప్పకుండా సహకరిస్తాము. వారి యాక్షన్‌తో అవేర్‌నెస్ ఇంకా వచ్చే అవకాశం ఉంది. స్పెసిఫిక్‌గా అడిగాము. వైన్ షాప్ లైసెన్స్‌ను రద్దు చేస్తారా? ఆ పిల్లవాడిని రీహ్యాబిలిటేట్ చేశారా? చేస్తే ఎక్కడ చేశారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇమీడియెట్‌గా యాక్షన్ తీసుకుని రిమాండ్‌కు పంపాము. యాక్ట్‌లోని ప్రొవిజన్స్ ప్రకారం చేశాము. పిల్లవాడిని రీహ్యాబిలిటేట్ చేయడం జరిగింది.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః ఎక్కడ చేశారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అతని వయసు 11 సంవత్సరాలు. స్కూల్‌లో జాయిన్ చేశాము. అతని తల్లిదండ్రులకు రు. 30 వేల లోన్ మంజూరు చేశాము.

## కోయిల సాగర్ ప్రాజెక్టుకు కృష్ణా జలాలను సరఫరా చేసేందుకు సర్వే

ప్రశ్న నెం. 12(5205- పి)

సర్వశ్రీ కె. దయాకర రెడ్డి(అమరచింత), జి. జయపాల్ యాదవ్ ( కల్వకుర్తి)- పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములను తెలిపెదరా?

అ) మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు ఎత్తిపోతల పథకము ద్వారా కృష్ణా జలాలను సరఫరా చేసే విషయమై సర్వే జరపమని ప్రభుత్వం 2001, డిసెంబరులో ఉత్తర్వులు జారీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయినచో, ఆ సర్వే ప్రస్తుతం ఏ దశలో ఉంది?
ఇ) సర్వే పూర్తయినచో ఆ సర్వే ప్రస్తుతం ఏ దశలో ఉంది?

**పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)ః-**

అ) అవును
ఆ) సర్వే పూర్తయింది. రు. 134.60 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్ట్ నివేదిక పరిశీలనలో ఉంది.
ఇ) పథకానికి అవసరమయిన మంజూరులు అందిన పిదప, ప్రాజెక్టును ప్రారంభిస్తాము.

శ్రీ కె. దయాకర రెడ్డిః మంత్రిగారిని అడిగేది, సర్వేకి ఆదేశించాము, సర్వే కంప్లీట్ అయి సబ్మిట్ చేశారు అని అన్నారు. పథకానికి అవసరమయిన మంజూరు వస్తే చేస్తామన్నారు. ఆ పథకానికి మంజూరు ఇవ్వవలసింది వారే కనుక వారే చెప్పాలి. ఈ జిల్లా వెనుకబడిన జిల్లా అనేది అందరికీ తెలుసు. పలు సార్లు ఇక్కడ చర్చకు వచ్చింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్‌కు 3.90 టి.ఎం.సి ఎలొకేటెడ్ వాటర్ ఉంది. సి.డబ్ల్యు.సి పర్మిషన్ అవసరం లేదు. గత 40 సంవత్సరాలుగా 1.84 టి.ఎం.సి మాత్రమే వాడుతున్నారు. ఇంకా2.06 టి.ఎం.సి ఉంది. 50 సంవత్సరాల క్రితం ఆ ప్రాజెక్ట్ అక్కడ వచ్చినప్పుడు అక్కడ ఆడబిడ్డలు ఆస్థులు అమ్ముకుని ల్యాండ్స్ డెవలప్ చేసుకున్నారు. కానీ ఇప్పటికీ పంటలు పండే పరిస్థితి లేదు. 50 సంవత్సరాలలో ఏడు సార్లు మాత్రమే పంటలు పండించారు. ఆది కూడా ఒకే టైంలో పండిన పరిస్థితి ఉంటే ఆ ప్రాంతవాసులు ఎట్లా జీవిస్తారో ఒకసారి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా వలసలకు పెట్టింది పేరు. ఈ జిల్లా నుండి వలస పోయే వారిలో25 శాతం మంది ఈ ప్రాంతం నుండే వలస పోతున్నారనేది వాస్తవం. త్వరగా నిధులు మంజూరు చేసి, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా ఇవ్వాలి. వలస పోయే వారు ముంబై, నాసిక్‌లకు పోయి ఎయిడ్స్ బారిన పడుతున్నారు. ఎయిడ్స్ నివారణకు లక్షల, కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. వలసలను నివారిస్తే ఎయిడ్స్‌ను కూడా కంట్రోల్ చెయ్యవచ్చును. 40 సంవత్సరాలుగా ఆ ప్రాంతం వారు నీటికి నోచుకోకుండా, ఆస్థులు అమ్ముకున్న ప్రజలకు న్యాయం చెయ్యాలి. టైం బౌండ్ కార్యక్రమం పెట్టుకుని, వీలయినంత త్వరగా చెయ్యాలి. ఎప్పటి లోగా చేస్తారు? నిధులు ఎప్పుడు ఇస్తారు?

శ్రీ కడియం శ్రీ హరిః మహబూబ్‌నగర్‌లో పెద్దవాగు మీద దీని నిర్మాణం చేశారు. 2.276 టి.ఎం.సి స్టోరేజితో 12 వేల ఎకరాలకు సాగు నీరు అందివ్వడానికి దీనిని ఏర్పాటు చేశారు. పెద్దవాగులో ఇన్‌ఫ్లోస్ తగ్గిపోవడం వల్ల, ప్రస్తుతం 4,400 ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నారు. దయాకర రెడ్డిగారి విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని కోయిల్‌సాగర్ కింద ఆయకట్టును రక్షించడానికి లిఫ్ట్ ఇరిగేషనకు సజెస్ట్ చేశాము.టోటల్ ఇన్వెస్టిగేషన్ అయింది. రు. 134.60 కోట్ల వ్యయంతో ఆ ఎల్.ఐ స్కీమును టేకప్ చెయ్యాలని ఆలోచన. జూరాల నుండి 2.06 టి.ఎం.సి వాటర్‌ను లిఫ్ట్ చేసి, 12 వేల ఎకరాలకు అదనంగా మరొక 9 వేల ఎకరాల ఆయకట్టును క్రియేట్ చెయ్యాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. దానికి సంబంధించి డీటైల్డ్ రిపోర్ట్ వచ్చింది. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఫైనాన్స్‌కు టైఅప్ చేసుకుని, ఆ ప్రాజెక్ట్‌ను చేపడతాము.

శ్రీ జి. జయపాల్ యాదవ్ః మహబూబ్‌నగర్ జిల్లాలో మైగ్రేషన్ ఎక్కువగా ఉంది. దీనికి కారణం అక్కడ గల రైతులకు సాగు నీరు అందివ్వలేని పరిస్థితిలో వారు జిల్లాను వదిలి, ఇతర ప్రాంతాలకు వెళ్లి , రైతులు కూడా రైతు కూలీలుగా పోతున్నారు. కోయిల్‌సాగర్‌కు బచావత్ అవార్డ్ ప్రకారం 40 సంవత్సరాల క్రితమే 3.90 టి.ఎం.సి వాటర్ ఎలొకేషన్ ఉంది. 1.84 టి.ఎం.సి వాటర్ మాత్రమే ఇంత వరకూ ఉపయోగించుకుంటున్నారు. మిగతాది వాడుకోవచ్చు. అది ఉపయోగంలోకి రావాలి. జూరాలలో గల సర్‌ప్లస్ వాటర్‌ను కేటాయిస్తే, సుమారు 40 వేల ఎకరాలకు సాగు నీరు వచ్చి, సుమారుగా10 వేల కుటుంబాలు అక్కడే ఉండి జీవనోపాధి చేసుకునే అవకాశం ఉంది. మైగ్రేషన్ కూడా తగ్గుతుంది. మంత్రిగారు చెప్పారు. ప్రాజెక్ట్ చేపడతామన్నారు. మళ్లీ మార్చిలో బడ్జెట్ సమావేశాలు వస్తాయి. ఈ లోగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి చెయ్యాలి. రు. 134.60 కోట్లు మాత్రమే కావాలి. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, టైం బౌండ్ ప్రోగ్రాం ప్రకారం వాటర్‌ను కోయిల్‌సాగర్‌లోకి లిఫ్ట్ చేసినట్లయితే ఆ ప్రాంతంలో గల రైతులకు సాగు నీరు వస్తుంది. తప్పకుండా టైం బౌండ్ ప్రోగ్రాం గురించి చెప్పాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, నిన్నటి రోజున జూరాల విషయం చర్చకు వస్తే, మంత్రిగారు చాలా స్పష్టంగా హామీ ఇచ్చారు. జూన్, 2003 నాటికి జూరాల క్రింద నిర్దేశించిన 1,02,000 ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారు. అదే విధంగా కోయిల్‌సాగర్‌కు బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం నీరు ఎలాట్ అయింది. ఇన్ ఫ్లోస్ తక్కువగా ఉన్నాయి కనుక ఆయకట్టుకు నీరు రావడం లేదు. లిఫ్ట్ ఇరిగేషన్ చేస్తామంటున్నారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారో చెప్పాలి. హామీ ఇవ్వాలి.

శ్రీ కడియం శ్రీహరిః జూరాల ప్రాజెక్టుకు సంబంధించి ఎ.ఐ.బి.పి ద్వారా ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఉంది. నిధుల సమస్య లేదు కనుక చాలా స్పష్టంగా 2003 నాటికి అన్ని యాస్పెక్ట్స్‌లో పూర్తి చెయ్యడానికి హామీ ఇచ్చిన మాట వాస్తవమే. కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ గురించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ వచ్చింది. దాని ప్రకారం రు. 134.60 కోట్లు అంచనా ఉంది. ప్రస్తుతం దాని క్రింద 1.84 టి.ఎం.సిలు వాటర్‌ని మాత్రమే వాడుతున్నారు. బచావత్ అవార్డ్ ప్రకారం 3.49 టి.ఎం.సి కవర్ చేశారు. మిగతా 2.06 టి.ఎం.సి వాటర్‌ను జూరాల నుంచి లిఫ్ట్ చేసి, అడిషినల్ ఆయకట్‌కు నీర ఇస్తాము. దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ఎ.ఐ.డి.పిలో టేకప్ చెయ్యాలని చూస్తున్నాము. ఎ.ఐ.డి.పి నార్మ్స్‌లోకి వచ్చే అవకాశం ఉంది. త్వరగా పోజ్ చేసి, అన్ని ప్రయత్నాలు చేస్తాము.
ఉ.8.50

## జన్మభూమి కార్యక్రమం క్రింద వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

ప్రశ్న నెం.13 ( 5207– జె)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)– ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) 19.6.2000 నుండి 30.6.2000 వరకు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమ సమయంలో, వ్యవసాయ రంగం క్రింద విద్యుత్ కనెక్షన్లను కోరుతూ అందిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుని విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) 19.6.2000 కు ముందు వచ్చిన దరఖాస్తులకు విద్యుత్ కనెక్షన్లను మంజూరు చెయ్యని విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయినచో, 19.6.2000 కు ముందు దరఖాస్తు చేసిన వారు విద్యుత్ కనెక్షన్లకు అర్హులు కారా?

**ఇంధన శాఖ మంత్రి ( శ్రీ కె. సుబ్బారాయుడు)ః–**

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః కరెంటు ఉత్పత్తి లేదు, ఉత్పత్తి రాదు, మంత్రిగారి జవాబు రాదు. అప్పుడప్పుడూ మంత్రిగారు కూడా కనిపించరు.

ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు ప్రత్యేకంగా ఎవరయితే రెగ్యులరైజ్ చేసుకోలేదో వారికి రెగ్యులరైజ్ చేస్తామని, కొత్త కనక్షన్స్‌కు పెట్టుకుంటే ఇస్తామని అన్నారు. ఆ విధంగా జన్మభూమి కంటే ముందే ఎవరు అప్లికేషన్ పెట్టుకున్నారో, వాటిని కన్సిడర్ చెయ్యకుండా, కేవలం జన్మభూమి టైంలో పెట్టుకుని వారికే కనెక్షన్స్ ఇచ్చారు. కానీ వీరు ఇవ్వలేదంటున్నారు. ముందే అప్లికేషన్స్ పెట్టుకున్నారు కనుక తిరిగి పెట్టుకునే అవసరం లేదంటే వారు పెట్టుకోలేదు. అవి జన్మభూమి లెక్కల క్రిందకు రావు కనుక ఇవ్వలేదనే విధంగా వచ్చింది. మా వద్ద అడ్వయిజరీ కమిటీ వేశారు. ఎంఎల్‌ఎని ఛైర్మనగా పెట్టారు. ఎం.పి.టి.సిలు, ఎం.పి.పిలను పెట్టారు. ఇదే ఇష్యూ రైజ్ చేశారు. హయత్‌నగర్, సరూర్‌నగర్‌లు రంగారెడ్డి జిల్లాకు వస్తాయి. జన్మభూమి సందర్భంలో అప్లికేషన్ పెట్టుకున్న వారికి మాత్రమే ఇస్తామన్నారు. అంతకు ముందు వాటికి ఇవ్వలేదన్నారు. జన్మభూమి సందర్భంలో కూడా ఇవ్వలేదంటున్నారు. నిజంగా ఇవ్వలేదా? చెప్పే సమాధానంలో క్లారిటీ లేదు. ప్రశ్న అర్థం కాకపోతే మళ్లీ అడగమంటే అడుగుతాము. లేదని ఎట్లా చెబుతారు? ఇప్పుడయినా సరే చెప్పండి. పాత అప్లికేషన్స్‌కు ఇస్తారా, లేదా?

జన్మభూమి సందర్భంలో ఇవ్వలేదనేది అంగీకరిస్తారా? మనం వెళ్లయినా చూసి వద్దాము. ఇచ్చారా, లేదా చూద్దాము. మంత్రిగారికి తెలియకుండానే స్థానికంగా ఉన్న వారు అమ్ముకుంటున్నారా? అదయినా చూద్దాము.

శ్రీ కె. సుబ్బారాయుడుః 19.6.000 జన్మభూమి అని కాకుండా, అనాథరైజ్డ్ కనెక్షన్స్‌ను శాశ్వతంగా రెగ్యులరైజ్ చేసి, ఆ తరువాత ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశంతోమొదటి ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. ఇంకా కొంత గడువు పెంచాలని రాజకీయ పార్టీలు, ప్రజలు, రైతుల నుంచి వత్తిడి రావడం వల్ల 30.6.2000 వరకూ పొడిగించాము. మొత్తం 2,86,975 అప్లికేషన్స్ అప్పటికి వచ్చాయి. జన్మభూమి కార్యక్రమంలో కాకుండా ప్రత్యేకంగా తీసుకున్న కార్యక్రమమని మనవి చేస్తున్నాను. వాటన్నిటినీ ఒకసారి వెరిఫై చేయించిన తరువాత – అంటే బోర్ ఉండి, మోటర్ ఉన్న రైతాంగానికి సంబంధించి 2,57,633 సర్వీసులు రాష్ట్రవ్యాప్తంగా వచ్చాయి. ఆ విధంగా అవన్నీ కూడా రెగ్యులరైజ్ చెయ్యాలని ప్రభుత్వ పరంగా ఆదేశాలిచ్చాము. ఆ విధంగా అప్పటి వరకూ 1,06,046 సర్వీసులను రెగ్యులరైజ్ చేశాము. మిగతా వారు కూడా ఈ నాటికీ పవర్ ఎంజాయ్ చేస్తున్నారు. రెగ్యులరైజ్ చేయించుకోలేదు. ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః హౌస్‌ని చూస్తూ, చూస్తూ ఈ విధంగా తప్పుదోవ పట్టిస్తే ఎట్లా? ఈ టైం నుండి ఈ టైం వరకూ అప్లికేషన్స్ పెట్టుకుంటే చేశారా అన్నాను. కాదన్నారు. తరువాత చెప్పిన దానిలో 2 లక్షలకు పైగా అప్లికేషన్స్ వచ్చాయి, వాటిలో కొన్ని చేశారు, కొన్ని చెయ్యలేదు అంటున్నారు. మేము అడిగినప్పుడు జన్మభూమి అన్నారు. సదస్సులంటారు. ఎవరికయితే అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయో, వారికి మాత్రం ఆథరైజ్ చేస్తాము, అప్లికేషన్స్ పెట్టుకోవాలి అన్నారు. అంతకు ముందే అప్లికేషన్స్ పెట్టుకున్న వారున్నారు. ఆ కార్యక్రమం సమయంలో అప్లికేషన్ పెట్టుకున్న వారివే చేశారు. అంతకు ముందు పెట్టుకున్న వారివి కూడా చెయ్యాలి. వారే ఒప్పుకున్నారు. అనాథరైజ్డ్‌గా వాడుకుంటున్నారని అన్నారు. అంటే తెఫ్ట్. దాని వల్ల డిపార్ట్‌మెంట్‌కు లాస్ వస్తుంది. బావి లేకున్నా, బోర్ లేకున్నా కూడా అప్లికేషన్స్ పెట్టుకున్నారు. శాంక్షన్ ఇచ్చారు. ముందే అప్లికేషన్ పెట్టుకున్న వారికి ఇవ్వలేదు. ఎప్పటిలోగా వారివి రెగ్యులరైజ్ చేస్తారు? బోర్డుకు నష్టం రాకుండా, కనీసం రెగ్యులరైజ్ చేసి, మీటర్ ఛార్జెస్ వసూలు చెయ్యండి.

శ్రీ కె. సుబ్బారాయుడుః గౌరవ సభ్యులు చెప్పారు. జన్మభూమి అనేక విడతలుగా జరిగింది. స్పెసిఫిక్‌గా డేట్ మెన్షన్ చేశారు కనుక జన్మభూమి కాదు అన్నాను. ప్రత్యేకంగా ఆ కార్యక్రమం చేపట్టామని చెప్పాను. మిగిలిన సర్వీసులకు సంబంధించి కూడా ఇబ్బంది లేదు. వారు కూడా రెగ్యులరైజ్ చేసుకునే విధంగా అవకాశం కొనసాగిస్తున్నాము. వారి నుండి కూడా రెగ్యులరైజ్ చేసిన వారి మాదిరిగా ట్యారిఫ్ వసూలు చేస్తున్నాము. ట్యారిఫ్ నోటీసులు కూడా ఇచ్చాము. రైతాంగానికి ఎటువంటి ఇబ్బందీ లేదు. రెగ్యులరైజ్ చెయ్యడాన్ని ట్రాన్స్‌కో కానీ ప్రభుత్వం కానీ కొనసాగిస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్, ..

మేడమ్ స్పీకర్ః ఎంత టైం కావాలండీ? కావలసినంత టైం ఇచ్చాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః వారి రిప్లయ్ కాంట్రడిక్టరీగా ఉంది. కట్ చెయ్యలేదు, రెగ్యులరైజ్ కూడా చెయ్యలేదు అన్నారు. వారి నుంచి బిల్స్ వసూలు చేస్తున్నాము అంటే రెగ్యులరైజ్ చేసినట్లు కాదా? కాంట్రడిక్షన్ ఉందా, లేదా? సమాధానం చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. సమాధానం వస్తుంది.

శ్రీ ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః మేడమ్, ట్రాన్‌ఫార్మర్స్ యూనిట్ ఏరియా తీసుకుని వ్యవసాయ కనెక్షన్స్‌ను నమోదు చేసుకుని, వారికి సీనియారిటీ బట్టి కనెక్షన్స్ ఇచ్చే ఆచారం అనాదిగా ఉంది. విద్యుచ్ఛక్తి వారి న్యాయమైన ధోరణి అది. అది ఇప్పుడు జరుగుతోందా? జన్మభూమి కార్యక్రమం జూన్, 19, 2000న నిర్వహించిన దానిలో రు. 25 చెల్లించి, అక్రమ కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేసుకోవడం లేదా కొత్త కనెక్షన్స్ ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి? కొందరు రైతుల ఎడల పక్షపాత వైఖరికి ఇది నిదర్శనం కాదా? ఇది తెలుగుదేశం ప్రభుత్వ అధినేతగారి ముద్దుబిడ్డ జన్మభూమి కార్యక్రమాన్ని అక్రమ మార్గాల ద్వారా ప్రచారం చేసుకోవడం కాదా అని కూడా ప్రశ్నిస్తున్నాను. ఇటీవల 'తత్కాల్' అనే స్కీము పెట్టారు. ఒక హెచ్.పికి రు. 1000 డిపాజిట్ చెల్లించి, మీటర్ పెట్టకుంటే, యూనిట్‌కు రు. 1.25 చొప్పున రైతుల నుండి ముక్కుపిండి వసూలు చేయడం న్యాయమా? తాత్కాల్ స్కీము గురించి వివరించాలి. ఈ కార్యక్రమాలన్నీ దొడ్డిదారిన కావలసిన వారికి కనెక్షన్స్ ఇవ్వడానికి కాదా? ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు. రు. 25 కట్టి, రెగ్యులరైజ్ చేసుకోండి అంటే దొంగలను పట్టించుకున్నట్లా లేక దొంగతనాలను అరికట్టినట్లా?
ఉ.9.00

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చాలా అన్యాయం జరిగింది. ఈ రోజు తీసుకుంటే ఈ ప్రాంతంలో వున్న జిల్లాల్లో ఒక మండలంలో ఎన్ని విద్యుత్ కనెక్షన్స్ వున్నాయో, అన్ని కనెక్షన్స్ మా జిల్లా అంతా తీసుకున్నా కూడా లేవు. అయితే ఈ మధ్య కాలంలో కరవు రావడం వలన భూగర్భ జలాలు కొంతవరకు తగ్గాయి. గతంతో డ్రైవ్ చేసేటప్పుడు రైతులందరు కూడా విద్యుత్ కనెక్షన్లకు చాలా ధరఖాస్తులు పెట్టుకున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాలు చాలా వెనుకబడి వున్నాయి. కాబట్టి రాష్ట్రం అంతటా ప్రాతిపదికగా తీసుకోకుండా ప్రత్యేకంగా ఆ జిల్లాలకు కొన్ని కనెక్షన్స్ అయినా కేటాయించి ఆ ప్రాంతంలో వున్న రైతులందరికి న్యాయం చేయవలసిన అవసరం వున్నది కాబట్టి ఇప్పటి వరకు మా జిల్లాలో వున్న పెండింగ్ ధరఖాస్తులన్నీ పూర్తి చేసి కనెక్షన్స్ ఇప్పించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహ్మయ్య (నక్రెకల్):- అధ్యక్షా, 1,06,000 పై చిలుకు ఇర్రెగ్యులర్ కనెక్షన్ అన్నిటిని రెగ్యులరైజ్ చేశామన్నారు. మిగిలిన వాటికి ఎప్పటి వరకు ఇస్తారో చెప్పలేదు. లేదండీ, లేదండీ అని సమాధానంలో చెప్పారు. ఇది ఎలా వుందంటే ''తింటావా బసవన్నా అంటే తల వూపినట్లు, పంటావురా బసవన్నా అంటే తల వూపినట్లు '' సభను తప్పు త్రోవ పట్టించడం కాదా? స్పెసిఫిక్‌గా విద్యుత్ జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. దానిలో వచ్చిన ధరఖాస్తులు ఎన్ని? ఎన్ని రెగ్యులరైజ్ చేశారనేది సమధానంలో ఇవ్వాలి. జన్మభూమి అని మొత్తం మీ జనరలైజ్ చేశారు. తత్‌కాల్ పేరుతో ఇంకా డబ్బులు వసూలు చేస్తున్నారు. వసూలు చేయవద్దని ఒక వైపు ఆదేశాలు ఇచ్చారు. అయినా వాళ్లు వసూలు చేస్తున్నారు. మరి వారు ఆదేశాలు ఇచ్చినది తప్పా? లేక వారు వసూలు చేసేది తప్పా? అది ముందు తేల్చండి? వారు చెప్పిన 2,00,000లలో 90,000 కనెక్షన్స్ ఇంకా రెగ్గులరైజ్ కాలేదు. వాటిని ఎప్పటి వరకు చేస్తారు?

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం):- అధ్యక్షా, ఈ మధ్యన మా దగ్గర 17 గ్రామాలలో చైనా మీటర్లు తీసుకువచ్చి కరెంట్ మోటార్లకు బిగిస్తున్నారు. వీటి మీద ప్రజలకు విశ్వాశం లేదు. ప్రజలు వద్దని అంటున్నారు. వీళ్లు ప్రైవేట్ వాళ్లకు కాంట్రాక్ట్‌కు ఇచ్చారు. వీళ్లు ఒక మీటర్‌కు రూ. 100ల నుంచి రూ 500లు తీసుకుని ఫిట్ చేస్తున్నారు. ఇది అన్యాయమైన కార్యక్రమం. ఇమీడియట్‌గా అలా చేయకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి):- అధ్యక్షా, గత కాలంలో విద్యుత్ సదస్సుల ద్వారా చాలా మంది రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. అందుకు చాలా మంది రైతులు హర్షం వక్తం చేస్తున్నారు. మా మదనపల్లె నియోజక వర్గంలో లో ఓల్టేజ్ సమస్య చాలా ఎక్కువగా వున్నది. అదనంగా విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వడం ద్వారా ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కువగా ట్రిప్ అయి

పంటలకు నీటి సరఫరా చేయడంలో అంతరాయం కలుగుతున్నది. మదనపల్లె నియోజక వర్గంలో లో ఓల్టేజ్ సమస్య తీర్చడానికి అదనంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెదపల్లి):- అధ్యక్షా, రైతులు పెట్టుకున్న 1,06,460 వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేశామని మంత్రిగారు చెప్పారు. దీనిలో తీవ్రమైన టెక్నికల్ అభ్యంతరం వున్నది. వాళ్లు జన్మభూమి కార్యక్రమంలో ముందు అనౌన్స్ చేసినప్పుడు లోకల్‌గా వున్న ఎ.ఇ.లను కానీ, లైన్‌మెన్‌లను కానీ మేనేజ్ చేసుకుని రైతులు 5 పోల్‌లనుంచి 10 పోల్‌ల వరకు సర్వీస్ వైర్‌లు తీసుకుని కనెక్షన్లు ఇచ్చినట్లు వాళ్లు రికార్డు చేసుకుని జన్మభూమి కార్యక్రమంలో ధరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. తరువాత దానిని కరెంట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు రెగ్యులరైజ్ చేశారు. రెగ్యులరైజ్ చేసి తరువాత ఇవాళ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఇన్నీ, అన్నీ కాదు. 10 పోల్స్ వరకు సర్వీస్ వైర్లతోటి ఇప్పటికి కూడా మోటార్లు నడుస్తున్నాయి. ఆ సర్వీస్ వైర్లను ఎత్తుకుపోతున్నారు. రెగ్యులరైజ్ చేసిన దానికేమో డబ్బులు కట్టించుకుంటున్నారు. ఒక్క కరీంనగర్‌లోనే 30 వేల కరెంట్ మోటార్ల సర్వీసులు రెగ్యులరైజ్ చేశారు. వాటికి పోల్స్ కానీ, వైర్లు కానీ ఇచ్చి రెగ్యులరైజ్ చేయడానికి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ఏమైనా చర్యలు తీసుకుంటూ వున్నదా?

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా సమాధానం చెప్పడం జరిగింది. ఇంతవరకు 1,06,465 వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. జిల్లా వారీగా వివరాలు చెబుతున్నాను. శ్రీ కాకుళం జిల్లాలో 42 అనాథరైజ్డ్ అగ్రికల్చర్ సర్వీసులు వుంటే 12 సర్వీసులను, విజయనగరం జిల్లాలో 19 వుంటే 5, విశాఖపట్టణంలో 116 వుంటే 9, ఈస్ట్ గోదావరి జిల్లాలో 236 వుంటే 134, వెస్ట్ గోదావరి జిల్లాలో 750 వస్తే 669, కృష్ణా జిల్లాలో 4350 వుంటే 2,762, గుంటూరు జిల్లాలో 4,192 వుంటే 2,682, ప్రకాశం జిల్లాలో 8,013 వుంటే 7,331, నెల్లూరు జిల్లాలో 14,544 వుంటే 9,424, చిత్తూరు జిల్లాలో 14,382 వుంటే 6,452, కడప జిల్లాలో 4,125 వుంటే 4,068, అనంతపురం జిల్లాలో 8,782 వుంటే 8,098, కర్నూల్ జిల్లాలో 5,930 వుంటే 5,136, మహబూబ్‌నగర్ జిల్లాలో 23,287 వుంటే 5,569, నల్గొండ జిల్లాలో 34,524 వుంటే 12,666, మెదక్ జిల్లాలో 21,723 వుంటే 4,338, రంగారెడ్డి జిల్లాలో 11,600 వుంటే 1,618, వరంగల్ జిల్లాలో 26,210 వుంటే 7,407, కరీంనగర్ జిల్లాలో 32,001 వుంటే 16,412, ఖమ్మం జిల్లాలో 7,237 వుంటే 2,885, నిజామాబాద్ జిల్లాల్టో 27,923 వుంటే 6,096, ఆదిలాబాద్ జిల్లాలో 7,652 వుంటే 2,128 కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అంటే 1,06,465 కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మిగిలినవన్నీ ఫేజ్డ్ మ్యానర్‌లో రైతాంగం ఎవ్వరైతే ముందుకు వస్తున్నారో వాళ్లకు తక్షణం ఆ నిమిషంలోనే రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా రాజ్యలక్ష్మిగారు తత్‌కాల్ స్కీము గురించి వివరణ కోరారు. మెయిన్‌గా ఆ రోజుకు ఏవ్వరైతే అగ్రికల్చరల్ సర్వీసెస్ కావాలని అనుకుంటారో వారికి సర్వీసు ఇవ్వడానికి ముందుకు ఎ.పి.ఇ.ఆర్.సి. ఒక ప్రత్యేకమైన స్కీమును ఏర్పాటు చేసింది. దానిలో ఐ.ఎస్.ఐ. మీటరు పెట్టుకున్నట్లయితే వారికి కేవలం 62 పైసలకే పవర్ సప్లయ్ ఇవ్వడానికి అవకాశం వున్నదని గౌరవ సభ్యురాలికి మనవిచేస్తున్నాను.

మిత్రుడు అచ్చన్నాయుడుగారు శ్రీకాకుళం జిల్లాలో అగ్రికల్చరల్ సర్వీసులు తక్కువ వున్నాయన్నారు. వాస్తవంగా శ్రీకాకుళం జిల్లాలో చాలా తక్కువగా అగ్రికల్చరల్ సర్వీసెస్ వున్న మాట వాస్తవం. భవిష్యత్తులో ఆ ఏరియాలో కూడా ఎకుకవగా ఇవ్వడానికి మేము అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తాము.

నర్సింహయ్యగారు అడిగిన దానికి నేను ఆల్‌రడీ వివరణ ఇవ్వడం జరిగింది. రత్నాకరరావుగారు చైనా మీటర్ల గురించి చెప్పడం జరిగింది. తప్పనిసరిగా దాని మీద వెరిఫై చేసి అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్. శోభగారు వారి నియోజక వర్గంలో

లో వోల్టేజ్ ప్రాబ్లం వున్నదని చెప్పారు. తప్పని సరిగా లో వోల్టేజ్ ప్రాబ్లంను ఇంప్రూవ్ చేయడానికి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. రామకృష్ణారెడ్డిగారు అడిగిన దానికి నేను ఆల్‌రడీ సమాధానంలో చెప్పాను. రైతాంగాన్ని ఇబ్బంది పెట్టకూడదని, రైతాంగానికి సహాయం చేయాలనే మంచి ధృక్పదంతో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం అన్నిటిని కూడా రెగ్యులరైజ్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.
ఉ.9-10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- మేము అడిగినది ఒకటి వారు సమాధానం చెప్పేది ఇంకొకటి. అయోమయం మంత్రిగారయ్యారు.

మేడమ్ స్పీకర్:- సమయం వేస్ట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- మేము వేస్ట్ చెయ్యడం లేదు. మంత్రిగారే సమయం వేస్ట్ చేస్తున్నారు. క్వశ్చన్స్‌కు సమాధానం రాబట్టుకునే మా హక్కును హరించి వేస్తున్నారు. తప్పుడు సమాధానం చెప్పి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేను అడిగిన దానికి సమాధానం రాలేదు.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. సహకరించండి. ఇప్పుడు ఇది మూడవ క్వశన్. క్వశ్చన్స్ అన్నీ కవర్ చేసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఎలక్ట్రిసిటీ సదస్సు పేరు మీద జన్మభూమి కార్యక్రమం జరిపిన సమయంలో ఎవ్వరైతే అనాథరయిజ్డ్ కనెక్షన్స్ వున్న వారు దరఖాస్తులు పెట్టుకున్నారో వాళ్లని మాత్రమే కన్సిడర్ చేశారు. అంతకు ముందు ఇచ్చినవాటిని కన్సిడర్ చేయలేదు. కాబట్టి జన్మభూమిలో ఇచ్చిన వాటికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పి వాటిలో కొన్నిటిని మాత్రమే చేశారు. మిగతావి ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారో చెప్పమని స్పష్టంగా అడుగుతున్నాను. మంత్రిగారు జన్మభూమి కార్యక్రమంలో కాదు అని అన్నట్లయితే మేము ప్రివిలేజ్ నోటీసు ఇస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. జన్మభూమి కార్యక్రమాలు అనేక విడతలలో జరిగాయి. వారు చెప్పిన డేట్స్‌లో మేము ప్రత్యేక కార్యక్రమం చేసి రైతుల దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. రూ. 25లుకట్టిన దరఖాస్తులు గాకుండా పెండింగ్‌లోవున్న దరఖాస్తులు ఎప్పటిలోగా క్లియర్ చేస్తారని గౌరవ సభ్యులు అడిగారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- జన్మభూమి పేరుతో వచ్చిన వాటికే ఇచ్చారు. అంతకు ముందు వాటికి ఇవ్వలేదు.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, ప్రతి సంవత్సరం ప్రభుత్వ పరంగా 50 వేల అగ్రికల్చరల్ సర్వీసులను మనం రెగ్యులరైజ్ చేసుకుంటూ వెడుతున్నాము. మన దగ్గర పెండింగ్‌లో వున్న దరఖాస్తులలో సీనియారిటీ ప్రకారం సంవత్సరానికి 50 వేల సర్వీసుల వరకు రెగ్యులరైజ్ చెయ్యడం జరుగుతుంది. ప్రత్యేక కార్యక్రమంలో రూ. 25లు కేట్టి పెట్టుకున్న దరఖాస్తులు గాకుండా, 2,50,000 చిల్లర అంతకు ముందు వున్న దరఖాస్తులు, మరల క్రొత్తగా వస్తున్న దరఖాస్తులను అన్నిటినీ కూడా సీనియారిటీ పరిగణనలోకి తీసుకుని సంవత్సరానికి 50 వేలు రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఆ విధంగా భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- జన్మభూమి కార్యక్రమంలో కానీ, సదస్సులో కానీ, ప్రత్యేక మీటింగులో కానీ వచ్చిన దరఖాస్తులను కన్సిడర్ చేశారు. అంతకు ముందు వచ్చినవి కన్సిడర్ చేయని విషయం వాస్తవమా, కాదా?

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు నేను మరొకసారి మనవిచేసేదేమిటంటే సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు వంద శాతం రెగ్యులరైజ్ చేయడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానిలో లక్షకు పైబడి దరఖాస్తులు ఆల్‌రడీ రెగ్యులరైజ్ చేసుకున్నారు. బ్యాలెన్స్ దరఖాస్తులు కూడా రైతాంగం ముందుకు వచ్చిన వెంటనే చేయడానికి మేము సిద్ధంగా వున్నామని చెప్పడం జరిగింది. సదస్సుకు ముందు వచ్చిన పెండింగ్ దరఖాస్తులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని గౌరవ సభ్యులు సూటిగా ప్రశ్న అడగడం జరిగింది. ప్రభుత్వ పరంగా సంవత్సరానికి 50 వేల వరకు పరిగణనలోకి తీసుకుని సీనియారిటీ ప్రకారం పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

మేడమ్ స్పీకర్:- చెప్పండి మీ ప్రొటెస్ట్ ఏమిటో?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమం సమయంలో దరఖాస్తులు పెట్టుకున్న వాటిని మాత్రమే కన్సిడర్ చేసారు. అంతకు ముందు మేము దరఖాస్తులు పెట్టుకున్నాము గదా మరల అవసరం లేదనే దానిలో ఎవ్వరైతే ఒరిజనల్‌గా అవసరం వున్న వాళ్లు దరఖాస్తులు పెట్టుకుని వాళ్లు నష్ట పోయారు. వాళ్ల దరఖాస్తులను కన్సిడర్ చేయలేదు. దానిని యాక్సెప్ట్ చేయకుండా ఆ విషయాన్ని మభ్యపెట్టి అనవసర విషయాలను మంత్రిగారు మాట్లాడినందుకు వారియొక్క ధోరణికి, సీనియారిటీ అనే దానిని కూడా మరచి వాళ్ల ఇష్టం వచ్చి వాళ్లకు ఇచ్చిన దాకి మా పార్టీ తరపున మేము నిరశన తెలియజేస్తున్నాము.

## దళితులకు సంబంధించిన కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానం

ప్రశ్న నెం. 14(5753)

సర్వశ్రీ డి. శివరాం(కందుకూరు), బి. సత్యనారాయణ మూర్తి (పర్వాడ)- హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) దళితులపై అత్యాచారాలను నిరోధించడానికి ప్రతి జిల్లాలో ఒక పోలీసు స్టేషనును నెలకొల్పడానికి, రాష్ట్రంలో అట్టి అత్యాచారాలకు సంబంధించిన కేసుల విచారణను శీఘ్రతరం చేయడానికి ప్రతి రెండు జిల్లాలకు ఒక ప్రత్యేక కోర్టును నెలకొల్పేందుకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, దానిని ఎప్పుడు ప్రారంభించడం జరుగుతుంది?

**శ్రీ టి. దేవేందర్ గౌడ్ :**

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా. డి. శివరాం:- అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం తెలుగుదేశం ప్రభుత్వం దళితుల మీద అత్యాచారాలుతగ్గించడం కోసం, వాటిని నిరోధించడం కోసం అందులో భాగంగా జస్టిస్ పున్నయ్యగారి కమీషన్‌ను వేయడం జరిగింది. వారు కూలంకషంగా విచారించి కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది. వాటిని నూటికి నూరుపాళ్లు స్వీకరిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటన చేయడం జరిగింది. దానిలో భాగంగానే దళితుల మీద జరిగేఅత్యాచారాల కేసులను త్వరితంగా విచారణ చేయడం కోసం ప్రతి రెండు జిల్లాలను కలిపి ఒక స్పెషల్ కోర్టు పెట్టాలనే సలహా వున్నది. మరి దీని మీద డిలే అవుతున్నట్లుగా కనిపిస్తున్నది. ఈ కోర్టులు ఎప్పటిలోగా పెడతారు? జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ రిపోర్టు ప్రకారం జిల్లాకు ఒక స్పెషల్ పోలీసు స్టేషన్‌ను పెడతామని యాక్సెప్టె చేసినట్లు ఆ నాడు విన్నాము. మరి ఈ రెండింటిని త్వరితంగా చేయవలసిన అవసరం వున్నది. ఈ రెండు కార్యక్రమాలను వీలైనంత త్వరగా నెరవేర్చాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, స్పెషల్ కోర్టులు పెట్టాలని పెద్దలు పున్నయ్యగారి రెకమెండేషన్‌లో వున్నది. ఆ రెకమెండేషన్స్‌ను యాక్సెప్ట్ కూడా చెశాము. దానికి తగినట్లుగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతోంది. అయితే రిక్రూట్‌మెంట్ దగ్గర హైకోర్టు కొన్ని క్లారిఫికేషన్స్ అడగడంతో అక్కడ ఆగింది. దానిని కూడా రిజాల్వ్ చేస్తాము.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం):- అధ్యక్షా, జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ రిపోర్టు ప్రకారంగా ప్రభుత్వం 19-2-2002న ప్రతి రెండు జిల్లాలకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయడానికి జి.ఓ. ఇష్యూ చేసిన విషయం వాస్తవమేనా? 2001-2002 లో ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీస్ కేసులు పెరిగిన మాట వాస్తవమేనా? ఎస్.సి., ఎస్.టి., అట్రాసిటీస్ కేసులు లోక్ అదాలత్ పరిధిలోకి తీసుకురావడానికి, ఆ రకంగా రాజీ చేయడానికి ప్రయత్నాలు ప్రభుత్వం తలపెడుతున్నదా?
ఉ.9.20

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) : అధ్యక్షా, జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను పర్యటించి, అగ్రవర్ణాల వారి చేత దోపిడికి, దాడులకు, దౌర్జన్యాలకు గురవుతున్న ఎస్.సి., ఎస్.టి.లకు సత్వర న్యాయం చేకూర్చడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఎస్.సి., ఎస్.టి. ల మీద జరిగిన అత్యాచార కేసులు ఏయే జిల్లాల్లో ఎన్నెన్ని నమోదు అయ్యాయి? ఎంత మంది నిందితుల మీద మీరు చర్యలు తీసుకున్నారు? తొమ్మిది జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని చెప్పారు. కాని అది ఇప్పటి వరకు కాగితాలకే పరిమితమైంది. ఎస్.సి., ఎస్.టి., దళితుల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇప్పటికే ఎస్.సి., ఎస్.టి.ల అత్యాచారాలకు సంబంధించి వేలాది కేసులు నమోదు అయి ఉన్నాయి. వాటిని ఇంతవరకు పరిష్కరించలేదు. ఏదో పరిష్కారం అయిన ఒక కేసును చూపించి, న్యాయం చేస్తున్నట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారు.

డా. పి. శంకర్‌రావు (షాద్‌నగర్): అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలోని వివిధ పోలీసు స్టేషన్లల్లో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీస్‌కు సంబంధించి ఎన్ని కేసులు రిజిస్టర్ అయ్యాయి? ఎంత మంది కన్‌విక్ట్ అయ్యారు? మా మహబూబ్‌నగర్ జిల్లాలో దళితుల మీద జరిగిన అత్యాచారాలకు సంబంధించి మూడు కేసులను నేను ముఖ్యమంత్రి మరియు మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ, ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. So far what action they have taken? I am asking through you Madam.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు): అధ్యక్షా, సమాజంలో అణగారిన దళితులకు సంబంధించిన సమస్య ఇది. దళితులపైన అత్యాచారాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి దయచేసి, జస్టిస్

పున్నయ్య గారు ఇచ్చిన రిపోర్టును ఇంప్లిమెంట్ చేస్తూ, ప్రతి జిల్లాలో ప్రత్యేక న్యాయస్థానాలను నెలకొల్పి, బడుగువర్గాల మీద జరుగుతున్న అత్యాచారాలను, వారికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టవలసిన అవసరం ఉందని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ఆలోచన ఇప్పుడు లేకపోయినా, భవిష్యత్‌లో అయినా ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారు, వేముగారు మాట్లాడుతూ, స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జి.ఓ. జారీ చేసిన మాట వాస్తవమేనా అని అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను గవర్నమెంట్ జి.ఓ. ఇష్యూ చేసింది. అయితే స్టాఫ్ అపాయింట్‌మెంట్ విషయంలో హైకోర్టు క్లారిఫికేషన్స్ అడగడంతో కొద్దిగా డిలే అయింది. దానిని క్లారిఫై చేసి ఇవ్వడం జరుగుతుంది. తరువాత లోక్ అదాలత్ గురించి అడిగారు. సాధారణంగా ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన కేసులు సెషన్స్ కోర్టులో ట్రయల్ చేయడం జరుగుతుంది. ఏదైన వెరీ సింపుల్ కేసులున్నట్లయితే, వాటిని లోక్ అదాలత్‌కు రిఫర్ చేయడానికి ఇబ్బంది ఉండదు. రాజయ్యగారు మాట్లాడుతూ, కేసుల గురించి అడిగారు. కేసులు రిజిస్టర్‌అవుతున్నాయి. ఈ సంవత్సరం ఎక్కువగా కేసులు రిజిస్టర్ అయ్యాయి అని మీకు తెలియచేసుకొంటున్నాను. ఫ్రీక్వెంట్‌గా ఆఫీసర్స్ కంపల్సరిగా విలేజెస్‌కు వెళ్లి అక్కడ మీటింగ్స్ పెట్టడం జరుగుతున్నది. శంకర్‌రావుగారు కూడ ఎన్ని కేసులు రిజిస్టర్ అయ్యాయి అని అడిగారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 2251 కేసులు రిజిస్టర్ అయ్యాయి. కన్విక్షన్ రేటు వచ్చి 11 పర్సెంట్ మాత్రమే. దానికి వివిధ కారణాలున్నాయి. కొందరు హోస్టైల్ అవుతున్నారు. జనార్దన్‌గారు చెప్పినట్లుగా ఎస్.సి., ఎస్.టి. అత్యాచారాల కేసుల విషయంలో ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

## అనంతపురం జిల్లాలో గుర్తింపులేని ప్రయివేటు విద్యా సంస్థలు

ప్రశ్న నెం.15(5207-ఎ)

సర్వశ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి(తాడిపత్రి), ఎన్.రఘువీరారెడ్డి (మడకసిర)- విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) అనంతపురం జిల్లాలో 500 పై బడిన గుర్తింపు పొందని ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఉద్యోగులతో కుమ్మక్కై, నియమ నిబంధనలు పాటించకుండా పనిచేస్తున్న మాట వాస్తవమేనా?
(ఆ)అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎం .వెంకటేశ్వరరావు ):**

(అ)జిల్లాలో సుమారు 130 అనధీకృత ప్రయివేట్ విద్యా సంస్థలు పనిచేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది.
(ఆ) తనిఖీ అధికారులు తమ తమ అధికార పరిధులలో ముమ్మర తనిఖీలు నిర్వహించి అమలులో ఉన్న నియమాల ప్రకారం వాటిని క్రమబద్ధీకరించేందు కోసం కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు కోసం విద్యా సంస్థలు దరఖాస్తు చేసుకొనేటట్లు చూడవలసిందని అనంతపురం జిల్లా విద్యాధికారి గత సంవత్సరంలో తనిఖీ అధికార్లందరినీ ఆదేశించారు. దాని ఫలితంగా, 85 విద్యా సంస్థలు తాత్కాలిక గుర్తింపు కోరుతూ ప్రతిపాదనలు సమర్పించాయి. అర్హత గల సంస్థలకు అనుమతులను కూడా మంజూరు చేయడం జరిగింది. అనధికారికంగా నడుపుతున్న విద్యా సంస్థలపై 1982, ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టంలోని 22

(3) నిబంధనల క్రింద కఠినమైన చర్యలు తీసుకోవడమవుతుందని హెచ్చరిస్తూ 4-6-2002 తేదీన ఒక పత్రికా ప్రకటనను కూడా విడుదల చేయడమయింది.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : అధ్యక్షా, చట్టం ఉందని చెపుతూ వస్తున్నారు. చట్టం ఉండగా, మళ్లీ మేము ఇప్పుడు ప్రకటన చేయడం జరిగిందని చెప్పడంలోని ఔచిత్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వాస్తవానికి పట్టణాల్లోని స్కూల్స్ వేలాది రూపాయాలను డొనేషన్స్ క్రింద వసూలు చేస్తున్నప్పటికీ, వాటిల్లో కనీస సౌకర్యాలు కూడ ఉండటం లేదు. ఒక్కొక్క క్లాస్‌లో 25 మంది మాత్రమే స్టూడెంట్స్ ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ, 70 నుండి 120 వరకు స్టూడెంట్స్ ఉంటున్నారు. ఈ విధంగా నిర్వహించబడుతున్న స్కూల్స్‌ను అయినా తనిఖీ చేయవలసిన బాధ్యత అధికారుల మీద ఉంది. అనంతపురం జిల్లాలో స్కూల్స్ గుర్తింపు కొరకు 85 మంది అప్లయ్ చేసుకున్నారు. వాటిలో ఎన్నింటికి మీరు అనుమతి ఇచ్చారో చెప్పడం లేదు. నేను అటువంటి స్కూల్స్‌ను క్లోజ్ చేయమని చెప్పడం లేదు. కాని వేలాది రూపాయాలను డొనేషన్ల క్రింద తీసుకొంటున్నారు, కాని విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు, అటువంటి స్కూల్స్ మీద యాక్షన్ తీసుకోమని చెపుతున్నాం .

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇక్కడ రెండు ఎక్స్‌ట్రీమ్ కేసులున్నాయి. మున్సిపాలిటీల పరిధిలోని స్కూల్స్‌లో ఎక్కువగా డొనేషన్లను, ఫీజులను వసూలు చేస్తున్నారు. అది ఒక్కటి. రెండవది, గ్రామీణ ప్రాంతాల్లో చాల మంది నిరుద్యోగ యువతీయువకులు ప్రయివేట్ స్కూల్స్ ఓపెన్ చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పేయింగ్ కెపాసిటీ లేదు. 30,40 రూపాయాల ఫీజును కూడ కట్టలేనటువంటి పరిస్థితి ఉండటం వల్ల అక్కడ టీచర్లుగా పని చేస్తున్న వారికి గిట్టుబాటు కావడం లేదు. కాబట్టి, ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతీ యువకులు నిర్వహిస్తున్న స్కూల్స్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇచ్చే ఆలోచన ఏదైనా ఉందా? అనంతపురం జిల్లాలో 130 అనాథరైజ్డ్ స్కూల్స్ ఉన్నాయని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. కాని నేను పర్సనల్‌గా చూశాను అటువంటివి వందలాది స్కూల్స్ ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో స్కూల్ ఓపెన్ చేయాలంటే, అనంతపురం చుట్టూ వందసార్లు తిరగవలసి వస్తున్నది. దాని కొరకు వారికి ఉన్న ఆస్తులను కూడ అమ్ముకోవలసిన పరిస్థితి కల్గుతున్నది. అట్లా కాకుండా, మీరు గైడ్‌లైన్స్ రూపొందించండి. మీ ఎం .ఇ.ఓ.లను, ఎం .డి.ఓ.లను గ్రామాలకు పంపి, అక్కడికక్కడే పర్మిషన్స్ ఇచ్చేటట్లు చూడండి. ఆ విధంగా అనాథరైజ్డ్‌గా నిర్వహించబడుతున్న స్కూల్స్ వివరాలను మీ రికార్డుల్లోకి తీసుకొని రండి. లేకపోతే విద్యార్థులు చాల నష్టపోయే ప్రమాదం ఉంది.

ఉ 9 . 30

ఒక అనంతపూర్ జిల్లాలోనే కాక, రాష్ట్రవ్యాప్తంగా ఒక మొబైల్ టీం ను ఏర్పాటుచేసి ప్రతి స్కూలును కూడా you please bring them on record.

శ్రీ ఎం వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు డైట్వారీ సర్వే చేసినప్పుడు 130 స్కూల్స్ వరకు ఉన్నాయని తెలిసింది . ఈ సంవత్సరం ఇప్పటివరకు కొన్ని అప్లికేషన్లు వచ్చాయి . అందులో ఇప్పటివరకు 85 స్కూల్స్‌కు పర్మిషన్ ఇచ్చాము . మరో 65 స్కూల్స్‌కు వచ్చే సంవత్సరం అనుమతి కావాలని అడిగారు . దానిని పరిశీలిస్తున్నాము . ప్రభుత్వం ఓపెన్‌స్కూల్స్‌కు అనుమతి ఇచ్చి 10వ తరగతి పరీక్ష రాసుకునే అవకాశం కలిగించాము . గతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని సందర్భంలో 1982 లో చట్టం చేసి ఇటువంటి స్కూల్స్‌మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేకుండా నడిపిన వారిమీద రు 3 వేల నుండి రు 50 వేల వరకు అవసరం అయితే మరో రు 6 వేలు పెనాల్టీ వేసి ఆ రెండు కలిపి కట్టాలని స్ట్రింజెంట్ రూల్ చేశాము . గతంలో ఎప్పుడూకూడా వీటికి సంబంధించి ఒక్కకేసుకూడా పెట్టలేదు . దీనిని అడ్డం పెట్టుకుని అక్కడి అధికారులు డబ్బు చేసుకున్నారు అనే మాట కూడా వాస్తవం . రూల్స్‌కు వ్యతిరేకంగా ఉన్న స్కూల్స్‌ను సపోర్ట్ చేయము . పట్టణాలలో క్యాపిటేషన్ ఫీజు వసూలు చేస్తున్నారు కాబట్టి వీటిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం నుండి స్కూల్స్‌ను

రిజిస్టర్ చేసి మానీటర్ చేయాలని నిర్ణయించాము . రాష్ట్రంలో వున్న 5 సం .ల నుండి 15 సం . ల వరకు పిల్లలను స్కూల్స్‌కు తీసుకురావాలనే లక్ష్యంతో వీటిని రిజిస్టర్ చేసి మానీటర్ చేసి వాటి ఆధారంగా రికగ్నేషన్ ఇవ్వాలనే విధానంతో ముందుకు పోతున్నాము . సరళమైన ఈ నిబంధనలను పటిష్టంగా అమలుచేసి, శాఖాపరంగా స్యూమోటోగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది . ప్రతి హ్యాబిటేషన్‌కు ఒక ప్రైమరీ స్కూలు వంతున 52 వేల స్కూల్స్‌కు అనుమతి ఇచ్చాము . ప్రతి మూడు కిలోమీటర్లకు యుపి స్కూలు, ప్రతి 5 కిలోమీటర్లకు హైస్కూల్సు మొత్తం 12 వేలు ఇచ్చాము . ప్రైవేటువారికి మనం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చే బదులు దానిని మనమే పటిష్టపరచుకునే విధంగా చర్యలు తీసుకుని విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలియజేస్తున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు . ప్రభుత్వం ప్రాధమిక పాఠశాలలను పటిష్టపరుస్తాము , ప్రైవేటు స్కూల్స్ అవసరమే లేకుండా చేస్తామని మంత్రిగారు అన్నారు . ఆ విధంగా చేస్తే చాలా సంతోషం . కానీ వాస్తవాలు కూడా తెలుసుకోవాలి . కొన్ని కుగ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల కంటే చెట్లక్రింద, యువకులు ప్రైవేటుగా నడిపే స్కూల్స్‌కే వెళుతున్నారు . ఇది వాస్తవం కాదా ? వారికి ఏమీ చేయాల్సిన అవసరం లేదని మంత్రిగారు కొట్టిపారేయడం బాధ్యతతో కూడిన మాట కాదు . ప్రభుత్వ స్కూల్స్ పకడ్బందీగా నడవండి . కానీ ప్రైవేటు వారిని డిస్కరేజ్ చేయాల్సిన అవసరం లేదు . డిస్కరేజ్ చేసే మాట ఈ సభనుండి చెప్పడం సరైనది కాదు . పేదపిల్లలు వున్నారు . ఒక హెల్తీ కాంపిటీషన్ చేయాలి , వారిలో పోస్ట్ గ్రాడ్యుయేట్లు పి . హెచ్‌డి చేసినవారు చెట్ల క్రింద స్కూల్స్ నడుపుతున్నారు . వారికి ఏ బిల్డింగు ఇవ్వాలని చెప్పలేదు . వారిని సపోర్ట్ చేయాలని అడుగుతున్నాము .

శ్రీ ఎం వెంకటేశ్వర రావు ః నేను ఎవరినీ డిస్కరేజ్ చేయలేదు . వారికి మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వండి అంటే, అవసరం లేదు . మనమే తీసుకుంటున్నాము . అని చెప్పాను . చట్టం ఎంత గట్టిగా వున్నా, వారు వేరే కార్యక్రమాలు చేయకుండా విద్యాబోధన విషయంలో గతంలో లిబరల్‌గా వున్నారు . ఇప్పుడు మానీటర్ చేయాలి కాబట్టి ఖచ్చితమైన విధానం తీసుకుని వస్తున్నాము . ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటున్నాము . ప్రైవేటు యాజమాన్యాల కంటే మన స్కూల్స్ స్టాండర్ పెంచి క్వాలిఫైడ్ టీచర్స్‌ను ఇచ్చి వారికింటే మన స్కూల్స్ మెరుగైనవిధానానికి తెచ్చి వారిని కంట్రోల్ చేయాలనేది మా ఉద్దేశ్యం . ఆ విధమైనచర్యలు తీసుకుంటున్నాము .

## మహబూబ్‌నగర్ జిల్లాలో చెక్ డ్యాంల నిర్మాణం

ప్రశ్న నెం .16 ( 5205 –కె )

సర్వశ్రీ జి జైపాల్‌యాదవ్, ఎం . చంద్రశేఖర్(జడ్చర్ల), కె . దయకర రెడ్డి – గౌరవనీయులైన చిన్న నీటితరహా , సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః–

అ) మహబూబ్ నగర్ జిల్లాలోని ముఖ్యమైన ఏరులపై చెక్‌డ్యాములు, సబ్ సర్ఫేస్ చెక్‌డ్యాములను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

ఆ) అయితే, ఈ విషయమై సర్వే జరపడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

ఇ) ఆల్వాన్‌పల్లి, దుందుభి నదులపై సదరు డ్యాముల నిర్మాణం చేపట్టి జిల్లాలో డార్క్ ఏరియా అయి మిడ్జిల్ మండలంలో భూగర్భ నీటిమట్టాన్ని పెంచుటకు తీసుకున్న చర్యలేవి ?

**చిన్నతరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి ( శ్రీ కె ఇ ప్రభాకర్ )ః–**

అ) అవునండీ

ఆ) రు 709 .34 లక్షల అంచనా వ్యయంతో 228 చెక్‌డ్యాములను, 11 సబ్ సర్ఫేజ్ డైక్స్‌ను నిర్మించడానికి సర్వే నిర్వహించడమయింది .

ఇ) దుందుభి నదిపై (4 ) సబ్ సర్ఫేజ్ డైక్‌లను, అల్వాన్‌పల్లి వాగుపై 5 సబ్ సర్ఫేజ్ డైక్‌లను ప్రతిపాదించడమయింది . స్థానికంగా వచ్చే ప్రవాహంపై మిడ్జుల్ మండలం, వాస్పుల గ్రామం వద్ద ఒక సడ్ సర్ఫేజ్ డైక్‌ను ప్రతిపాదించడమయింది . పైన పేర్కొన్న నిర్మాణాలన్నింటినీ చేపట్టడమయింది . వీటి పని వివిధ దశలలో కొనసాగుతుంది .

శ్రీజి జైపాల్ యాదవ్ : అధ్యక్షా, రాష్ట్రంలోని పెద్దపెద్ద వాగులపైన ఎన్ని చెక్‌బ్యాంలు మరియు సబ్ సర్ఫేజ్ డైక్‌లు నిర్మాణం చేశారు ? మహబూబ్ నగర్ జిల్లాలో గతంలో ఎన్ని నిర్మించారు ? ప్రస్తుతం ఎన్ని చేపట్టడం జరిగింది ? ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో వర్షపాతం తక్కువ కావడం వలన జిల్లాలో వున్న ఎన్నో మండలాలు దారుణమైన డార్క్ అండ్ గ్రేగా మారిపోయే ప్రమాదం ఉంది . పెద్ద పెద్ద వాగులు ఉంటే నీరు మొత్తం నదులలో కలిసి అక్కడ వున్న రైతులకు సాగునీరు సౌకర్యం లేక భూగర్భజలాలు ఇంకిపోతున్న పరిస్థితి ఉంది . ఉదాహరణకు 17వ జన్మభూమి సందర్భంగా ముఖ్యమంత్రిగారు మా జిల్లాను సందర్శించారు . అప్పుడు దుందుభి నది, ఆలోనిపల్లి వాగు, మన్ననూరు వాగు, అన్నెబోయిన పల్లివాగు, సుద్దపల్లి, ఆర్కపల్లి, ఇరువెన్, రామునిపల్లి, ఇరు కొత్తపల్లి, మాడుగుల, అందుగల, ముదివెన్ను, రావిచేడు, రామకృష్ణాపురం, మడకల్, కాసంపేట, సుందరాపురం వాగులపైన చెక్‌డ్యాంలతో పాటు, సబ్ సర్ఫేజ్ డైక్స్ నిర్మాణం చేయడానికి రైతులు కోరితే ప్రకటించారు . అదేవిధంగా చిన్నచిన్న వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణం చేయడానికి ప్రతిపాదించడం జరిగింది . నేను కోరేది ఈ చెక్ డ్యాంల నిర్మాణానికి పకడ్బందీచర్యలు తీసుకుంటారా ?

శ్రీ కె ఇ ప్రభాకర్ : గౌరవసభ్యులు చెప్పినట్లు మహబూబ్ నగర్ జిల్లాలో ఇప్పటివరకు 11 సబ్ సర్ఫేజ్ డైక్‌లు ఆమోదించడం అయింది . నీటి పారుదల శాఖకు సంబంధించి 6, ఆర్ డబ్ల్యు ఎస్ శాఖకు సంబంధించి 5 ప్రతిపాదించాము . నీటి పారుదల శాఖకు సంబంధించి 6 వివిధ దశలలో ఉన్నాయి . బాలానగర్ మండలంలో అక్కడ కావలసిన ఇసుక లేనందువలన 1 తిరస్కరించబడింది . అదేవిధంగా రాష్ట్రం మొత్తం మీద 342 సబ్ సర్ఫేజ్ డైక్‌లను ఆమోదించాము . అవన్నీ వివిధ దశలలో ఉన్నాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## హైదరాబాదులోని ఫైనాన్స్ కంపెనీలు డిపాజిట్లను చెల్లించకుండుట

ప్రశ్న నెం . 17 (5207-ఎన్)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ(చార్మినార్), అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట), సయ్యద్ సజ్జాద్(కార్వాన్), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకుత్‌పురా) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమచారం తెలియజేస్తారా ?

(అ) గత అనేక సంవత్సరాలుగా శ్రీ సయ్యద్ తారుణ్ అహ్మద్ ఛైర్మన్‌గా ఉన్న హైదరాబాదు లోయర్ ట్యాంకుబండ్ వద్ద అసంజుబీ పరిశ్రమలు దాని శాఖలు ప్రాంజెడ్ కంపెనీలు వంటి ఫైనాన్షియల్ కంపెనీలో మనరాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదు ప్రజలు కోట్లాది రూపాయలు డిపాజిటు చేసిన విషయం వాస్తవమేనా ?

(ఆ) ఆ కంపెనీలు డిపాజిటు మొత్తాన్ని చెల్లించకుండా 1999 నుండి వాటిని మూసివేసిన విషయం కూడా వాస్తవమేనా ?

(ఇ) డిపాజిటర్లు ఒక వెల్ఫేర్ అసోసియేషనుగా ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లి తమ ప్రాయోజనాలను పరిరక్షిస్తూ, అనుకూలమైన ఆదేశాలు పొందినప్పటికీ ఈ కేసు ఒక సంవత్సరం పైబడి హైదరాబాదులోని సిడి వద్ద పెండింగులో వున్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**శ్రీ టి దేవేందర్ గౌడ్:-**

(అ) అవునండీ, 1000 మంది డిపాజిటర్ల నుండి సుమారు 4 కోట్ల రూపాయలను వసూలు చేయడం జరిగింది . ఈ అంకె దర్యాప్తులో మారవచ్చును .

(ఆ) అవునండీ .

(ఇ) అవునండీ . డిపాజిటర్లు ఒక వెల్ఫేర్ అసోసియేషనుగా ఏర్పడి, డబ్ల్యు . పి , నెం . 19520/99 ద్వారా 13 . 10 . 1999 తేదీన ఆంధ్రప్రదేశ హైకోర్టులో ఒక పిటీషను దాఖలు చేశారు . ఇతర 22 మంది డిపాజిటర్లు ఎస్ ఎల్ పి నెం . 490/2001 ద్వారా హైకోర్టు తీర్పును సవాలుచేస్తూ భారత సుప్రీంకోర్టులో పిటీషను దాఖలుచేశారు . 1999, ఆంధ్రప్రదేశ ఆర్థికసంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టాన్ని అనుసరించి చర్య తీసుకోవలసిందిగా పోలీసులను ఆదేశిస్తూ 13 . 7 . 2001 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది . దానిననుసరించి 1999, ఆంధ్రప్రదేశ ఆర్థికసంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం క్రింద అవసరమైన చర్య తీసుకోవడానికి గాను కంపెనీ మేనేజింగు డైరెక్టరు, డైరెక్టర్లు, ప్రమోటర్లు, ఉద్యోగులు, ఇతరుల ఆస్తులను గుర్తించడానికి అనేకమంది పెట్టుబడిదారుల నుండి ఒరిజినలు డాక్యుమెంట్లను సేకరించడానికి సి ఐ డి చర్యలు తీసుకుంటున్నది .

(ఈ) సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఈ కేసు దర్యాప్తు చేసేందుకు సమర్థ అధికారిగా హైదరాబాదులోని సి ఐడి పోలీసు అదనపు డైరెక్టరు జనరలును నియమించడానికి వీలు కల్పిస్తూ, 1999, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టాన్ని 23 . 4 . 2001 తేదీగల హోం (జనరలు –బి ) శాఖ ఎంఎస్ నెం . 193 జి వో ద్వారా ప్రభుత్వం సవరించింది . 1999, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం క్రింద అవసరమైన చర్య తీసుకోడానికి కంపెనీ, ఛైర్మన్, మేనేజింగు డైరెక్టర్లు, ప్రమోటర్లు, ఉద్యోగులు, ఇతర ఆస్తులను గుర్తించడానికి చర్యలు కొనసాగించడం జరుగుతున్నది .

ఉ.9.40

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, already one year has elapsed since the Supreme Court of India had given its direction and at the same time the Government of Andhra Pradesh had issued the Government Order Ms.No. 193, Home (Genl.B) Dept., 23-08-2001. I would like to know from the Hon'ble Minister for Home as to what steps have been taken by the Government under the Andhra Pradesh Protection of Depositors of Financial Establishment Act, 1999 to attach the properties of the companies viz., the Asanzubi Industries, who have committed financial frauds; whehter any chargesheet has been filed agaisnt that company. Various other financial companies, apart from the Azanzubi Industries, are also involved in fradulent activities. Thousands of innocent people who have trusted these companies, are suffering now due to the fradulent activities committed by these companies. They are on bail now.

SRI T.DEVENDER GOUD: Madam Speaker, in this particular case there is a delay because many people have approached the Single Bench of High Court and then again approached the Division Bench and it gave some direction. Upon the direction of the Division Bench, some of them have gone to Supreme Court of India, I totally agree with what the Hon'ble Member has said just now. But, unfortunately, these companies are not covered under the existing legislation. However, the police have registered a case under Sections 420 and 409 of Cr.P.C. and the necessary investigation is also

going on. The only problem is that these companies did not cover under the existing legislation. Even then, necessary investigation is going-on.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I know that these companies did not come under the existing legislation. But, the Supreme Court of India had given a direction. The Hon'ble Minister for Home has very categorically stated in his answer that as per the directions of the Supreme Court, the Criminal Investigation Department is making efforts to collect the voluminous original documents from several investors, to identify the properties of the Company, M.D., Directors, Promoters, employees and others and to take necessary action under the Andhra Pradesh Protection of Depositors of Financial Establishment Act, 1999. But, more than an year has already elapsed since the Supreme Court gave its direction. So far no action is initiated against these companies. Let the august House know as to what action is going to be initiated by this government against the people who committed fradulent activities.

SRI T.DEVENDER GOUD: Madam Speaker, when this particular case came up before the Supreme Court of India for hearing, they thought that it is covered under the existing legislation and gave its direction. We are filing revision petition before the Supreme Court. As I have just now said, necessary invesgitation by the police is going on and the cases have also been booked against them under the relevant sections.

## ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు అవినీతి చర్యలు

ప్రశ్న నెం. **18(5206-X)**

S.Sri Y.S. Rajasekhar Reddy(Pulivendula), P. Kista Reddy(Narayankhed) and G.Chinna Reddy - Will the Minister for Agriculture be pleased to state:

a) whether it is a fact that the Managing Director, Andhra Pradesh State Seeds Development Coprporation Limited is indulging in corrupt practices in purchase of Gunny Bags and favouring some persons in allotment of seeds causing hardships to ryots and huge loss to the Corporation;
b) whether it is also a fact that to shield his corrupt activities he is causing hardships to the officials of the Corporation by transferring and suspending them;
c) whether it is also a fact that the Managing Director, instead of taking steps for Breeding the seeds is purchasing the inferior quality seeds from some private traders and labling them as officials seeds and minting money; and
d) If so, the action taken in this regard?

**MINISTER FOR AGRICULTURE (SRI VADDE SHOBANADREESHWAR RAO):-**

a) Certain lapses have been notices in respect of purchase procedures of Gunny Bags. However, no prima facie irregularity has been noticed in allotment of seeds.
b) No, Madam.
c) No, Madam,
d) Government have directed the Deputy Secretary, Agriculture & Cooperation Department to report names of all employees responsible and the material basis for initiating further proceedings in the matter.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్, ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్. ఎం.డి.గారు పొరపాటు చేసారని మేము చెప్పాము. మంత్రిగారు మాట్లాడుతూ ఎంప్లాయీస్ చేసారని చెబుతున్నారు. ప్రైమాఫసీ ఎస్టాబ్లిష్ అయింది ఈ కేసులో. జరిగిన పొరబాట్లు ఎంప్లాయీస్ చేసారని చెప్పి మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. Let the Minister give proper reply.

MADAM SPEAKER: After 9.30 a.m., there will be only single supplementaries.

(శ్రీ పి.లక్ష్మయ్య, డా. ఎం.వి.మైసూరా రెడ్డి మాట్లాడేందుకు ప్రయత్నించారు)

డా. జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, సభ్యుల ఆందోళన చూస్తే, ఈ ప్రశ్నకు ఎంత ప్రాముఖ్యత వుందో దయచేసి తమరు గుర్తించాలని కోరుతున్నాను. మొదటి ప్రశ్నకు సమాధానంలో గౌరవ మంత్రిగారు గోనెసంచుల కొనుగోళ్ల విషయంలో కొన్ని లోపాలు జరిగినట్లు గుర్తించామని చెప్పారు. ఆ లోపాలు ఏమిటో సభకు తెలియజేయాలని వారిని కోరుతున్నాను. ఏదైనా ఒక పబ్లిక్ రంగ సంస్థ ఎం.డి. కి టెండర్లు లేకుండా రు.1.18 కోట్ల విలువైన గోనెసంచులను కొనడానికి అధికారం వుందా ? అదే విధంగా రెండవ ప్రశ్నలో, ఆయన అవినీతి చర్యలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్యోగస్థులను బదిలీలు చేస్తూ, సస్పెండ్ చేస్తూ, వారిని వేధింపులకు గురి చేస్తున్న విషయం వాస్తవమేనా అంటే 'లేద'ని సమాధానం చెప్పారు.

25 మంది ఉద్యోగస్థులను సస్పెండ్ చేసారు. కారు డ్రైవర్ వంటి 100 మంది చిన్నచిన్న ఉద్యోగస్థులను రాష్ట్రంలో ఒక మూల నుంచి మరొక మూలకు బదిలీలు చేసారు. ఆదిలాబాదులో పనిచేసే వారిని శ్రీకాకుళం జిల్లాకు బదిలీలు చేసారు, వారిని చాలా వేధింపులకు గురి చేస్తున్నారు. ఇక మూడవ ప్రశ్న అయిన విత్తనోత్పత్తి విషయంలో కూడా గౌరవ మంత్రిగారు తమ సమాధానంలో 'లేదండి' అని చెప్పారు. 1976లో సీడ్స్ కార్పొరేషన్‌ను ఏ ఉద్దేశ్యాలతో ప్రారంభించారో ఆ ముఖ్య ఉద్దేశ్యాలను దయచేసి మంత్రిగారు చెప్పాలని కూడా నేను కోరుతున్నాను.

యూనివర్సిటీలో జరిగిన రీసెర్చ్ ద్వారా వచ్చిన బ్రీడర్ సీడ్‌ను సీడ్స్ కార్పొరేషన్ తీసుకొచ్చి ఇక్కడ రైతుల ద్వారా మల్టిప్లై చేస్తే అది ఫౌండేషన్ సీడ్ అవుతుంది. ఆ ఫౌండేషన్ సీడ్‌ను లార్జ్ స్కేల్‌లో మిగతా రైతులకు ఇచ్చి, సర్టిఫైడ్ సీడ్ తయారు చేసి, ప్రాసెస్ చేసి, బ్యాగ్‌లలో నింపి, నాణ్యమైన సీడ్‌ను రైతులకు ఇచ్చేది పోయి, సీడ్స్ కార్పొరేషన్ వారికి ఇష్టమొచ్చిన కంపెనీ నుంచి సీడ్ ప్రొక్యూర్ చేసి, దానికి నాణ్యత వుందో లేదో కూడా చూడడం లేదు. ఈనాడు టెండర్లలో పార్టిసిపేట్ చేయని, ఇ.ఎం.డి. కట్టని వారు కూడా సీడ్స్ ప్రొక్యూర్ చేసి పంపించడం జరుగుతోంది. ఒక్క గన్నీ బ్యాగ్స్ విషయంలోనే రు.33 లక్షల మేరకు కుంభకోణం జరిగింది. సీడ్స్ విషయంలో కూడా 'సమాఖ్య' అనే సంస్థ నుంచి ఈ రోజు డి.పి.టి. 5024 వరి విత్తనాలను ప్రొక్యూర్ చేసారు.

అదే విధంగా రాయలసీమలో వేరుసెనగ విత్తనాలు సప్లై చేసే విషయంలో మార్కెట్‌లో ఒక కిలో కేవలం రు.14, రు.16 లకే దొరుకుతుంటే, కిలో రు.18 లకు కొంటున్నట్లుగా చూపించి, రైతులకు ఒక క్వింటాల్‌ను రు.2400 లకు అమ్ముతున్నట్లుగా చూపించారు. ప్రభుత్వం ఇచ్చే రు.400 సబ్సిడీని తీసివేసి మార్కెట్‌లో దొరికే రు.1600 లకే రైతులకు ఇవ్వడం జరిగింది. రు.5 కోట్ల సబ్సిడీ ఈ మాదిరిగా మిస్‌యూజ్ అయింది.

అందుకని, దయచేసి గౌరవ మంత్రిగారు రైతుల సంక్షేమాన్ని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే ఎం.డి. గారి క్వాలిఫికేషన్ ఏమిటో ఒక్కసారి చెప్పమని కూడా కోరుతున్నాను. ఆయన క్వాలిఫికేషన్ బి.టెక్. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించని వారు, వ్యవశాయ శాఖకు సంబంధించని వారు, వ్యవసాయంతో ఎటువంటి సంబంధం లేని వారు. వారికి వుండే ఒకే ఒక క్వాలిఫికేషన్ ఏమిటంటే వారు గౌరవ మంత్రిగారి దగ్గర కొంత కాలం పి.ఎస్.గా పని చేసారు. వారు వ్యవసాయంతో సంబంధం లేకుండా, ఈ డిపార్ట్‌మెంట్ పైన అవగాహన లేకుండా వున్న వ్యక్తి. అటువంటి ఆయన పైన ఎటువంటి చర్యా తీసుకోవడం లేదు.

దీనినిబట్టి ఎం.డి. గారి చర్యలతో మంత్రిగారికి కూడా సంబంధం వుందేమోనని మేము అనుకోవలసి వస్తుంది. ఆ విషయం కూడా మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. దీనిపైన ఒక సమగ్రమైన విచారణ జరగవలసి వుంది కనుక ఒక హౌజ్ కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు : అధ్యక్షా, బ్యాగ్స్ పర్చేజ్ విషయంలో వున్న లోపాలు ఏమిటని చిన్నా రెడ్డి గారు అడిగారు. ప్రధానంగా టెండర్ల ప్రక్రియ ద్వారా వాటిని కొనుగోలు చేయవలసిన అవసరం వుంది.
ఉ.9.50

మనం సాధారణంగా అడాప్ట్ చేసే ప్రొసీజరు అది. ఇక్కడ రెండు సైకిల్స్‌లో బ్యాగ్స్‌కి టెండర్ పిలచారు.

( అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ :- విజిలెన్స్ రిపోర్టు గురించి చెప్పండి.

( అంతరాయం )

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- ముందు మీరు వినండి. చెప్పేది వినకపోతే ఎట్లా? Either you reply or I will reply. మీరు విన్న తరువాత అడగండి. మేడమ్ స్పీకర్ గారు అనుమతిస్తే మీరు పది మంది అడిగినా సమాదానము చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు ఓపిక పట్టండి. 30 మరియు 40 కేజీల బ్యాగ్స్‌ని కొనుగోలు చేయడానికి టెండర్లను పిలిచారు. 30 కేజీల డి.డబ్ల్యు. టార్పాలిన్ క్యాన్వాస్ బ్యాగ్స్‌కి సంబంధించి 9.10.2001న ప్రముఖ దిన పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి టెండర్లను పిలిచారు. ఈ ప్రకటన ఆధారంగా ఐదుగురు అప్లయి చేసుకొన్నారు. 17.10.2001న టెంటర్లు తెరిచారు. 1.11.02న సబ్ కమిటి మిటీంగ్స్‌లో ఆ వచ్చిన 5 టెండర్లలో మూడింటిలో స్పెసిఫికేషన్స్‌కి అనుగుణంగా లేవు. దీంట్లో కనీసం రిక్వయిర్‌మెంట్ ఫుల్‌ఫిల్ కాలేదు. మరో రెండింటిలో ఇ.ఎమ్.డి. కట్టలేదు. అందువల్ల కమిటి ఈ టెండర్లను క్యాన్సిల్ చేసింది. 22.12.02న ఎ.పి.ఎస్.డి.సి. బోర్డు మీటింగ్ జరిగింది. అందులో ఎమ్.డి. నుండి మ్యాన్యుఫాక్చరర్స్ నుండి పర్చేజ్ చేయాలని తీర్మానం చేశారు. మొట్ల మొదటగా టెండర్లను క్యాన్సిల్ చేసినప్పుడు షార్ట్ టెండర్లను పిలవాల్సి ఉండేది. రెండవది, బోర్డు తీర్మానం ఆథరైజ్ చేసినప్పుడు, ఆ కంపెనీకి వెళ్లి చూసిప్పుడు ఒక్క మ్యానుఫ్యాక్చరర్ వద్దకే వెళ్లి చూసి వచ్చి సరిపెట్టుకోకుండా ఇతర మ్యాన్యుఫాక్చరర్స్ వద్దకు వెళ్లి చూసి అల్టిమేట్‌గా కొటేషన్స్ తెచ్చుకోవడమో, టెండర్లను పిలవడమో చేసి తీసుకోవలసి ఉండేది. That is the procedural lapse that has occurred. కానీ, దీంట్లో, గౌరవ సభ్యులు 33 లక్షల రూపాయల నష్టం వచ్చినట్లు చెప్పారు. టెండర్లలో ఎవరైతే ఇ.ఎమ్.డి. కట్టలేదో వారు 16 రూపాయల చొప్పున కోట్ చేశారు. అది అక్టోబరు 2001లో జరిగింది. ఇది ఫిబ్రవరి 2002లో జరిగింది. సాధారణంగా అన్ని బ్యాగ్స్ ప్రైస్ డిటర్‌మిన్ చేసేప్పుడు ఆవరేజ్‌గా మెటిరియల్ కాస్ట్ కాంపొనెంట్, ప్రైసెస్ డిటర్మిన్ చేసి, ఆవరేజీ కాస్ట్ కాంపొనెంట్ ఎంత, ఆవరేజీ సెకండరీ కాస్ట్ కాంపొనెంట్ ఎంత ఉంది వంటివి చూసి మెటీరియల్ ఆవరేజి రామెటీరియల్ కాస్ట్ 83 శాతం ఉంటుంది. సెకండ్‌ది 17 శాతం ఉంటుంది. బులియన్ మార్కెట్ లాగానే, ఆల్ ఇండియాలో ఉన్న ట్రేడ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ మొత్తం బులెటిన్ రిలీజ్ చేస్తుంది. వారు కొన్న రామెటీరియల్ కాస్ట్ ఎట్లా ఉంది....

(అంతరాయం )

నాగేందర్ గారు మీకు ఏమి తెలుసండి. మీరు ఎవరో మనుషులను దృష్టిలో పెట్టుకొని మాట్లాడకండి.

శ్రీ డి.నాగేందర్ :-మేడమ్, వారిని స్ట్రైట్‌గా చెప్పమనండి. విజిలెన్స్ వారు నివేదికి ఇచ్చారు. ఇ.ఎమ్.డి. తీసుకొని అడ్వాన్స్ ఇచ్చారు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, రా మెటీరియల్ కాస్ట్ పెరగడం వల్ల 95 పైసలు పడింది. అంతకు ముందున్న స్టిచ్చింగ్ ప్రాక్టీసెస్ వల్ల బ్యాగ్స్ పాడౌతున్నాయి. జూట్ బ్యాగ్స్‌ని ట్వైన్‌తో స్టిచ్చింగ్‌కి 20 పైసలు, సి.ఎస్.టి అడీషనల్ కాంపోనెంట్‌కి 5 పైసల చొప్పున పడింది.

(అంతరాయం )

నేను వాస్తవాలు చెపుతుంటే మీరు వినకపోతే ఎట్లా? మీకు నచ్చే విధంగానే చెప్పాలంటే ఎట్లా? I speak only facts. మీరేదో రాంగ్ ఇన్ఫర్మేషన్‌ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడకండి. I am not here to shield anybody. ఆ విధంగా జరిగింది.

శ్రీ డి.నాగేందర్ :- ఆ కంపెనీ ఎవరిదో చెప్పండి. 38 లక్షల రూపాయలు అడ్వాన్స్ పే చేశారు. అవి ఎందుకు చేశారో స్ట్రైట్ గా చెప్పండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- నాగేందర్‌గారు మీకేమి తెలుసండి. కూర్చోండి. చిన్నారెడ్డి గారు అడిగిన విషయాల గురించి నేను చెపుతున్నాను. ఆ బ్యాగ్స్ కొనుగోలు సందర్భంగా 50% of the value of the total material has been paid as advance to the supplier, usually which will not be paid. అందువల్లనే విజిలెన్స్ యింక్వయిరీ జరిగింది. విజిలెన్స్ యింక్వయిరీ స్పెసిఫిక్‌గా రాలేదు. జనరల్ కామెంట్స్ వచ్చాయి. suggestions for further improvement వచ్చాయి. మా శాఖ పక్షంలో ఒక నిర్ధిష్టమైన యాక్షన్ తీసుకొనేప్పుడు, అది పిన్ పాయింట్ చేసి దీనిపైన యాక్షన్ తీసుకొనే నిమిత్తం డెప్యూటీ సెక్రెటరీని పదిరోజుల్లో రిపోర్టు ఇవ్వమని చెప్పాము. We will initiate all the necessary disciplinary action against the concerned people in whatever position they may be.

డా. జి.చిన్నారెడ్డి :- అధ్యక్షా, 2000-01 సంవత్సరంలో ఈ బ్యాగ్స్ ధర రూ. 12.51 పైసలు ఆ మాదిరిగానే కొన్నారా? ఇప్పుడున్న ధర, ఆ తరువాత సంవత్సరానికి మహారాష్ట్రా వారు సేమ్ క్వాలిటీ ఉన్న బ్యాగ్స్‌ని రూ. 13.75 పైసలకు కొన్నారు. 5 కంపెనీలు టండర్లలో పాల్గొన్నాయని చెప్పారు. ఇ.ఎమ్.డి. కట్టిన వారి క్వాలిటీ సరిపోలేదు. మిగతా రెండు కంపెనీల క్వాలిటీ సరిపోయింది గానీ, ఇ.ఎమ్.డి. కట్టలేదు. వీటిని పరిశీలిస్తే మాట్లాడుకొని చేసుకొన్నట్లు ఉందని మనవి చేస్తున్నాను. ఏదైతే ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో బ్రిటీష్ వారు మన దేశాంపై పెత్తనం చెలాయించారు. మన దేశాన్ని పాలించారు. అదే పేరుతో (ఈస్ట్ ఇండియా కంపెనీ) హెడ్ క్వార్టర్స్ ఏలూరుగా పెట్టుకొని బ్యాగ్స్ కొన్నారు. ట్రాన్స్‌పోర్టు మాత్రం కోల్‌కత్తా నుండి చూపించారు. కొన్నది ఏలూరులో ట్రాన్స్‌పోర్టు కోల్‌కత్తా చూపించి ఛార్జీలు వేయడం జరిగింది. క్వాలిటి విషయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లైస్‌కి పంపి క్వాలిటీ టెస్ట్ చేస్తారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఏలూరు నుండి టెక్స్‌టైల్స్ కమిటి కంపెనీ ల్యాబొరెటరీస్, హెదరాబాద్‌కి పంపిస్తే క్వాలిటీ బాగా ఉందా, లేదా అన్న విషయాలు చెప్పలేదు. వారు పొడుగు, లావు ఇంత ఇంత ఉన్నాయని చెప్పారు.
ఉ.10.00

ఇందులో పూర్తిగా తప్పులు జరిగాయి, చాలా పెద్దయెత్తున తప్పులు జరిగాయి. పి.ఎ.సి. మీటింగ్‌లో అగ్రికల్చర్ సెక్రటరీగారు కూడా చెప్పారు. When once the tender is called and if due to any reason either for technical or

otherwise, prices are not satisfactory, the only course open to the authorities is to call for re-tender. It should not have happened when you have taken the material from only one person. I still repeat that the same is the procedure and that if the tender is cancelled for any reason, the only course open to the authorities is to call for re-tenders. Either the Committee or the Board cannot authorise him to take the material from one individual person. It should not have been done. అని సెక్రటరీగారు క్లియర్‌గా రిపోర్ట్‌లో చెబుతున్నారు. బోర్డ్‌గాని, పర్చేజ్ కమిటిగాని ఎమ్.డి.ని ఆథరైజ్ చేయటమంటూ ఉండదు. రీటెండర్ పిలవాలి, లేదంటే షార్ట్ టెండర్ పిలవాలి. రూల్స్ బైపాస్ చేశారు. దాదాపు రూ.30 లక్షలకు పైబడిన అవినీతి జరిగింది. ఆఫీసులో ఉండే కార్లలో రెండు కార్లు వారి పేరుతో తిరుగుతున్నాయి. ఆ రెండు కార్లు ఒకే వ్యక్తి పేరుమీద తిరుగుతున్నట్లు లాగ్ బుక్‌లో ఉంది. ఒక కాలు ఒక కారులో మరొక కాలు మరొక కారులో వేసి తిరుగుతున్నారేమో. ఈ విషయాలన్నింటిపై ఎప్రాప్రియేట్ ఎంక్వయిరీ వేయించాలి, హౌస్ కమిటి వేయాలి. మంత్రివర్యులు మాట్లాడుతూ ఎంక్వయిరి జరుగుతోందని చెబుతున్నారు. డి.ఎస్. స్థాయిలో ఉండే వ్యక్తిచేత ఎంక్వయిరి చేపిస్తున్నారు. అది కూడా ఎమ్.డి.పైన కాకుండా మిగిలిన ఉద్యోగస్తులపై ఎంక్వయిరి చేపిస్తున్నారు. తప్పులు చేసింది ఎమ్.డి. అయితే మిగిలినవారిపై ఎంక్వయిరీ చేపిస్తామని చెప్పటం బాధ్యతారహితమైన సమాధానమే. దయచేసి హౌస్ కమిటీకి ఒప్పుకోండి, తప్పులన్నీ బయటకు వస్తాయి. వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని, హౌస్ కమిటి వేయాలని కోరుతున్నాను.

SRI VADDE SOBHANADRESWARA RAO: Madam Speaker, with all due respects to Dr. G. Chinna Reddy, my good friend, I am sorry, మీకు అంతకుముందు సరైన ఇన్ఫర్మేషన్ చెప్పలేదు. For the first time, ఈ క్వాలిటి పెరామీటర్స్ విషయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లైస్ దృష్టికి తీసుకువెళ్లటం .

(అంతరాయం)

డా. జి. చిన్నారెడ్డి: విజిలెన్స్ కమిటి రిపోర్ట్ చూడండి, ఆ రిపోర్ట్ చదవమంటే మొత్తం చదవటానికి నాకెటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: చిన్నారెడ్డిగారూ, వినండి.

శ్రీ డి. నాగేందర్: చదువుకోకుండా మాట్లాడితే ఎట్లా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: నాగేందర్, రిపోర్ట్ మావద్దా ఉంది, మీ వద్దా ఉంది. మేము చదువుకున్నవాళ్లమే, మీరూ చదువుకున్నవారే. దయచేసి, let us not politicize the issue. మేడమ్ స్పీకర్, విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్‌లో క్వాలిటి పారామీటర్స్ టెస్టింగ్, శాంపుల్స్ టెస్టింగ్, అదేవిధంగా ప్రీషిప్ట్‌మెంట్ మొదలగునవి విషయాలను ఆలోచించేప్పుడు సరైన పద్ధతులు కొన్ని పాటించలేదు, కొన్ని నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ పెట్టుకోలేదు. కొన్ని రాష్ట్రాల్లో అట్లానే జరుగుతోంది. ఇక్కడ కూడా అట్లానే చేస్తుంటే వాటిని నివారించటానికి మంచి కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ కొన్ని చేశారు. వారు చెప్పినట్లు ఒకరిద్దరు కాదు అయిదుగురు కోట్ చేశారు. All are from Kolcatta చేశారు. దీంట్లో కూడా కొల్యూడ్ అయ్యారని చెప్పటం సరికాదు. రీటెండర్, షార్ట్ టెండర్స్ పిలవకుండా డైరెక్ట్‌గా పర్చేజ్ ఆర్డర్ ఇవ్వటం, ఎడ్వాన్స్ చేయటం అనేవి ప్రధానమైన లోపాలు.

SRI D. NAGENDER: Then what action you have initiated? మంత్రిగారే చెబుతున్నారు, he is accepting.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: సమాధానం వినటానికి ఓపిక లేకపోతే ఎట్లా? Including M.D., ఎవరైనా, if they are found guilty, definitely we will take action.

SRI D. NAGENDER: You are trying to protect the M.D.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: విజిలెన్స్ రిపోర్ట్ తమరికి కావాలంటే ఇస్తాను. రిపోర్ట్‌లో జనరల్ ఫైండిగ్స్ చెప్పారు తప్ప స్పెసిఫిక్‌గా ఫలానా ఆఫీసర్ ఫలానా తప్పు చేశాడని అందులో లేదు. ఛార్జిషీట్ పెట్టేప్పుడు స్పెసిఫిక్‌గా ఫలానా వారు ఫలానా తప్పు చేశారని చెప్పవలసిన అవసరం ఉంటుంది. We are very keen to put an end to such type of procedural lapses in future. ఇటువంటివి జరగకుండా పర్చేజెస్ సక్రమంగా జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎంప్లాయీస్‌కు సంబంధించి చాలా లెంగ్తీ ఇన్ఫర్మేషన్ ఉంది. కావాలంటే చిన్నారెడ్డిగారికి పంపిస్తాను. You can let them interact with him.

శ్రీ డి. నాగేందర్: మంత్రిగారి సమాధానం సరిగాలేదు. He just trying to protect the M.D.

(ఈ సందర్భంగా గౌరవసభ్యులు శ్రీ డి. నాగేందర్ వెల్‌లోకి వచ్చి " We want House Committee" అని నినాదం చేశారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఇంకా చాలా అక్రమాలు ఉన్నాయి. ఎమ్.డి.వల్ల రైతులు నష్టపోతున్నారు. విత్తనాలు, సబ్సిడీ సక్రమంగా దొరకటంలేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: రూ.5 కోట్లవరకు తిన్నాడు.

(గౌరవసభ్యులు శ్రీ డి. నాగేందర్ తనకు కేటాయించిన సీటులో ఆసీనులయ్యారు)

SRI VADDE SOBHANADRESWARA RAO: With all due respects, I am saying that the information given to the Hon'ble Members by some quarters is very wrong. This august House is supposed to be informed of the factual position. It should not be misled. The Government is not trying to shield anybody. There is no need for it. Vigilance Report is very very clear wherein there was no specific mention about any officer found guilty.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మంత్రిగారు ఎమ్.డి.ని వెనకేసుకు వస్తున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: స్పీకర్‌గారూ, ఇప్పటికి బయటకు వచ్చింది సంచుల గొడవ మాత్రమే. ఇది కాకుండా ఇంకా చాలా ఉన్నాయి. నాణ్యత లోపించిన విత్తనాలను సరఫరా చేయటంలో ఎ.పి. సీడ్స్ కార్పొరేషన్ ఘనకీర్తిని ఆర్జించినది. కృష్ణాజిల్లాలోని జి.కొండూరు మండలంలో, మైలవరం నియోజకవర్గం అనుకుంటాను, జిల్లా మాత్రం మంత్రిగారిదే, వెల్లటూరులో 150 ఎకరాల్లో వరినాట్లు పడలేదు. ఎ.పి.సీడ్స్ కార్పొరేషన్‌వారు సరఫరా చేసిన విత్తనాల్లో కనీసం 10% కూడా మొలకెత్తలేదు.

ఉ.10.10

రైతులు అడిగితే ప్రాపర్ రిప్లయి కూడా లేదు. స్పూరియస్ సీడ్సు అనేది ఒకచోటే కాదు రాష్ట్రం మొత్తం మీద వెల్లువెత్తున్నాయి రిపోర్ట్సు ఉన్నాయి. రైతులకు ఇంత తీవ్రమైన ఆందోళన వుంటే ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటే ఈ ఆత్మహత్యలు కారణం వీరే అవుతుంటే చాలా సీరియస్ ఇస్యూ, తప్పనిసరిగా ఎర్‌రెగ్యులారిటిస్ జరిగాయని ఈ హౌస్‌లో ఒప్పుకున్నారు. ఇప్పుడు మీ అందరి ముందు మేనేజింగ్ డైరక్టర్ ద్వారా ఇర్రెగ్యులారిటీస్ అనే విషయాన్ని నిర్ద్వంద్వంగా ఒప్పుకున్న తరువాత అడ్వాన్సులు

ఇవ్వడంలో, ప్రాపర్‌గా టెండరింగ్ ప్రొసీజర్ లేకుండా ఆర్డర్సు ప్లేస్ చేయడంలోఈ రెండింటికి కూడా ఎర్రెగ్యులారిటీస్ జరిగిందని ఒప్పుకున్న తరువాత ప్రైమా ఫేసీ ఇంకా ఏమి కావాలండీ, వెంటనే ముందు సస్పెండు చేయండి. గోతాలు ఒక్కటే కాదు, విత్తనాల సమస్య చాలా ఎక్కువ వుంది. లక్షల రకాల కుంభకోణాలు, కోట్లరకాల కుంభకోణాలు జరిగాయి. అన్నిటికంటే ముఖ్యంగా ఈ పర్టిక్యులర్ మేనేజింగ్ డైరక్టర్ ఇంతకుముందు ఈ మంత్రిగారి దగ్గర పర్సనల్ సెక్రటరీగా పనిచేశారు. ఇతనికి ఏ విధమైన అగ్రికల్చర్ నాలెడ్జి లేకపోయినా కూడా, ఒక ఇంజనీర్‌ను సీడ్స్ డెవలప్‌మెంటుకార్పొరేషన్‌కు ఎం .డి.గా వేయడమే ఒక తప్పు అయితే, ఇతని మీద ఎలిగేషన్సు పుంకాలు, పుంకాలుగా కొన్ని మాసాలుగా కొన్ని సంవత్సరాలుగా వస్తున్నా ఇతన్ని కంటిన్యూచేయడం చాలా తప్పు. ఇది పూర్తిగా బయటకు రావాలంటే విత్తనాలకు సంబంధించిన అన్నీ రకాలైన కుంభకోణాలు ఎక్కడెక్కడ జరిగాయో ప్రతిది బయటకు రావాలంటే హౌస్ కమిటి వేయక తప్పదు. ఇది మేము ఒక్కరమే కాదు అడుగుతున్నది. బిజెపి, సిపిఐ (ఎం) ఎంఐఎం, టిఆర్ఎస్, హౌస్‌మొత్తం ఆల్‌మోస్టు ఏకాభిప్రాయంగా వుంది. ఇందులో ఏమాత్రం తేడాలేదు. మీరు వెంటనే మంత్రిగారికి ఆదేశాలు ఇచ్చి హౌస్ కమిటికి ఒప్పించే ఇప్పించే ఏర్పాటు చేయించాల్సిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, లోగడ జరిగినటువంటి చర్చల సంద ర్భంగా గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు ప్రస్తావించినటువంటి విషయాలు చాలా కూలంకషంగా చర్చించడం జరిగింది. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే సీడ్స్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేస్తావుంది. In no other State, there is Memorandum of Understanding to protect the interests of the farmers. ఫార్మర్స్ ఇంటరెస్టు ప్రొటక్టు చేయడానికి వేరే ఏ రాష్ట్రంలోను కూడా లేదు. మీరు అధికారంలో ఉండగా ఏమి చేశారో ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. లోగడ చాలా వివరంగా చెప్పాను. ఈరోజు మేము ఫార్మర్స్‌ని ఎడ్యుకేట్ చేశాము. మెమొరాండమ్ఆఫ్ అండర్ స్టాడింగ్ గురించి ఇప్పుడు వారు చెప్పిన కంప్లైంట్సుతో సహా ఎక్కడ ఏ రైతుకి జెర్మినేషన్ సరిగా రాకా రైతు నష్టపోతే అతను కంప్లైంటు చేస్తే అతనికి మళ్లీ సీడ్సు ఇచ్చి మళ్లీ వ్యవసాయ ఖర్చులు ఇచ్చి చేసింది ఇట్ ఈజ్ దిస్ గవర్నమెంటు. అట్లాగే ఇంకొక మాట కూడా చెబుతున్నాను. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అక్కడ వున్న మంత్రులను, ముఖ్యమంత్రులను కనుక్కొని తెలుసుకోండి. ఇంకొక విషయం కూడా చెబుతున్నాను. జెనటిక్ ఇంప్యూరిటీవలన రైతుకి పంట నష్టం చేకూరితే ఆ పంట నష్టాన్ని మదింపుచేసి ఇచ్చేటటువంటి కార్యక్రమం కూడా మా గవర్నమెంటు చేసింది. ఆ విధంగా కోట్ల రూపాయలు రైతులకు ఇప్పించడం జరిగింది. క్రిందటిసారి రాజశేఖరరెడ్డిగారు ప్రస్తావించారు. అప్పుడు కూడా నేను చెప్పాను. రాష్ట్రం మొత్తం మీద ఎన్నో లక్షల క్వింటాళ్ళ సీడ్సు రైతులు ఉపయోగిస్తున్నారు. అందులో సీడ్సు డెవలప్‌మెంటు కార్పొరేషన్, ప్రయివేటు కంపెనీలు మనం ఇస్తావున్న వాటిలో ఎంత సీడ్సు మీద కంప్లైంట్ వచ్చింది, ఎంత పర్శంటేజ్, ఎంత ఎమౌంట్ నష్టపరిహారం ఇచ్చాము. ఆ వివరాలు కూడా చెప్పాము. అందువల్ల నేను వాటిని కూడా రిపీట్‌చేసి మీరు ఇచ్చినటువంటి విలువైన సమయాన్ని తీసుకోవాలని అనుకోవడం లేదు. We are not here to shield any body. ఏదైనా పొరపాటు జరిగితే ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని మరీ, మరీ చెప్పాను. What is it that they want, I do not understand. విజిలెన్సు కమీషన్ రిపోర్టు వాళ్ల దగ్గర వుంది. దాంట్లో వివరంగా ఫలనా వ్యక్తివల్ల తప్పు జరిగిందని అందులో వుంటే ఇప్పుడే యాక్షన్ తీసుకోవచ్చు. దయచేసి అర్థం చేసుకోండి, ఆల్‌రెడీ ఇందాక చెప్పాను. We are here to find out specifically as to who is involved. దాని కోసం 10 రోజుల లోపల వీలైతే హౌస్ ఎడ్జెర్న్ అయ్యే లోపల మళ్లీ సమాచారం తెప్పించి గౌరవ సభ్యులకు తెలియపరుస్తాను.

డా.ఎం . వి. మైసూరారెడ్డి(కమలాపురం):స్పీకర్ మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్,రూలు 204........... ఇప్పుడు ఈ సమస్య పిఏసి ముందర కొంత ప్రస్తావన కూడా వచ్చింది. అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఆడిట్ అబ్జక్షన్ ఉన్నది ప్రస్తావన వచ్చింది.

మేడమ్ స్పీకర్: రూలు 204 క్రింద చెప్పండి

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఈ సబ్జెక్టు మీద టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సు మీద కమిటి ఛైర్మన్‌గారికి డైరక్షన్ ఇస్తే మీకు రిపోర్టు సబ్‌మిట్ చేస్తాము.

మేడమ్ స్పీకర్: డైరక్షన్ ఇవ్వలేము కదండి.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, రూలు 204 వుంది, ఈ సబ్జెక్టు ఆల్‌రెడీ పిఎసిలో ప్రస్తావన వచ్చింది. Speaker may, from time to time issue such directions to the Chairman of the Committee.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, ఖరీఫ్ సీజన్ మొదలు రాష్ట్రంలో కంది విత్తనాలు అవసరం పడితే కంది విత్తనాలు సేకరణ జరగలేదని గౌరవ మంత్రివర్యులు మేనేజింగ్ డైరక్టర్‌ను పిలిపించి కోపడడం జరిగింది. కార్పొరేషన్ సరిగా పనిచేయడం లేదని సీజన్ మొదలు అయినది ఎం .డి. పైన కోపడ్డారని నేను మనవిచేస్తున్నాను. మొన్న పిఎసిలో మీటింగ్‌లో తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవ సభ్యులు బుచ్చయ్యచౌదరిగారు, అచ్చంన్నాయుడుగారు ఏమి మాట్లాడారో ఒకసారి చదువుతాను. కేవలం సీడ్సు కార్పొరేషన్ పైన వాళ్లు చేసినటువంటి వ్యాఖ్యలు నేను చెబుతాను. బుచ్చయ్యచౌదరిగారు చెప్పింది '' మీకార్పొరేషన్ మీద ప్రజలకు, రైతులకు ఉన్న అభిప్రాయం ఏమిటో మీకు తెలుసు. ఎం .డి. గారు మీకు మీరు సర్టిఫికెటు ఇచ్చుకుంటే సరిపోదు, విత్తనాలు నాణ్యత విషయంలో రైతాంగం చాలా ఆంధోళన వుంది. ఆ విషయం మీకు తెలుసు. ''

మేడమ్ స్పీకర్: ప్రశ్నకు సంబంధించి అడగండి.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, ప్రశ్న వేసిన వాడిని తప్పుపట్టడం కాదు. సభ్యులు అందరిలోకూడా ఆంధోళన వుంది

(అంతరాయం)

విజిలెన్సు రిపోర్టులో ఎలాంటి ఫైండింగ్స్ లేవనే మాట మంత్రిగారు చెప్పడం జరిగింది. విజిలెన్సు కమిటి రిపోర్టు జీస్టు చదివడం కూడా ఎక్కువ అవసరం లేదు. వారిని నిర్ణయం చేయమని నేను కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: మొత్తం చదువుతారా? మంత్రిగారి దగ్గర ఇన్‌ఫర్మేషన్ వుంది మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ వుంది.

డా. జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, విజిలెన్సు కమిటి, క్లియర్‌గా వారి జిస్టు ఇస్తూ అందులో తప్పులు జరిగాయి. జిస్టు చదవమంటే చదువుతాను 7,8 పాయింట్సు ఉన్నాయి.

"GIST OF THE FINDINGS OF THE VIGILANCE REPORT ON PURCHASE OF DWT CANVAS BAGS AND DW FLOUR BAGS DURING 2001-2002

DWT CANVAS BAGS

Tenders were cancelled keeping in view the rates received Rs.14-36 higher compared to 2000-2001 price Rs.12-51."

హౌస్ కమిటికి మీరు ఒప్పుకోండి ప్రూవ్‌చేయడానికి మేము సిద్దంగా ఉన్నాము.

ఉ.10.20

ఒక **కరప్టెడ్** ఆఫీసరును ఎందుకు షీల్డ్ చేస్తున్నారు? సీడ్స్ మొలకలెత్తకపోతే , ఈ భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ కాంపెన్‌జేషన్ ఇవ్వడం లేదు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే నష్టపరిహారం ఇస్తున్నాం అంటున్నారు. మీరు రైతుకు మొలకెత్తక పోతే సీడ్స్‌ను ఇస్తారు. ఆ సీజనులో మొలకెత్తక పోతే తిరిగి ఆ సీజనును రైతుకు ఇవ్వగలరా? ఎవరు పోయిన సీజనును ఇస్తారు? విత్తనాలు ఇస్తే పోయిన సీజను వస్తుందా? తప్పుడు విత్తనాలు ఇచ్చినా, ఎమ్.డి. కార్పోరేషన్ తప్పుడు విత్తనాలను ఇచ్చినా, తప్పులు చేసినా వారిని మనం ఎట్టి పరిస్థితులలోనూ సపోర్ట్ చేయవలసిన అవసరం లేదు. అలా మీరు ఎందుకు చేయవలసి వచ్చింది? ఎమ్.డి. పైన తప్పకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు: మీరు చదివిన దానిలో మరో సెంటెన్స్ ఉంది . చిన్నా రెడ్డి గారూ కాపీ మీ దగ్గర ఉంది. చూడండి. This year, the Managing Director though he has not called for a tender has attempted to make cost analysis. It is good if the Organisation always follows in future cost analysis before finalising the tenders. It will be good to prevent quoting of higher rates by the tenderers after formation of the ring అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. బేసిక్‌గా ప్రొసీజరల్ లాప్సెస్ ఉన్నాయి. We will shift the Managing Director and we will come forward with a comprehensive report in the next Session.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, షిఫ్ట్ చేస్తామని చాలా రోజుల నుంచి చెబుతున్నారు. మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MADAM SPEAKER: No, I will not allow any body.

డా. జి. చిన్నా రెడ్డి :-అధ్యక్షా, మాకు మాట్లాడటానికి టైము ఇవ్వండి. తమ ద్వారా గౌరవ మంత్రిగారిని ఒకసారి విజిలెన్స్ రిపోర్ట్‌ను చూడమని చెబుతున్నాను. I invite your attention to the seventh point in the last page. ఏమి ఉంది? ఇంతకన్నా ఎక్కువ ఏమి కావాలి? Necessary disciplinary action may be suggested to be taken against the officers responsible for the lapses noticed. వారు ఇంకా షిఫ్ట్ చేస్తాము అంటున్నారు. దానికన్నా ఏమి కావాలి? రిపోర్ట్ ఇచ్చి ఒక సంవత్సరం అయింది.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు: దీని కోసం ఇప్పుడు ఆఫీసరును వేసి, చార్జ్‌షీట్ ఇచ్చి యాక్షన్ తీసుకునే ముందు పిన్ పాయింట్ చేయడానికి ఇందులో పర్సన్స్ ఎవరు? ఆపర్సన్స్‌ను to what extent, they are responsible, ఇవన్నీ ఇప్పుడు ఆ డెప్యూటీ సెక్రటరీతో చెప్పి రిపోర్ట్ ఇవ్వమని అడగడం జరిగింది. దయచేసి ఈ విషయాన్ని అర్థం చేసుకోండి.

శ్రీ డి. నాగేందర్:- హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ ఎమ్.డి. అతనిపై డెప్యూటీ సెక్రటరీని వేయడం ఏమిటి?

DR.G.CHINNA REDDY: We demand for the House committee. హౌస్ కమిటీ కావాలని మేము డిమాండు చేస్తున్నాము. పి.ఎ.సి.లో మీరు మాట్లాడారు. We also demand for the immediate suspension of the Managing Director.

SRI VADDE SOBHANADREESWARA RAO: If you permit us, we are ready for discussion. Farmers interest is uppermost in our hearts. సీడ్స్‌కు సంబంధించి అంతా నూటికి నూరు పాళ్లూ బ్రహ్మాండంగా జరుగుతోందని నేను చెప్పడం లేదు. We have admitted certain lapses. లోగడ నేను చెప్పాను. If you permit us, we will discuss. కానీ ఈ విషయంలో ఆల్‌రెడీ మేము చెప్పాము. బేసికల్‌గా ప్రొసీజరల్ ల్యాప్సెస్ జరిగాయి. కాబట్టి అతనిని షిఫ్ట్ చేసి , ఎంక్వైరీ చేసేందుకు.....

SRI D.NAGENDER: Shifting is not a punishment.

SRI VADDE SOBHANADREESWARA RAO: Without any proper charge sheet, how can we take action? You were also in the administration. మీరందరూ మంత్రి పదవుల నిర్వహించిన వారేకదా? అతనే అని ఎంక్వైరీలో తేలకుండా ఏ విధంగా యాక్షన్ తీసుకుంటారు? Charge sheet has to be filed giving reasons as to the mistakes he has committed. He has to give reply. Only then, action could be taken. We will shift him and take action against all those responsible for the lapses after the Deputy Secretary submits a report.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: What to do? He is not coming forward. I will not allow any body. I have given you ample time. What more you want?

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, మంత్రి గారు చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. In this case, there is no need to appoint a House Committee. ఆల్‌రెడీ ఎమ్.డి.ని షిఫ్ట్ చేస్తున్నాము. ఐతే ఏ కేసులో ముందే ఎంక్వైరీ చేశారో , ఆ చేయబడిన రిపోర్ట్‌ను సీనియర్ ఆఫీసర్స్‌తో మళ్లీ పరిశీలించమని చెబుతాము. వారం రోజులలోగా పరిశీలించి, అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ **గవర్నమెంటుకు తెలియజేస్తున్నాను.** ఇంత స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ ఒకే విషయం మీద ఇలా చేయడం మంచిది కాదు. మనకు ఎజెండా చాలా ఉంది. అది కూడా మేము క్లియర్‌గా క్యాటగారికల్‌గా చెబుతున్నాము. There is no need to appoint a House Committee because we have got the reports. The reports will be examined. Meanwhile, we have ordered to shift the Managing Director and definitely, we will take action as per law.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: I will not allow. I have given you ample opportunity. This is a single supplementary.

SRI D.SRINIVAS: I will make a suggestion.

MADAM SPEAKER: Yes, what is your suggestion?

శ్రీ డి.శ్రీనివాస్(నిజామాబాద్) ః- అధ్యక్షా ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెన్సీ అని మాట్లాడుతున్నది. విజెలెన్స్ వారు చాలా క్లియర్‌కట్‌గా యాక్షన్ తీసుకోవలసింది చెప్పడం జరిగింది. రెకమెండ్ చేశారు. **సెక్రటరీ అగ్రికల్చర్ మీద ఒక డెప్యూటీ సెక్రటరీ ఎంక్వైరీ మీద ఆధారపడే విధంగా అంతేగానీ, షిఫ్ట్ చేసి అది స్లిప్ చేయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది?** Secretary, Agriculture has agreed to it. Let them suspend the Managing Director first. If he is not involved, let them take him back. There should not be any vested interest for any body here to protect that officer. Therefore, let the Managing Director be suspended. We demand for the House Committee.

SRI Y.RAMAKRISHNUDU: Our stand is very clear. The Government is not going to shield any officer. Immediately, we are shifting the officer. We are taking all the reports on hand and we will get it examined. We will take action against those who have committed culprit activities. There is no question of shielding any body. We have come to the House with a clear understanding that we are going to shift the Managing Director. What we are saying is that we do not want to appoint a House Committee in this matter. There is no need also because certain enquiries have been conducted and we take all the enquiries into consideration. We will initiate action against those who have committed mistakes.
ఉ.10.30

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని కోట్లాది మంది రైతులకు సంబంధించిన సమస్య. It is not a small issue.. మంత్రి గారు అంటారు ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రంలో స్పూరియస్ సీడ్స్ సప్లై చేసిన వారి ద్వారానే రైతులకు కాంపెన్సేషన్ ఇప్పిస్తున్నామని. ఇది చాలా గొప్ప విషయం . ఒకవేళ రైతులకు సీడ్స్ పై పెట్టిన పెట్టుబడి డబ్బును వెనక్కి ఇప్పించగలరు. కాని రైతులు తమ పొలాలపై పంటల కోసం పెట్టిన మిగతా పెట్టుబడులను కూడా వెనక్కు ఇప్పించగలరా? అదేవిధంగా ఈ స్పూరియస్ సీడ్స్ వల్ల పంటలు పండక నష్టపోయిన రైతులు కొంత మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఆ ప్రాణాలను వెనక్కు ఇప్పించగలరా? ఎంతో అన్యాయంగా వ్యవహరించిన ఈ సీడ్స్ కార్పోరేషన్ ఎమ్డీపై గడచిన ఏడెనిమిది మాసాలుగా అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ, మేము స్పెసిఫిక్ కంప్లెయింట్స్ చేసి నప్పటికీ మీరిచ్చిన రిప్లై ఏమిటి అధ్యక్షా? మీ రిప్లైలో ఇంత అన్యాయంగా..... అసలు అతని తప్పు ఏమీ లేదు వేరే అధికారుల మీద తప్పు వుందని వాటిపై ఎంక్వయిరీ చేయించడానికి డిప్యూటీ సెక్రటరీ స్థాయి అధికారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేయడం జరిగిందని చెప్పడంలోనే ప్రైమా ఫేసీ వుందని మంత్రి గారు ఒప్పుకున్నారు. ఇర్రెగ్యులారిటీస్ కమిట్ చేశారని కూడా ఒప్పుకున్నారు. ఇలా ఒప్పుకున్న తరువాత Can transfer be punishment? 20 సంవత్సరాలనుండి మీరు కూడా పబ్లిక్ లైఫ్‌లో వున్నారు కదా.... ఎక్కడైనా ట్రాన్స్‌ఫర్ అనేది పనిష్‌మెంట్ అన్న విషయం మీకు తెలుసా? Can you contribute to that? ఇదేం న్యాయం ? అతన్ని అక్కడి నుండి షిఫ్ట్ చేసి వేరే చోట దోచుకుతినమని ఇంతకంటే మంచి డిపార్ట్‌మెంటుకు వేయండి. ఎంత అన్యాయమండీ? అగ్రికల్చరల్ సబ్జెక్ట్ క్వాలిఫికేషన్ లేకపోయినా మంత్రి గారికి ప్రయివేట్ సెక్రటరీగా పని చేస్తున్న వ్యక్తిని ఆ కార్పోరేషన్ ఎమ్డీగా వేశారు. అతను చేస్తున్న అవినీతిని, అన్యాయాన్ని దుర్మార్గాన్ని ప్రోత్సహిస్తూ అతన్ని ప్రొటెక్ట్ చేస్తున్నారంటే అందులో మంత్రి గారికి వాటా వుందనుకోవలసి వస్తుంది. మంత్రి గారి వాటా ఎంత అని కూడా అడగవలసివస్తుంది. ఇప్పటి కైనా ఒప్పుకోండి. వాటా లేదని నిరూపించుకోండి. మీపారదర్శకతను బయట పెట్టండి. కావాలంటే ఫార్మర్స్‌ను పిలిపించి నిజానిజాలు బయట పెట్టించండి. అప్పుడు తెలుస్తుంది నూటికి నూరు పాళ్లు అతని అవినీతి వుందని. కాబట్టి ఇప్పటికైనా అతన్ని సస్పెండ్ చేయండి. అతని అవినీతిని బయటపెట్టడానికి హౌస్ కమిటీని వేయండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః వాటీజ్ దిస్ రన్నింగ్ కామెంటరీ?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, ఇంతకుముందుగౌ. ప్రతిపక్ష నాయకులు శ్రీ రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ఒక మాటన్నారు. సీడ్స్ రీప్లేస్ చేసినంతమాత్రాన రైతులకు జరిగినట్టి నష్టం తీరుతుందా? అని. అధ్యక్షా, జెనెటిక్ ఇంప్యూరిటీ గురించి నేను ఇంతకుముందు చెప్పింది వారు సరిగా అర్థం చేసుకోలేదు. కేవలం జెర్మినేషన్ ఫాల్ట్ వున్నప్పుడు సీడ్స్ రీప్లేస్‌మెంట్ చేస్తారు తప్ప సీడ్ క్వాలిటీ బాగాలేకపోవడం వల్ల కాదు. సీడ్ క్వాలిటీ బాగాలేకపోవడం వల్ల నష్టం జరిగితే డిస్ట్రిక్ట్ లెవెల్‌లోవున్న కమిటీ ఆ డిస్ట్రిక్ట్‌లో యావరేజ్‌గా వున్న ఈల్డ్ ఎంత? ఎంత ఈల్డ్ వచ్చింది?నష్ట పరిహారం డిఫరెన్స్ ఎంత? అనే వివరాల ఆధారంగా నష్ట

పరిహారం డిఫరెన్స్‌ను నిర్ణయిస్తుంది. దానిని ఆ కంపెనీ వారు చెల్లిస్తారు. ఒకవేళ ఆ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ నిర్ణయించిన పరిహారాన్ని ఆ కంపెనీ చెల్లించడానికి ఒప్పుకోకపోతే అప్పుడు రైతులు స్టేట్ లెవెల్ కమిటీకి అప్పీల్ చేసుకుంటే స్టేట్ లెవెల్ కమిటీ నిర్ణయించిన మేరకు ఆ కంపెనీ నష్ట పరిహారం చెల్లిస్తుంది. ఈవిధమైన నష్ట పరిహారాన్ని ఒక జిల్లాలో రెండు కోట్ల 25 లక్షల రూపాయల వరకు కూడా చెల్లించడం జరిగింది.ఈ విధంగా వివిధ జిల్లాలలో యావరేజ్‌గా 25 నుండి 30 లక్షల వరకు నష్ట పరిహారం చెల్లించడం జరిగింది. ఆ వివరాలు వేరే సందర్భంలో తెలియజేయడం జరుగుతుంది. ఇతని మీద ఇచ్చిన విజిలెన్స్ కమిటీ ఎంక్వయిరీ రిపోర్టులో అతనిపై కరప్షన్ యాంగిల్‌లో ఎక్కడా మెన్షన్ చేయలేదు. కేవలం ప్రొసీజరల్ ల్యాప్సెస్ వున్నాయి. మనిషి ఏ తప్పు చేస్తే ఆ తప్పుకు పనిష్ చేయాలి తప్పితే చేయని దానికి పనిష్ చేయడంమన్నది బహుశ న్యాయ సూత్రం కాదు. Anyway sensing the mood of the House అతన్ని అబ్జార్వ్ చేయలేదు.He is the first person who has to face action because he is the MD of that Organization. అతని మీద ఇంకా తతిమా వాళ్ల మీద యాక్షన్ తీసుకోవడానికి మేము స్పెసిఫిక్‌గా చర్యలు తీసుకుంటాము. అయితే విజిలెన్స్ ఎంక్వయిరీ రిపోర్టులో క్లియర్‌గా లేకుండా జనరలైజ్డ్‌గా వుంది కాబట్టి స్పెసిఫిక్‌గా యాక్షన్ తీసుకోవడానికే ఈ ప్రొసీజరల్ ల్యాప్సెస్‌కు ఎవరెవరు రెస్పాన్సిబుల్ ఇన్‌క్లూడింగ్ ఎమ్డీ అనేది అతి త్వరగా తేల్చడానికి ఒక డిప్యూటీ సెక్రటరీని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశాము. ఆ ఆఫీసర్ స్థాయి సరిపోదనుకుంటే అంతకన్నా పై ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేయించి వారం, పది రోజుల్లో వారికి సమాచారం తెలియజేస్తామని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. వాస్తవాలు తెలియజేశాము కాబట్టి దీనిపై హౌస్ కమిటీ వేయవలసిన అగత్యం లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

(ఈ దశలో వుయ్ వాంట్ హౌస్ కమిటీ".... వుయ్ వాంట్ హౌస్ కమిటీ" అంటూ కాంగ్రెస్ సభ్యులు డా.జి.చిన్నారెడ్డి మరియు శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గారలు తమ స్థానాల వద్ద నిలుచుని నినాదాలు చేశారు)

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నం. 5653.... మినిస్టర్ ఫార్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్...

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డిః – అధ్యక్షా, ....

( కాంగ్రెస్ సభ్యులు డా.జి.చిన్నారెడ్డి, డా.ఎమ్.తిప్పేస్వామి, శ్రీ ఎన్.దివాకర రావు, శ్రీ దోసపాటి గోపాల్ ప్రభృతులు వెల్‌లో కూర్చున్నారు)

( శ్రీ డి.నాగేందర్ మరియు మరి కొందరు కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి హౌస్ కమిటీ వేయాలని నినాదాలు చేయసాగారు)

## రింగు రోడ్డుపై వీధి దీపాలు

ప్రశ్న నెం .19 (5653)

శ్రీమతి కె.పుష్పలీల(ఇబ్రహీంపట్నం), శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) హైదరాబాదు చుట్టూ హుడా రింగు రోడ్డును వేసిన విషయం వాస్తవమేనా?

ఆ) సదరు రింగు రోడ్డు ప్రాంతానికి మరమ్మత్తులను హుడా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) సదరు రింగు రోడ్డు డివైడర్‌పై ప్రధాన కేంద్రాల వద్ద వీధి దీపాలు లేని విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే సదరు రింగు రోడ్డు డివైడర్లపై ప్రధాన కేంద్రాల వద్ద వీధి దీపాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి):**

అ) అవునండీ. హుడా రింగురోడ్డును మొదలుపెట్టింది. ఆ తర్వాత రోడ్లు, భవనాల శాఖ నిర్వహించింది.

ఆ) లేదండీ. రోడ్లు, భవనాల శాఖ రోడ్డును నిర్వహిస్తున్నది.

ఇ) లేదండీ.

ఈ) హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్, సంబంధిత మున్సిపాలిటీలు డివైడర్ల పొడవునా వీధి దీపాలు ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నాయి.

శ్రీ మతి కె. పుష్పలీల: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో రింగు రోడ్డు మరమ్మత్తులు చేస్తున్నారని చెప్పారు. కాని రింగు రోడ్డు ప్రధాన కూడళ్లలో డివైడర్లపై వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి ఎమ్.సీ.హెచ్., సంబంధిత మున్సిపాలిటీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. అయితే మున్సిపాలిటీలు నిధుల కొరతతో వున్న సంగతి తెలిసిందే.అందువలన అవి ఆ పనులను చేపట్టే స్థితిలో లేవు. ఉప్పల్ నుండి నాగోలు రింగురోడ్డులో ఎల్.బి. నగర్ వరకు, మెహిదీపట్నం రింగు రోడ్డు నుండి పోలీసు అకాడమీ వరకు, మరియు మెహిదీపట్నం రింగు రోడ్డు నుండి చాంద్రాయణగుట్ట వరకు రోడ్డు డివైడర్లపై వీధి దీపాలు లేనందు వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎమ్.సి.హెచ్ కాని సంబంధిత మున్సిపాలిటీలు వాటిని నిధుల కొరతతో వేయించలేని పరిస్థితిలో వున్నందున హుడా తరపున వాటిని వేయించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఉ 10.40

(పోడియం దగ్గర వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్: మనం ఇంకా కరువు మీద చర్చించాల్సి వుంది. ఇప్పటికే చాలా సమయం అయిపోయింది. దయచేసి అందరూ వెళ్లి కూర్చోండి. ఈరోజు క్వశ్చన్ అవర్‌కే రెండున్నర గంటల సమయం పట్టింది. పూర్తి చేయవలసిన ఎజెండా ఇంకా చాలా వుంది. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు – '' వుయ్ వాంట్ హౌస్ కమిటి, వుయ్ డిమాండ్ హౌస్ కమిటి, రాష్ట్ర రైతాంగాన్ని కాపాడండి, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి, బక్కచిక్కిన రైతులను రక్షించండి, రైతు వ్యతిరేక చర్యలు ఆపండి, వ్యవసాయ శాఖామంత్రి ఆశ్రితపక్షపాతం నశించాలి, అవినీతి ప్రభుత్వం నశించాలి '' అని గట్టిగా నినాదాలు చేశారు.)

All remaining questions are deemed to have been answered.  Now Tea Break for ten minutes.

## ప్రత్తి రైతులకు ప్రత్యామ్నాయ పంటగా గంజాయి

ప్రశ్న నెం .20(5589)

SRI K.REVATHIPATHI - Will the Minister for Phohibition & Excise be pleased to state:

a) Whether it is a fact a majority of the cotton farmers who are suffering losses in cotton cultivation are going in for ganja as an alternative crop to earn more profits;
b) If si, wheter any arrests have been made in this regard in the State; and
c) the action taken by the Government in this regard?

**MINISTER FOR PHOHIBITION & EXCISE( SRI T.SEETARAM)**

a) No Madam
b) However, 265 persons who were cultivating ganja were arrested for the period from 1.4.2002 till date.
c) Joint action by Revenue, Forest, Police and Excise Departments is being taken up to put down the menace of ganja cultivation.

(The House then adjourned at 10.43 am for tea break.)

**(The House re-assembled after Tea-break at 11.26 a.m. with Hon'ble Speaker in the Chair)**

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

డా. జి. చిన్నారెడ్డి ః హౌజ్ కమిటీని వేయండి....

శ్రీ డి. నాగేందర్ ః రైతుల సంక్షేమం గురించి మీరు శ్రద్ధ తీసుకోవాలి.....

SRI VADDE SHOBHANADREESWARA RAO: Madam Speaker, in pursuance of the discussions held in your august presence, Government will shift the present Managing Director and get

the matter examined by the Principal Secretary to Government and by 19th November, 2002, a report will be presented to the House, basing upon which further action will be taken against all the concerned.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ప్రిన్సిపల్ సెక్రెటరీగారి రిపోర్టు 19వ తారీఖుకల్లా వస్తుంది, ఆ రిపోర్టు మేరకు ఎవరిమీదైతే ప్రైమాఫెసి కేసు వుంటుందో వారి మీద వెంటనే చర్య తీసుకొంటామంటున్నారు. దానితోపాటు We also request you to direct the Committee on Public Accounts to immediately or at the earliest convenience sit on this matter and dwell upon the subject to the best possible extent.

MADAM SPEAKER: I agree for that. I have given a direction.

Short Notice Questions are postponed to tomorrow.

## ప్రకటన

MADAM SPEAKER:I am to announce to the House that a working Lunch is arranged at 1.00 p.m. today, the 12th November, 2002 in the lobbies of Assembly Buildings for the members.

Press is also invited.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER:All the papers are deemed to have been laid and placed on the Table of the House.

1.A copy of the 29th Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 1999-2000, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956,

2. A copy of the 23rd Annual Report and Accounts of LIDCAP for the year 1995-96in compliance with Section 619-A of the Companies Act, 1956 and

3.A copy of the 14th Annual Report of A.P. Technology Services Limited for the year 1999-2000, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

## సభాసమక్షంలో పెట్టిన పత్రము

1. A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on the 11th November, 2002.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2002, హైదరాబాద్ నగరపాలక సంస్థ (సవరణ) బిల్లు

SRI B.V.MOHAN REDDY: Madam, I beg to move:

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2002."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు

SRI KADIAM SRIHARI: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2002."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER: Now discussion on drought. Rajasekhara Reddy Garu, please continue.

SRI K.R.SURESH REDDY: Madam, I would like to bring to your kind notice regarding live telecast. చాలా చోట్లనుంచి ఫోన్స్ వస్తున్నాయి, పోయిన సెషన్‌లో కూడా ఇలాగే జరిగింది, లైవ్ టెలికాస్ట్ ఏ జిల్లాలో కూడా రావడంలేదు. కాని ప్రభుత్వమేమో లైవ్ టెలికాస్ట్ ప్రొజిజన్స్ చేసామనే మాట అనేకసార్లు చెప్పడం జరిగింది.....

MADAM SPEAKER: Teja TV has given a letter to me. వాళ్లకు టెక్నికల్ ప్రాబ్లం ఏదో ఉంది అన్నారు.

ఉ. 11.30

డా . వై .ఎస్ . రాజశేఖర రెడ్డి – పోయిన సారి కూడా అదే జరిగింది ...

మేడమ్ స్పీకర్ – ఐ విల్ కాల్ దెమ్ ...

శ్రీ వై. రామకృష్ణుడు – లైవ్ కావాలని గవర్నమెంటు యొక్క ఆలోచన . ఇప్పుడు కూడా లైవ్ వస్తే బాగా వుంటుందని ఆలోచిస్తున్నారు . ఒకసారి తమరు పిలిచి మాట్లాడితే బాగుంటుంది .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి – అధ్యక్షా, లైవ్ టెలికాస్టు చేయడంలో తేజా టివి వారు ఏదో ప్రాబ్లమ్ వుందని చెప్పారు . మిగతా వారు చేస్తామంటె, అది కూడా చెప్పండి.

(గౌ. డిప్యూటీ స్పీకరుగారు అధ్యక్షస్థానంలో వున్నారు )

## లఘు చర్చ

### ''రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితి మరియు ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల'' గురించి

శ్రీ వై. రామకృష్ణుడు – ఐ విల్ రెక్వెస్టు ది ఆనరబుల్ లీడర్ ఆఫ్ ది అపొజిషన్ – కరువు మీద మాట్లాడేవారు చాలా మంది వున్నారు . మొత్తం రాష్ట్రం ఎఫెక్టు అయింది . కాబట్టి ఎంటైరు హౌసు – చాలా మంది మాట్లాడతారు – మా తరఫున , వారి తరఫున వాట్లాడతారు . ఒక టైమ్ ఫిక్సు చేస్తే బాగా వుంటుంది . నిన్న ఇంచుమించు రాజశేఖరరెడ్డిగారు గంటన్నరసేపు మాట్లాడారు . నిన్న వన్ అవర్ మాట్లాడతారన్నారు . వారు ఎంత సేపు మాట్లాడతారో చెప్పితే, మిగతావారికి టైమ్ ఎడ్జస్టు చేస్తే బాగుంటుంది . రీజనబుల్ టైమ్ చెప్పితే బాగుంటుంది .

మిస్టర్ డిప్యూటీ స్పీకరు – నిన్న ఒక గంట 15 ని. మాట్లాడారు .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, కరువు పరిస్థితుల గురించి మాట్లాడినప్పుడు ఎస్ఆర్ఎస్పి సెకండ్ స్టేజికి సంబంధించిన వూనదిరాళ్లు గురించి మాట్లాడుకున్నాము . ఒకటి ఏమో రామారావుగారు పునాద్తి రాయి వరంగల్‌లో వేస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రిగారు ఏమో, తుంగతుర్తిలో – వర్దన్నపేటలో వేశారు . 1983 సంవత్సరం అంటె, 15 సంవత్సరాల ముందు ఫస్టు స్టేజి మొదలు అయింది . ఆ 15 సంవత్సరాలలో ఎస్ఆర్ఎస్పిలో 234 కి.మి . మేరకు కొన్ని కాలువలు, డిస్ట్రిబ్యూటరిస్ వర్కు పూర్తి చేసి, దాదాపు 6 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చింది . ఆ రోజు వున్న ప్రభుత్వానికి సేద్యపు నీటి రంగం అంటె వున్న ప్రాధాన్యతను గుర్తు పెట్టుకుని , ప్రభుత్వ లక్ష్యంగా ఆ మేరకు కార్యక్రమాలు జరిగాయి . 1983 సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు – 20 సం . లలో 15 సంవిత్సరాలు తెలుగుదేశం అధికారంలో వుంది . రెండవ స్టేజికి సంబంధించి 234 కి . మి . నుంచి 284 కి . మి . వరకు మెయిన్ కెనాల్ ఒక్కటే తవ్వగలిగారు . 20 సంవత్సరాలలో ఒక లక్ష ఎకరాలకంటె ఎక్కువ నీరు ఇవ్వలేదు . పునాది రాళ్లు మాత్రం ఎప్పుడు వీలు వుంటె అప్పుడు అవసరం వున్నా లేకున్నా ఎన్నికల కంటె ముందు పునాది రాళ్లు వేసే కార్యక్రమం కొనసాగిస్తూ వున్నారు . ఇక, శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు సంబంధించి 1993 సంవత్సరంలో ఆనాటి ప్రధానమంత్రి పునాది రాయి వేస్తే, దానికి సంబంధించిన క్లియరెన్సును కూడా పూర్తిగా 1994 సంవవత్సరం కల్లా వస్తే ఇప్పటివరకు దానికి అయిన పని కేవలం భూసేకరణకు సంబంధించి 40 వేల ఎకరాల కావలసి వుంది . భూసేకరణ సాకుతో, 9 సంవత్సరాలుగా కాలం గడుపుతున్నారు . ఈ 40 వేల ఎకరాల భూమికి నీరు చేసిందా భూసేకరణ కేవలం 126 ఎకరాలు మాత్రమే . అదికూడా, కూడా పూర్తి కాలేదు . అవార్డ్సు మాత్రం పాసు చేశారు . ఈ రెండు ప్రాజెక్టులు వుండగానే ఆ ప్రాంతానికి సంబంధించి దేవాదుల దగ్గర మరో పునాదిరాయి వేశారు . దేవాదుల ప్రాజెక్టు అది . 8 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామంటున్నారు . దానికి సంబంధించి, ఈ దేవాదుల ఏమేరకు రాగలుగుతుందో ఏమో చాలా మంది విజ్ఞులు, సాంకేతిక నిపుణులు చాలా మందికి అనుమానాలు వున్నాయి . దీ కనీసం 5

చోట్ల 500 మీటర్లు లిఫ్టు కావాలి . లిఫ్టు చేయడానికి కొన్ని వందల మెగావాట్లు పవర్ కావాలి . ఏమేరకు ఇది చేయగలుగుతారు? ప్రభుత్వానికి చిత్తశుద్ధి నిజంగా వుందా లేదా? గడచిన మూడు సంవత్సరాలలో వీరు వేసిన పునాదిరాళ్లు కేవలం సమాధి రాళ్లుగానే వెక్కిరిస్తున్నా యి . దానికి సంబంధించిన కార్యక్రమాలు చేయకుండా వుంటె, మీ చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం వుందా లేదా దయచేసి,ఆలో చించండి? ఖమ్మం జిల్లాకు సంబంధించి దుమ్ముగూడెంలో పునాది రాయి వేశారు . అది , 550 కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టు . సంవత్సరాలు దాటిపోతున్నది . ఏమాత్రం ముందుకు పోవడం లేదు . మరొక ముఖ్యమైన అంశం గమనించాలి . చాలా వరకు ఈ పునాదిరాళ్లు ఎలక్షన్లు వచ్చినప్పుడలా వేస్తున్నారు . ఆ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతునవ్నది . హెలికాప్టరు ద్వారా ముఖ్యమంత్రిగారు వెళతారు – అక్కడి ప్రజలను ఒప్పించే ప్రయత్నం చేస్తారు . ఏదోవిధంగా అప్పటికప్పుడు వారిని ఒప్పించగలిగి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసుకోగలుగుతున్నారు . ఆ మేరకు ఆ కార్యక్రమాన్ని చేసి ప్రజలను మోసం చేస్తే కార్యక్రమాన్ని చేస్తున్నారు . వెలుగొండ ప్రాజెక్టు విషయం కూడా చెప్పారు . ప్రకాం జిల్లాకు సంబంధించింది . ది . 6–3–1996 ఎన్నికల కంటె ముందు రెండు, మూడు నెలల కంటె ముందు , ఎన్నికను దృష్టిలో పెట్టుకుని వేసిన పునాది రాయి అది . 1996 నుంచి 7 సంవిత్సరాలు ఆ పునాదిరాయికి సంబంధించి ఒక్క ప్రక్రియ కూడా జరుగలేదు.. కార్యాచరణ చూపించకపోతే ప్రజలను మోసం చేయడం కాదా? ఒక ప్రాజెక్టికు సంబంధించి పునాధి రాయి వేశామంటె, ఆ ప్రాజెక్టు కు సంబంధించిన పనులు మొదలు పెడుతున్నామని సంకేతం ఇవ్వడమని అర్థం . హంద్రి నీవా సుజల స్రవంతి అన్నారు . ఎన్నికల కంటె 3–4 నెలల ముందు అనంతపూర్ జిల్లాలో ఉరవ కొండలో పెద్ద పైలాన్ నిర్మించారు . కొన్ని లక్షలు ఖర్చు అక్కడికి వెళ్లడానికి అయితే, ప్రభుత్వానికి సంబంధించినవ పండుగలకు మరింత ఎక్కువ ఖర్చు అయింది . హంద్రి నీవా సుజల స్రవంతికి పునాది రాయి వేసిన తరువాత ఎన్నికలు అయ్యాయి . 3–4 సంవత్సరాల వరకు కూడా ఏ పని అక్కడ చేయలేదు . 1999లో అసెంబ్లి, పార్లమెంటు ఎన్నికలు రెండు జరిగాయి . అప్పుడు అదే జిల్లాలో దానికి, ఆత్మకూరులో 1998 సంవత్సరంలో ఎన్నికల కంటె ముందు – రెండు,మూడు నెలల ముందు, పునాది రాయి వేశారు . రెండు సంవత్సరాల ముందు భూమి పూజ అన్నారు . ఉరవ కొండలో పునాది రాయి వేశారు . 1999లో ఆత్మకూరులో చేసింది భూమి పూజ అంట . పునాధి రాయి అంటె పనులు మొదలు పెట్టే కార్యక్రమం అంటారు . – భూమి పూజ అయితే మరి ఏ ప్రక్రియనో గాని నాకు తెలియదు . మోసం చేసే ప్రక్రియ ఎంతో గొప్పగా వుంది అంటె, 1999లో అసెంబ్లి, పార్లమెంటు ఎన్నికలు వచ్చేసరికి 1200 కోట్ల ప్రాజెక్టు ను కేవలం ఒకటిన్నర కోటితో పనులకు టెండర్లు పిలువడం జరిగింది . ఆత్మకూరు దగ్గర ఇటు ఒకటిన్నర కి .మి . అటు ఒకటిన్నర కి . మి . పనులు ప్రారంభించారు . కాంట్రాక్టర్లకు అప్పగించారు – పనులు పూర్తి చేశారు . ఎన్నిలకు పూర్తి అయిపోయాయి . ఎన్నికలు పూర్తి అయిన తరువాత, ఇంకా పనులు చేయాల్సిన అవసరం లేదు అనుకున్నారు . మోసం చేశారు . ఏమి ఉదేశ్యమో, నాకు అర్థం కావడం లేదు . ఆరోజు అధ్యక్షా, మూడు సంవత్సరాల తరువాత మీ పరిస్థితి చూసిన తరువాత 1999లో మీరు చేసిన భూమి పూజ మరోసారి మోసపూరిత ప్రక్రియ కాదా? ఇవాళ ఏ ఒక్కరికి అయినా అనిపిస్తుందా లేదా మీ గుండి మీద చేయి వేసుకుని ఆలోచించండి.
ఉ .11.40

1999 లో మళ్లీ మీరు అధికారంలోకి వచ్చారు కదా. గడచిన 3 సంవత్సరాలలో రు.1200 కోట్ల విలువగల ప్రాజెక్టుల పైన ఒక్కో సంవత్సరానికి రు.100, 200, 250 కోట్లు ఖర్చు పెట్టి మేము ఈ కార్యక్రమం చేస్తున్నాము అంటే మీ చిత్తశుద్ధిని ప్రతి ఒక్కరు కూడా అభినందించే ఆలోచన చేయవలసి ఉండె. కాని ఆ విధంగా జరగడం లేదు. అదే విధమైన పరిస్థితి గాలేరు–నగరి సృజల స్రవంతి. గండికోటకు సంబంధించిన పునాది రాయి. 1994 లో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలు, వారు మొదలు పెట్టిన కార్యక్రమాలు మీరు సమర్థవంతంగా ఆపి వేశారు. 1996 లో గండికోటకు వేసిన పునాది రాయి కూడా ఇంతవరకు సమాధి

రాయిగా ఉంది. కడప జిల్లాలో వెలిగల్లు ప్రాజెక్టు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఈ ప్రాజెక్టు కనపడుతుంది. 1996 లో దానికి సంబంధించిన పునాది రాయి అంతే మళ్లీ ఏ విధమైన కార్యాచరణకు నోచుకోని పరిస్థితి.

ఇక తెలుగు గంగ ప్రాజెక్టు పరిస్థితి. పాపం మొన్నటి వరకు మనతోబాటు మంత్రి వీరా రెడ్డి గారు ఉన్నారు. ఆయన 1999లో మళ్లీ మంత్రి అయిన తరువాత ఆయన మంత్రిగా ఊరికి పోయిన తరువాత తెలుగు గంగలో నీళ్లు వచ్చిన తరువాత చూసి నా ప్రాణాలు విడవడం అనేది నా చివరి కోరిక అన్నారు. కనుక పాపం ఆయన ఆత్మ శాంతించి ఉండదు. 1999 నుంచి ఈ రోజవరకు తెలుగు గంగకు సంబంధించి ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రక్రియ జరగలేదు. ఆయన అంత్య క్రియలకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రత్యేకించి దానికి సంబంధించిన పనులకు ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఇప్పటికి కూడా వెలుగుకు నోచుకోలేదు. ఇది ఎక్కడి న్యాయం?

మీరు దేవుళ్ల పేర్లు కూడా వదిలి పెట్టలేదు. కర్నూలు జిల్లాలో గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు దాదాపు రు.350 కోట్ల కార్యక్రమం అది. 20.6.1999 అంటే ఎన్నికలకంటే ముందు రెండు మాసాల క్రితం వేసిన పునాది రాళ్లు వెక్కిరిస్తున్నాయి. వంశధారకు చెందిన సెకండ్ స్టేజ్. దేవుళ్ల పేర్లు, ప్రముఖ నాయకుల పేర్లు వదల లేదు. మీ అందరికీ ఆరాధ్య దైవం అనుకుంటున్న రామారావు గారి పేరు మీరు వదిలిపెట్టలేదు. ఎన్‌టిఆర్ జల స్రవంతి. ఇది విజయనగరం జిల్లాలో ఆగస్టు 96 లో పునాది రాయి వేశారు. ఎన్ని రకాలుగా ఈ పునాది రాళ్లు వేస్తున్నారో ఇది ఒక్కసారి గమనించాలి.

(అంతరాయం)

నేను ముఖ్యమంత్రి గారి పెండింగ్ హామీల గురించి మాట్లాడుతున్నాను. ఆదిలాబాదు జిల్లాలో 1998 సంవత్సరం నుంచీ ఉట్నూరు ప్రాజెక్టు నిర్మాణం, గుండాల ప్రాజెక్టు నిర్మాణం చిక్‌మాన్ ప్రాజెక్ట్ నిర్మాణం, వాటిగూడ ప్రాజెక్ట్ నిర్మాణం, అలగామ్ చెరువు, దిలావర్‌పూర్ ఖర్గీ, దేవునిగూడ ప్రాజెక్టు లు ఉన్నాయి. ఇదే ఆదిలాబాద్ జిల్లాలో చెన్నూరు ప్రాంతంలొ నీలవాయి ప్రాజెక్టు కు రు.80 కోట్లు ఇస్తాము అన్నారు. పుంతుంగ ప్రాజెక్టుకు రు.50 కోట్లు ఇస్తాము అన్నారు. గొల్ల వాగు ప్రాజెక్టుకు కనీసం రు.50 కోట్లయినా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వేగుల కొండ ప్రాజెక్టుకు రు.12 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గోదావరి–చెన్నూరు పై ఎత్తిపోతల పథకానికి కూడా ఇచ్చిన హామీ నెరవేర్చుకోవడం లేదు. అదే విధంగా ఆయన గారు పర్యటనలకు వెళ్లినప్పుడు, ఎన్నికల ముందు వెళ్లినప్పుడు కాని మరొకసారి హామీలు ఇవ్వడం తప్ప వాటిని నెరవేర్చడం లేదు. ప్రజలకు అత్యంత ప్రధానమైన కార్యక్రమాలు ఇచ్చినప్పుడు వాటి గురించి ప్రపంచ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకు రావడానికి మేము ఆయా ప్రాంతాలకు పర్యటనకు వెళ్లినప్పుడు ఆ పునాది రాళ్ల చుట్టూ చెట్లు నాటే కార్యక్రమం చేసి మీ కళ్లు తెరిపించే ప్రయత్నం చేద్దామని ఒక మంచి ప్రయత్నం చేస్తే దానిని కూడా మీరు విమర్శిస్తున్నారు. ప్రధాన ప్రతి పక్షంగా మేము చేయవలసిన బాధ్యత అది కాదా? ప్రభుత్వంలో ఉండి మీరు చేయవలసిన పని సక్రమంగా చేయకపోతే చేయండి అని వెన్ను తట్టి చెప్పడం తప్పా? రాజకీయం అవుతుందా? లేక మా బాధ్యత నెరవేర్చడం అవుతుందా? చెప్పండి. ప్రపంచ బ్యాంకు నుంచి గడచిన 7 సంవత్సరాలలో దాదాపు రు.40,000 కోట్లు అప్పు తెచ్చారు. తీసుకు వచ్చిన అప్పులు సక్రమంగా ఇటువంటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు పెట్టి ఉంటే బాగుండేది. నేను ఇంతకు ముందు చెప్పాను. ఈ ప్రాజెక్టులలో కనీసం సగమైనా పూర్తి కాలేదు. రు.40,000 కోట్లు అప్పుగా తెచ్చిన వాటికి ప్రతి సంవత్సరం దాదాపు రు. 6 వేల కోట్లు వడ్డీ కడుతున్నారు. ఈ రు.6 వేల కోట్లు నేరుగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెట్టగలిగి ఉంటే చాలా మేలు జరిగితే ప్రాజెక్టులు చాలా త్వరితగతిని అయ్యేవి అని చెబితే మీ పార్టీకి చెందిన కొంతమంది అధికార ప్రతినిధులు నన్ను విమర్శిస్తారు. ప్రపంచ డబ్బు తీసుకు వచ్చి కట్టకుండా ఉండ మంటారా, ప్రతి పక్షనాయకులు అంటారా అన్నారు. మేము కట్టవద్దు అనలేదు. మీరు రు.40,000 కోట్లు అప్పు తెచ్చారు. అది అనుత్పాదక కార్యక్రమాలకు పెట్టారు. వాటికి సంబంధించి రు.6,000 కోట్లు వడ్డీ కడుతున్నారు. ఈ రు.6,000 కోట్లు నేరుగా

ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టి ఉంటే రాష్ట్రం చాలా బాగుపడి ఉండేది. దాని ద్వారా ఉత్పాదకత పెరిగి ఉండేది అని అన్నాను తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, పోయిన 5 సంవత్సరాలకు సంబంధించిన ప్రాధాన్యత మీరు చేసిన కార్యక్రమాలు చూస్తే అర్థం అవుతుంది. కేవలం పోయిన 5 సంవత్సరాలకు సంబంధించి ఇరిగేషన్ బడ్జెట్‌కు కేటాయించిన దానిలో ఏ మేరకు ఖర్చు పెట్టారు? మనది చాలా పెద్ద రాష్ట్రమే. అదీ కాకుండా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమే. మనం కర్నాటకతో పోల్చుకుంటే పోయిన పంచవర్ష ప్రణాళికలో రు.11154 కోట్లు ఇరిగేషన్‌లో ఖర్చు పెడదాము అనుకున్నాము. కానీ నిజంగా పెట్టింది రు.6069 కోట్లు. అదే కర్నాటక వారు రు.10363 కోట్లు ఖర్చు పెట్టాలని ప్రోగ్రామ్ ఇస్తే వారు పెట్టిన ఖర్చు రు.9,722 కోట్లు. వారు ఇచ్చిన ప్రోగ్రామ్‌లో వారి షార్ట్‌ఫాల్ కేవలం రు.640 కోట్లు. మన రాష్ట్రానికి సంబంధించి రు.5084 కోట్లు షార్ట్‌ఫాల్. నిజంగా పోయిన పంచవర్షప్రణాళికలో వారు ఖర్చు పెట్టింది ఎక్కువ. కర్నాటక మనకంటే చిన్న రాష్ట్రం. అది ఖర్చు పెట్టింది రు.9722 కోట్లు. అదే సంవత్సరంలో మనం ఖర్చు పెట్టింది రు.6069 కోట్లు. మీరు బడ్జెటులో కేటాయించిన మేరకైనా ఖర్చు పెట్టారా? మన రాష్ట్ర బడ్జెటులో కేటాయించిన మేరకు 1999 నుంచి 2001 వరకు మొత్తం బడ్జెటు కేటాయింపులు రు.11058 కోట్లు అయితే ఖర్చు పెట్టింది రు.9874 కోట్లు అని రిపోర్టు ఉంది. అంటే దీని ప్రక్రియ ప్రతి సంవత్సరం కనీసం రు.236 కోట్లు. 5 సంవత్సరాలలో రు.1184 కోట్లలో మీరు చేసిన బడ్జెటు కేటాయింపులలో తక్కువ ఖర్చు పెట్టడం జరిగింది. ఇది అవాస్తవమా? ఇరిగేషన్ రంగంలో మీకు ప్రాధాన్యత చాలా తక్కువ ఉంది అన్న విషయం కాదా?

ఉ. 11.50

వీటి వల్ల ఇవ్వాళ ఈ రాష్ట్రంలో అభివృద్ధి సక్రమంగా అన్ని ప్రాంతాలలో జరగడం లేదు. మన ప్రాంతంలో అభివృద్ధి జరగడం లేదని సమైక్య రాష్ట్రంలో ఉండడం కంటే ప్రత్యేక రాష్ట్రంగా పోవడం మంచిదని చాలా మంది ఆలోచన చేస్తున్నారు. అంటే కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి తప్ప మరొకటి కాదు. ఎక్కడెక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు ఉంటాయో ఆ వెనుకబడిన ప్రాంతాలలో వర్షాభావం తక్కువగా ఉన్న ప్రాంతాలు ఉంటాయో వాటిని గురించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందా, లేదా?

ఉదాహరణకు – అనంతపురం జిల్లాలో కేవలం 10 శాతం మటుకే ఇరిగేషన్ ఉంది. మొత్తం సేద్యం క్రింద ఉన్న ఏరియాలో కేవలం 10 శాతం మటుకే ఇరిగేషన్ ఉంది. నీటి వసతి ఉంది. వర్షాభావం వల్ల అది ఎడారిగా మారిపోతుంది అనుకుంటున్నారు. అటువంటి చోట ప్రత్యేకమైన కార్యక్రమం, సేద్యపు నీటి రంగంలో ఆ కార్యక్రమం పెట్టి పెద్ద ఎత్తున చేయవలసిన అవసరం ఉందా? లేదా? హంద్రీ నీవా, సృజల స్రవంతి పునాది రాళ్లు వేస్తున్నారు. వారి నోళ్లల్లో నీళ్లు ఊరిస్తున్నారు కాని ఏ కొంచెం కూడా కార్యక్రమం జరగడం లేదు. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితి. ఏమాత్రం తేడా లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 14.8 శాతం మాత్రం ఇరిగేషన్ ఏరియా ఉంది. అనంతపురం జిల్లాకు ఏ మాత్రం తక్కువ కాని పరిస్థితి. భారత దేశంలో ఇక్కడ నుంచీ జరిగే వలసల కార్యక్రమం ఇంకెక్కడా లేదు. వలసలు పోయే జిల్లా గురించి ప్రత్యేకమైన కార్యక్రమం ఎందుకు చేపట్టలేదు? రంగా రెడ్డి జిల్లాలో కేవలం 14.3 శాతం ఇరిగేషన్ ఉంది. మెదక్ జిల్లాలో కేవలం 6.3 శాతం. చిత్తూరు జిల్లా ముఖ్యమంత్రి గారి స్వంత జిల్లా. అందులో ఇరిగేషన్ 5.4 శాతం. ఇటువంటి చోట్ల ప్రత్యేకమైన ఆలోచన చేయకపోతే, వెనుకబడిన ప్రాంతాల గురించి ప్రత్యేకమైన కృషి చేయకపోతే ఇది మీ లోపం కాదా? విజన్ 2020 లో ఇరిగేషన్‌కు సంబంధించి – "By 2020 efforts will be made to harness all over Andhra Pradesh utilizable water, realise full potential of water resources both surface and ground and the state will construct and complete major and medium irrigation projects wherever feasible. In upland areas where there is no potential for major and medium projects minor and lift schemes will be promoted. " నిజంగా మీరు చెప్పిన మేరకు అటువంటి కార్యక్రమాలు కొంచెం అయినా చేశారా? తప్పని సరిగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలంటే పోలవరం ప్రాజెక్టు లాంటి

ప్రాజెక్టు తప్పని సరిగా రావలసిన అవసరం ఉంది. ఆ ప్రాంత ప్రజలు చాలా గట్టిగా కోరుతున్నారు. అప్ల్యాండ్ ఏరియాస్ ఆఫ్ కృష్ణా, గోదావరి విశాఖపట్నం, విజయనగరం వరకు కోరుతున్నది ఆ ప్రాంతాలకు సంబంధించి మేలు చేసే కార్యక్రమాలు ఎందుకు ఆలోచన చేయడం లేదు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- 12.30 గంటల వరకు మాట్లాడతానిని నేను ముందే చెప్పాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్న వనవర్ తీసుకున్నారు.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

నేను చెబుతున్నాను కదా. ప్లీజ్ మీరు కూర్చోండి. రాజశేఖర రెడ్డి గారూ కన్‌క్లూడ్ చేయండి.

(అంతరాయం)

నిన్న గంటన్నర మాట్లాడారు. ఈ రోజు కూడా అరగంట నుంచీ మాట్లాడుతున్నారు. మీరు కన్‌క్లూడ్ చేయండి. ఇతర సభ్యులు కూడా మాట్లాడాలి కదా.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- సవినయంగా మిమ్ములను అడుగుతున్నాను. రాష్ట్రానికి సంబంధించిన శాశ్వత కరవు నివారణ కోసం కార్యక్రమాల గురించి మాట్లాడుతున్నాము. అవసరం అయితే ఇంకో గంట కూర్చుందాము. ఇబ్బంది పడవద్దు అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు 1995 సంవత్సరంలో సెప్టెంబర్‌లో రామారావు గారిని పదవీచ్యుతులను చేసి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడు మాసాలలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో డిసెంబర్ 15 వ తేదీన 1995 లో ప్రకటించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు ఫాస్ట్ ట్రాక్‌న 2000 నాటికి పూర్తి చేస్తాము అన్నారు. 1995 లో ఆయన గారు 2000 నాటికి అంటే 4 సంవత్సరాలలో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఫాస్ట్ ట్రాక్ అట. 4 సంవత్సరాలు అయింది. 7 సంవత్సరాలు అయింది. ఇన్ని సంవత్సరాలుగా ఏ ఒక్క ప్రాజెక్ట్ అయినా పూర్తి చేయగలిగారా? ఒక్క కొత్త ప్రాజెక్టు చేపట్టగలిగారా? సేద్యపు నీటి రంగం అంటే ఎంత నిర్లక్ష్యమో ఇంత కంటే మరొక ఉదాహరణ అక్కర లేదు. కనీసం కరవు ఎక్కడెక్కడ ఉంది అన్న ఆలోచన ఏ మేరకు చేస్తున్నారు. ఆ ఆలోచన అయినా కూడా ఫాక్ట్యుయల్ పొజిషన్ మేరకు చేస్తున్నారా? ఆ ప్రాంతానికి సంబంధించి పంటల పరిస్థితి చూస్తున్నారా, లేక మీ ఇష్టం వచ్చినట్లు గుడ్డెద్దు చేలోపడినట్లు రాజకీయంగా చేస్తున్నారా? పోయిన సంవత్సరం కృష్ణా జిల్లాలో ఈ సంవత్సరం కంటే చాలా తక్కువ ఉంది. ఈ సంవత్సరమే కృష్ణా జిల్లా నిజమైన కరవు చూసింది. పోయిన సంవత్సరం ఫుడ్ ఫర్ వర్క్ కోసం జిల్లా మొత్తాన్ని కరవుగా డిక్లేర్ చేశారు. కాని అదే జిల్లాలో ఈ సంవత్సరం వచ్చే సరికి కేవలం 17 మండలాలను డిక్లేర్ చేశారు. అది గుడ్డెద్దు చేలో పడినట్లు కాదా?

అనంతపురం జిల్లాలో ఎన్ని రకాలైన ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయో చర్చించాము. మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. ప్రతి జిల్లాలో కరవు ఉన్న చోట కరవు ఉంది అని ఒప్పుకుని డిక్లేర్ చేయడానికి ఎన్నో రకాలు ఇబ్బందులు లేవు. మంత్రులను,

పార్లమెంటు సభ్యులను పంపించారు. 18 టీములు చేశారు. ఒక్కో టీములో 5 మంది సభ్యులున్నారు. వారిలో ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎమ్‌పిలు ఉన్నారు. వారిని జిల్లాలకు పంపించారు. కరవు చూసి రమ్మనారు. వారు వచ్చి చూసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. వారిచ్చిన రిపోర్టు ఏ మేరకు అమలుపరిచారు? కనీసం ఒక్క సమస్య తీరిందా? మంచినీటి సమస్య కాని, పశుగ్రాసం సమస్యగాని, విత్తనాలకు సంబంధించిన సమస్య గాని తీర్చ గలిగారా? పునరావాస కార్యక్రమాలు చేశారా? ఉద్యోగ అవకాశాల కార్యక్రమం ఎక్కడైనా చేశారా? ఒక కొత్త పనిని కల్పించారా? కరవు పనిగా గడచిన 5, 6 మాసాలలో పని ఇప్పించిన ఘనకీర్తి మీకు ఉందా? కేవలం గడచిన 5, 6 మాసాలలో ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతు కూలీలకు మామూలుగా ఇచ్చే ఉపాధి అవకాశాలు క్వాంటిఫై చేస్తే దాదాపు రు.1500 కోట్లు నష్టపోయాము. ఆ నష్టం తీర్చడానికి వారికి ఉపాధి కల్పించడానికి వారు కనీసం రెండు పూటలా కాకపోయినా, ఒక్క పూటైనా భోజనం చేసేట్లు వారికేమైనా పనులు కల్పించారా? లేదు. ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదు. ఎన్నో రకాలుగా రాష్ట్ర రైతులు, రైతు కూలీలు ఇబ్బందులు పడుతుంటే మీరు చేస్తున్న వసూళ్లు ఆగడం లేదు. పంటలకు సంబంధించి రుణాలు మీరు వసూలు చేయవద్దు అని నాబార్డ్ చెప్పింది. కానీ మీరు ఏ మాత్రం లెక్క పెట్టకుండా మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి నిన్న ట్రాక్టర్లు నాశనం చేసింది. ఇది ఎక్కడి న్యాయం? గోరుచుట్టుపైన రోకటి పోటులా ఉంది. ముందే వారు ఎన్నో రకాలైన ఇబ్బందులలో ఉంటే వారి దగ్గర ఉన్న ట్రాక్టర్లు కాని ఇళ్లల్లో ఉన్న సామానులు కానీ బయటకు తీసుకు వచ్చి ఆక్షన్ వేశారు. కరెంటు బకాయిలు కట్టమని ఎంతో భయంకరంగా వ్యవహరిస్తున్నారు. కోడేరు సబ్‌స్టేషన్‌లో నేను స్వయంగా చూశాను. స్టార్టర్లు కుప్పలు కుప్పలుగా పెట్టారు. వందల కొద్దీ తీసుకు వచ్చారు. అసెంబ్లీలో ఒక పక్క కరవు వచ్చిందని చర్చిస్తున్న సమయంలో, రైతుల దగ్గర బలవంతపు వసూళ్లు చేయమని మీరే అంటారు.
మ. 1200

వారి ఇళ్లకు వెడుతున్నారు. పొలాల నుండి వారి ట్రాక్టర్లను తీసుకుపోతున్నారు. రైతుల భార్యలను స్టేషన్స్‌లో కూర్చోబెడుతున్నారు. కరెంట్ బకాయిలు కట్టి వారి భర్తలు వచ్చి విడిపించుకొని పోవాలని అంటున్నారు. ఇంతకంటే ఘోరకలి మరొకటి వుందా? బ్రిటిష్ వారి కాలంలో కూడా పరిస్థితి యింత అన్యాయంగా లేదు. మహబూబ్‌నగర్ జిల్లా, కొత్తకోట మండలంలోని మిరాశిపల్లి గ్రామంలో సెప్టెంబర్ 20వ తేదీ నాడు మైనారిటీ వర్గానికి చెందిన రైతు భాషా అనే అతన్ని అరెస్టు చేశారు. అతనికి అదేనెల 26వ తేదీనాడు వివాహం జరగవలసి వున్నది. 20వ తేదీనాడు విద్యుత్ శాఖ వారు వెళ్లి అతన్ని అరెస్ట్ చేస్తామని అన్నారు. కరెంట్ బకాయిలు కట్టలేదు కాబట్టి అరెస్టు చేస్తున్నాము అని చెప్పి, అతన్ని జీప్‌లో వేసుకొని వెడుతూ వుంటే ఊరికి సంబంధించిన వారు అడ్డుకున్నారు. '' అతను పెళ్లి కొడుకు. ఐదారు రోజుల్లో పెళ్లి చేసుకోవలసి వున్నది. అతనికి బదులుగా అతని తండ్రిని తీసుకువెళ్లండి'' అని ఊరి వారు అడిగితే, డిపార్ట్‌మెంట్ వారు ఒప్పుకోలేదు అధ్యక్షా. బలవంతంగా అతన్ని జీప్‌లో వేసుకొని వెళ్లారు. గ్రామస్థులు అతడిని తీసుకువెళ్లకుండా జీప్‌కు అడ్డుపడితే, వారిపై నుండి జీప్‌ను తోలగా ఒకరికి కాలు విరిగింది. 25 మంది మీద తప్పుడు కేసులు పెట్టారు. 13మంది అరెస్ట్ అయినారు. వారంతా 15 రోజులు జైల్లో వున్నారు అధ్యక్షా.

(కాంగ్రెస్ పార్టీ నుండి 'షేమ్, షేమ్' )

( అధికార పార్టీ నుండి యింటరప్షన్స్)

ఇన్ని రకాలైన యిబ్బందుల్లో సామాన్య కుటుంబీకులు,రైతులు, రైతుకూలీలు వున్నారు. గ్రామాల్లో వారు ఏదో ఒక వ్యాపారం చేసుకొని, పాడి పశువులు పెట్టుకొని బ్రతుకుదామనుకుంటే అదీ కుదరడం లేదు. కరువు అనేది కూడా ఆలోచించకుండా డైరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ వారు పాల ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్‌కు రెండు రూపాయల కోత పెట్టారు. గేదెపాలకు రెండు రూపాయలు, ఆవుపాలకు రు. 1.30 పైసలు తగ్గించారు. అంతే కాకుండా పాల శీతలీకరణ కేంద్రం తీసుకుంటున్న పాల టార్గెట్స్ కూడా

తగ్గించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలశీతలీకరణ కేంద్రంలో టార్గెట్‌ను 12 వేల లీటర్ల నుండి 3,700 లీటర్స్‌కు తగ్గించారు. డైరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్‌ను నష్టాల ఊబిలోకి దించి, ఏదో ఒక విధంగా పూర్తిగా అమ్మేసే ప్రక్రియ కాదా అని అడుగుతున్నాను. ఇన్ని యిబ్బందుల్లో రాష్ట్ర రైతాంగం ఉన్నప్పుడు, కరువు కోరల్లో చిక్కుకున్నప్పుడు పాల ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించి రేటు తగ్గించే కార్యక్రమం మంచిదా?

(బెల్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: త్వరగా ముగించండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మాట మాట్లాడితే బెల్ కొట్టడం బాగాలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ముందంతా చాలానే మాట్లాడారు. త్వరగా ముగించండి. గంటన్నరకు పైగా మాట్లాడారు. త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మీరు ఎన్నిసార్లు గంట కొడతారు? ముఖ్యమంత్రి మాట్లాడేటప్పుడు ఏ ఒక్కసారైనా గంట కొట్టిన గుర్తుందా? చెప్పండి.

(అధికార పార్టీ నుండి యింటరప్షన్స్)

రాష్ట్రంలో యింత భయంకరమైన కరువు పరిస్థితి వుంటే, మీకు వినడానికి ఓపిక లేకపోతే ఎలా? రైతాంగానికి , పాల ఉత్పత్తిదారులకు మేలు చేయవలసిన డైరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్, రోజురోజుకు నష్టాల ఊబిలోకి దిగుతోంది. అదేమిటో గాని హెరిటేజ్ ఫుడ్స్ మాత్రం విపరీతమైన లాభాల్లో నడుస్తోంది. 1995లో ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నారు. హెరిటేజ్ ఫుడ్స్‌కు 1996లో రు.2 కోట్ల లాభం వచ్చింది. 1997లో రు. 4 కోట్లు, 1998లో రు. 6 కోట్లు, 1999లో రు. 8 కోట్లు, 2000 సంవత్సరంలో రు. 10 కోట్లు లాభం వచ్చింది. 2001లో 12 కోట్ల లాభం వచ్చింది. ఒక విషయం నాకు అర్థం కావడంలేదు. హెరిటేజ్ ఫుడ్స్ మేనేజ్‌మెంట్ రాష్ట్రముఖ్యమంత్రిదే. డైరీడెవలప్‌మెంట్ ఫెడరేషన్ మేనేజ్‌మెంట్ కూడా ముఖ్యమంత్రిగారిదే. ఇది నష్టాల ఊబిలో కూరుకుపోవడానికి, హెరిటేజ్ ఫుడ్స్‌కు ప్రతి సంవత్సరం కోట్లలో లాభాలు పెరగడానికి కారణం ఏమిటి?

( అధికార పార్టీ నుండి యింటరప్షన్స్ )

మరొక రాష్ట్ర ప్రభుత్వ కోఆపరేటివ్ సంస్థ ఎపి కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ అధ్యక్షా. ఈ సంస్థ రు. 13 కోట్ల లాభంతో రాష్ట్రంలో పనిచేస్తూ వుంటే, రైతాంగానికి మేలు చేస్తూ వుంటే, దీన్ని ప్రైవెటైజ్ చేస్తారట. దీన్ని అమ్ముతారట. లాభాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసే ఆలోచన ఎందుకు చేస్తున్నారని అడుగుతున్నాను. పొరుగు రాష్ట్రమైన కర్నాటకలో సంవత్సరానికి రు. 7 కోట్ల నుండి రు. 8 కోట్ల దాకా నష్టాలు వస్తున్నా ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. మీరు లాభాల్లో వున్న సంస్థలను అమ్ముతున్నారు. ఇదెక్కడి న్యాయం అని అడుగుతున్నాను. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి ఉచితంగా బియ్యం వచ్చింది.ఈ రాష్ట్రానికి చెందిన సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ సంవత్సరం మొత్తం మీద సరఫరా చేసే బియ్యం 44 లక్షల టన్నులు. ఆ 44 లక్షల టన్నుల బియ్యం మామూలుగా డిస్ట్రిబ్యూట్ అయినాయి. ఫుడ్ ఫర్ వర్క్ బియ్యం

31. 1/2 లక్షల టన్నులు ఖర్చయినట్లుగా రికార్డులు చూపిస్తున్నారు. అవి రిసైక్లింగ్ అయినాయి. అందులో విపరీతంగా అన్యాయం జరిగిందని మేమంటే, మీరు ఒప్పుకోరు అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారూ, కంక్లూడ్ చేయండి. దాదాపు రెండు గంటలు మాట్లాడారు. ఇంకా చాలా మంది మాట్లాడవలసి వుంది.

(అధికార పార్టీ నుండి యింటరప్షన్స్)

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, డిఐయఫ్‌డి వారు వ్రాసింది టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చింది. ఇది నేను చేసిన రిపోర్ట్ కాదు . ఈ రాష్ట్రానికి ఎంతోమంది గ్రాంట్ రూపంగా ఉచితంగా యిస్తూ వుంటారు. D.F.I.D. is a major donor to the state. The report detailed as to how some T.D.P. leaders and Government officials connived to get F.F.W. rice recycled. After consistent demands for accounts by the opposition and the media, the Government conceded that approximately 20% of F.F.W. rice have been siphoned off. In money terms this translates into rupees six billion. But the report claims the level of corruption was far greater. The state received three million tonnes of rice between September, 2001 and July, 2002 that was enough to feed twenty million workers for nearly an year. This would have a market value of rupees twenty billion. But not much of this rice went to the people for whom it was meant. The report says, " Misappropriation began at the lower tyres of officialdum and spread upward with ever increasing margins. The impunity with which the politicians, line department officials, contractors and panchayat staff stole from the poor – I repeat ' stole from the poor ' without fear of punishment was testimony to the social and political sanctions that such acts by the powerful have in the existing system. " The report also says that the Government of Andhra Pradesh lifted the rice and then allowed it to be sold to generate the much needed cash for the cash component of the F.F.W. Scheme as well as the cash for politicl purposes.
మ.12.10

In a study titled "Growing mal-practice, growing political immunity and growing impunity" it was revealed that in some villages where the survey was conducted, 47 to 99 per cent of the rice was mis-appropriated. Dis-regarding the Government's claims and actions taken against the irregularities, the Study says, apart from a few high profile bookings and erase little works done to change the monitoring and evaluation of the FFW."

అధ్యక్షా, ఇదేదో మేము చెప్పింది కాదు, మా రిపోర్టు కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: త్వరగా కంక్లూడ్ చేయండి.

డా. వై.యస్ . రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇది యఫ్‌ఐయఫ్‌డి రిపోర్ట్. ఫుడ్ ఫర్ వర్క్‌కు సంబంధించి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారి రిపోర్ట్ వచ్చింది. విజిలెన్స్ శాఖ వారి రిపోర్టులు వచ్చాయి.

( శ్రీ కాగిత వెంకట్రావు నుండి యింటరప్షన్స్)

అధ్యక్షా, సుబ్బారాయుడు పైన పంచాయతీరాజ్ కమిషనర్ యిచ్చిన రిపోర్టు, కృష్ణ యిచ్చిన రిపోర్టు వుంది. ఇన్ని రకాల రిపోర్టులు నా దగ్గర లేక కాదు. రిపోర్టులన్నీ వున్నాయి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: త్వరగా కంక్లూడ్ చేయండి. మరొక ఐదు నిముషాలు మాత్రం మాట్లాడండి.

డా. వై.యస్ . రాజశేఖరరెడ్డి: ముఖ్యమంత్రి అంటారు సోనియా గాంధీగారు ఆంధ్ర రాష్ట్రం పట్ల సవతితల్లి ప్రేమ చూపుతున్నారు అని.

(కాంగ్రెస్ పార్టీ నుండి, అధికార పార్టీ నుండి యింటరప్షన్స్)

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి: అధ్యక్షా, ఆయన గారు కరువు గురించి మాట్లాడితే సరిపోతుంది. హెరిటేజ్ వల్ల నేడు రైతులు బ్రతుకుతున్నారు. కరువు కాలంలో హెరిటేజ్ ఫుడ్స్ వారు యిచ్చిన డబ్బుతో కాస్తో , కూస్తో రైతులకు జరుగుబాటు చేకూరుతోంది. దాన్ని వారు వక్రీకరించి మాట్లాడుతున్నారు. ఇది క్షమించరాని నేరం . ఇది ప్రభుత్వంతో సంబంధం వున్న వ్యవహారం కాదు. వారు ఈవిధంగా మాట్లాడడం తగదు.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి అందరూ కూర్చోండి.

( శ్రీ కాగిత వెంకట్రావు నుండి యింటరప్షన్స్)

టైమ్ వేస్ట్ చేయవద్దు. అందరూ కూర్చోండి. రాజశేఖర రెడ్డిగారూ, ఐదు నిముషాలు టైమ్ యిస్తున్నాను. కంక్లూడ్ చేయండి. ఇప్పటికే రెండు గంటలు మాట్లాడారు. ఇంకా యితర పార్టీల వారు మాట్లాడవలసి వున్నది.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను మాట్లాడే ముందు మంత్రివర్యులు వై. రామకృష్ణుడు గారు మాట్లాడుతూ, '' గంట తీసుకుంటారేమో, ప్రిసైజ్‌గా వుండండి'' అంటే '' గంట తీసుకుంటున్నాను అన్నమాట వాస్తవం . వీలైనంతవరకు ప్రిసైజ్‌గా వుంటాను'' అన్నాను. ఇంటరప్షన్స్ లేకుండా వుంటే ఈపాటికి అయిపోయేది అధ్యక్షా. ఇంటరప్షన్స్ కారణంగా, మరికొంత సమయం తీసుకోక తప్పదు అధ్యక్షా. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ సోనియా గాంధీ గారికి ఆంధ్రప్రదేశ్ అంటే సవతితల్లి ప్రేమ అనేవిధంగా మాట్లాడారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఇది చాలా తప్పయిన మాట అధ్యక్షా. వారు ఏ కాంటెక్స్ట్‌లో అలా అన్నారు? కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రుల సమావేశంలో, సమావేశం అయిపోయిన తరువాత ప్రెస్ మీట్‌లో, ప్రెస్ వారు అడిగిన ప్రశ్నలకు క్లారిఫికేషన్స్ యిస్తూ – ఎస్, ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్ – కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వాల పైన కేంద్ర ప్రభుత్వం కొంత వివక్షత చూపిస్తోందని, ఆ రకంగా వివక్షత చూపకూడదని ఆమె అన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రజల పైన సోనియా గాంధీ గారికి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికంటే కూడా తప్పకుండా ఎక్కువ ప్రేమ వుందనే విషయం ఖచ్చితంగా చెప్పగలను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఎందుకు చెబుతున్నానంటే, ఈయొక్క పనికి ఆహార పథకానికి సంబంధించిన యిర్రెగ్యులారిటీస్ ఎన్ని జరిగాయనే విషయం ఆమెకు తెలియంది కాదు. సోకాల్డ్ డిఐయఫ్‌డి రిపోర్ట్ కానివ్వండి, అంతకు ముందు యిచ్చిన యస్‌కె రిపోర్ట్ కానివ్వండి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విజిలెన్స్ కమిషన్ వారు యిచ్చిన రిపోర్ట్ కానివ్వండి, మీడియా ద్వారా వచ్చిన క్లిప్పింగ్స్ ద్వారా కానీయండి మనకు పరిస్థితి విశదం అవుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవిన్యూ మంత్రి స్వయంగా ఒప్పుకోవడం జరిగింది. 20 శాతం వరకు మిస్‌అప్రాప్రియేషన్ మామూలేనని వారు ఒప్పుకున్నారు. రు. 3000 కోట్ల రూపాయలలో 20 శాతంట అంటే సుమారు రు.700 కోట్లు మిస్‌అప్రాప్రియేషన్ అయినాయనే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రిగారు ఒప్పుకున్న విషయం ఆమెకు తెలియక కాదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: పార్లమెంట్‌లో ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్వాకం ఆమె కడిగి వుంటే ఏమయ్యుండేదని అడుగుతున్నాను. కానీ ఆమె ఆ పని చేయలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతగా ఆమె ఆపని చేయలేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంటే వున్న ప్రేమ వల్ల అలా చేయలేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి కాదు. The CM is of no consequence to her. రాష్ట్ర ప్రజలంటే ఆమెకున్న అపారమైన ప్రేమ వల్ల యిన్ని రకాల యిర్రెగ్యులారిటీస్ జరిగినా పార్లమెంట్‌లో కడగకుండా వుండిపోయారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: మేము అప్పుడు, యిప్పుడు చెప్పాము. ఫుడ ఫర్ వర్క్‌కు సంబంధించి ఏమి మాట్లాడినా, జరిగిన యిర్రెగ్యులారిటీస్ గురించి మాట్లాడాము తప్ప మరొకటి కాదు. పనికి ఆహార పథకం క్రింద యింకా ఎక్కువ బియ్యం తీసుకొని వచ్చి అన్నార్తులను ఆదుకోండి అని యునానిమస్‌గా పాస్ చేసిన రిజొల్యూషన్‌కు సంబంధించి మేము కూడా వున్నాము. 25 లక్షల టన్నుల బియ్యం ఈ రాష్ట్రానికి అదనంగా యివ్వండని అన్నాము. యునానిమస్ రిజొల్యూషన్‌కు సంబంధించి మేము కూడా పార్టీ అధ్యక్షా.

( అధికార పార్టీ నుండి యింటరప్షన్స్ )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వుండగా , చర్చలో సోనియా గాంధీ గారి ప్రస్థావన వచ్చింది. వారేమో, సోనియా గాంధీగారికి ముఖ్యమంత్రికంటే ఎక్కువగా ఈ రాష్ట్ర ప్రజల పైన ప్రేమ వుందని చెబుతున్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి యింటరప్షన్స్)

నేను ఒకటేస్ట్రెయిట్ క్వశ్చన్ అడుగుతున్నాను. మాకు వారిపై వ్యక్తిగతంగా తగాదా లేదు. మేము ఒకటే ఆబ్జెక్షన్ చేస్తున్నాము. '' ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం ఎక్కువగా నిధులు యిస్తున్నది. మా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పట్ల, మా రాష్ట్రాల పట్ల , వారు పరిపాలించే రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షత చూపుతున్నది'' అని సోనియాగాంధీ గారు చెప్పింది వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను.

( కాంగ్రెస్ పార్టీ నుండి యింటరప్షన్స్)

'' ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఎక్కువ నిధులను యిస్తున్నది'' అని సోనియాగాంధీ గారు చెప్పింది వాస్తవమా, కాదా? ఈ విషయం క్లారిఫై చేయండి. రోశయ్య గారు యితర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లెటర్స్ వ్రాస్తూ ''ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ రైస్ యిస్తున్నారు. మీరంతా ఏమి చేస్తున్నారు?'' అని రో శయ్య లెటర్ వ్రాసిన విషయం కరెక్టా, కాదా అని అడుగుతున్నాను. మాట్లాడితే ఢిల్లీలో ధర్నాలు చేస్తారు. ఇక్కడ ఏవయినా పొరబాట్లు జరుగుతే సరిదిద్దుకోవడానికి యంత్రాంగం వుంది. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో జరిగిన ల్యాప్సెస్‌కు సంబంధించి విజిలెన్స్ వారు, పోలీసులు పట్టుకున్న కేసులకు సంబంధించి,యిర్రెస్పెక్టివ్ ఆఫ్ ది పొలిటికల్ పార్టీస్, గవర్నమెంట్ ఫర్మ్ యాక్షన్ తీసుకుంటోంది.

ము.12.20

మా అబ్జెక్షనల్లా, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, యు గో అండ్ రెక్వెస్ట్ యువర్ లీడర్--మీరు ఈ విధంగా మాట్లాడటం మంచిది కాదు, ఇది పద్ధతి కాదు అని ఆమెతో చెప్పండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ నిధులు వచ్చేటట్లు చూడమని చెప్పండి. వాళ్ల నాయకురాలు ప్రతి సందర్భంలో కూడ ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు ఇచ్చేస్తున్నారు, ఎక్కువ నిధులు తీసుకొనిపోతున్నారని చెప్పడం భావ్యం కాదు. ఇక్కడ ఒకవైపు మీరు ఏమి చెపుతున్నారు--మీరు సరిగ్గా నిధులు ఇవ్వకపోవడం వల్ల వర్క్స్ జరగడం లేదు, గవర్నమెంట్ సరిగ్గా పని చేయడం లేదు --అని మమ్మల్ని విమర్శిస్తున్నారు. మరోవైపు మీ నాయకురాలేమో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా నిధుల్ని తీసుకొనిపోతున్నదని విమర్శిస్తుంటే, ఆమెకు ఆంధ్రప్రదేశ్ మీద, ఈ ప్రజల మీద ముఖ్యమంత్రి కన్నా ఆమె నాయకురాలికే ఎక్కువ ప్రేమ ఉందని చెప్పడానికి కనీసం మీకు నోరు ఎట్లా వచ్చిందో ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. First of all you go and convince your leader.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారు అయిదు నిమిషాల్లో ముగించండి.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మీ దగ్గర ఉన్న మైక్ మమ్మల్ని చూడగానే మోగుతుంది. దేవేందర్‌గౌడ్ లేచి మాట్లాడుతున్నంత సేపు ఆ బెల్ ఎందుకు మోగలేదు? .......

(శ్రీ కాగిత వెంకట్రావు నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అయిదు నిమిషాల్లో ముగించండి.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మీరు ఈ విధంగా అయిదు నిమిషాల్లో ముగించమని మాటి మాటికి డిస్టర్బ్ చేసే బదులు మొత్తం కాంగ్రెస్ పార్టీ సభ్యులను బయటకు పొమ్మంటే పోతాం .

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, మీరు హౌజ్‌ను ఆర్డర్‌లోకి తీసుకొనిరండి. విప్‌లే ఈ విధంగా బిహేవ్ చేయడం నేను ఎక్కడా చూడలేదు. నేను ఇంకొకటి కూడ మనవి చేస్తున్నాను. విప్‌లు సరిగ్గా పనిచేయలేదని నిన్న టిడిఎల్‌పి మీటింగ్‌లో చివాట్లు తిన్నట్లుగా ఉంది. పత్రికల్లో వచ్చిన దానినే నేను చెపుతున్నా, అందుకనే వారు ఇప్పుడు ఓవర్ యాక్షన్ చేస్తున్నట్లుగా ఉంది. ...

(శ్రీ కాగిత వెంకట్రావు నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వెంకట్రావుగారు వినండి. ......

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఎప్పుడైనా ఒకసారి ఓవర్ యాక్షన్ చేస్తే బాగుంటుంది కాని పొద్దుంతా ఓవర్ యాక్షన్ చేస్తే ఎట్లా? ఎప్పుడైనా ఒకసారి చేయండి బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు కన్‌క్లూడ్ చేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : మీరు మాటి మాటికి కన్‌క్లూడ్ చేయండి కన్‌క్లూడ్ చేయండి అని డిస్టర్బ్ చేయవద్దు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు నిన్న గంటంపావు తీసుకున్నారు. ఈ రోజు ఇప్పటికే గంట దాటింది. దిస్ ఈజ్ నాట్ కరెక్టు . అయిదు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అయిదు నిమిషాల్లో వీలు కాదు. మీరు ప్రతి అయిదు నిమిషాల్లో పూర్తి చేయండంటూ బెల్ కొట్టే బదులు మమ్మల్ని బయటకు వెళ్లిపోమనండి, వెళ్లిపోతాం .

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారు అయిదు నిమిషాల్లో ముగించండి. పన్నెండున్నర వరకు టైమ్ ఇస్తున్నాను. మీరు మాట్లాడకపోతే మీ ఇష్టం . అందరికీ అవకాశం ఇవ్వాలి కదా !

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా మీరు అయిదు నిమిషాలకొకసారి బెల్ కొట్టే బదులు మమ్మల్ని బయటకు పొమ్మని చెప్పండి మేము పోతాం .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు అట్లా మాట్లాడటం సందర్భంగా లేదు, హుందాగా లేదు. ఈ సభకు గౌరవం తెచ్చే విధంగా లేదు. ఇది చాల ప్రాముఖ్యత కల్గిన సబ్జెక్టు . ఈ రోజున అన్ని నియోజకవర్గాల్లో కరవు ఉంది. ఎన్నో గ్రామాల్లో ఈ సమస్య ఉంది. కాబట్టి అందరు ఎం .ఎల్.ఏ.లు మాట్లాడవలసి ఉంది. అందరు ఎం .ఎల్.ఏ.లు మాట్లాడాలంటే, ఎన్ని రోజులు పడుతుంది, ఎన్ని గంటలు పడుతుందో ఒకసారి ఆలోచించండి. దానిని కూడ ప్రతిపక్షనాయకులు అసెస్ చేసుకోవాలి. నేను నాలుగు గంటలు మాట్లాడుతాను, ఇక ఎవరూ మాట్లాడకూడదు అంటే ఎలా? కరవుకు సంబంధించి మాట్లాడితే పరవాలేదు. అయితే కరవుకు సంబంధం లేని ఇష్యూస్ అన్నిటిని తీసుకొని వచ్చి ఇక్కడ మాట్లాడే ప్రయత్నం చేయడం మంచిది కాదు. నిన్న వారు గంటంపావు మాట్లాడారు. ఇవ్వాళ గంట . స్పీకర్‌గారు ఆదేశించినట్లుగా నేను వినను, నా ఇష్టం వచ్చినంత మాట్లాడుతానంటే మిగతా సభ్యులు ఎలా మాట్లాడాలి ? మీ పార్టీలోనూ, మా పార్టీలోనూ చాల మంది సభ్యులు కరవు మీద మాట్లాడాలని ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ పరంగా కరవును ఎదుర్కోవడానికి తీసుకొంటున్న చర్యల గురించి చెప్పవలసి ఉంది. ఈ రోజున ప్రజలకు ఏమి రిలీఫ్ ఇచ్చాం, ఏమి ఇవ్వబోతున్నామో గవర్నమెంట్ కూడ చెప్పవలసి ఉంది. వాటిని చెప్పనీయకుండా ఈ విధంగా అడ్డు పడటం మంచిది కాదు. నేను రాజశేఖర్‌రెడ్డిగారిని రిక్వెస్టు చేస్తున్నాను, మిగతా ఫ్లోర్ లీడర్స్ కూడ మాట్లాడేందుకు అవకాశం కల్పించవలసిందిగా. అంచేత మీరు కోఆపరేట్ చేయాలి. అట్లా కాకుండా, స్పీకర్‌గారిని దబాయించడం మంచి సంప్రదాయం కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారూ పది నిమిషాల్లో ముగించండి. అందరికీ అవకాశం ఇవ్వాలి. కరవు మీద మాట్లాడటానికి అందరికీ అవకాశం కల్పించాలి. సభ్యులు దానిని అర్థం చేసుకోవాలి. అంతకంటే ఎక్కువ నేను మాట్లాడను. నేను చెప్పిన దాని మీద మీకు గౌరవం ఉంటే, మీరు పది నిమిషాల్లో ముగించండి.

(శ్రీ అసదుద్దీన్ ఓవైసీ నుండి అంతరాయం )

మ . 12 . 30

అధ్యక్షా, లెజిస్లేచర్ ఎఫైర్స్ మంత్రిగారు మాకు నీతులు చెప్పడం కాకుండా వారి పార్టీకి సంబంధించిన సభ్యుల ఇంటరప్షన్‌కు అవకాశం లేకుండా చేసి ఉంటే, నేను చెప్పడం ఖచ్చితంగా 12 . 30 లకు పూర్తి అయ్యేది . హౌస్‌లో వున్న సభ్యుల నందరినీ మాట్లాడమనండి .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మీరు 10 నిముషాలలో క్లోజ్ చేయండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, నేను మాట్లాడడం మొదలుపెట్టి కనీసం 55 నిముషాలు అయింది . ఇందులో 30 నిముషాలు వాళ్లపార్టీకి సంబంధించిన ఇటరప్షన్ ఉందా లేదా చెప్పమనండి . చెప్పమని చెప్పండి .

(ఇంటరప్షన్స్ )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్, దయచేసి కూర్చోండి . . ప్లీజ్....

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః నీ ఓవర్ యాక్షన్ మాటిమాటికి బాగాలేదు, కూర్చోమని ఎన్నిసార్లు చెప్పాలి ? మనుషులకైతే ఒకసారి చెబుతారు . అధ్యక్షా .....

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః నేను 10 నిముషాలు అవకాశం ఇచ్చాను . యుటిలైజ్ చేసుకోకపోతే వేరే పార్టీకి ఇస్తాను . దయచేసి కోపరేట్ చేయండి . ఆ వర్డ్ ఏదన్నా ఉంటే ఎక్స్‌పంజ్ చేస్తాను . దయచేసి కూర్చోండి . రాజశేఖర రెడ్డిగారూ, మీరు మాట్లాడండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ, సోనియాగాంధీగారు వివక్ష చూపిస్తున్నది ....

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి .

DR. Y.S. RAJASHEKHAR REDDY: At least I need another half an hour. If I was not interupted by the treasury benches, I would not have taken much time.

( తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరం )

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ జలీల్‌ఖాన్, జక్కంపూడి రామమోహన రావు, పి లక్ష్మయ్య, కె . వెంకటరెడ్డి, ఎం మారెప్ప, శ్రీ వై టి శివరామిరెడ్డి తదితరులు పోడియం వద్దకు వచ్చి అభ్యంతరం తెలుపసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః రెండున్నర గంటల నుండి మాట్లాడుతున్నారు . డ్రౌట్ గురించి మాట్లాడమనండి . మీరు ప్రోవోక్ చేయకండి . సబ్జక్టు మీద మాట్లాడండి . ప్లీజ్ వెళ్లండి . మీరు మధ్యలో లేవకుండా ఉంటే అందరికీ అవకాశం వస్తుంది . ప్లీజ్ కూర్చోండి .

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారిపైన మాకు గౌరవం ఉంది . 1978 నుండీ ఆయన శాసనసభ్యునిగా వుంటూ వచ్చారు . ఆయనకు పార్లమెంటరీ ప్రాక్టీస్ తెలుసు . సంప్రదాయాలు తెలుసు . ప్రతిపక్ష నాయకుల ద్వారా చాలా విషయాలు తెలుసుకోవాలని అనుకుంటున్నాము . దురదృష్టవశాత్తు ప్రతిపక్ష నాయకులు హుందాతనంగా సభా కార్యక్రమాలు జరపడానికి తోడ్పడడం లేదు . నిన్న స్పీకరుగారిని దబాయించడం, ఇప్పుడు కూడా దబాయించుతూ ఇష్టం వచ్చినంతసేపు మాట్లాడుతామని అనడం ఇది సరైనది కాదని సభ్యులు అభ్యంతరం చెప్పడానికి ప్రయత్నం చేసినప్పుడు ఓవర్ యాక్షన్ చేస్తున్నారు, మనుషులకు అయితే ఒకసారి చెబుతారు అని మాట్లాడడం, వారి హుందాతనానికీ, అనుభవానికీ, తగింది కాదు . సభా గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని రాజశేఖర రెడ్డిగారు మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను . వారి హుందాతనానికి తగినవిధంగా బిహేవ్ చేయాలని సభ ద్వారా ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను .

( పోడియం వద్ద వున్నకాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు అభ్యంతరం తెలుపసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః వెళ్లి కూర్చోండి . దయచేసి కూర్చోండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, శ్రీహరి గారు చెప్పినట్లు ...

(అంతరాయం)

మ.12.40

అధ్యక్షా, సభను ఇంటరప్ట్ చేసే పద్ధతులు బాగోలేవని ఏదో సామెత ధోరణిలో మాట్లాడానే తప్ప I don't have anything personally against the Hon'ble Member or for that matter against anybody.

శ్రీ కడియం శ్రీహరి ః మీరు విత్‌డ్రా చేసుకోండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః నేను చెప్పింది అదే కదా. అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడిన తరువాత సోనియా గాంధిగారి ప్రస్థావన మళ్లీ చేయక తప్పదు. ఏ ఒక్కసారి కూడా ఆంధ్ర ప్రదేశ్‌కు ఎక్కువ ఇచ్చారని కాని, ఇవ్వవద్దని కాని, ఇవ్వడం తప్పని కాని ఆమె చెప్పలేదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రులకు ఆమె అధినేత కాబట్టి, మా పార్టీకి

సంబంధించిన జాతీయ అధ్యక్షురాలు కాబట్టి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ప్రయోజనాల గురించి మాట్లాడవలసిన అవసరం ఖచ్చితంగా ఆమెకు వుంటుంది. మౌంట్ అబూలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రుల సమావేశం తరువాత కేంద్ర ప్రభుత్వం ఏ ఏ మేరకైతే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పట్ల వివక్షత చూపిస్తోందో, వాటిని గురించి మాట్లాడారే తప్ప మరొకటి కాదు.

నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను, ఈ రాష్ట్రంలో ప్రస్తుత ముఖ్యమంత్రి గారి కంటె కాని, ఏ ఒక్క మంత్రిగారి కంటె కాని, ఏ ఒక్కరి కంటే కూడా తక్కువ కాకుండా రైతుల పట్ల, రైతు కూలీల పట్ల, గ్రామాలలో పేద ప్రజల పట్ల పూర్తిగా ప్రేమ ఆమెకు వుందని నేను చాలా గట్టిగా చెబుతున్నాను. ఆమె ఈ రాష్ట్రానికి చేసిన చాలా పెద్ద మేలు ఏమిటంటే, ఇంత పెద్ద ఎత్తున, ఇంత ఘోరమైన దుర్మార్గాలు ఇక్కడ జరుగుతూ వుంటే, వాటిని గురించి ఆమె పార్లమెంట్‌లో ప్రస్తావించకపోవడమేనని నేను చెబుతున్నాను.

ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకురాలిగా పార్లమెంట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించి వుంటే, చాలా ఇబ్బందిగా వుండేదేమో. నిజంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని చూసి ప్రస్తావించడం, ప్రస్తావించకపోవడం అనే కార్యక్రమం చేయలేదు ఆమె. ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు మేలు కలగడానికి ఎంతో కొంత రానీ, ఆ వచ్చిన వాటిలో 20 శాతం కాని, 40 శాతం కాని, లేక 50 శాతం కాని మిగిలిన వారు తిని పోయినా, కొంత మేరకైనా పేద ప్రజలకు చెందుతుంది కనుక ఆ మేరకైనా రానీ అని చెప్పారు తప్ప మరొకటి కాదు.

కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నేను కాని, రోశయ్య గారు కాని, ఈ రాష్ట్ర అసెంబ్లీలో ఎప్పుడు మాట్లాడినా అన్యాయాల గురించి మాట్లాడాము, అన్నార్తులకు చెందవలసిన బియ్యం అన్యాయం కాకూడదని మాట్లాడామే తప్ప మరొకటి కాదు. ఎప్పుడు ఈ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం పెడతామని చెప్పినా, మేము అందుకు సంసిద్ధత తెలియజేస్తూ ముందుకు వచ్చాము. 25 లక్షల టన్నులకు 30 లక్షల టన్నుల బియ్యాన్ని కొత్తగా ఇప్పించమని అడిగితే కూడా మేము ముందుకు వచ్చాము. ఈవాళ కూడా మీరు అటువంటి తీర్మానాన్ని పెట్టండి, ఇంకొక 20 లక్షల టన్నులు అదనంగా కావాలని అడగండి, మేము కూడా మీతోబాటే వుంటాము. రాష్ట్రాలకు వచ్చే ప్రయోజనాలకు మేము అడ్డం కాదు. కాని, రాష్ట్రానికి వచ్చిన ప్రయోజనాల విషయంలో పేదవారి కడుపు కొట్టి మరొకరు తినిపోవడానికి మేము అడ్డం, అందుకు మాత్రమే మేము అభ్యంతరం చెబుతున్నాము.

ఈవాళ తీవ్రమైన కరువు వుంది. గోదావరి డెల్టాలో ఖరీఫ్‌కు 11, 12 లక్షల ఎకరాలకు తప్పనిసరిగా నీరందించే ఆనవాయితీ వుంటే, ఇప్పుడు 3 లక్షల ఎకరాల కంటే ఇవ్వలేమని అన్నారు. గతంలో ఇటువంటి పరిస్థితులు ఆ ప్రాంతంలో వస్తే, 5 అడుగులు, 10 అడుగులలో నీరు వస్తుంది కనుక డ్రైన్స్‌లో పంపులు పెట్టారు, మోటార్లు పెట్టారు, జనరేటర్లు పెట్టారు. ఆ విధంగా రైతాంగానికి సంబంధించిన డీజిల్ ఇంజన్లు కొనుక్కోవడానికి సబ్సిడీలు ఇవ్వాలి.

(శ్రీ తుమ్మల నాగేశ్వర రావుచే అంతరాయం)

మీ రన్నింగ్ కామెంటరీ అవసరం లేదు. గోదావరి డెల్టాలో 5, 10 అడుగులలో నీరు పడుతుంది, చాలా తక్కువ ఖర్చుతో నీరు తోడుకోవడానికి అవకాశం వుంది. డ్రైన్స్‌లో నీరు వుంది, వాటిని తోడుకోవడానికి అవకాశం వుంది. ఆ విధంగా లభ్యమయ్యే నీటిని మనం ఉపయోగించుకునే ప్రయత్నాలు చేయకపోతే, చాలా రకాలైన ఇబ్బందులను మన రాష్ట్రం ఎదుర్కొంటుంది, దయచేసి దీనిని గమనించమని కోరుతున్నాను.

అలాగే చెరుకు రైతులకు సంబంధించి, చాలా చోట్ల క్రషింగ్ అవడం లేదు. ఎప్పుడు క్రషింగ్ అవుతుందో తెలియని పరిస్థితి. బొబ్బిలిలో చెరుకు ఫ్యాక్టరీని అమ్మేసామని అన్నారు. పండిన చెరుకును కూడా అమ్ముకోలేని పరిస్థితి వుంది. ఆ ఫ్యాక్టరీని కొన్నవాడు ఫ్యాక్టరీని తెరవడు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారు మాకు సంబంధం లేదని చెప్పే పరిస్థితి వుంది. రైతాంగం ఎక్కడకి పోతారు, ఏమైపోతారు అనే విషయాన్ని ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇప్పుడు మరీ అన్యాయమైన పరిస్థితి వుంది.

130 సంవత్సరాల చరిత్ర కలిగింది కె.సి. కెనాల్. ఈసారి రెండు పంటలు లేకుండా పోయాయి. కృష్ణా డెల్టాలో చాలా రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసారి ఎప్పుడూ చూడని కరువు ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం చాలా గట్టిగా నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుంది. రాష్ట్రానికి సంబంధించి మీరు తెచ్చే ప్రతి పైసా, మీరు పెట్టే ప్రతి ఖర్చు కూడా ఏ విధంగా రైతులకు, రైతు కూలీలకు మేలు చేకూర్చుతాయనేది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. అటువంటి అవసరం వుండగా మీరు చేస్తున్నది ఏమిటంటే, వ్యవసాయానికి సంబంధించి రు.100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, వ్యవసాయ శాఖలో ఆధునికీకరణ, యాంత్రీకరణ, రైతులకు ఆధునిక మెళకువలు నేర్పే శిక్షణ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించడానికి ఒక నిధిని ఏర్పాటు చేస్తే, ఇప్పటికి ఖర్చు పెట్టిన రు.15 కోట్లతోనే సరిపెట్టుకోండి, ఇంక ఇవ్వమని అంటున్నారు.

ఎన్ని రకాలుగా కరువుకు సంబంధించిన నిధులు దుర్వినియోగమవుతున్నాయంటే ''పక్క దారి పట్టిన కోటిన్నర రూపాయలు'', ''రాష్ట్ర ప్రభుత్వం దుబారాతో నిండుకున్న రిలీఫ్ ఫండ్'' అని, '' విపత్తు నిధులతో హెలికాప్టర్ టూర్స్'' అని పత్రికలలో వచ్చాయి. స్టేటస్ రిపోర్ట్‌లో చూపించిన మేరకు హెలికాప్టర్ ఖర్చు రు.1.49 కోట్లు కరువు నిధులలో చూపిస్తున్నారు.

(కాంగ్రెస్ బెంచెస్ నుంచి ''షేమ్'' ''షేమ్'' )

ఈ హెలికాప్టర్‌లో ఎవరు తిరిగారనేది మేము చెప్పవలసిన అవసరం లేదు కదా. అధ్యక్షా, ఇప్పుడు వున్న పరిస్థితులలో, ప్రతి విషయంలోనూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలను నిర్ణయించుకోవలసిన అవసరం వుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాధాన్యత అనేది వుంటే, ఆ ప్రాధాన్యతలలో వ్యవసాయం అనేది మొట్టమొదటి ప్రాధాన్యత అయితే, సమస్యలు చాలా దూరంలో వుంటాయి. మొన్న ఈ మధ్య నేను మలేషియా వెళ్లడం జరిగింది. అది చాలా చిన్న దేశం. కేవలం 2.2 కోట్ల మంది జనాభాతో మన రాష్ట్రంలో మూడవ భాగం వుంటుంది వారి జనాభా. కాని వారు చేసే పామ్ ఆయిల్ ఎక్స్‌పోర్ట్ మాత్రం 1.8 కోట్ల టన్నులట. రు.20 ఒక కె.జి.కి లెక్క వేసుకుంటే, ఒక టన్ను రు.20,000 లెక్క వేసుకుంటే, కోటి టన్నులకు రు.25 కోట్లు కేవలం పామ్ ఆయిల్ ఎక్స్‌పోర్ట్ మీదనే వస్తుంది. నేనైతే డిటెయిల్స్‌లోకి వెళ్లలేదు కాని, అక్కడ పేపర్లలో చూసాను. That constitute just 3% of the total export earnings.

ఆ రకంగా, మన రూపాయలలో లెక్క వేసుకుంటే 7 లక్షల కోట్ల రూపాయల ఎక్స్‌పోర్ట్స్ చేస్తారట. వారికి వున్న మేలైన పరిస్థితి ఏమిటంటే, వర్షాలు బాగా వస్తాయి కనుక వారు పామోలిన్ ఆయిల్ పంట బాగా వేసుకోగలుగుతున్నారు, అక్కడ బాగా పండుతోంది. ఎక్కడా డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్స్ కాని, ఇరిగేషన్ సిస్టమ్స్ కాని కనపడవు, వాటి అవసరమే వారికి లేదు. 365 రోజులలో 210 రోజులు వారికి వర్షం పడుతుందట. ఇది నేను చదివిందే చెప్పాను.

మరి అటువంటి పరిస్థితులలో వారు వున్నపుడు, అంత చిన్న దేశం అంత పెద్దఎత్తున పెరుగుతున్నపుడు మనం కూడా వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి చేసుకోగలిగితే, చక్కటి ఉపయోగాలు వుంటాయి. నిన్న చెప్పినట్లుగా మెట్ట వ్యవసాయం గురించి మళ్లీ ప్రత్యేకంగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మెట్ట వ్యవసాయానికి సంబంధించిన రిటర్న్స్ ఎంత అన్యాయంగా వుంటున్నాయో 'ఎకనామిక్ సర్వే–2001–02 లో చెప్పారు. మెయిజ్‌లో, ఖరీఫ్‌లో వచ్చే రిటర్న్స్‌ను గత 6

సంవత్సరాల యావరేజ్ పెర్ హెక్టార్ తీసుకుంటే, 2,764 కె.జి.లు. కాని రబీలో 3,952 కె.జి.లు. అంటే, ఆల్‌మోస్ట్ 50% ఎక్కువ వుంది. దీనికి కారణం ఏమిటంటే, ఖరీఫ్‌లో వేసే మొక్కజొన్నలో చాలా మటుకు మెట్ట వ్యవసాయం వుంటుంది, కొంత మేరకు మటుకు వాటర్ సబ్‌స్టిట్యూషన్ వుంటుంది.
మ.12.50

ఖరీఫ్‌లో చాలా తక్కువ రిటర్న్స్ ఉన్నాయి. రబీలో ఎక్కువగా రిటర్న్స్ ఉన్నాయి. గ్రౌండ్‌నట్ విషయానికి వస్తే, గడచిన ఆరు సంవత్సరాల్లో ఆవరేజ్ పర్ హెక్టార్‌కి 783 కేజీల రిటర్న్స్, రబీలో 1535 కేజీలని మనవి చేస్తున్నాను. అంటే almost double. వేరుశెనగ, మెయిజ్ లు పూర్తిగా బావుల క్రింద, బోర్ల క్రింద వేయడం వల్ల రబీ కాలంలో రిటర్న్స్ ఎక్కువగా వస్తాయి. ఖరీఫ్‌లో 50 శాతం పంటలు రెయిన్‌ఫెడ్ పై ఆధారపడి ఉన్నాయి కాబట్టి, ఆవరేజి విపరీతంగా తగ్గిపోతున్నాయి. ఈ విషయం గమనించాలి. స్టాటిస్టిక్స్ చేసుకోని, వీటి ప్రాధాన్యత గుర్తించకపోతే, ఈ స్టాటిస్టిక్స్ తయారు చేసుకోవడమే వృధా అవుతుంది. మెట్ట వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేస్తున్నాను.

నేడు రాష్ట్రములో వెంటనే చేయాల్సిన కార్యక్రమాలు అనేకం ఉన్నాయి. లోన్స్‌కి సంబంధించి, రైతులు అసలు, వడ్డీ, కట్టే పరిస్థితుల్లో లేరు. కోఆపరేటివ్ లోన్స్‌ని పూర్తిగా మాఫీ చేయాలి. ఇన్‌స్యూరెన్స్ కేంద్ర ప్రభుత్వం నుండి కానీ, రాష్ట్ర ప్రభుత్వము నుండి కానీ వచ్చే ప్రీమియం, తగు మేరకు ఇప్పించి ఇన్‌స్యూరెన్స్ ద్వారా వచ్చిన సొమ్ములో ఆ లోన్స్ కట్టుకొనే ఏర్పాటు చేసినట్లయితే రైతులకు ఉపయోగంగా ఉంటుంది. ఎకరానికి ఎంతో కొంత కాంపెన్సేషన్ ఇప్పించేట్లు చేయాలి. కరువుని దృష్టిలో పెట్టుకొని డ్యూస్‌ని కలెక్ట్ చేయకుండా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కరెంటుకి సంబంధించిన డ్యూస్‌ని అధికారులు దయలేని విధంగా వసూలు చేస్తున్నారు. రైతాంగానికి సంబంధించిన పశువులు చనిపోతున్నాయి, పశుగ్రాసం లేక పశువులను కబేళాలకు తరలిస్తున్నారు. కాబట్టి పశుగ్రాసాన్ని రైతులకు తప్పక అందించాలి. ఏదో 16 టన్నులు, వెయ్యి టన్నులు చేశామని అంటే అది సరిపోదని మనవి చేస్తున్నాను. దాదాపు 15వందల కోట్ల విలువైన పనులను రైతులు నష్టపోయారు. వారికి పనులను పెద్ద ఎత్తున కల్పించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వానికి వ్రాశామని, అక్కడ నుండి వచ్చిన పిమ్మట పనులను కల్పిస్తామని అంటే సరిపోదు. రైతులకు పనులను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోయిన సారి జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కరువు పెన్షన్స్ ఇస్తామని అయిడెంటిఫై చేశారు. ఏ ఒక్కరికైనా ఒక్క ఎర్రఏగాణీసైనా ఇప్పించ లేదు. కరువు పెన్షన్స్ వెంటనే ఇప్పించాలి. విద్యార్థులకు సంబంధించి, ఇంటర్మీడియట్ లెవల్లో ఫీజు మాఫీ చేస్తామని చెప్పి ఇంత వరకు జీ.ఓ. జారీ చేయలేదు. ప్రభుత్వ, ప్రయివేటు కాలేజీల్లో చదువుకొంటున్న విద్యార్థుల ఫీజులను మాఫీ చేయాలి. పరీక్షా ఫీజులను వెయివ్ చేయాలి. మంచినీటి కొరత తీవ్రంగా ఉంది. అది తీర్చాలి. పాల ధరలు తగ్గించారు. తగ్గించిన రేటుని వెనక్కి తీసుకోవాలి. మల్బరీ ధరలు తగ్గుతున్నాయి. ఆ ధరలను నిలబెట్టాలి. వ్యవసాయానికి సంబంధించిన ఫలసాయ ధరలను స్థిరీకరించాలి. నల్ల బెల్ల సమస్య తీవ్రంగా ఉండేది. ఇప్పుడు తీరిందని అంటున్నారు. రెండు మూడు రోజులు పోతే గానీ దీని విషయంలో తెలియదు. సరకు ఉత్పత్తి, ధరల స్థిరీకరణ చేయాలని కోరుతున్నాను.

పర్మనెంట్ మెజర్స్‌కి వస్తే, ఇరిగేషన్‌లో విపరీతమైన జాప్యం చేస్తున్నారు. నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది తప్పండి. రాష్ట్ర ప్రగతికి ఇది ప్రమాదము. అన్ని పెండింగ్ ప్రాజక్టుల విషయమై శ్రద్ధ వహించి యుద్ధప్రాతిపదికపై పూర్తి చేస్తామనే పద్ధతిలో చేయాలని కోరుతున్నాను. మెట్ట వ్యవసాయానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. గత 8 సంవత్సరాలుగా మెట్ట వ్యవసాయం ఫెయిల్ అయింది. మెట్ట వ్యవసాయం చేసుకొనే పరిస్థితుల్లో రైతులు లేరు. క్రొత్తగా ప్రతి సంవత్సరం రెండు, మూడు లక్షల పంపు సెట్లకు కనెక్షన్స్ ఇవ్వాలి. డార్క్ ఏరియాల్లో ఇవ్వాలని అనడం లేదు. ఎక్కడైతే సబ్ సాయిల్ ఉందో ఎక్కడెక్కడైతే ట్యాప్ చేయడానికి ఉందో అక్కడ చేయాలి. ప్రతి సంవత్సరం రెండు లక్షల పంపు సెట్లకి అదనముగా కనెక్షన్స్ ఇప్పించే ఏర్పాటు చేయండి.

పర్యావరణాన్ని ఏదోఒక విధంగా తప్పక కాపాడాల్సిన అవసరం ఉంది. చెట్లను విపరీతంగా పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి శాసనసభ సమావేశములోనూ ముఖ్యమంత్రి గారు ఈ సంవత్సరంలో ఇన్ని చెట్లు నాటామని చెపుతారు. వీటిలో పది శాతం చెట్లు బ్రతికినా, రాష్ట్రం అడవిగా మారడానికి అవకాశం ఉండేది. ఒక్క శాతం చెట్లు కూడా బ్రతకడం లేదు. రైతులను చెట్లు పెంచే కార్యక్రమంలో తప్పక ఇన్‌వాల్వు చేయాలని కోరుతున్నాను. పర్యావరణాన్ని బాగు చేయాలని కోరుతున్నాను. గడచిన పది సంవత్సరాల్లో 8 సంవత్సరాలు కరువు విలయ తాండవం చేస్తోంది. కరువు మళ్లీ, మళ్లీ రాకుండా ఉండడానికి ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకోమని విజ్ఞప్తి చేస్తున్నాను.

మేము చెపుతున్న అంశాలను ప్రభుత్వం పరిశీలించి అమలు చేయాలి. మేము విమర్శ కోసం చెప్పడం లేదు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతను నిర్వహిస్తున్నామే తప్ప మరొకటి కాదు. మంత్రులకు, ఆఫీసర్లకు అందరికి గ్రేడింగ్ డిసైడ్ చేయాలని ప్రభుత్వం అనుకొని మానేసింది. ఇండియా టుడే సర్వే ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒకటివ స్థానం నుండి పదవ స్థానానికి వెళ్లారు. మంత్రులకు, అధికారులకు గ్రెడేషన్ ఇవ్వాలని వద్దని మేము చెప్పడం లేదు. రాష్ట్రంలో రైతాంగాన్ని, రైతు కూలీలకు ఆదుకొని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకొనే విధంగా చేయండి. గ్రామాల్లో, సామాన్య ప్రజల వెన్ను విరిగేట్లు కార్యక్రమాలు చేయవద్దు. మీరు చేసే ప్రతి కార్యక్రమం మీద రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. విజన్ 2020 డాక్యుమెంట్ పేరు తీసుకొంటే లాభం లేదు. వాటిని ఆచరణలో పెట్టాలి. వాస్తవాలను ఆలోచించేలా చేయాలి. పేపర్‌లో ఏదో ఒక విధంగా రిపోర్టు వ్రాయించుకొని చేయడం కాదు, ఏ విధంగా రిపోర్టు వ్రాయించుకొన్నారో, మనం వ్రాయించుకొన్న రిపోర్టులు నిజమని మనమే నమ్మే పరిస్థితికి రాకుండా, విమర్శనాత్మకంగానైనా రిపోర్టులను గమనించండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ ఒక్క రేటుని పెంచవద్దు. బస్ రేట్లు, లగేజీ రేట్లు పెంచుతారని అంటున్నారు. ఇప్పటికే చాలా పన్నులు వేశారు కాబట్టి క్రొత్త పన్నులు వేయవద్దు. ఈ విషయంలో ఆలోచించండి. రాజకీయాలకు అతీతంగా చేయండి. ఈ కరువు సీజనులో కనీసం 9 గంటల సేపైనా కరెంటు ఇవ్వండి. గృహ అవసరాలకు సంబంధించి అవసరమైతే గ్రామాల్లో 12 గంటలు, పట్టణాల్లో 6 గంటలు కరెంటు సరఫరా నిలిపివేయండి. రైతులకు మాత్రం 9గంటలసేపు నిరంతరాయంగా కరెంటు ఇవ్వండి. ఇవ్వాల్సిని అవసరం కూడా మీపైన ఉందని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ. 1.00

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :– అధ్యక్షా, ఈ సంవత్సరం రాష్ట్రంలో ఎన్నడూ లేనంత కరవు పరిస్థితి వచ్చింది. మనకు 1968 వ సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాల్వలు వచ్చినప్పటి నుంచి ఈ రోజు వరకూ ఎప్పుడూ కూడా కెనాల్స్‌లో నీరు లేకుండా సాగర్ కింద వేసుకున్న పంటలు ఎండిపోయే పరిస్థితి రాలేదు. ఈ సంవత్సరం ఆ రకమైన తీవ్ర కరవు పరిస్థితులు వచ్చాయి. చాలా గ్రామాలలో ఈ రోజు త్రాగడానికి నీరు లేదు. పశువులకు మేత దొరకడం లేదు. ఏమీ చేయలేని పరిస్థితులలో రైతులు పశువులను కబేళాలకు అమ్ముకుంటున్నారు. గ్రామాలలో ఉండే రైతులు కూలీ దొరకక, పనులు లేక గ్రామాలు వదలి పట్టణాలకు వలస పోతున్నారు. పట్టణాలలో చూద్దామంటే అక్కడా త్రాగు నీరు దొరకడం లేదు. ఆ విధంగా , గ్రామాలలోనూ, పట్టణాలలోనూ ఉండే జనాలందరూ కూడా కరవు బాధితులుగా ఈ రోజు బాధ పడుతున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కరవు ఏర్పడినపుడు, వర్షాలు పడనపుడు గ్రామాలలో ఉన్న రైతులు భూమి లోపలి నీటిని బయటకు తీసి వ్యవసాయం చేయాలన్న ప్రయత్నం చేస్తున్నారు. ఐనప్పటికీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. కరెంటు లేదు, నీళ్లు తక్కువ ఉన్నాయని వరి పంట వేయవద్దు, ఆరుతడి పంటలు,మెట్ట పంటలు వేయండని ప్రభుత్వం చెబుతున్నది. అదే సమయంలో మెట్ట పంటలు వేసేందుకు రైతులు మోటార్స్ వేసి అక్కడ భూమిలోని నీటిని బయటకు తీయాలి. ఒక్కొక్క పాలుకు లేదా పొలాలలోని ఒక్కొక్క చెట్టుకు నీటి పారుదల ఉండేలా చూడాలి. అందుకు కరెంటు ఉండాలి. కరెంటున్నంత సేపూ రైతు పొలంలోనే ఉండాలి. అతను కరెంటు మోటారు ఉపయోగించేపుడు తప్పనిసరిగా పొలంలోనే ఉండాల్సి ఉంటుంది. ప్రస్తుతం కరెంటును

డే టైములోనే కాకుండా , నైట్ టైములో కూడా ఇస్తున్నారు. అది కూడా 6 గంటలు ఇస్తున్నాం, మూడు గంటలు ఇస్తున్నాం అంటున్నారు. కానీ కరెంటు సక్రమంగా సరఫరా కావడం లేదు. రాత్రి పగలు అంటూ సమయం పెట్టుకుని కరెంటు ఇవ్వడం మూలంగా రైతు రాత్రి పూట కూడా ఆరుతడి పంటల నిమిత్తం పొలంలో ఉండవలసి ఉంటోంది. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. అంతేగాకుండా రైతులు రాత్రుళ్లు పొలాలలో ఉండవలసి రావడంతో తేళ్లు, పాములు వంటి పురుగు పుట్ర కుట్టి వారు హాస్పటల్స్‌కు వెళ్లవలసి వస్తున్నది. కాబట్టి మెట్టప్రాంతాలలో పంటలకు పగటి పూట కరెంటు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఈ నాడు మీరు గ్రామాలలో ఉన్నటువంటి వారికి ఆగస్టు 15 నుంచి 24 గంటలూ కరెంటు ఇస్తున్నాం అంటున్నారు. అక్కడి ప్రజలు తమకు 24 గంటలూ ఇళ్లకు కరెంటు అడగడం లేదు. మీరు రైతులకు చెప్పిన విధంగా 9 గంటల కరెంటూ ఇవ్వండి చాలు . అదీ లో ఓల్టేజ్ లేకుండా క్వాలిటేటివ్ కరెంట్ ఇవ్వండి. కానీ ప్రస్తుతం ఆ విధంగా ఇస్తున్న పరిస్థితులు లేవు. కాబట్టి ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసం పోతున్నది. అనేక సందర్భాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ , మోటార్స్ కాలిపోతున్నాయి. అలాంటి చోట్ల రైతులకు మేము నష్టపరిహారం ఇస్తామని మీరు అన్నారు. కానీ ఎక్కడా అలా ఇవ్వడం లేదు. గత సమావేశంలో మేము దీని గురించి మీకు చెప్పడం జరిగింది. మోటార్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయిన చోట్లను గుర్తించే విధంగా ఎలక్ట్రిసిటీ అధికారులను మీరు బాధ్యులను చేసినట్లైతే క్వాలిటేటివ్ కరెంట్ ఇవ్వడం సులభమని కూడా మేము చెప్పాము. ఐనా ప్రభుత్వం ఇంత వరకూ దానిని రెక్టిఫై చేయలేదని మనవి చేస్తున్నాను.

గత సమావేశంలో కరువు గురించి మాట్లాడుతూ ఎక్కడయితే బావులు ఎండిపోయి , పొలాలకు నీరు లేకుండా పోయిందో ఆ పొలాలకు కరెంటు బిల్లులను మాఫీ చేయవలసిందిగా అడిగాము. దానికి ప్రభుత్వం ఒప్పుకుంది. కానీ తర్వాత సర్వీసు బోర్డుకు స్విచ్‌లను తీసుకుని రమ్మనీ, వైర్లను తీసి వేసి వాటిని డిపాజిట్ చేసినట్లైతే మేము కరెంటు ఇస్తామని అన్నారు. అది చూడడానికి బాగానే ఉంది. కానీ గ్రామాలలో పశువులు కొట్టాలలో ఉంటాయి. పశువులకు నీరు ఏ విధంగా ఇస్తారు? బోర్స్‌లో నీరు కొద్దిగా ఉంటే అవి వ్యవసాయానికి చాలావుగానీ, త్రాగడానికి, పశువులకు సరిపోతాయి. మరి మీరు చెప్పిన విధానం మూలంగా పశువులకు నీరు అందే అవకాశం లేదు. మీరు చెప్పినది వ్యవసాయానికి బాగుంది. ఆ పేరు చెప్పి వ్యవసాయం చేయడానికి అవకాశం ఉంది. అలా కాకండా మీరు మీ రెవిన్యూ అధికారులు, ఈ రోజు గ్రామ కార్యదర్శి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్స్‌తో ఏపొలం బాగుందో, ఏ పొలం ఎండిపోయిందో ఎంక్వైరీ చేయించి , ఎండిపోయిన బావుల కింద ఉన్న మోటార్స్‌కు ఈ కరెంటు బిల్స్ వసూలు చేయకుండా నిలుపుదల చేయవలసిందిగా మేము కోరుతున్నాము.

గ్రామ గ్రామంలోనూ మంచి నీటి వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉంది. తోడే బావులు ఎక్కడా లేవు. అందరూ మోటార్స్ పైనే ఆధారపడి ఉన్నారు. ఈ రోజు రూరల్ వాటర్ సప్లై స్కీమ్స్ వచ్చాయి. పెద్ద పెద్ద గ్రామాలలో ఈ స్కీమ్ ప్రకారం 24 గంటలూ కరెంటు ఇవ్వాలని మేజర్ గ్రామ పంచాయత్‌లలో మేము చెప్పాము. ప్రభుత్వం దానికోసం ప్రత్యేకమైన ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తున్నాం అంటున్నది. కానీ వాస్తవ పరిస్థితి చూసినట్లైతే గ్రామాలలో ఉన్నటువంటి నీరు సరిపోక చెరువులు, కుంటలు ఉన్న చోట్ల అంటే గ్రామాలలో గ్రామాలకు దూరంగా బోర్స్‌ను వేయడం జరుగుతోంది. రూరల్ వాటర్ స్కీముకు ఇచ్చే వాటర్ స్కీమును చూసినట్లైతే , అక్కడ ఉన్న మోటారుకు అక్కడ ఉన్నటువంటి అగ్రి ఫీడర్‌కు కరెంటు ఇస్తున్నపుడే కరెంటు ఇవ్వడం జరుపుతున్నారు. ఆ విధంగా ఇవ్వడం మూలంగా వాళ్లకు ఇచ్చే టైములో వీళ్లకు ఇస్తున్నారు. తర్వాత దీనిని డివైడ్ చేసి ఇస్తున్నారు. అంటే ఒకసారి రెండు గంటలు, ఒకసారి మూడు గంటలు ఇస్తున్నారు. వాటర్ సప్లై స్కీములో ఓవర్ హెడ్ ట్యాంక్ ఉంటుంది. దానిని ఫిలప్ చేసి నీళ్లను వదలాలి. అలా చేస్తే తప్ప నీరు రావు. రెండు, మూడు సార్లు నీటిని నింపితే తప్ప మేజర్ గ్రామపంచాయత్‌లకు నీళ్లు రావడం లేదు. ఎప్పుడో కట్టిన రిజర్వాయరులు ప్రస్తుతం ఉన్నాయి. వాటి కెపాసిటీ కూడా ఎక్కువ లేదు. కెపాసిటీ ఉన్నదానికి ఎలక్ట్రిసిటీ ప్రాబ్లెం మూలంగా ఒక్కొక్క గ్రామంలో వారం, పది రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి

ఉంది . కాబట్టి రూరల్ వాటర్ సప్లై స్కీమ్స్‌కు మీరు 24 గంటలూ నీరు వచ్చే విధంగా కరెంటు ఇవ్వాలని బిజెపి తరపున డిమాండు చేస్తున్నాము. ఈ పరిస్థితి గ్రామాలలో ఐతే, హైదరాబాద్ సిటీలో కూడా ఉంది. అక్కడ తక్కువేమీ లేదు. గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్ సిటీలో ఆల్టర్నేట్ డేస్‌లో వాటర్ సరఫరా చేయడం జరుగుతోంది. టేల్ ఎండ్ ఏరియాలలో ఉండే మలక్‌పేట్ ప్రాంతాలలో ఒక్కోసారి రెండు మూడు రోజులు, కరెంటు సప్లై పోవడం మూలంగా పది, పదిహేను రోజులు నీరు రావడం లేదు. కొన్ని మునిసిపాలిటీల పరిస్థితి ఈ విధంగా ఉంది. చిన్న చిన్న మునిసిపాలిటీలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. మునిసిపాలిటీలలో కరెంటుకు కమర్షియల్ రేటు వేస్తున్నారు. దాని మూలంగా కొన్ని చోట్ల బిల్స్ పే చేయక పోవడంతో , బిల్ కట్టాలని కనెక్షన్స్ కాన్సిల్ చేస్తున్నారు. కొన్ని చోట్ల నీరు లోపలికి పోతూ ఉంటే, తోడలేక , మరో కొత్త బోర్ వేయవలసిన పరిస్థితి ఉంది.

ఆ విధంగా మునిసిపాలిటీలలో ఈ రోజు కావలసిన డబ్బు లేక నీళ్లు సరఫరా చేసే పరిస్థితి లేదు. కాబట్టి మునిసిపాలిటీలలో కనీసం త్రాగు నీటిని సరఫరా చేయడం కోసం అక్కడ కరెంటుకు కమర్షియల్ టారిఫ్‌ను మార్పు చేయాలని గత సమావేశంలో మేము ప్రభుత్వాన్ని కోరాము. అప్పుడు ప్రభుత్వం ఈ విషయమై పరిశీలిస్తామంది . కానీ ఇంతవరకూ ఆ విషయమై ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. వాటర్ సప్లై అన్నది సర్వీసు. కమురియల్ యాక్టివిటీ కాదు. సర్వీసు యాక్టివిటీకి కమర్షియల్ రేటు వేయడం సరయినది కాదు. ఈ విధంగా కమర్షియల్ రేట్ వేసి చిన్నచిన్న మునిసిపాలిటీలను ఇబ్బంది పెట్టడం అవుతున్నది. ఇది సరైన పద్ధతి కాదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం ఉంది. ఈ రోజు 110 మునిసిపాలిటీలలో ఇటువంటి ఇబ్బందులు వున్నాయి. ప్రభుత్వం వెంటనే వాటిని ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.
మ.1.10

ఈరోజు గ్రామాల్లో పేద ప్రజలు పనులు లేక వలస పోతున్న వారికి గ్రామాల్లో పనులు కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం మనకు 31.5 లక్షల టన్నులు బియ్యాన్ని ఇచ్చారు. సుమారు 3,500 కోట్ల రూపాయలు విలువచేసే బియ్యాన్ని ఇచ్చారు. గ్రామాల్లో పర్మినెంటుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రోడ్లు నిర్మించడం, బిల్డింగ్స్ కట్టించడం, ఇన్‌కమ్ వచ్చేటటువంటి ఇరిగేషన్‌కు సంబంధించిన వాటిని డెవలప్‌చేయమని వారు చెప్పారు. ఈ రకమైన పనులు క్రియేట్ చేయమని చెప్పి కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటియొక్క 31 లక్షల టన్నుల బియ్యాన్ని ఎవరు బుక్కారో, ఎవరు తిన్నారో రోజు పేపర్లో చూస్తున్నాము. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికంగా సహాయం కావాలని చెప్పి మా పార్టీ నుండి రిప్రజంట్ చేశాము. ఆ రకంగా బియ్యం రావడానికి మేము సహకరించాము, బియ్యం తీసుకొని వచ్చాము. లేటెస్టుగా వచ్చినటువంటి 31 లక్షల టన్నులు బియ్యానికి అదనంగా 3,600 కోట్ల రూపాయాలు ఇచ్చింది. గత 50 సంవత్సరాలలో ఏ ప్రభుత్వం అయినా ఇచ్చిందా అని నేను అడుగుతున్నాను. గత 50 సంవత్సరాలలో కరువు వచ్చినప్పుడు లేకపోతే తుపాను వచ్చినప్పుడు ఇస్తే అది అడ్వాన్సు క్రింద ఇచ్చినటువంటిది కాని ఉచితంగా ఇచ్చినటువంటిది కాదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 3,600 కోట్ల రూపాయలు ఉచితంగా ఇచ్చింది. ఇంతకుముందు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఎక్కువ ఇచ్చాయి,ఇప్పుడు తక్కువ వచ్చింది అనడంలో అది సరైనటువంటిది కాదు. ఆ రకంగా ఉన్నట్లయితే ప్రభుత్వం స్టాటిస్టిక్సు తీసి చెప్పండి. ఇంతకుముందు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఏ సంవత్సరంలో ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చింది, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఎంత ఇచ్చింది ఒకసారి చెప్పాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రామ్, కరువు విషయంలో మాట్లాడినప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం రోహిణీ కార్తీ నుంచి చిత్త కార్తి వరకు కరువు, కరువు అని మాట్లాడడం తప్ప వాస్తవంగా ఈ యొక్క కరువుని ఆదుకోడాని కొరకు కరువు పనులు చేపట్టడం కొరకు గ్రామాలో ఉన్నటువంటి రైతుకూలీలకు పనులు కల్పించి వలసపోకుండా ఆదుకోవడం కొరకు చేసింది ఏమిటని నేను అడుగుతున్నాను. ఈ యొక్క బీద కార్మికుల కొరకు ఈ ప్రభుత్వం కేటించిన నిధులు ఎంత అని చెప్పి నేను అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఈ రకంగా సహాయం చేసినటువంటి దానిని రాజకీయ పార్టీలు లబ్ది కొరకు రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ ఇచ్చారని, ఎందుకు ఇచ్చారని చెప్పి దీనిని మీరు ఎందుకు అడిగారని

చెప్పి అడ్డుపడేటటువంటి వాళ్లు  కూడా ఉన్నారు. కాని గత సమావేశాల్లో కూడా డిస్‌కస్‌చేశాము. ఆ సమావేశాల్లో కూడా రాష్ట్ర హితానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలకు వ్యతిరేకంగా, గ్రామాల్లో వుండేటటువంటి పేద ప్రజలు గ్రామాలు వదిలిపెట్టి  పట్టణాలకు వలస పోతున్నటువంటి వాళ్లకు వ్యతిరేకంగా పని చేయవద్దు అని చెప్పి పదే, పదే కోరినా కాని కొన్ని రాజకీయ పార్టీలో ఉండేటటువంటి వాళ్లు ఉత్తరాలు రాయడమే కాకుండా ఢిల్లీలో హంగర్ స్ట్రైక్ చేయడం , ఎందుకు ఇస్తున్నారో చెప్పండి, అని ఆ రకంగా చేస్తున్నారు.   వాళ్లే ఈ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి . ఈ రాష్ట్ర ప్రజలు ఈ రకమైన కార్యక్రమాలు చేసినటువంటి వాళ్లను క్షమించరని చెప్పి నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్ని కోట్ల రూపాయలు, ఈస్కీమ్ గురించి అడిగాము అని చెప్పి వాళ్లు ఇవ్వడం లేదని చెబుతున్నారు.   కాని మన బాధ్యత ఎంతవరకు నిర్వహించాము అనేది ఒకసారి ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మినిమ్ నీడ్స్ ప్రోగ్రామ్ వుంది, మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఎంత కేటాయించిదని, కేటాయించిన దాంట్లో  ఎంత ఖర్చు చేశారని అడుగుతున్నాను. ఎంతమంది ఉపాధి కల్పించారని నేను అడుగుతున్నాను.  ఈ యొక్క మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ క్రింద ఒక్క నయాపైసా కూడా ఖర్చు చేయనటువంటి విషయం వాస్తవం కాదా ఒకసారి చెప్పండి.  ఒకవేళ కాదు అని మీరు మాట్లాడితే దానికి ఎంత ఖర్చుపెట్టారో రేపు సమాధానంలో చెబితే బాగుంటుంది.  ఫుడ్ ఫర్ వర్క్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప, మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క నయాపైసా కూడా ఈ యొక్క కరువు పరిస్థితిని ఆదుకోవడం కొరకు ఖర్చు పెట్టలేదని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.  రాష్ట్ర ప్రభుత్వం ఎంత సేపు  కేంద్ర ప్రభుత్వాన్ని ఇంత కేటాయించమని  లేఖ రాయండం, అడిగామని చెప్పడం కాకుండా మన యొక్క బడ్జెట్‌లో  ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని చెప్పి  ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.   కరువు నిధులు ఖర్చు చేసేటప్పుడు  దానిని పర్మినెంటుగా ఇన్‌కమ్ డెవలప్ అయ్యేటట్లుగా,  రాష్ట్ర ప్రభుత్వం ఆ గ్రామాల్లో ఉండేటటువంటి వారు అభివృద్ధిలోకి వచ్చే విధంగా  వారికి అనుకూలమైన పనులు చేపట్టాలి.  ఈ గ్రామాల్లో చెరువులు, కుంటలు, ఫీడర్‌చానెల్స్  బాగు చేయాలని చెప్పి చెబుతున్నాను. నీరు, మీరు కార్యక్రమం క్రింద కొంత తీసుకున్నారు. కాని ఆ రకంగా కూడా సరిపోదు. అదే రకంగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఉన్నాయి ఇవి ప్రాపర్‌గా లేకపోవడంవల్ల ఉన్న నీటిని సద్వినియోగం చేసుకొనేటటువంటి అవకాశం రావడం లేదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.  కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి నిధులు మెటీరియల్ కాంపొనెంట్ ఇచ్చివేసి పర్మినెంటు స్ట్రక్చర్స్ క్రింద డెవలప్ చేయగల్గడానికి వీలు ఉంటుంది. వీటి తయారికి ప్రయారిటీ ఇవ్వాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.  ఉదాహరణకు ఈ రోజు గ్రామాల్లో  సిమెంటురోడ్డు, భవనాలు, మురికి కాలవలు లేక చెరువులకు సంబంధించిన మరమత్తులు వీటి అన్నిటికి ఖర్చు చేసినట్లయితే శాశ్వత నిర్మాణంలో డెవలప్  అవుతాయని చెబుతున్నాను.    ఆ రకంగా అభివృద్ధి చేసినట్లయితే గ్రామీణ వ్యవస్థలో మనం డెవలప్‌చేసే దానికి సహకరించినటువంటి వాళ్లం అవుతామని చెప్పి నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే సందర్భంలో  సంపూర్ణ గ్రామీణ ఉపాధి పథకానికి ఉన్నటువంటి డబ్బుకి మనం జోడించినట్లయితే సి.సి. రోడ్లు , డ్రైనేజి ఇవి తప్ప ఇంకొకటి తీసుకుంటే మనం సహకరించినటువంటి వాళ్లం  అవుతాము.  అప్పుడు మాత్రమే సంపూర్ణ గ్రామీణ ఉపాధి పథకం క్రింద ఉన్నటువంటి నిధులను శాశ్వత  నిర్మాణానికి కేటాయించిన వాళ్లం అవుతాము. అదే కాకుండా  ఉన్న నీటిని ప్రాపర్‌గా సద్వినియోగం చేసుకోవడం కొరకు సెంట్రల్ గవర్నమెంటు  డ్రిప్ ఇరిగేషన్ కొరకు 89 కోట్ల రూపాయలు కేటాయించింది.  మన ప్రభుత్వం ఎప్పుడు కరువు వచ్చినా అప్పుడే దీని గురించి ఆలోచిస్తుంది తప్ప కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే  నిధులకు మనం సహకరిద్దాము దాని ద్వారా నీటిని సద్వినియోగం పర్చుకుందామని  ఆలోచన చేయడం లేదు.  గత 3 సంవత్సరాలలో ఈ యొక్క డ్రిప్ ఇరిగేషన్ ఎందుకు గుర్తుకురాలేదు.   ఈ 3 సంవత్సరాల నుంచి మనం చేయాలి కదా? సబ్సిడీ ఇవ్వాలి కదా?  ఈ 3 సంవత్సరాల నుండి ఎందుకు చేపట్టలేదు. ఈ సంవత్సరం కరువు రాగానే,ఈ సంవత్సరం మనం ప్రయారిటీ ఇద్దామని ఆలోచనేకాదు పర్మినెంటుగా ఆలోచన చేయాలని చెప్పి కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ప్రాపర్‌గా ఖర్చు పెట్టాలి దానికి మన సపోర్టుకూడా ఇవ్వాలి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.      ఈరకమైన డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చినట్లయితే వెనుకబడినటువంటి జిల్లాలు అయిన మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, అదిలాబాద్, వరంగల్, చిత్తూరు, కడప, అనంతపూర్ తక్కువ వర్షపాతం  ఉన్నటువంటి ప్రాంతాలలో మెట్ట వ్యవసాయానికి  తోడ్పడినటువంటి వాళ్లం  అవుతామని చెప్పి ఈసందర్భంగా

మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం పదే, పదే చెబుతుంది రాష్ట్రం యొక్క అభివృద్ధి కొరకు మేము ప్రపంచ బ్యాంక్ నుంచి అప్పుతీసుకొని వస్తున్నాము. దీని కొరకు రాష్ట్ర అభివృద్ధిని డెవలప్ చేస్తామని చెబుతున్నారు.

ము.1.20

నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రపంచబ్యాంకునుండి తీసుకువచ్చిన అప్పులో ఇరిగేషన్‌పైన ఎంత ఖర్చుపెట్టారని అడుగుతున్నాను. ఎన్ని ఎకరాలు సాగులోకి వచ్చాయి? పూడికలు తీయటానికి, క్రొత్త కాలువలు కట్టటానికి వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టామంటున్నారు. దీనివల్ల ఎంత ఆయకట్టు పెరిగింది? ఎన్ని ఎకరాలు ఇరిగేషన్‌లోకి వచ్చాయి? జన్మభూమికి రూ.1600 కోట్లు, వాటర్‌షెడ్‌కు రూ.1700 కోట్లు, నీటిపారుదలకు రూ.600 కోట్లు ఖర్చుపెట్టామంటున్నారు. లైవ్‌లీహుడ్ ప్రాజెక్ట్ అన్నారు, దారిద్ర్య నిర్మూలన అన్నారు, వనసంరక్షణ సమితులన్నారు. ఈ పేర్లతో వేల, కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ ఖర్చునంతా సక్రమంగా వినియోగించినట్లయితే పర్మనెంట్ నిర్మాణాలు చేసి ఉండేవారు. పర్మనెంట్ ప్రాజెక్ట్స్ కోసం ఆలోచన చేయాలని అడిగాము. పదేపదే నా బడ్జెట్ స్పీచ్‌లోనే కాకుండా అనేకచోట్ల చెప్పాను. మనం ఖర్చుపెట్టినదానికి సోషల్ ఆడిట్ జరగాలి. మనం ఖర్చుచేస్తున్న మొత్తానికి రిటర్న్స్ వస్తున్నాయా, లేదా అనే పద్ధతిలో ఆలోచనచేయాలని పదేపదే చెబుతున్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సరైన దిశలో పోతున్నట్లు కన్పించటంలేదు. నీటి సౌకర్య కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఎక్కడైతే నీరు ఉంటుందో అక్కడ పచ్చదనం ఉంటుంది, అక్షరాస్యత పెరుగుతుంది, దారిద్ర్యం తగ్గుతుంది. అన్నిచోట్ల సాగునీరు ప్రొవైడ్ చేయాలనే ఆలోచన మనసులో ఉంచుకుని కాన్‌స్టంట్‌గా మనం రాష్ట్రాన్ని డెవలప్ చేయాలి, ఆ రకమైన ఆలోచన క్రియేట్ చేయాలి. మనం ఈ స్కీమ్స్ అన్నీ ఆ రకంగా ముందుకుతీసుకువెళ్లాలి.

కరువంటే కొందరికి ఆశ కలుగుతుంది. కరువు పేరుమీద జేబులు నింపుకోవచ్చునుకుంటున్నారు. కోట్ల రూపాయలు వస్తాయి, దానికి అడిగే నాథుడే ఉండడనే ఆలోచన వస్తుంది. కరవు వచ్చినప్పుడు పశువులు గడ్డిలేక చనిపోతాయి. రాబందులు వాటికోసం చూస్తూ ఉంటాయి. కరువు అనగానే ఈరకంగా చూసేవారు రాజకీయ నాయకుల్లో కొందరు తయారయ్యారు. ఆ రకమైనవారిని అరికట్టే పరిస్థితి ఇప్పటికైనా రాదా అని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారి అభివృద్ధికి సహకరించాలి, ఆ రకమైన పనులు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఉన్నారు. ఇక్కడ ఉండి చాలా చెబుతున్నారు. వారు పంటలు వేసుకుంటే సబ్సిడీ విత్తనాలు ఇస్తామంటున్నారు. ఎక్కడ ఇస్తున్నారు? ప్రొద్దుతిరుగుడు పంట విత్తనాలు 4,500 టన్నుల క్వింటాళ్లు అవసరం ఉంటే కేవలం 1500 టన్నుల క్వింటాళ్లు మాత్రమే ఇచ్చారు. అవి కూడా అనుకున్నంత క్వాలిటేటివ్ విత్తనాలు కాదు, నాసిరకం విత్తనాలు. ఆ రకమైన పరిస్థితులు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో, మరికొన్ని జిల్లాల్లో కావలసిన విత్తనాలు లేవు. పంటలు మార్పిడి చేయండని, విత్తనాలు ఇస్తామని, తక్కువ టైమ్‌కు కాపుకు వచ్చే విత్తనాలు తక్కువ ధరకు ఇస్తామని, ఎక్కువ ఈల్డింగ్ వస్తుందని చెబుతున్నారు. వాస్తవంగా వారిని ఆదుకోవటానికి సక్రమమైన విత్తనాలు ఇస్తున్నామా, లేదా అనేది ఒకసారి మీరు చెప్పాలి. గ్రామీణ ప్రాంతాల్లో కరువువల్ల నష్టపోయిన రైతులకు తిరిగి పరపతి సౌకర్యం కల్పిస్తామని అంటున్నారు. ఆరకంగా తిరిగి పరపతి కల్పించటం కోసం ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదనేది నాకున్న సమాచారం. కాదంటే ఇప్పటివరకు వారికి ఎంత ఎమౌంట్ ఇచ్చారనేది చెప్పాలి.

బ్యాంక్ లోన్స్ రీషెడ్యూల్ చేస్తున్నామంటున్నారు. రీషెడ్యూల్ చేయటమంటే బుక్ ఎడ్జస్ట్‌మెంట్ తప్ప మరొకటి కాదు. కొన్ని ప్లేసెస్‌లో పాత బకాయిలను రైతులవద్దనుండి వసూలు చేస్తున్నారు, రైతులు ఇవ్వలేకపోతే కొన్ని ప్లేసెస్‌లో వారిని వేధించటం కూడా జరుగుతోంది. పరపతి కల్పించకపోవటంవల్ల, బ్యాంకులు అప్పులు ఇవ్వకపోవటంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదరైతులు అత్యధిక వ డ్డీలకు ప్రైవేటు వ్యక్తులనుండి డబ్బు తీసుకుంటున్నారు. అందువలన రైతులకు ఇచ్చే ఋణాలపై వడ్డీని మాఫీచేయాలని, ఋణాలను రీషెడ్యూల్ చేయాలని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. రైతులకు ఇచ్చే విత్తనాలు 2, 3

నెలలకు ఇచ్చే పద్ధతిలో కాకుండా స్పెసిఫిక్ డేట్ లోపల ఇవ్వాలి. అసెంబ్లీ సమావేశాలు అయ్యే లోపలో, నెలాఖరు లోపలో విత్తనాలు సరఫరా చేస్తామని, ఈ ప్లేస్‌లో విత్తనాలు రెడీగా ఉన్నాయని మీరు చెప్పండి. కొన్నిసార్లు మాకిచ్చే రిపోర్ట్‌లో చెప్పేది వేరు, వాస్తవ పరిస్థితులు వేరుగా ఉంటున్నాయి. వాస్తవ పరిస్థితులే ఇక్కడ చెప్పాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పిల్లల ఫీజులు మాఫీ చేస్తామని అంటున్నారు. కరువు విషయమై మనవద్ద ఒక మాన్యువల్ ఉన్నది. ఆ ప్రకారం రైతులవద్ద అప్పులు వసూలుచేయవద్దని, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల ఫీజులు మాఫీ చే యాలని ఉంది. పశువులకు ఉచితంగా గడ్డిని సరఫరా చేయాలని చెబుతున్నారు. ఆవిధంగా ఈనాడు గడ్డిని సరఫరా చేస్తున్నామా? గుంటూరులో కొన్నామని చెబుతున్నారు. ఇంకా కొనేచోటే ఉన్నారా? నవంబర్ నెలలోకి వచ్చాము. ఆల్‌రెడీ మూడు నెలలు అయిపోయాయి. మూడు నెలలు ఇంకా కొనే వద్దే ఉన్నామా? కరువు వచ్చింది కాబట్టి ఉచితంగా రైల్వే వ్యాగన్స్ ఇస్తామని కేంద్రప్రభుత్వం చెప్పింది. ఇప్పటివరకు ఒక్క వ్యాగన్ అయినా వాడుకున్నారా? ఇన్ని వ్యాగన్స్ కావాలని అడిగారా? అడిగితే ఇవ్వలేదా చెప్పండి. ఒకవేళ తీసుకున్నట్లయితే ఎక్కడనుండి ఎక్కడకు సరఫరా చేశారో చెప్పండి. ఎంతసేపు రైతులకు ఇది చేస్తున్నాము, అది చేస్తున్నామని ఉపన్యాసాలు చెప్పటం కాదు. గడ్డి లేకుండా ఉన్న పశువులకు గడ్డి ఇవ్వాలి, సరైన కరెంట్ ఇవ్వాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో మిడిల్ క్లాస్ పీపుల్ కూడా ఉన్నారు. తెల్లకార్డు ఉన్నవారి పరిస్థితే కాకుండా గులాబీకార్డు ఉన్నటువంటి వారి పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉన్నది. వారిని కూడా మనం ఆదుకోవలసిన అవసరం ఉన్నది. కరువు ప్రాంతాల్లో కరెంట్ బిల్లులు మాఫీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను. వీటన్నింటినీ మనం ఎదుర్కోవాలంటే, కరువు పరిస్థితులను మనం శాశ్వతంగా నివారించాలంటే మనకు ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రతి సంవత్సరం 800 నుండి 1000 టి.ఎం.సి.ల గోదావరీ జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెబుతున్నాము. వాటిగురించి ప్రభుత్వం పెద్దయెత్తున మాట్లాడుతుంది, చేసింది ఏమీలేదు. గోదావరి జలాలను సద్వినియోగం చేయాలంటూ బి.జె.పి. తరఫున ఇంతకుముందు పాదయాత్రలు చేశాము. సస్యశ్యామల యాత్ర పేరుతో 5500 కిలోమీటర్లు కేంద్రమంత్రులతో, రాష్ట్ర అధ్యక్షులతో కలిసి పాదయాత్రలు నిర్వహించాము. ఇంపార్టెంట్ డిస్ట్రిక్ట్స్ అన్నీ తిరిగాము, మెట్ట ప్రాంతాలను కూడా తిరిగి వచ్చాము. ఆయా ప్రాంతాల్లో ప్రజలు వారియొక్క గోడును చెప్పుకున్నారు. కొన్నికొన్ని ప్రాంతాల్లో వరికట్టలు, జొన్న కంకులు తెచ్చి ప్రజలు చూపించారు. అధ్వాన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ పరిస్థితులనుండి బయటపడేందుకు ఉన్న ఏకైక మార్గం వృథాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవటమే. ఇంతకుముందు పాదయాత్రలు చేసినప్పుడు గోదావరి అథారిటీని ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. అది అవసరమే, దానికి ప్రతిపత్తిని కల్పించాలి. దానికి తాడు, బొంగరం ఇవ్వలేదు. అది ఇప్పటివరకు చేసింది ఏమీలేదు. మేము రాష్ట్రంలో ఈ కార్యక్రమం ప్రారంభించగానే గోదావరి అథారిటీని వేస్తున్నామని చెప్పారు, సంతోషించాము, వెల్‌కమ్ చేశాము. దాని క్రింద ఏ కార్యక్రమం చేపట్టకపోవటంవల్ల దానిద్వారా ఒనగూరిన ప్రయోజనం ఏమిటని అడుగుతున్నాము.

మ.1.30

ఈ సస్యశామల యాత్ర సందర్భంగా మేము గోదావరి వాటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. మళ్లీ మీరు ఇప్పుడు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు. నదుల అనుసంధానం కొరకు మేము వ్యతిరేకం కాదు. కాని అది ఈ రోజే మీకు ఎందుకు గుర్తుకు వచ్చింది? ఈ రోజున గోదావరి వాటర్ దాదాపు 800 టి ఎమ్ సీలు వృథాగా సముద్రంలో పోతున్నది. దానిని సద్వినియోగం చేసుకోవాలన్న విషయం గురించి మీరు ఎందుకు ఆలోచించడం లేదు? పై రాష్ట్రాలతో పేచీ వున్న వాటి గురించి వదిలిపెట్టి ఎటువంటి పేచీ లేని ఈ గోదావరి వాటర్ గురించి ఎందుకు మీరు పట్టించుకోవడం లేదు? ఈ రోజున రాష్ట్రం సస్యశామలమై అభివృద్ధి చెందాలంటే గోదావరి నీటి సద్వినియోగమొకటే మార్గమని మేము పదే పదే చెబుతున్నాము. అప్పుడు మాత్రమే రాష్ట్రంలో ఇంకొక 50 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది. ఈ రోజున కెనాల్ ఏరియాలలో కూడా మంచినీటి కొరత ఏర్పడింది. దాన్ని సాల్వ్ చేయాలంటే అంటుబాటులో వున్న నీటితో అక్కడున్న చెరువులు, కుంటలు నింపి సద్వినియోగం చేసుకోవాలి.దానితో త్రాగునీటి సమస్య లేకుండా చేయాలి. ఇక కరువు నిధులను దాదాపు ఇరవై

ఐదు కోట్లు మాత్రమే కేటాయించామని చెప్పారు. ఇది ఏ మాత్రం సరిపోదు. దానిని ఇంకా పెంచవలసిన అవసరముంది. అదేవిధంగా కెనాల్స్ క్రింద బావుల క్రింద వేసిన పంటలను కాపాడుకోవడానికి కరెంటును సప్లై చేయడంలో ఖచ్చితంగా సరియైన చర్యలు తీసుకోవాలి. మనం పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టుకున్నాము. రాష్ట్ర ప్రభుత్వం తాను చెల్లించవలసిన ప్రీమియమ్‌వాటాను చెల్లించి ఈ పథకాన్ని కరువు పరిస్థితులలో కూడా అమలు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ఈ పంటల భీమా పథకానికి సంబంధించి కొన్ని పంటలకు మాత్రమే అధికారులు వర్తింప చేస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. కాబట్టి అన్ని పంటలకు ఈ పథకాన్ని వర్తింపచేయాలని మా భారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నాను.

ఈ మధ్య ముఖ్యమంత్రి గారు కరువు తీవ్రతను ఎదుర్కోవడానికి వీలుగా అందుకు సంబంధించిన నిధులు సేకరించడానికి గాను ఒక సెస్‌ను వసూలు చేయాలన్న తలంపుతో వున్నట్లు పేపర్లలో స్టేట్‌మెంట్ వచ్చింది. అటువంటి సెస్‌ను వసూలు చేయడం ఏ రకంగాను మంచిది కాదు. అసలే కరవుతో అల్లాడుతున్న రైతుల మీద ఇటువంటి భారం మోపడం ఎంత మాత్రం సమంజసం కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో దీనిని వసూలు చేయడానికి వీల్లేదు. కాబట్టి కరవు పరిస్థితులనెదుర్కోవడానికి పర్మనెంట్ చర్యలు తీసుకునే ఆలోచన చేయాలని కోరుతున్నాను. నార్మల్ రెయిన్స్ ప్రతి సంవత్సరం వస్తాయని మీరు అనుకుంటున్నారా? ఒక సారి గత 50 సంవత్సరాల వర్షపాతానికి సంబంధించిన స్టాటిస్టిక్స్ చూసినట్లయితే ప్రతి ఐదారు సంవత్సరాలకొకసారివర్షాలు లేక కరవు పరిస్థితులు ఏర్పడుతున్న విషయం అర్థమవుతుంది. మీ పార్టీని చూసో లేక మీ ప్రభుత్వాన్ని చూసో కరవు పరిస్థితులు ఏర్పడకుండా వుండవు కదా? కరవు పరిస్థితులు వచ్చినప్పుడు మెట్ట ప్రాంతాల్లోని రైతులు సాగునీటి కోసం మరియు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడడం జరుగుతున్నదే. దానిని అధిగమించడానికి తీసుకోవలసిన చర్యల గురించి మనం ఆలోచించాలి. అంతే కాని కరువు వచ్చినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి మాకు ఇంత కావాలని అడగడం, ఇవ్వకపోతే అడిగినంత ఇవ్వలేదని కేంద్రాన్ని నిందించడం సరియై పద్ధతి కాదు. కాబట్టి కరవు పరిస్థితులనెదుర్కోవడానికి గాను శాశ్వతమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలి. భూకంపాల వంటి వాటిని మనం ముందుగా ఊహించలేము. కాని ఇతర నేచురల్ కలామిటీస్‌ను మనం అధిగమించడానికి ప్రత్యేక శ్రద్ధతో పర్మనెంట్ స్కీమ్స్‌ను మనం ఆలోచించి వాటిని అమలు చేసుకోవాలి. కరవు వచ్చింది కదా అని కేంద్రాన్ని సహాయం అడగడం, ఆ సహాయాన్ని కేంద్రం అందించ లేదు కాబట్టి మీరందరూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని చెప్పడం సరియైనది కాదు. దీనిని ఎదుర్కోవడానికి మీరు నీటి పారుదల రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటి? మీరు ఏవో చిన్న చిన్నవి తప్ప ఒక్క పెద్ద ప్రాజెక్టునైనా కట్టించి ఇన్ని లక్షల ఎకరాలు సాగులోకి తీసుకువచ్చామని చెప్పండి. ఆ రకమైన స్ట్రెస్ మీరు ఇస్తున్నారా? అసలు మీ స్ట్రెస్ ఎమిటో మీ అధికారులకు తెలిపారా? సముద్రంలో వృధాగా కలుస్తున్న నీటిని వినియోగించుకోవడానికి ప్రాజెక్టులను కట్టాలన్న పొలిటికల్ విల్, ఆ పొలిటికల్ డైరెక్షన్ అటువంటి పొలిటికల్ డెసిషన్ మీకు ఏమైనా వుందా? చెప్పండి.

డా.డి.శివరామ్: చాలా వున్నాయి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి: అవేమిటో చెప్పమనండి.... మేజర్, మీడియమ్ ఇరిగేషన్ రంగాలకు ప్రధాన్యత ఇచ్చినప్పుడే, ఆ రంగాలు అభివృద్ధి చెందినప్పుడే ఆంధ్ర రాష్ట్రం సస్యశామలమవుతుంది.

(శ్రీ ఎమ్.వి.కృష్ణా రావు అధ్యక్షస్థానంలో వున్నారు)

ఈ రోజున ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలోని ఎగువ ప్రాంతాలలోని రైతులు కరవుతో కొట్టుమిట్టాడుతున్నారు. దురదృష్టమేమిటంటే ఆ జిల్లాలలో పక్కనే గోదావరి ప్రవహిస్తున్నా ఆ రైతులు కరవుతో బాధపడుతున్నారు. అటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులనుండి రైతులను ఆదుకోవడానికి ఎటువంటి పథకాలూ ప్రభుత్వం

వద్ద లేవు. కాబట్టి ఇప్పటికైనా ఆ రకంగా వారిని ఆదుకోవడానికి శాశ్వతమైన పథకాలు చేపట్టినప్పుడే మనం ఇటువంటి కరవు పరిస్థితులను అధిగమించి బయటపడగలము. దేవాదుల ప్రాజక్టుకు శంఖుస్థాపన చేసినప్పుడు దానిని త్వరలో పూర్తి చేసి ఆ జిల్లాలకు సాగునీరు అందిస్తామని మీరు చెప్పారు.ఈరోజున ఆ ప్రాజక్టు ఎంత దూరమొచ్చిందని నేను అడుగుతున్నాను. మేము సస్యశామల యాత్ర చేసేటప్పుడు దానికి ఢిల్లీ నుండి క్లియరెన్స్ రావాలన్నట్లుగా మీరు చెప్పినట్లు పేపర్లలో చూశాము. మా సస్యశామల యాత్రను రాజకీయమని కామెంట్ చేశారు. అసలు మీరు ఎప్పుడు పంపించారు ఢిల్లీకి? పంపిస్తే ఆ పేపర్లు చూపించండి.ఈ దేవాదుల ప్రాజక్టు కాని మరేయితర ప్రాజక్టుల క్లియరెన్స్ కాని కేంద్రం వద్ద పెండింగ్‌లో లేవు. ఒక వేళ వున్నా మేము వాటికి క్లియరెన్స్ తెప్పించడానికి సిద్ధంగా వున్నాము.

మ1. 40

కాబట్టి మనం గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోనట్లయితే మళ్లీ రెండు, మూడు సంవత్సరాల తర్వాత ఇదే రకమైన కరువు వస్తుంది. ఇదే రకమైన చర్చ ఇక్కడ జరుగుతుందే తప్ప శాశ్వత పరిష్కారాన్ని రైతులకు అందించలేకపోతాం, గ్రామీణ ప్రాంతాలలో వుండే రైతులను ఆదుకోలేక పోతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పనికి ఆహార పథకం విషయంలో మాపార్టీ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి కావలసినంత బియ్యాన్ని ఇప్పించాము. కాని ఇక్కడ రూలింగ్ పార్టీలో వున్న వారు, అదే విధంగా ప్రతిపక్షంలో వున్న వాళ్లు దాన్ని కాజేశారు. పేద ప్రజల నోర్లు కొట్టి వాళ్లకు ఇవ్వవలసిన బియ్యాన్ని తిన్నారని మనం పేపర్లలో చూస్తున్నాం . ఇటువంటి పరిస్థితులను అరికట్టి, పేద ప్రజలను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు మనకు ఇంకా సహాయం కావలంటే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుదాం . సహాయాన్ని అడగడంలో మేము ముందుంటాం . కాని తెచ్చిన సహాయాన్ని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత మనందరి మీద వుందని, పేదలకు, అదే విధంగా అభివృద్ధికి సంబంధించిన పథకాలను సక్రమంగా ఇంప్లిమెంటు చేయవలసిన బాధ్యత మీమీద వుందని మనవి చేస్తున్నాను.

నెలరోజుల క్రితం అదనంగా మరో మూడు లక్షల టన్నుల బియ్యం వచ్చింది. కాని మాకున్న రిపోర్ట్సు ప్రకారం, అదేవిధంగా పేపర్లలో వచ్చిన సమాచారం ప్రకారం ఈవిషయానికి సంబంధించి నిధులు కేటాయించడంలో, పనులను ఐడెంటిఫై చేసి టేకప్ చేయడంలో గాని ప్రభుత్వం ఏ రకంగానూ ముందుకు పోలేదని తెలియవచ్చింది. గ్రామీణ ప్రాంతాలలో వుండే పేద కూలీలు పనులు లేక ఆకలితో అలమటిస్తూ, గ్రామాలను వదలిపెట్టి పనులను వెతుక్కుంటూ వేరే ప్రాంతాలకు వెళ్ల వలసిన పరిస్థితి ఏర్పడింది. ఈరోజు గ్రామాలలో యువకులు కనిపించడం లేదు. ఉపాధిని వెతుక్కుంటూ వేరే ప్రాంతాలకు తరలిపోతున్నారు. గ్రామాలలో వుండే ఇళ్లను వదలి పెట్టి రాలేక ముసలి వాళ్లు మాత్రం అక్కడే వుండిపోతున్నారే తప్ప ఇంకొక రకమైన పరిస్థితి కనిపించడం లేదు. ఈవిధంగా ఒకవైపు దుర్భరమైన పరిస్థితులు గ్రామీణ ప్రాంతాలలో నెలకొని వుంటే, ఇంకొకవైపు దీన్ని రాజకీయం చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాంతానికి ఎక్కువ నిధులు ఇచ్చారని రోషయ్య గారు ఉత్తరాలు వ్రాస్తే, హనుమంతరావుగారు హంగర్ స్ట్రైక్ చేస్తే, సోనియాగాంధీగారు ఏకంగా ఈ రాష్ట్రానికి ఎక్కువ నిధులు, బియ్యం ఇచ్చారు, అదే విధంగా ఫలానా రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వలేదని మాట్లాడడం సరైనది కాదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇదే కాంగ్రెస్ నాయకులు ఈరోజు మాట్లాడుతూ మేము ఆవిధంగా అనలేదని అంటున్నారు. రాజుగారి చిన్న భార్య మంచిది – అంటే పెద్ద భార్య మంచిది కాదనే అర్థం వస్తోందనే విషయం స్పష్టంగా అవగతమవుతోంది. కాబట్టి ఈ రాష్ట్ర ప్రయోజనాల కొరకు మనమంతా రాజకీయాలను మరచిపోదాం. రాజకీయాలను పక్కనబెట్టి రాష్ట్ర హితం కోసం పని చేద్దాం . కావేరీ జలాల విషయంలో తమిళనాడు – కర్ణాటక రాష్ట్రాలలో వుండే అన్ని రాజకీయ పార్టీలు తమ తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసికట్టుగా పని చేసిన విషయాన్ని మనం ఈ సందర్భంగా గుర్తు తెచ్చు కోవాలి. అదేవిధంగా మనం కూడా మన రాష్ట్ర హితం కోసం, మన రాష్ట్రంలో వుండే పేద, దళిత ప్రజల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా కృషి చేయాలి. మన రాష్ట్రంలో వుండే పేద రైతుల అభివృద్ధి కొరకు పాటుపడాలని, వారి ఉన్నతికి అందరూ సహకరించాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మరొకసారి ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే, రాష్ట్రంలో వుండే పర్మనెంట్ స్కీమ్సు గురించి ఆలోచన చేయాలి. మీడియం, మేజర్ ఇరిగేషన్ స్కీముల గురించి ఆలోచన చేయాలి. ఈ రాష్ట్రం సస్యశ్యామలం కావాలంటే, ఈ రాష్ట్రం కరువు నుంచి బయటపడాలంటే గోదావరి జలాల సద్వినియోగం ఒక్కటే మార్గమని మనవి చేస్తూ, వెంటనే ఆ దిశలో తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్ , జై భారత్.

SRI ASADUDDIN OWAISI: Hon'ble Panel Speaker Sir, unlike all other natural disasters it is only the drought that is purely perceived. There are no shattered homes as in large cyclones and no shattered buildings as in earthquakes. This is one natural calamity that is a gradual phenomenon perceived until it fully manifests and tightens its grip like cancer. Many countries from every continent from Europe, Asia, Australia and Africa are facing drought. As far as the drought in Andhra Pradesh is concerned, according to one expert, this is worse than even the "*Dhathunama karuva."*

Sir, last year the State has suffered from severe drought with 912 mandals declared as drought affected. Despite this, the State managed to get a massive assistance of 31.5 lakh tons of free rice for drought under food for work programme from Central Government. Last year despite the adverse seasonal conditions the State food grains production in 2000-2001 was 137.75 lakhs as against the normal production of 138.29 lakh tons. The difference between last year and this year is that last year adverse seasonal conditions were prevailing, but the rainfall was good, whereas this year we have more dry spells. While the crop has received dry spell last year, situation became worse this year because the sowing operations could not be taken up due to monsoon failure in the crucial weeks of crop season. According to one bureaucrat it was a political drought last year while it is a real one this year. The situation is quite precarious. Agricultural operations got affected and farmers would not get remunerative prices. Paddy production went down to about 40%. There are chances that the traders will exploit the situation. We hope that the Government will control the prices. Government must gear up from now onwards. Sir, the note given says on page 2 that more than two months have passed since a Central team visited the State. The Hon'ble Chief Minister had met the Prime Minister umpteen number of times and written number of letters. He has met the Union Agriculture Minister also. But relief came only when he met the Deputy Prime Minister, the Chairman of the Ministerial Task Force on drought situation. Immediately 3 lakh tonnes of rice was released. It is high time that the State must get more relief. Poor people require rice under food for work. Unfortunately the meeting of the Central Cabinet which was supposed to discuss the drought situation was twice postponed. The note given to us on urban water supply is just in three lines. Hyderabad City has a population of 55 lakhs. What is the Government going to do? The same situation is prevailing in Hyderabad also as there is severe shortage of drinking water. I would like to point out through you to the Government that according to Annexure V which shows district-wise releases under urban water supply, Hyderabad is given Rs.30 lakhs. Not even a single paisa was spent. Hyderabad Metro Water Supply and Sewerage Board was given Rs.500 lakhs. Not even single paisa was spent so far. I hope that when the Hon'ble Minister stands up to reply he will clarify as to why the amount has not been spent in Hyderabad by the Hyderabad Collector and by the Metro Water supply and Sewerage Board.

Sir, another point is that the power sector also is facing severe crisis. Because of drought in Southern Telangana we will not find any youngster between the age of 20 and 30 years there.
మ.1.50

Sir, all these people are migrating to Hyderabad, Sholapur and other parts of the country.

Sir, on 24th of July, this year, this Government has asked the Central Government to give Rs.610 crores monetary assistance and 10 lakh tonnes of rice. Again, that was revised because of the severity of the drought on 2nd of August, wherein the monetary assistance was increased and 15 lakh tonnes of rice was asked for. Again, on 11th of September, the Government have finally asked

for Rs.1210 crores of monetary assistance and 25 lakh tonnes of rice, under Food for Work Programme.

Sir, as of now, the Government could only receive 3 lakh tonnes of rice, but not a single paise towards monetary assistance from the Central Government. But the Government had already spent the amount given by the Central Government under Calamity Relief Fund. Sir, it is unfortunate, that in the note circulated, there is no talk about as to what steps does the Government is going to take to combat the drought situationin the coming days. As far as my Party is concerned, we wan to say that even this Government gets rice under Food for Work Programme, it is only going to end in a "Tamasha". It is only going to strengthen the Yellow Shirts. It is a fact. Sir, Mussolini times, it was the Brown Shirts, who used to get every thing. But, here the case is that Yellow Shirts are going to get benefit at the cost of State Exchequer. Definitely, the ruling party Members are going to get benefited.

**(Interruptions from Treasury Benches)**

Sir, I am gentleman. I am ready to sit down. If any body want to speak from the ruling party side, let them speak. I have no objection for that.

**CHAIRMAN :** Mr. Owaisi, you can continue your speech.

**SRI ASADUDDIN OWAISI :** Sir, the Government talks very often about 9 hours power supply. But, where is this 9 hour power supply ? Does our farmers get it ?

Sir, let us look at the power scenario. In the recently concluded Collectors' Conference, the Principal Secretary for Power had categorically stated that in the next Kharif Season, it is difficult for them to raise up to the demand. I hope the Minister will also know about it. Mr. Sampath, has gone on record and stated that the A.P. Transco has incurred an additional expenditure of Rs.649 crores on power purchases. He warned that this situation can not be repeated. Moreover, during March and April, the power consumption will also be more considering the fact that these are not only summer months but also happen to be the examinations time. But Sir, it is unfortunate that there is no mention about these things were made in the circulated note. There is no mention about the steps taken by Government to successfully face the Rabi Season.

Sir, the Principal Secretary has also said during the Collectors' Conference that AP Transco is not in a position to meet any additional demand, the reason being that the Central Electricity Authority is imposing new restrictions on over-drawals by the States from the Central Grid, by levying a rate of Rs.4.50 per unit on each unit over-drawn. I do not know as to what the Government is going to do with regard o the same.

Sir, it is a known fact that in the months of November and December there is going to be short fall of 3 to 4 million units per day, during the summer days. The Power Secretary himself has said this. I do not know as to what the Government is going to do to face the situation. It is unfortunate, that the note does not mention about all these things.

Sir, take for example, Warangal. Pakala and Ramappa lakes are drying. Now, you can well imagine as to what kind of drought is there. Sir, our Party demands that keeping in view the severe drought condition prevailing throughout the State, particularly in Telangana region, let the Hon'ble Chief Minister come before the House and make an announcement stating that during the drought period no power dues would be collected and no disconnections would take place from April 2002 onwards. This announcement must be made, otherwise, the House may go with a feeling that the Government would only give statistics and figures and could not do anything concrete in this direction.

Sir, I do not know as to how this Government is going to get monetary assistance from the Central Government. They have asked Rs.1210 crores towards monetary assistance and the Central Government have not received so far a single paise from their side. Sir, there was a time when the Central Government used to contact Mr. Chandrababu Naidu for everything. Now, they have called him a bluff and are not taking him seriously. More than three months have passed and they have not given a single paise towards monetary assistance, because this Government did not stand up to its political responsibility, on key issues such as Gujarat. So, the Central Government is not taking the State Government seriously.

SRI N INDRASENA REDDY : Sir, does this in any way relate to the discussion on drought

SRI ASADUDDIN OWAISI : Sir, I would like to request my Hon'ble Colleague Sri Indrasena Reddy to kindly convince the Central Government to give some monetary assistance. The State requires Rs.1210 crores and he can play an important part in getting it, because he is the Executive Committee Member and he can take this matter with them.

Sir, when the debate was going on, the Honble Home Minister had made a mention about Smt. Sonia Gandhi. Ok, I have no objection for that. My suggestion to the Hon'ble Chief Minister is, at least now he can understand the political clout that Smt. Sonia Gandhi has. In 15 States, her Party is in power. Why can't the Hon'ble Chief Minister take an All Party Delegation to her ? I will also come with the delegation. We will ask her to takeup the cause of Andhra Pradesh also. We would also meet Sri SM Krishna, Chief Minister of Karnataka to release 50 tmc of water to Andhra Pradesh. The Chief Minister had made a mention about Sri SM Krishna. Sir, it is a fact that if Smt. Sonia Gandhi tells to him, he will listen to it. We all know what happened in Karnataka. My request to the Chief Minister is, kindly don't take things at personal level.

Sir, the Hon'ble Chief Minister often talks about Vision-2020. I want to know that whether in that Vision document is there any mention about the measures to be taken at the time of drought ? No, his vision does not talks about these things. It only talks about such things, as take this or take that. What about adverse seasonal conditions, natural calamities and such other things and how are they going to be tackled ? There are no such things in Vision Document. All these years the Government is sleeping, and now, it has woken up and realized the problem.

Sir, I hope the government would at least positively respond to the demand made by my party by not collecting the power dues from April 2002 and also would not effect any disconnections. Sir, with this, I resume my seat after expressing my sincere thanks for giving me this opportunity.

**SRI N. RAGHUVEERA REDDY** : Sir, with your permission, I want to bring an issue to the notice of the House.

**CHAIRMAN :** Speak on Raghuveera Reddy.

శ్రీ **ఎన్. రఘువీరారెడ్డి ః** సర్, మీద్వారా రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడే ఒక ఫోన్ వచ్చింది. ఎన్.హెచ్. 7 పై గుత్తి వద్ద పెద్ద ఉనుకూరు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలనే ప్రధానమైన డిమాండ్‌తో 4, 5 వేల మంది రైతులు ఉదయం నుంచి రాస్తా రోకో చేస్తున్నారు. అక్కడ టెన్షన్ బిల్డప్ అవుతోంది. పోలీసులు లాఠీ ఛార్జ్ చేసే పరిస్థితులు కూడా కనపడుతున్నాయి. వేల సంఖ్యలో వాహనాలు స్థంభించిపోయాయి. నేను రీసెంట్‌గా పెద్ద ఉనుకూరుకు పోయాను. పంటలు మొత్తం ఎండిపోయాయి. The mandal deserves to be declared as the drought prone mandal.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, I do not want to intervene. But, as the Hon'ble Member has raised an issue, I want to give clarification to that. Sir, we have a manual, under which we

are functioning. We are very liberal with it. We have also given instructions to consider the inclusion of all villages which have not received the usual rainfall as drought prone villages, deleting urban areas and command areas. If we will not do that, it will become a joke. This is the type of instruction that we have given to all Collectors and now we are calling for information from them.

Sir, the problem is very simple. Now, Leader of the Opposition has also raised the issue, with regard to the suicide of Sri Karra Torraiah. Sir, what the Leader of the Opposition has told is very remote from the fact. Here, we have the report about the total issue. That person started drilling bores, incurred huge expenditures, which kept often failing. He also got dispute with his brother. Sir, it is such type of misinformation that brings us all to disrepute. I mean to say all of us, including me. So, we should quote correct things but not resort to misinformation. That is my request to this august House.
మ.2.00

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి – కనీసం కలక్టరుగారిని చూడాలని చెప్పండి?

శ్రీ నోముల నర్సింహయ్య – రిపోర్టుకు సంబంధించి రెవిన్యూ మినిష్టరుగారిని అభినందిస్తున్నాను . ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్సులో ఎక్కడెక్కడ కరువు వచ్చింది, ఏది అనే విషయంలో ఖచ్చితంగా వున్నది వున్నట్లు గా వ్రాశారు . ఇంత సత్యం వస్తుందని అనుకోలేదు . ఇంకా కూడా కొంత కాంట్రొవర్సీ వుంది . కేబినెట్ మీటింగులో కరువు మండలాలు 933 అని చెప్పారు . ఇక్కడ ఏమో అచ్చు తప్పో, అంకె తప్పోగాని తేడా వుంది . దీనికి రెవిన్యూ మినిష్టరుగారు క్లారిఫై చేయాలి . పత్రికలు తప్పు వ్రాయవు కదా? వారి నిజాయితిని ఎందుకు శంకించడం లేదంటె, వేరే విషయాలు అయితే మంత్రిగారు దాటవేయవచ్చు కాని విశ్వజనీయమైన కరువు ఫలానా దగ్గర లేదు అంటె, ఊరుకోరు అందుకని వున్నది వున్నట్లు చెప్పారు . వారు ఇచ్చిన రిపోర్టులో గ్రామీణ ప్రాంతంలో వున్న దాదాపు ఒక కోటి 18 లక్షల మంది వ్యవసాయ కార్మికులు పని లేకుండా పోయిందని ఒప్పుకున్నారు . వారి కోసం కాటగారికల్‌గా ఈ జిల్లాల్లో ఈ కూలీలకు రక్షించడానికి ఫలానా పని చేశామని చెప్పలేదు . ఏమి చేయలేదు కాబట్టి చెప్పలేదు పాపం . రిపోర్టుకు సంబంధించి చెప్పిన విషయాలు పరిశీలిస్తే, ఎక్కడెక్కడ ఎంత పంట లాసు ఎంత అని చెప్పారు . ప్రత్యేకించి ఆహార ధాన్యాలకోసం ఈ సంవత్సరం 2002-2003 కు 61.13 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్స్‌పెక్టు చేఘారు . అంటె 25 లక్షల టన్నుల మైనస్ వుంది . దాదాపుగా సగానికి కొద్దిగా తక్కువ . ఇవన్నీ ఒకసారి గమనించాలి . దీంట్లో వున్న ఇబ్బంధి ఏమిటంటె, విజన్ 2020 లో ఈ రకమైన విపత్తు వచ్చినప్పుడు ఆలోచించే బాధ్యత లేదు . మెకంజీ గారికి అనేకరకాలుగా మెటిరియల్ సమర్పించారు మీరు . ప్రపంచబ్యాంకు కండిషన్స్ చూపండి? ప్రపంచబ్యాంకు అప్పును అట్రాక్టు చేయడానికి ప్రయత్నించడం కోసం ఈ మెకంజిగారు సర్వస్వం ఉపయోగించారు . కాని, ఈ రకంగా కరువు ను ఆదుకోవడానికి ఏమి ఆలోచించలేదు . ఇంత దారుణంగా మీ ప్రొడక్షన్ పడిపోతే, ఈ రాష్ట్రానికి అన్నం పెట్టే అన్నదాత పడిపోతుంటె, ఏరకంగా ఆదుకోవాలో, దాంట్లో ఏమాత్రం కూడా ఒక్క మాట కూడా లేదు . అధక్షా, ఇంకొక విషయం ఏమిటంటె, గ్రామీణ మంచి నీటి గురించి రిపోర్టులో చెప్పారు – రాష్ట్రంలో 2 లక్షల 63,448 బోర్లు వున్నాయని చెప్పారు . పత్రికల్లో వచ్చింది – మీరు కూడా కాబినెట్‌లో చర్చించిన మాట, 3500 గ్రామాలలో కొన్ని కిలో మీటర్ల దూరం పోయి కుండలతో నీరు తెచ్చే పరిస్థితి వుందన్నారు . ఇక్కడ కూడా మనం ఫెయిల్ అయ్యాము కదా? ఇంకొకటి – ఇంకుడు గుంతలు ఎక్కడ పోయాయి . వాటర్ హార్వెస్టు ఎక్కడ పోయింది . నెను వచ్చిన ఈ శాసనసభ కాలంలో ఒకసారి రికార్డు చూడండి? మార్చుకోవలసిన అవసరం వుంది . వర్షం పడితే తప్ప చేయలేము . నదీజలాలు మరల్చుకోవలసిన అవసరం వుంది అని చెప్పినా ప్రభుత్వానికి ఏమాత్రం ఎక్కలేదు . అప్పు ఇచ్చినవాడు ఊరుకోడు కాబట్టి ఏమి చేయలేకపోతున్నారు . ఇప్పటికి అయినాసరె, మీరు చెప్పినట్లు, ఇప్పుడు వున్నటువంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కోడానికి ఏమి ప్రణాళికను తయారు చేశారు? అంటె, ఒక రిపోర్టు తయారుచేయించారు . శాసనసభలో ప్రతిపక్షాలు ఏదైనా మాట్లాడితే, నాలుగు, ఒట్టి, గట్టి మాటలు చెప్పి, అదరగొడతాము అని అనుకుంటె సరిపోతుందా? తమద్వారా my request to the government- మీరు ఏదో వీడియో కాన్ఫరెన్సుచేయడం ,

అక్షరాస్యత పెరిగిందా? తగ్గిందా చూడు అంటున్నారు . ఒక వైపు దారుణమైన కరువు వుంటె, మి అధికారులు అందుకు మినహాయించి రైతాంగాన్ని ఎట్లా ఆదుకోవాలో, వ్యవసాయ కార్మికులను ఎట్లా ఆదుకోవాలో , ఏరకంగా చర్య తీసుకోవాలోయని ఆలోచించకుండా వీడియో కాన్‌ఫరెన్సులు చేస్తున్నారు . రైతులను ఆదుకుంటారని ఆశించాము . కాని జరుగలేదు . అధికారులు దొరుకరు – విడియో కాన్‌ఫరెన్సు , టెలికాన్‌ఫరెన్సు, ఇంకొరోజు ముఖ్యమైన కార్యదర్శులతో కాన్‌ఫరెన్సు ఈ పేరతో ప్రిపరేషన్‌కు ఒకరోజు, ఇలా నాలుగు, అయిదు రోజులు పోతున్నాయి . నష్టం జరిగింది – సర్వేచేయడంలో కూడా లోపం వుంది . మంత్రిగారు ఇచ్చిన రిపోర్టు చూస్తే – పశువుల మేతకు సంబంధించి 10 కోట్లు విడుదల చేశామని చెప్పుతున్నారు . తిరిగి కొనుగోలు చేసే ఏర్పాటు చేస్తున్నామన్నారు . పశుగ్రాసానికి ఉత్పత్తి చేస్తున్నామంటె ఇది ఎక్కడా కనిపించడం లేదు . ఇది ఏమైనా దెవతా వస్త్రమా? ప్రజలకు కనిపించాలి . దీనికి సంబంధించి గుంటూరు జిల్లా నుంచి 13 మెట్రిక్ టన్నుల గడ్డి అనంతపూర్‌కు తెచ్చారంటె, నమ్మడానికి వీలు లేదు . శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పాలి .

(అంతరాయం )

అధ్యక్షా, ఈ గడ్డికి సంబంధించి ప్రోత్సహించడానికి కలక్టర్సు ఒక జిల్లాకు పోతే చెప్పారు పాపం – ఏమి చేస్తున్నారంటె, వారికి గడ్డి విత్తనాలు ఇస్తున్నాము – ఆ రైతు దగ్గరపోయి మోటివేట్ చేస్తున్నాము . పెరిగిన తరువాత మనం కొనుక్కోవాలి . ఈ మాట చెప్పడానికి ప్రొత్సాహం కావాలా అధ్యక్షా, ఇది ఎట్లా వుందంటె, అన్ని వున్నాయి, మీరు ఏదో మీరే చేసుకోండి, మీ మానాన మీరు పోండి? మీ బతుకు మీరు బతకండి అని చెప్పడానికి ప్రోత్సాహం కావాలా? ఏ రకంగా ప్రోత్సాహం ఇస్తున్నాము అండి? ఇది సరైంది కాదు .

మ. 2.10

ఏది ఏమయినా సరే, ఇప్పుడున్నటువంటి వీరి లెక్కలు చూస్తే, చాలా దయనీయమైన పరిస్థితి ఉంది. ఒక లెక్కకు, మరొక లెక్కకు పొంతన లేదు. మన స్పీకర్‌గారి నియోజక వర్గంలో 3 శాతం మాత్రమే వరి నాట్లు అయినాయి కానీ 90 శాతం అయినట్లు వ్రాశారు. ఎర్రన్నాయుడు గారి నియోజక వర్గంలో ఎక్కువయినా 3 శాతమని చెప్పి కరవు మండలాలయినాయి. అధికారులకు ఎప్పటికప్పుడు వేరే వేరే పనులు చెప్పడం వల్ల తప్పులు చేస్తున్నారు. సమయం ఇవ్వకపోవడం వల్ల తప్పులు చేస్తున్నారు. కనుక కరవు పరిస్థితులలో గల ప్రజలను ఆదుకోవడంలో మనం ఇబ్బంది పడుతున్నాము.

చివరిగా ఈ చర్చకు సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాల గురించి ఇటు వైపు సోదరులు కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఈ మూడు సంవత్సరాలలో ఏ ఒక్క సెషన్‌లో అయినా కరవుకు సంబంధించి చర్చ చెయ్యని సెషన్ ఉందా? 20 సంవత్సరాలకు పైగా ఇక్కడున్న పెద్దలున్నారు. వారందరికీ తెలుసు కదా? ప్రతి సారీ కరవు మీద చర్చ జరుగుతునే ఉంది. శాశ్వత చర్యలు తీసుకుంటామని చెప్పి, ప్రభుత్వం ఏదో ఒక ప్రాతిపదికతో ముందుకు వచ్చే అవసరం ఉందా, లేదా? ప్రతీసారీ శాశ్వత చర్యలు చేస్తామంటారు. ఎక్కడుంది శాశ్వత ప్రాతిపదిక చర్య? ఎక్కడా కనిపించడం లేదు. కనిపించకపోగా ఇది కొందరికి లాభం అవుతోంది. వరదలు వస్తే, కరవుకాటకాలు వస్తే, అగ్నిప్రమాదాలు వస్తే కొందరు అధికారులకు, పెద్దలకు అన్ని రకాలుగా లాభం ఉంటుంది. వారికి పాలకుల శ్రీరామరక్ష ఉంటుంది. చర్యలకు పాలకులు సిద్ధంగా లేరు. పాడిబర్రె ఎప్పుడూ పాలు ఇస్తుంది. అటువంటి పాడిగేదెగా కరవు ఎప్పుడూ ఉండాలి. కనుక శాశ్వత నివారణకు తీసుకోవడం లేదని తీవ్రమైన అభియోగం ప్రభుత్వం మీద చేస్తున్నాను. ఇది వాస్తవం. ఇప్పుడయినా సరే రాజకీయాలకు అతీతంగా సమస్య గురించి ఆలోచించాలి. ఏ రాజకీయ పార్టీ అయినా సరే. కరవు వస్తే, దానికి పని చేస్తామని చెప్పండి. కాంగ్రెస్ పార్టీ కానీ, సి.పి.ఎం కానీ బి.జె.పి కానీ అన్ని పార్టీలను పిలవండి. గోదావరి నీరు ఎటు పోతోంది, ఏం చేద్దాము, మనకు సంబంధించి శాశ్వత చర్యలలో ఫలానా, ఫలానా చేస్తాము, మీ సహకారం

కావాలని ఏ నాడయినా ప్రభుత్వం అడిగిందా? అది అడగలేదు. కానీ ఇప్పుడు మాత్రం రాజకీయం చేస్తున్నారని చెప్పడం మాత్రం జరుగుతోంది. రాజకీయం చేస్తే, కరవు వస్తే లాభ పడతాము అనే అంతర్ఆలోచన మీదని అంటున్నాను. శాశ్వత చర్యలు తీసుకుని, ప్రజలను లాభాలకు, త్యాగాలకు సిద్ధంగా ఉండాలని, సబ్సిడీలు ఆపుతామని అనమనండి. అది చేత కాదు. మాటలు ఒకటి చేతలు ఒకటిగా పాలకులు చేస్తున్నారు. ఆ పద్ధతిలో ఆలోచించకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా అణగదొక్కడానికి , కరవు కాటకాలతో సర్వనాశనం కావడానికి పాలకుల తప్పు కాదా?

( అధికార పక్షం నుండి అంతరాయం)

ఏ చెట్టు పచ్చగా ఉంటే ఆ చెట్టు మీదే వాలే పెద్దమనుషులు మీరు, అగండి.

డెల్టాలో 50 శాతం వరి నాట్లు కాలేదు. అది ఆలోచించారా? మెట్ట 62 లక్షల ఎకరాలలో సేద్యం కాలేదు. అది కూడా ఆలోచించలేదు ఆలోచించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఉదయం చూశాము. వ్యవసాయ రంగానికి ఇచ్చే సబ్సిడీ కోట్లాది రూపాయలు కొంత మంది పెద్దల భోజనానికి పోతోంది. నామమాత్రంగానే ప్రజలకు, రైతాంగానికి అందుతోంది. ఇది ఆలోచిస్తున్నారా, లేదా? మీకు కూడా తెలుసు. ఈ సంవత్సరం కరవు వస్తే, దసరా, దీపావళి పండుగలు చేసుకునే ప్రజలు వాడుతున్న వస్తువుల సంఖ్య ఎంత? వాటి విలువ ఎంత? గతంలో వర్షాలు పడినప్పుడు వాడిన వినియోగం ఎంత? ఆ విలువ ఎంత? 50 శాతం తగ్గింది. ఒక రైతు లాభపడకపోతే, ఆంధ్రప్రదేశ్‌లో గల అన్నదాత పని చెయ్యకపోతే, దేశంలో గల అన్నదాత ఇబ్బందులు, రాష్ట్రంలో గల అన్న దాత ఇబ్బందులూ ఒకటే, దాని వల్ల వినియోగం తగ్గుతుంది.పరిశ్రమలు మూత పడుతాయి. నిరుద్యోగులు ఎక్కువగా తయారవుతున్నారు. ఈ విషయాలు ఆలోచించమంటే, మన బాబుగారు అంటారు – అమెరికా, అమెరికా అని చెప్పి, వ్యవసాయం అని ఎందుకు మాట్లాడతారు అంటారు. కానీ ఇప్పుడేం చెయ్యాలి? దానికి ప్రత్యామ్నాయం చూపారా? 50 శాతం వినియోగం పోయింది. 50 శాతం పరిశ్రమలు మూతపడినాయి. ఏం చెబుతారు? కరవు ప్రకృతి వైఫల్యం వల్ల ఉందా అనేది ఆలోచించాలి. ఏప్రిల్ నుండి మే నెల వరకూ తుంగభద్ర నుంచి విడుదల చేసిన నీరు కానీ, శ్రీశైలం నుండి నాగార్జున సాగర్ నుండి సముద్రం పాలయిన నీరు కానీ లెక్క చూస్తే 150 టి.ఎం.సిలు నీరు పోయింది. కె.సి కెనాల్ క్రింద పంటలు పోయాయి. నాగార్జునసాగర్ కింద, డెల్టా కింద పంటలు ఎండిపోయాయి అంటే కారణం అదే కదా? విద్యుచ్ఛక్తి తయారు చెయ్యాలి. కాదనను. కానీ దాని పేరుతో నీరు సముద్రం పాలు చేశాము. అది తప్పు కాదా? విద్యుచ్ఛక్తికి అనేక రకాలుగా రాయితీలు ఇస్తున్నాము. పెద్దలు చాలా మంది ఉన్నారు. జి.వి.కె, స్పెక్ట్రమ్ ఎందరో ఉన్నారు. ఈ పంటలు గ్యాస్‌తో కానీ డీజిల్‌తో కానీ పండవు కదా? కానీ కరెంటు ఇతర విధాలుగా వస్తుంది. నీరు వల్ల మాత్రమే పంటలు వస్తాయి. ప్రభుత్వానికి ఈ ఆలోచన అవసరం లేదా? ఎందుకు ఆలోచించలేదు? ఏ రకంగా పరిపాలన చెయ్యదలచుకున్నారు?చుక్కలు లెక్కపెట్టా? లేక శాస్త్రీయంగా పరిపాలన చేస్తారా? శాస్త్రీయమైన పరిపాలన అవసరం లేదా? వచ్చే కరవును ఏ విధంగా అధిగమిస్తారనేది పాలకులకు అవసరం లేదా? మా మిత్రులు ఇంతకు ముందే చెప్పారు '' మేము సస్యశ్యామల యాత్ర అంటే వారు గంగా–కావేరి అంటున్నారు'' అన్నారు. నిజమే. సస్యశ్యామల యాత్రకు సమయం, సందర్భం కావాలి. చావు సందర్భంలో పెళ్లి మంత్రాలు ఉండరాదు కదా? ముఖ్యమంత్రిగారు అంటారు. గంగా–కావేరి అంటారు. నాకు అర్థం కాలేదు. 14 రాష్ట్రాలను దాటుకుని మనకు గంగ రావాలి. ఒకటి, రెండు రాష్ట్రాల వారే తన్నుకుంటున్నారు. 14 రాష్ట్రాలంటే ఎక్కడ సాధ్యం? పోనీ అదయినా కేంద్ర చెయ్యాల్సిన పని. కేంద్రానికి మద్దతు ఇచ్చింది మనమే కదా? ఆ కుర్చీలో వారిని నిలబెట్టింది మీరే కదా? ఆ విషయం అడిగిరా? వారు సస్య శ్యామల యాత్ర అంటారు, మీరు గంగా–కావేరి అంటారు. ముందు కృష్ణా–గోదావరి గురించి తేల్చుకోండి. గోదావరి రెండు సార్లు పొంగిపోయింది. ప్రకృతి అసలు తప్పు చెయ్యలేదు. సహకరించింది. ప్రభుత్వ వైఫల్యం వల్ల గోదావరి నీరు సముద్రం పాలు అవుతోంది. అది వాడుకునే బాధ్యత లేదా? మంత్రిగారు అన్నారు 2004 నాటికి దేవాదుల ద్వారా తెలంగాణాకు నీరు విపరీతంగా అందుతుంది అన్నారు. ఇంత వరకూ దానికి టెక్నికల్ శాంక్షన్ లేదు. ఎవరిని మభ్యపెట్టడానికి పరిపాలన చేస్తున్నారు? ప్రజల కోసం

పరిపాలన చేస్తుంటే, ఈ మభ్యపెట్టే పనులు, మోసపూరిత కార్యక్రమాలు అవసరం లేదు. దేవాదులకు దుమ్ముగూడెం వద్ద లిఫ్ట్ పెడితే నాగార్జునసాగర్ చివరి భూములకు నీరు అందుతుంది. వరంగల్, ఖమ్మం, నల్గొండలకు నీరు అందుతుంది. అది చూడలేదే. గంగా–కావేరి కాకుండా గోదావరి–కృష్ణ గురించి ఆలోచిస్తే ఉపయోగం ఉంటుంది. '' కూటిలో రాయి ఉంటే తీసేసిన పెద్ద మనిషి, ఏటిలో పెద్దరాయిని పట్టుకుని, ఊగులాడుతూ అవతల వేస్తాను'' అన్నాడట.ఆలోచించవలసిన అవసరం ఉంది. విజన్‌కి నేను వ్యతిరేకం కాదు. పంచవర్ష ప్రణాళికలు ఎవరు చేశారు? భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాలకులెవరయినా సరే, ఈ రకంగా ఈ దేశానికి అవసరాలున్నాయి, వాటిని గురించి 5 సంవత్సరాలలో ఏం చెయ్యాలి అని ఆలోచించారు. విఫలం అయ్యారా, సఫలం అయ్యారా అన్నది వేరే విషయం. కానీ ఆ రోజున అ రకంగా ఆలోచన పెట్టుకుని చేశారు. కొద్దో గొప్పో ప్రయోజనం అయింది. స్వయం సమృద్ధి చేసుకోగలిగాము. కానీ మీరు చేసిందేమిటి? అన్నీ చేసింది కాంగ్రెస్ – అవినీతి, లంచగొండితనం పెంచింది. రౌడీయిజం, గూండాయిజం చేసింది. కాదనను. మరి ఈ ప్రభుత్వంలో ఉన్న వారు మంచి పెద్దలు కదా? చాలా గొప్ప వారు కదా? మీరు 7 సంవత్సరాలలో రు. 13 వేల కోట్ల అప్పును రు. 50 వేల కోట్లకు పోతున్నాము కదా? మీరు అవినీతిపరులు కాదే. చాలా నీతిపరులు కదా? మీ టైంలో ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదే. శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి పెద్ద ప్రాజెక్టులన్నీ కట్టింది కాంగ్రెస్ వారే కదా? మీరు కట్టిందేమిటి? మీరు ప్రజలకు అప్పు కట్టబెట్టారు.

మ.2.20

అధ్యక్షా, ఇంకా ఒక విషయాన్ని గమనించినట్లయితే చాలా గొప్పగా ఉంది. 1994–95 లో నీటి సాగు కోసం నీరు అందించిన ఎకరాలు లెక్క చూస్తే 21 లక్షలు. ఈ రోజు ఉన్నటువంటి అప్పు రు. 11.67 లక్షలు. నేను అంటున్నాను 2000–2001 వచ్చేసరికి నీటిపారుదల శాతం 21 నుంచి 22 కి పెంచారు. అంటే లక్ష హెక్టార్లు పెంచారు. లక్ష హెక్టార్లకు మీరు చేసిన అప్పు రు.50,000 కోట్లు. ఇవి ఉత్పత్తి రంగాలకు ఏమైనా ఖర్చు పెట్టారా? కరవు ఎదుర్కుంటాము అంటే శాశ్వత చర్యలు చేస్తాము అంటే ఇవేనా మీరు చేసే చర్యలు? అందుకని ఈ విషయాలను ఆలోచించమని ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం ఆలోచించలేని పరిస్థితి. దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది. విచిత్రం ఏమంటే జీవికె, స్పెక్ట్రమ్ లకు రాయితీలు ఇస్తున్నారు. వీరు ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఫెయిల్ అయ్యారు. 3.6 శాతం ప్రొడక్షన్ చేయలేకపోతున్నారు. వీరికి ఎందుకు ఇస్తున్నారు? కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము దోచి పెడుతున్నారు. వారిని కాల్‌బ్యాక్ చేస్తున్నారా అంటే ఏమీ లేదు. 3.6 లెస్ ప్రొడక్షన్ వచ్చింది. ఎందుకు వారి కోసం చేస్తున్నారు? ప్రజల కోసం నేను అడుగుతున్నాను. ఇప్పటికైనా సరే ఆలోచన చేయండి. నిన్న ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. ఆంధ్ర దేశం గురించి సోనియా గాంధీ మాట్లాడలేదు అన్నారు. ఎందుకు మాట్లాడాలి? 30 లక్షల టన్నులు తెచ్చారు. ఏ సోనియా చెబితే వచ్చింది? మీకు శక్తి ఉంది కదా. పోనీ ఈ రోజు రాలేదు. రాకపోతే పోనీ అఖిల పక్షాన్ని పిలిచారా? ఆంధ్ర దేశంలో ఉన్న మిగిలిన రాజకీయ పార్టీలను పిలిచారా? పిలిచి పోదాము అన్నారా? నేను ఢిల్లీ దర్బారును మోస్తున్నప్పటికీ కూడా అది నా మాట వినడం లేదు కరవుతో అల్లాడుతున్నాము రండి అని పిలిచారా? పిలవలేదు. ఎవరి తప్పు? వారు పిలవరట కానీ సోనియా గాంధీ మాత్రం ముఖ్యమంత్రుల సమావేశంలో చెప్పలేకపోతున్నారట. ఇది ఎట్లా ఉందంటే మరొక రకంగా చెప్పాలంటే – కాస్త వినండి – ఇదంతా ఆలోచిస్తుంటే మన దగ్గర కొంతమంది పనులు చూస్తే '' కూతురు ప్రసవించకుండా ఇబ్బంది పడుతుంటే అల్లుడి మీద నిప్పులు పోసినట్లు '' ఉంది. వస్తే మీ ఘనత. లేకపోతే మాది. ఈ పరిస్థితి సరి కాదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా సరె మందినిఅడ్డం పెట్టుకుని ఆశ్రయించడం వల్ల బియ్యం రావడం లేదు అంటే ఎట్లా? 30 లక్షల టన్నులు తెచ్చుకున్నారు కదా. మంత్రి గారు, ఇక్కడ ఉన్న ప్రభుత్వ పెద్దలు కాస్త ఓపికగా ఒక విషయం వినండి. 3 లక్షల టన్నుల బియ్యానికి కూపన్స్ ఇచ్చారు. కాని బియ్యం దొరకడం లేదు. ఔనా, కాదా? మీ కాన్‌స్టిట్యుయన్సీలో మీ ప్రజలను అడగండి. ఈ బియ్యం అక్కడకు పోలేదు. పత్రికలలో తాటికాయలంత అక్షరాలతో రాశారు. ప్రభుత్వం ఈ బియ్యం అమ్ముకుందా అంటే అమ్ముకోవడం కాదు. ప్రభుత్వం ఏం చేసిందంటే చౌక ధర డిపోలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బియ్యానికి జోడించి రెండు మాసాలకు డబ్బు కట్టకుండా తప్పించుకుంది అన్నారు. నిజమా, కాదా? మీరు చెప్పాలి. దాని వల్ల బియ్యం మిస్‌యూజ్ అయ్యాయి కదా? మంది లారీలకొద్దీ అమ్ముకున్నా, మీ రాజకీయ పార్టీ వారు

అమ్ముకున్నా నేను మాట్లాడడం లేదు. ఇప్పటికైనా సరే నేను ప్రభుత్వ పెద్దల చిత్తశుద్ధిని శంకించడం లేదు. ఆ 3 లక్షల టన్నుల బియ్యం ఎక్కడున్నాయో బయటపెట్టండి. కూపన్స్ ఇచ్చిన వారు అల్లాడుతున్నారు. వాటి సంగతి తేల్చండి. దీని వల్ల కొంత ఉపయోగం జరుగుతుంది. తరువాతి అంశం అటు చేసి, ఇటు చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి 3 లక్షల టన్నుల బియ్యం వచ్చింది. అందరూ ఎరిగిన మాట. కాని 3 లక్షల టన్నుల బియ్యం ఎందుకు దాచుకుంటున్నారు. ఇప్పటికీ గ్రామానికి రు.5 లక్షల మేరకు ప్రతిపాదనలు తెమ్మన్నారు. కలక్టర్లు పోయి తెచ్చారు. ఇప్పటి వరకు సింగిల్ వర్క్ స్టార్ట్ చేసిన ఉదంతం ఉందా? మీరు చేసే పని ఎలా ఉందంటే దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా ఉంది. ఇప్పుడు కరవుతో అల్లాడుతున్నారు. అందుకోసం ఇప్పించడానికి ప్రయత్నం చేయలేదు. గవర్నమెంట్ ఆ ప్రయత్నం కూడా చేయలేని పరిస్థితి. ఇంతకంటే దారుణం మరొకటి ఉండదు. దీనికి సంబంధించి మంత్రి గారు తన రిప్లయ్‌లో క్యాటగారికల్‌గా చెప్పవలసి ఉంది. రు.5.65 పైసలుగా ఉన్న బియ్యం ధర రు. 8.30 పైసలుగా చేయవలసిన అవసరం ఉందని మిమ్ములను ఆదేశించిందా? లేదా? అలా ఆదేశించకపోతే ఒక పని చేయండి. మీరు కూడా రాష్ట్ర ప్రభుత్వం కొంత దీని కోసం అని చెప్పి మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి కదా? రు.5.65 లు అయితే రు.169 కోట్లు విలువ ఉంటుంది. రు.8.00 లు అయితే రు.240 కోట్లు అవుతుంది. దానికి ఇస్తారా? దానిని క్యాటగారికల్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. వ్యవసాయ కూలీల దగ్గర దోచుకోడం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం ఇంతకంటే దారుణమైనది మరొకటి లేదని ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. దీనితోబాటు ఇప్పుడున్న పరిస్థితులలో ఏమి చేయాలో ఆలోచించండి. ఇంకో విషయం మొత్తం వచ్చిన 31 లక్షల టన్నుల బియ్యంలో 26 లక్షల టన్నుల బియ్యం మాత్రమే లెక్క దొరుకుతోంది. తక్కినవి దొరకడం లేదు. ప్రభుత్వానికి బాగా తెలుసు. మా వద్ద నల్గొండ జిల్లాలో నకిలీ కూపన్స్ తయారు చేసి బియ్యం ఎత్తారు. మిగతావి అందులోనే పోయాయా? ఇంకా ఎవరైనా తిన్నారా? మీ అడుగులకు మడుగులు వత్తే అధికారులే నకిలీ కూపన్స్ తయారవుతున్నాయని చెప్పి జడ్‌పిలో ప్రజాప్రతినిధులు ఛాలెంజ్ చేసి చెప్పారు. నిజమా, కాదా? అది తేల్చాలి. ఈ బియ్యం ఎవరెవరు తిన్నారు? ఎక్కడ తిన్నారు? సరయిన విచారణ జరిపించాలి. ఎంతో పెద్దగా వర్ణించలేను కాని జంతువులు గుమ్మి కింద గుమ్మి మాయం చేసినట్లు అయ్యాయా, లేదా? ఆలోచించండి. ఈ రకంగా ఇర్రెగ్యులారిటీస్ జరగడం వల్ల ఈ కరవు తాండవిస్తున్న పరిస్థితి ఉంది. ఇప్పుడున్న పరిస్థితిలో వాటర్ మేనేజ్‌మెంట్ మరీ దయనీయం. ఒకవైపు ప్రాజెక్టులు కావాలంటే, ప్రాజెక్టులు ఎందుకు, నీరు–మీరు, జలయజ్ఞం, ఇంకుడు గుంతలు అన్నారు. ప్రతిపక్షం నాయకులు వ్యతిరేకం అంటున్నారని మేము కూడా దాని వెంట వచ్చాము. దీనిని ఎందుకు కాదనాలి అనుకున్నాము. ఆరోజు కూడా చెప్పాము. మీరు వాటర్ షెడ్స్‌కు రు.2400 కోట్లు ఖర్చు పెడితే ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. దీనిని ఆలోచించుకోమని చెబుతున్నాము. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. కృష్ణా బ్యారేజ్ లెవల్ 12 అడుగులు మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. అలా అయితేనే ఎలక్ట్రిసిటీ ప్లాంట్‌కు వాటర్ పోతుంది. కనీసం దానిని మెయిన్‌టెయిన్ చేయకపోవడం వల్ల సముద్రంలోకి నీళ్లు పోతున్నాయి. ఇది మీ బాధ్యత కాదా? సముద్రంలోకి నీళ్లు పోకుండా వాటిని కాపాడుకుని అది లిఫ్ట్ ద్వారానో లేక మరొక మార్గం ద్వారానో ఎలక్ట్రిసిటీ ప్లాంట్‌కు పంపించుకుంటే వాటర్‌ను అడ్డుకోగలిగి సముద్రంలోకి పోకుండా కాపాడుకునే వీలుంది. ఇది ఆలోచన చేయండి. ఇప్పటికైనా సరే ఒక లక్షా 915 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చాము. దేశ వ్యాప్తంగా 106 సంస్థలు టోపీ పెట్టాయి. అంటే 106 సంస్థలు 1 లక్షా, 915 వేల కోట్లు టోపీ పెట్టాయి. 7 1/2 కోట్ల మంది ప్రజలు అంతా కలసి రు.25 వేల కోట్లు అవుతుంది. దానిని ఎందుకు మాఫీ అడగవద్దు? వీరంతా దేశానికి అన్నం పెట్టేవారు. ఈ 106 సంస్థలు దగా చేసేవారు. ప్రజల మాన ప్రాణాలను దోచుకు తిన్నారు. మొత్తం ఏదో ఒక రూపంలో లాభాపేక్షతో పీడిస్తున్న వారు. వారి కోసం మాత్రమే మనం చేస్తున్నాము. ఢిల్లీ సింహాసనానికి మనం కోడుగా నిలబడి ఉన్నాము. ఈ మాట ఎందుకు అడగవద్దు?

మ. 2–30

ఈ మాట ఎందుకు అడగవద్దు? ఎందుకు అరికట్టవద్దని అడుగుతున్నాను. లేకపోతే ఆ ఢిల్లీ సింహాసనం సంగతి తేల్చండి.

ఇప్పుడున్న పరిస్థితులలో 5 ఎకరాలకు లోపు వున్న రైతులు బోలెడంత మంది విద్యుత్ బకాయిలు కట్టలేక వ్యవసాయాన్ని వదిలిపెడుతున్నారు. అలాంటి వారిని మినహాయించండి. కరవు కోత వున్న గ్రామాలలో మినహాయించండి. అలా గాకుండా వడ్డీ మాఫీ అని , ఏదో ఢిల్లీకి ఒక లేఖ వ్రాశాము అని అంటే లాభం లేదు. లేఖలు వ్రాయడం తప్పు అనడం లేదు. ఇది ఓన్లీ రెసిప్రోకల్. డ్రాఫ్ట్‌మెన్ చేసే పని వారు చేస్తే కాదండీ. ప్రభుత్వం చేసే పని చేయవలసిన అవసరం వున్నది. మాఫీ ఇవ్వమని అంటున్నాము. మీకు కట్టవలసిన డబ్బుకే మాఫీ అడుగుతున్నాము. ఇకపోతే ఇళ్లకు తాళాలు వేస్తున్నారు. మంత్రుల కోటా, శాసన సభ్యుల కోటాతో ఇళ్లు కడితే వాడు తాళాలు పట్టుకుని తిరుగుతున్నారు. హౌసింగ్ ఇన్‌స్పెక్టర్ ఇళ్లకు తాళం వేస్తున్నాడు. ఇదెక్కడి పద్ధతి? అది ఆపలేరా?

విద్యుత్ బకాయిలను తత్‌కాల్ పేరుతో రూ. 1000లకు తగ్గకుండా గోరు ఊడగొట్టి వసూలు చేస్తున్నారు. దీనిని ఆపలేరా? రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన పనిని ప్రక్కకు పెట్టి మేము మాత్రం లేఖ వ్రాసాము. వాడు ఇవ్వడం లేదు. సోనియాగాంధీ ఇవ్వమని చెప్పడం లేదనేది కాదు గదా?

ఎ.వి.ఎస్. రెడ్డిగారు పంటల భీమాకు సంబంధించి ఒక రికమెండేషన్ ఇచ్చారు. ఇంతకు ముందు 50 శాతం చిన్న రైతులకు ప్రీమియం వచ్చేది. అది 45 శాతంగా, మరల ఈ సంవత్సరం 35 శాతముగా అయింది. దానిని మార్చి యధా విధిగా చేయవలసిన అవసరం వున్నది. కరవుకు సంబంధించి నిర్ధారించడం – ఏదో ఒక ప్రాంతంలో పంటలు పండాయని ఆ మండలం లోని మిగిలిన ప్రాంతాలను కూడా క్యాలిక్యులేట్ చేయవద్దు. వేరు, వేరుగా చేయవలసిన అవసరం వున్నదని ఎ.వి.ఎస్. రెడ్డిగారు ఒక రెకమెండేషనలో చెప్పారు. అది కూడా ఆలోచించవలసిన అవసరం వున్నది. నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఇవ్వమని, నాగార్జునసాగర్ క్రింద నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వమని చెబితే ఇవ్వలేదు. ఎలాగు రాష్ట్ర అధినేత ఏదిబడితే అది అంటున్నారు. నీరు ఇవ్వాలనేది కూడా చాలా అవసరం. వాటికి కొంత ఎన్‌హేన్స్ చేయవలసిన అవసరం వున్నది. 2500 క్యూసెక్స్ కాదు కనీసం ఒక10 రోజులైనా సరే 5000 క్యూసెక్స్ ఇవ్వమని అనేక రకాల వినతి పత్రాల ఇచ్చాము. అయినా సరే ఎక్కడిదక్కడే వున్నది. ఇప్పుడున్న కరవు పరిస్థితులలో కలుషితమైన నీరు త్రాగడం వలన రోగాలు వస్తున్నాయి. ఇప్పటికైనా సరే భవిష్యత్తులో రోగులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోండి. ఎస్.ఎల్.బి.సి.కి సంబంధించి దాని ద్వారా 110 చెరువులు నిండడానికి వీలున్నది. నల్గొండ, దేవరకొండ, నకిరేకల్ నియోజక వర్గాలలోని చెరువులను నింపండి. ఇది నింపడం వలన కనీసం త్రాగడానికి నీరు దొరుకుతుంది. పశుగ్రాసం దొరికి ఇబ్బంది లేకుండా వుంటుంది. ఈ విషయాన్ని ఆలోచించమని అంటున్నాము. రజకులకు ఇబ్బంది వచ్చింది. మత్య్స కార్మికులకు వృత్తి లేకుండా పోయింది. అందుకని ఇప్పుడైనా ప్రత్యామ్నాయంగా ఏదో ఒక పద్ధతిలో వాళ్లను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఆ రకంగా ఆదుకోకపోతే నష్టం జరిగే పరిస్థితి వున్నది. నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే నవంబర్ 8వ తారీఖున పెద్ద ఎత్తున సిద్దిపేట మార్కెట్‌ను స్థంభింప చేశారు. ఎందుకని? ఇంత పంట నష్టం వచ్చింది. రైతులకు కనీస ధర రాక ఇబ్బందిగా వున్నది. ఇది ఆలోచిస్తారా, లేదా? ప్రపంచ వ్యాప్తంగా బియ్యం, పత్తి, సోయాబీన్స్ వీటన్నిటికి కూడా రేట్లు పెరుగుతాయని ప్రపంచంలో వున్న బేరర్స్ అందరు అంచనా వేసుకుంటూ వుంటే, ఆంధ్రదేశంలో మాత్రం పత్తి ధర క్వింటాల్ రూ. 1800 నుంచి రూ.1600లకు
వచ్చింది. అన్నదాత అయిన రైతును ఆత్మహత్యలకు గురి చేస్తున్నాము గదా. మనం ఇది ఆలోచించుకోవలయునా, లేదా? గ్లోబలైజ్డ్ విలేజ్ మనది. అంత గ్లోబలైజ్డ్ విలేజ్‌లో ఆ రకంగా జరగడానికి వీలు లేదని మనం చెప్పవలసిన అవసరం వున్నది. వ్యవసాయ మంత్రిగారికి నేను సూటిగా ఒక మాట చెప్పదలచుకున్నాను. రైతు నష్టపోతున్నాడు. నాశనమవుతున్నాడు. ఇవన్నీ భరించలేక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. దీనికి కారణం ఎవరు? నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ తప్పుడు విధానం. ఇంత వున్నా మరల రైతును విద్యుత్ బిల్లుఅనో, బ్యాంక్ బకాయిలనో పీడించి డబ్బులు వసూలు చేస్తున్నాము. దీనితో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ఈ విధానాలను కప్పిపుచ్చుకుని రైతుఏదో ప్రొద్దుపోక ఆత్మహత్య చేసుకున్నాడు, మీరంతా వాడి దగ్గరకు వెడితే డిస్‌కరేజ్ అవుతాడు. ఎంకరేజ్ చేయండి. చావవద్దని చెప్పండి

అంటారు. చావ వద్దని వట్టి మాటలు చెబితే లాభం ఏమిటి? రెవిన్యూ మంత్రిగారు వినలేక బైటకు వెళ్లారు. ఆర్థిక మంత్రిగారైనా హౌస్‌లో వున్నారు. ఒక విషయం గమనించాలని కోరుతున్నాను. ఇవాళ ఇబ్బందులున్నాయి. సోనియాగాంధీగారి మీదనో, కాంగ్రెస్ పార్టీ మీదనో లేక ఇతర రాజకీయ పార్టీల మీదనో బురద పూస్తే అది మంచి పద్ధతి కాదు. ఆత్మస్తుతి, పరనింద, లాభాపేక్ష లేని నాకు రూపాయి, ఆ వెధవకు రూపాయని ఒక గురువు, శిష్యుడు ఇద్దరు కలిసి బిక్షాటనకు వెడుతూ అన్నాడు. మరి లాభాపేక్ష, ఆత్మస్తుతి, పరనింద ఆ గురువుకు లేదు అనుకోవాలి. వారు కూడా ఆత్మస్తుతి, పరనిందతో కాలం వెళ్లబుచ్చ వద్దు. రైతాంగాన్ని ఆదుకోవడానికి సక్రమమైన పద్ధతులను ఆలోచించమని చెబుతున్నాను.

డోర్‌లాక్ అని రేషన్ కార్డులు ఇవ్వలేదు. కార్డులు ఇవ్వకపోవడం వలన వాడికి కార్డు లేక అల్లాడుతున్న పరిస్థితి వున్నది. ఆలోచించమని ప్రభుత్వానికి చెబితే చీమ కుట్టినట్లయినా లేదు. వాడే పోతాడు. మరల ఎన్నికలు వచ్చినప్పుడు గదా అని అంటున్నారు. జనార్ధనరెడ్డిగారి జిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లాది ఈ రోజు ఆంధ్ర జ్యోతి పేపర్లో వచ్చింది. బాబు బొమ్మ వేసారు. తల్లి, తండ్రి మొగపిల్ల వాడిని అమ్మి వేస్తున్నారు. ఎందుకని? ఇలాంటి దారుణమైన పరిస్థితులు వున్నందున అమ్ముతున్నారు. ఎంత సేపు మందిని నిందిద్దాం. మంది మీద బురద జల్లుదామనే పద్ధతి వున్నది. అందరం కలిసికట్టుగా చర్య తీసుకోవడం వలన వీరిని ఆదుకోవచ్చని అంటే దానికి ప్రభుత్వం సిద్ధపడడం లేదు. ఏదో మ్యాన్‌డేటరీ ప్రావిజన్ కాబట్టి శీతాకాల సమావేశాలు పెట్టాలి కాబట్టి పెట్టి దురదృష్టవశాత్తు ప్రభుత్వం బోనులో ఇరుక్కుంటున్నట్లు ప్రజలకు దొరికిపోతున్నది తప్ప మరొకటి కాదు. ఏది ఏమైనా సరే, ఈ కరవు నుండి ప్రజలను ఆదుకోవడం కోసం ఖచ్చితంగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ఇప్పటికైనా సరే ప్రభుత్వం వైపు నుంచి సరైన పద్ధతులలో కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వండి. కలెక్టర్లు అంతో, ఇంతో పని చేస్తే ఒక కలం పోటు వేసి ఊడబీకకండి.

ముఖ్యమంత్రిగారు వారి స్థాయికి తగని మాట నిన్న చెప్పారు. రాజశేఖరరెడ్డిగారి పొలం దగ్గరకు రోడ్డు వేసుకున్నాడని. అది వేసింది కూలివాడు. మిషన్ చేయకపోతే పోనీ. కానీ అంత స్వచ్ఛందంగా పని చేస్తే,కలెక్టర్‌ను ఊడదీసి బైటకు పంపించారు. కలెక్టర్ల మీద విరుచుకపడడం కాదు

(అంతరాయం)

పని చేసే కలెక్టర్లను వేరెయ్యకండి. పని చెయ్యనియ్యండి. మేము ఒక్కటే తమరి ద్వారా కోరేది ఆ జిల్లాలో వున్న ప్రజలను ప్రజా ప్రతినిధులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. సహాయక చర్యల కోసం ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

పని చేసే కలెక్టర్లను వేరెయ్యకండి. పని చెయ్యనియ్యండి. మేము ఒక్కటే తమరి ద్వారా కోరేది ఆ జిల్లాలో వున్న ప్రజలను ప్రజా ప్రతినిధులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. సహాయక చర్యల కోసం ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.40

SRI Y. RAMAKRISHNUDU: I have a small objection. As per our records or as per technicalities, Sri Papa Rao does not belong to TRS. మనకుండే సిస్టం ప్రకారం నర్సింహయ్యగారి తరువాత టిడిపి వారు మాట్లాడాలి. పాపారావుగారు మాట్లాడుతే మాకు అభ్యంతరం లేదు. వారికి సపరేట్‌గా అవకాశం యివ్వండి. వారు కాంగ్రెస్ మెంబర్‌గా మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు.కానీ వారు టిఆర్‌యస్ మెంబర్‌గా నర్సింహయ్యగారి తరువాత మాట్లాడే అవకాశం లేదు. After Narasimhaiah, our Member has to talk. It is left to your discretion.

Though it is a small issue, it is a very serious issue. If we create a precedent, that will be followed in future also. Except Sri K.Chandrasekhara Rao, no other Member is there on record. So, Sri Papa Rao cannot be allowed to speak on behalf of TRS.

SRI K.R.SURESH REDDY: How can he object against his speaking?

SRI Y. RAMAKRISHNUDU: I have nothing against Sri Papa Rao. He can get an opportunity at any time. But we have to follow the tradition. We cannot deviate it. Let us not create a new precedent.

ఛైర్మన్: పాపారావుగారూ, కూర్చోండి, తరువాత పిలుస్తాను.పెద్దిరెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి: అధ్యక్షా,

శ్రీ ఆర్. పాపారావు: అధ్యక్షా, నా పేరు పిలిచారు. నాకు అవకాశం యివ్వండి.

ఛైర్మన్: పాపారావుగారూ, కూర్చోండి.

శ్రీ ఆర్. పాపారావు: అధ్యక్షా, ఇది సభా సాంప్రదాయం కాదు. తమరు అధ్యక్ష స్థానంలో వుండి నాకు అవకాశం యిచ్చారు.

ఛైర్మన్: పాపారావుగారూ, ప్లీజ్ కూర్చోండి. మీకు తరువాత అవకశం యిస్తాను.

శ్రీ ఆర్. పాపారావు: అధ్యక్షా, యిది తెలంగాణాను అవమానపర్చినట్లే అవుతుంది.

ఛైర్మన్: ప్రతిదీ తెలంగాణాతో ముడిపెట్టకండి.. వారు కూడా తెలంగాణాయే.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి: అధ్యక్షా, గౌరవనీయమైన సభలో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను గురించి, ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలను గురించి , దానికి అనుగుణంగా ప్రభుత్వ స్పందన గురించి చర్చించుతూ వున్నాము.

శ్రీ ఆర్. పాపారావు: నాకు ఎప్పుడు అవకాశం యిస్తారో చెప్పండి.

ఛైర్మన్:తరువాత యిస్తాను.

శ్రీ ఆర్. పాపారావు: పెద్దిరెడ్డిగారు మాట్లాడిన తరువాత యిస్తారా? మీరు తెలంగాణాను అవమానిస్తున్నారు.

ఛైర్మన్: అవమానం ఏమిటండీ. పాపారావుగారూ కూర్చోండి. మీకు తరువాత యిస్తాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం . గౌరవసభ్యులందరూ ఈ అంశాన్ని గురించి సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం వుంది. ఈ అంశాన్ని ఆషామాషీగా , నవ్వులాటగా చర్చించుకుంటున్నారనే అభిప్రాయం ప్రజల్లో కల్పించకూడదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అతివృష్టి, అనావృష్టి అనేవి పార్టీలకు, ప్రభుత్వాలకు అతీతమైనటువంటివి అనే విషయం ప్రథమంగా మనందరం గుర్తించాలి. ఇది ప్రకృతికి సంబందధించిన అంశం . ప్రకృతికి ఏ రాజకీయపార్టీతో, ప్రభుత్వంతో సంబంధం లేదనే విషయం కూడా మనం గమనించవలసి వుంటుంది. గడచిన 35 సంవత్సరాల్లో ఇంత భయంకరమైన అనావృష్టి మన రాష్ట్రంలో ఎప్పుడూ రాలేదు. గతంలో వచ్చినా పాక్షికంగా వచ్చింది. కరువు పరిస్థితులను తట్టుకోవడానికి, ఎదుర్కోనడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చర్యలు చేపట్టి, అనేక సందర్భాల్లో ప్రజానీకాన్ని ఆదుకున్న సందర్భాలు వున్నాయి. గత సంవత్సరం కూడా కరువు ఏర్పడినప్పుడు కరువు నివారణ కొరకు, కూలీలు వలసలు పోకుండా వారికి పని కల్పించాలనే వుద్దేశంతో కేంద్ర ప్రభుత్వ సహాయంతో , రాష్ట్ర ప్రభుత్వ సమయస్ఫూర్తితో ఈ దేశం మొత్తంలోనే ఏ రాష్ట్రప్రభుత్వం చేపట్టని విధంగా పెద్దమొత్తంలో ఒక నూతన కార్యక్రమం చేపట్టి, ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా మనం నిర్వహించుకోవడం జరిగింది. ఏదయినా ఒక కొత్త కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు, అది ప్రతి సంవత్సరం వుండే ఎజండాలో లేని కార్యక్రమం అయినప్పుడు, ఇంప్లిమెంటేషన్‌లో చిన్న చిన్న పొరబాట్లు జరుగుతే జరిగి వుండవచ్చు. వాటిని మనం సరిదిద్దుకొని, సవరించుకొని, వివిధ పార్టీల సూచనలను అందుకొని, రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం అందిస్తూ, ప్రజలకు ఈ స్కీమ్స్ చేరువ కావడానికి అనుగుణంగా ప్రతియొక్క ప్రజాప్రతినిధి బాధ్యతాయుతంగా ఆలోచించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గత సంవత్సరం వచ్చిన కరువుకంటే భయంకరమైన కరువు ఈ సంవత్సరం వచ్చింది. కరువును పూర్తిగా నివారించడం కోసం యిప్పటికే కొన్ని నిర్దుష్టమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని 870 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. ఇంకా అక్కడక్కడ ఒకటి, రెండు మండలాలు, మండలాలలోని కొన్ని గ్రామాలు కరువు బారిన పడి అక్కడి రైతాంగం ఆవేదనతో, ఆందోళనతో వున్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టగలిగిన సామర్థ్యం , శక్తి వున్న ప్రభుత్వం యిది, కనుక కరువు మండలాలుగా ప్రకటించబడితే, కరువు పరిస్థితుల్లో తమకు కూలి దొరుకుతుందని, వలస పోకుండా బ్రతకగలమనే విశ్వాసం, నమ్మకం ప్రజల్లో, రైతుల్లో వుంది కనుకనే ఈనాడు ఆందోళన చేస్తున్నారు. సోదరుడు రఘువీరారెడ్డి చెప్పినట్లు కరువు మండలాలుగా ప్రకటించినా వారికి సహాయం అందనట్లయితే, వారు ఆందోళన చేసే పరిస్థితి రాదు. ఈ ప్రభుత్వంపై వారికి నమ్మకం వుంది. '' కరువు మండలాలుగా ప్రకటించబడితే సహాయకచర్యలు చేపట్టబడతాయి. లబ్ది పొందుతాము. మాకు జీవనోపాధి లభిస్తుంది ''అనే ఆశ రాష్ట్ర ప్రజల్లో వుంది అనే విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గత శాసనసభలో అన్ని విషయాలను బేరీజు వేసుకొని, కేంద్ర ప్రభుత్వ సహాయం కోరుతూ ముఖ్యమంత్రిగారు శాసనసభ ద్వారా రిజొల్యూషన్‌కు సంబంధించి తీర్మానం చేసినప్పుడు అన్ని పార్టీలు యునానిమస్‌గా రిజొల్యూషన్ పాస్ చేయడం జరిగింది. కేంద్రప్రభుత్వ సహాయాన్ని కోరడం జరిగింది.
మ.2.50

అయితే కేంద్ర ప్రభుత్వం నుండి గత సంవత్సరం అందినట్లుగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు తగు విధంగా సహాయం అందలేదన్న విషయవం వాస్తవమే. 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలని కోరినపుడు, కేవలం మూడు లక్ష మె.ట.ల బియ్యాన్ని మాత్రమే ఇవ్వడం జరిగింది. అదే విధంగా కరవు పరిస్థితులనెదుర్కోవడానికి గాను 1210 కోట్ల రూ.లు ఆర్థిక సహాయం కోరడం జరిగింది. ఇదే విధంగా దేశంలోని మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడ వారి వారి రాష్ట్రాల కరవు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కేంద్రాన్ని కోరడం జరిగింది. అయితే ఇప్పటి వరకు మనం ఆశించిన మేరకు నిధులు రాకపోయినా, కరవును మనం సమర్థవంతంగా ఎదుర్కోగలమనే పూర్తి విశ్వాసం నాకు ఉంది. రానున్న వేసవిలో కూలీలు వలస పోకుండా, వారందరికీ జీవనోపాధి కల్పించడానికి గాను గత సంవత్సరం ఏ విధంగా సహాయం అందించిందో, ఈ సంవత్సరం కూడ కేంద్రం ఆదుకోవాలని కోరుతున్నాను. మనమందరం రాజకీయాలకతీతమైన ఆలోచనా విధానంతో కేంద్రంపై ఒత్తిడి తీసుకొని

రావాలి. ఇందులో బిజెపి, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల శాసనసభ్యులందరూ ప్రజలచే ఎన్నుకోబడిన వాళ్లం కాబట్టి మన బాధ్యత ఈ రాష్ట్రానికే పరిమితమైంది కాబట్టి ఈ రాష్ట్ర ప్రజల కష్ట సుఖాలను పట్టించుకోవలసిన అవసరం మన పైన ఉంది కాబట్టి కేంద్రం మీద మనం తప్పకుండా ఒత్తిడి తీసుకొని రావలసి ఉంది. ఎక్కువ నిధుల్ని, బియ్యాన్ని మనం తెచ్చుకోగల్గితే, మనకు కొంత అవగాహన, కొంత ఆలోచన, కొంత అనుభవం గత సంవత్సరం వచ్చింది కాబట్టి ఎక్కడ చిన్న పొరపాటు జరిగినా చాల జాగ్రత్తగా దానిని పరిష్కరించుకొని, ఒక లాంగ్ రేంజ్ ప్రోగ్రామ్ తీసుకొని, రాబోయే జూన్ జూలై వరకు వర్షాలు పడే అవకాశాలు లేవు కాబట్టి ఈ ఆరు ఏడు నెలల కొరకు ఒక కంటిజెంట్ ప్లాన్ తయారుచేసుకొని, పనులన్నింటిని ఒక ట్రాన్స్‌పరెంట్‌గా ప్రజల భాగస్వామ్యంతో చేసుకొని, కూలీలందరూ ఈ పనుల్లో నిమగ్నమై, స్వయంగా పనిచేసుకొని ఏ రోజుకు ఆ రోజు బియ్యాన్ని, కూలీని తీసుకొని వెళ్లే విధంగా ఈ కార్యక్రమం ముందుకుతీసుకొని పోవలసిన అవసరం ఉంది. అయితే దురదృష్టకరం --ఇంట్లో ఎలుకలు ఉన్నాయని చెప్పి, ఇల్లు తగులబెట్టుకొనే విధంగా మనం ఆలోచించుకొనే విధానం కొంత బాధాకరంగా ఉంది. అన్ని రాజకీయ పక్షాలు ప్రజల యొక్క అవసరాలను, సమస్యలను దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. కేంద్రానికి లేఖల వ్రాయడం, లేకపోతే ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రోగ్రామ్‌గా చిత్రీకరించి మాట్లాడటం చాల బాధాకరం . ఇందాకే నర్సింహయ్యగారు మాట్లాడుతూ, మూడు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యానికి సరిపడ కూపన్లు లేబర్‌కు ఇచ్చారని ఒక వైపు చెపుతూ, మరో వైపు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రోగ్రామ్‌గా మార్చేశారని మాట్లాడారు. అంటే ఈ రాష్ట్రంలో ఉన్న లేబర్ అంతా, కూలీలందరూ, చేతి వృత్తుల వారందరూ, బడుగు, బలహీన వర్గాల వారందరూ కూడ నిజంగానే తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతున్న వ్యక్తులే. వారందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుదారులే. వారందరూ కూలి చేసి బియ్యం తీసుకొంటున్నారు తప్ప, ఇంట్లో కూర్చోనో, కార్లల్లో వెళ్లుతూనే బియ్యం తీసుకోవడం లేదు అని ఇక్కడ గమనించాలి. పేద ప్రజల కష్టాలను తీర్చడానికే ఈ పథకాన్ని తెచ్చారు తప్ప ఇంకో రకంగా కాదు. ఎం .ఎల్.ఏ.లు కాని, ఎం .పి.లు గాని ఆఫీసర్లు గాని ఇంకొకరు గాని స్వయంగా పనిచేయకుండా ఎక్కడైనా కూపన్ల ద్వారా కిలో బియ్యాన్ని అయినా తీసుకొన్నట్లుగా చూపించగల్గితే, వారిని తప్పకుండా ఆక్షేపించవచ్చు. ఊరికే రాజకీయపరంగా ఆశామాషిగా అనుకోవలసిన అవసరం లేదు. ఒకవేళ ఈ సంవత్సరం కేంద్రం మనం కోరిన విధంగా బియ్యం ఇవ్వడానికి నిరాకరించినట్లయితే, అది మన స్వయంకృతాపరాధమే తప్ప ఇంకొకటి కాదు. దానికి బాధ్యత వహించవలసింది ప్రధానంగా కాంగ్రెస్ పార్టీయే అని కూడ మనవి చేస్తున్నాను........

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు )

ఎందుకంటే ఈనాడు ఒక జాతీయపార్టీకి నాయకత్వం వహిస్తూ, కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షనాయకురాలుగా సోనియా గాంధీగారు వ్యవహరిస్తున్నారు. ఈ రోజున రాష్ట్రం గురించి ఇక్కడి ప్రతిపక్షనాయకుడు ఏ విధంగా అయితే ఆందోళన చెందుతున్నారో, అదే విధంగా మొత్తం దేశానికే సంబంధించిన ప్రతిపక్షనాయకురాలు దేశంలోని అన్ని రాష్ట్రాల గురించి ఆలోచించవలసిన అవసరం వారి మీద ఉంది. ఇప్పటికే 873 మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేయడంతో మా మండలాలను కూడ కరవు మండలాలుగా డిక్లేర్ చేయమంటూ గ్రామాల్లోని రైతులు గగ్గోలు పెడుతున్నారు. రాష్ట్రమంతటా కరవు తాండవిస్తున్నది, త్రాగడానికి మంచి నీళ్లు తినడానికి తిండి దొరకని పరిస్థితి రాబోతున్నది అనే ఆందోళన అందరు వ్యక్తపరుస్తున్నారు. నిన్నటి నుండి ఈ రోజు వరకు సుమారు మూడు, నాలుగు గంటల సేపు ఎటువంటి విరామము లేకుండా ఎంతో ఆవేశంతో ఎంతో ఆవేదనతో రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడారు. ఆ మాటలు ఢిల్లీలో ఉన్న ప్రతిపక్షనాయకురాలికి వినపడలేదా? లేదూ, ఇక్కడి నుండి వారి పార్టీకి చెందిన ఎం .పి.లు వారి దృష్టికి తీసుకొని రావడం లేదా? వారికి ఎందుకు ఈ రాష్ట్రం మీద అంత వివక్షత ? కేవలం వారి రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకొని ఆ రాష్ట్రాల గురించి రిప్రజెంట్ చేయడం తప్పు కాదు, సరైన పనే. అదే సందర్భంలో .............

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

తప్పు అని చెప్పడం లేదు. అయితే వారు అక్కడ ఒక వ్యాఖ్య చేశారు. వారు రిప్రజెంట్ చేస్తూ, మీకు ఆంధ్ర పైన ఎందుకు అంత ప్రేమ అని అనడం ఎంతవరకు సమంజసం ? కేంద్రాన్ని ఆ విధంగా ప్రశ్నించడం ఏంతవరకు సమంజసం? దానిని ఇక్కడ సమర్థిస్తూ మాట్లాడటం ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం సరైన విధానం కాదని గుర్తు చేస్తున్నాను. ఈ స్కీమ్‌ను విజయవంతంగా, పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేయడానికి మీరు చక్కటి సలహాలు ఇచ్చినట్లయితే, వాటిని స్వీకరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది.

ఢిల్లీలో హనుమంతురావుగారు నిరాహారదీక్షకు కూర్చోడంలోని అర్థం ఏమిటో నాకు బోధపడటం లేదు. ఈ స్కీమ్ ద్వారా ఈనాడు వేల, లక్షలాది రూపాయాల విలువైన పనులు జరుగుతున్నప్పుడు, ప్రజల్లో ఒక మంచి విశ్వాస ం, ఒక నమ్మకం ఏర్పడుతున్నది. తరతరాలుగా చూడనటువంటి పనులు ఈనాడు జరుగుతున్నాయి. తాత ముత్తాతాల కాలంలో నిర్మించిన చెరువులు, కుంటలు, రోడ్లు ఈనాడు ఎందుకూ ఉపయోగపడకుండా ఉంటే, ఈనాడు ఈ పథకం క్రింద వాటన్నింటికి మరమ్మతులు చేస్తుండటంతో, ఈ స్కీమ్ వల్ల మా గ్రామం బాగుపడింది అని గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారే తప్ప, దీని వల్ల మా గ్రామాలు చెడిపోయాయని చెప్పడానికి ఒక్క వ్యక్తి కూడా సిద్ధంగా లేరు. గత సంవత్సరం కరవు వచ్చినపుడు ఏ విధంగా అయితే కేంద్రం మీద ఒత్తిడి తీసుకొని వచ్చి, 700 కోట్ల రూపాయాలు తీసుకొని రాగలిగారో, అదే విధంగా ఈ సంవత్సరం కూడ తప్పకుండా ముఖ్యమంత్రి నిధులను తీసుకొని వచ్చి పనులన్నింటిని రానున్న ఎన్నికల వరకు చేయిస్తారు, అప్పుడు మన పరిస్థితి ఏమిటి, ఇలా అయితే మనం ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి రాలేము అనే బాధతోనే నిరాహారదీక్షలకు పూనుకొంటున్నారు. కార్యక్రమ అమలులో పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దడానికి సూచనలు చేయండి. ఎవరు తప్పు చేసినా ఉపేక్షించవలసిన పని లేదు. కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది పేదలకు చెందిన కార్యక్రమం. దళారుల వల్ల పేదలకు చెందవలసిన బియ్యం అందకుండా పోతే, అందుకు బాధ్యులైన వారిని శిక్షించవలసిందే. అయితే ప్రతి దానిని రాజకీయం చేసి మాట్లాడటం సరైంది కాదు. ప్రజల సానుభూతి పొందుతూ, ప్రజలను కన్విన్స్ చేస్తూ రాజకీయంగా బలోపేతం కావాలి కాని శవ రాజకీయాలు చేయడం మంచిది కాదు. ఇటీవలనే మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక లో కావేరి జలాల విషయమై వివాదం వచ్చిపుడు, రాజకీయాలకతీతంగా, రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమన్న భావంతో ఏకత్రాటి మీద నిలిచి పోరాటం చేసిన సందర్భాన్ని మనం గమనించాలి. అయితే మనకు అంత కంటే విభిన్న పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. రాష్ట్రంలో ఏర్పడిన కరవు సమస్యను ఎదుర్కోవడానికి, కరవు బారిన పడిన ప్రజలందర్నీ, వీరిలో అన్ని రాజకీయ పక్షాలకు చెందిన వారు ఉంటారు, ఆదుకోవడానికి ముందుకు రావాలి. ఇందులో వివక్షత అవసరం లేదు. ఈ సమస్యను అందరు ఏకగ్రీవంగా టేకప్ చేయాలి. రాజకీయ దృక్పథంతో, రాజకీయ ఆలోచనా విధానంతో చూడటానికి వీల్లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ 3 .00

రాష్ట్రంలో వ్యవసాయపరంగా చూస్తే సాధారణంగా 82 .80 లక్షల హెక్టార్లలో సాగుచేసేది కేవలం 64 లక్షల 13 వేల హెక్టార్లలో మాత్రమే వచ్చింది . అంటే 17 లక్షల 63 హెక్టార్లు తగ్గింది . ఆ విధంగా దిగుబడి తగ్గింది . సాగయిన మొత్తంలో కూడా వర్షపాతం సరిగా లేక సరిగా దిగుబడివచ్చే పరిస్థితి లేదు . దీనిని అధిగమించేందుకు గాను కరువు నివారణ చర్యలు రైతు కూలీలను ఆదుకునే అంశాన్ని సూక్ష్మంగా పరిశీలించాలి . ఇది కాక పశుగ్రాసం పెద్ద సమస్యగా ఉంది . కేంద్రాన్ని సహాయం కోరుతున్నాము . ఏదోవిధంగా ఇబ్బంది పడి తిండిపెట్టవచ్చు గానీ, పశువుల మేత చాలా ఖర్చుతో కూడుకున్న పని . దీనికి సిస్టమ్యాటిక్‌గా ప్లాన్ చేయకుంటే పశువులను దక్కించుకోలేని పరిస్థితి వస్తుంది . కనుక దీనిని తీవ్రంగా ఆలోచించవలసి ఉంది . దీనికి కావలసిన అన్నిచర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను . కరువు గురించి మాట్లాడుతున్నప్పుడు దీనిని ఏ విధంగా అధిగమించాలి, దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టాలి లాంటి సూచనలు ఇస్తే బాగుంటుంది అనే ఆలోచనతో మాట్లాడిన విధానం ఇప్పటివరకు కనిపించలేదు . ఇప్పటికే కరువు వుంది, కరువు చర్యలు చేపట్టలేదని మొదట్లోనే

మాట్లాడడం సమంజసం కాదు . ఇవి రాజకీయ స్వార్థం కోసం మాట్లాడిన ఉపన్యాసాల మాదిరిగా వున్నాయి . పేద అమాయక ప్రజలు ఎంతో ఆశపెట్టుకుని, శాసనసభలో కరువు పై చర్చ జరుగుతుంది, కరువు నిధులు వస్తాయి, ఆధారం దొరుకుతుంది అని వారు ఎదురుచూస్తుంటే, వారి చెవులకు వినపడేది కేవలం పాత పురాణాలే . బయట వింటున్నాము . చాలామంది మాట్లాడుకునే మాటల్లో దీనిపై సీరియస్‌నెస్ లేదు, అవగాహన లేదు . దీనిని వంకగా తీసుకుని రాజకీయ లబ్ధితో ఏ విధంగా వోడించాలనే లక్ష్యం కనిపిస్తున్నది తప్ప సరైన సూచనలు రావడంలేదనే ఆలోచన ప్రజానీకం వ్యక్తపరుస్తున్నది దీనిని గమనించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను .

నేను ప్రభుత్వానికి మీద్వారా కొన్ని సూచనలు చేస్తున్నాను . కరువు పరిస్థితి చాలా దయనీయంగా ఉంది . దీనిని ఎదుర్కోవలసిన అవసరం ఉంది . దీనికొరకు కేంద్రప్రభుత్వం పైన వత్తిడి తేవాలి . మనకు రావలసిన బియ్యం తప్పకుండా రాష్ట్రానికి వచ్చేట్లు చూడడమే కాకుండా, ఆర్థికసహాయం అందేవిధంగా చూడాలి . మన ప్రభుత్వ బడ్జెట్ నుండి వచ్చే సంవత్సరం ప్రత్యేక కేటాయింపులు కరువుపై చేసి దీర్ఘ కాలికచర్యలు చేపట్టాలి . కరువును అధిగమించడం ప్రధానం కాబట్టి దీనికి నిధులు మరల్చి ఒక యాక్షన్‌ప్లాన్ తయారుచేసి శాస్త్రీయ పద్ధతుల ద్వారా కరువు నివారణకు చర్యలు చేపట్టాలి . ప్రతి గ్రామంలోనూ కూలీల సంఖ్య అంచనావేసి వారికి సరైన విధంగా విత్తనాలుగానీ, బియ్యంగానీ అందేవిధంగా ట్రాన్స్‌పరెంట్ ప్రణాళిక సిద్ధం చేయాలి . ఇందులో ప్రజల భాగస్వామ్యం ఉండాలి . గ్రామసభలలో నిర్ణయం తీసుకుని తీసుకున్న పనులు, పని వెంట పని కూలీల సంఖ్యను బట్టి కేటాయించాలి . చెక్‌డ్యాంలు, కల్వర్టులు, డీసిల్టింగ్ అబాండడ్ ట్యాంకులు ఉంటే పునర్నిర్మాణం చేసుకుని, గ్రౌండ్‌వాటర్ అభివృద్ధి చేసుకోడానికి వీలున్నచోట ఈ పథకాలకు మొదటి ప్రయారిటీ ఇవ్వాలి . తరువాత రోడ్లకు గానీ ఇతర పనులకు గానీప్రాముఖ్యత ఇవ్వాలి . కేవలం లేబర్ ఓరియంటెడ్ ఉండాలి . కరువు వచ్చినపుడు పేదకూలీలు వలస పోకుండా కాపాడి కేవలం సహాయం అందించడానికి అశోకుడు గాని, చరిత్రలో ఏ రాజులు గానీ చెరువుల నిర్మాణం చేశారు . రాయలసీమ, తెలంగాణా చెరువులు సాగర్ వచ్చిన తరువాత ప్రభుత్వం చేపట్టినవి కాదు . అంతకుముందే చెరువులు త్రవ్వే కార్యక్రమాలు ఆనాడు వున్నరాజులు చేపట్టారు . తిరిగి ఆపరిస్థితి రాబోతున్నది . ప్రతి నీటి చుక్కను ఎంతో పవిత్రంగా కాపాడాల్సిన బాధ్యత మనమీద ఉంది . పాలకంటే నీరు ప్రియం అయింది . గ్రామాలలో పాలు లీటరు రు 7 ఉంటే , నీళ్ల బాటిల్ రు 12, 15 ధర పలుకుతున్నది . హెల్త్ కాన్‌సెప్ట్ గ్రామాలలో వచ్చింది . మనం రక్షిత మంచినీటినే త్రాగాలని చెప్పడం వలన గ్రామాలలో మంచినీటికి డిమాండ్ వున్నందున రెండవ ప్రయారిటీ మంచినీటి పథకాలకు ఇవ్వాలి . మంచినీరు అందించితే హెల్త్ హజర్డ్స్ కంట్రోల్ చేసుకోవచ్చు . అనారోగ్యానికి గురయి హాస్పిటల్స్‌కు ఖర్చు చేసేకంటే , ఈనాడు దాదాపు 70 శాతం రోగాలు వాటర్ వలన వస్తునందున త్రాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి . రైతులు పండ్లతోటలు పెంచడానికి కుంటలు తీసుకుంటారు . దానిని ఎంకరేజ్ చేసి పండ్లమొక్కలకు 50 శాతం సబ్సిడీ ఇవ్వాలి. తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో దీర్ఘకాలిక లాభం వస్తుంది కనుక మెట్టప్రాంతాలలో డ్రౌట్ సిట్యుయేషన్ ఉన్నచోట వీటిని ప్రోత్సహించాలి . దీనికి కావలసిన డ్రిప్‌కు 80 శాతం సబ్సిడీ ఇవ్వాలి . సన్నకారు రైతులు బావులలో నీళ్లులేక ఇబ్బంది పడుతున్నారు . గతంలో ఇన్‌వెల్ బోర్స్ ఇచ్చాము . ఇప్పుడు కూడా ఈ విషయం పరిశీలించాలని కోరుతున్నాను . ప్రతి గ్రామంలోనూ బావులున్న రైతులతో మాట్లాడి స్వంత పంటలు వేసుకోకుండా గడ్డి విత్తనాలు అందించి సేద్యం చేయంచే కార్యక్రమం చేపట్టాలి . పశుగ్రాసానికి గిరాకీ ఎక్కువ ఉంటుంది కాబటి కొన్ని కుటుంబాలు దీనిపై ఆధారపడి బ్రతకడానికి అవకాశం ఉంటుంది . లేకపోతే ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు ఎక్కువ అవుతుంది . నాణ్యత లేని పశుగ్రాసం దొరుకుతుంది . కాబట్టి దీనిని కొన్ని గ్రామాలలో పెంచేచర్యలు తీసుకోవాలి . గ్రామాలలో పశువుల సంఖ్య, బావుల సంఖ్య తెలుసుకుని కంటింజెన్సీ ప్లాన్ ద్వారా దీనిని చేపట్టాలని కోరుతున్నాను . కరువు మండలాల్లో లోన్లు రీ షెడ్యూలు చేయాలి . ఇందుకు సంబంధించి సమాచారం ఎలక్ట్రికల్ బోర్స్, బోర్‌వెల్స్ వున్నవారికి గ్రౌండ్ లెవెల్లో అందలేదు . దీనిపై సరైన ఐడెంటిఫికేషన్ జరగలేదు . ఇంకా దాడులు జరుగుతున్నారు . రైతులు చాలా ఆగ్రహం చెందుతున్నారు కనుక దీనిని వెంటనే గ్రౌండ్ లెవెల్‌కు తీసుకుని వెళ్లాలి . దీనికి ఒక కటాఫ్ డేట్ పెట్టి ఇవన్నీ రీ చార్జి అయి, ఫక్షన్ అయ్యేవిధంగా తిరిగి దీనిపై నిర్ణయం తీసుకోవాలి .

మ.3.10

తక్కువ నీటితో పంటలు వేసుకోవడానికి నీలు లేని ప్రాంతాలలోని రైతులకు విత్తనాల వంటివి సరఫరా చేసి ఇన్‌పుట్ సబ్సిడీలను ఇచ్చి, శాశ్వతంగా కరువు నివారణ చర్యలను చేపట్టాలి. ఈ సంవత్సరం ఏర్పడ్డ కరువును ఎదుర్కొనడానికి, పేద ప్రజలకు పని కల్పించడానికి అనువైన కార్యక్రమాలను చేపడుతూనే శాశ్వతమైన కరువు నివారణ చర్యలను చేపట్టాలి. దానికి కావలసిన ప్లాన్స్‌ను రుపొందించుకుని ముందుకు పోవలసిన అవసరం వుందని మనవి చేస్తూ ఈ సందర్భంగా నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. కరువు రావడానికి ప్రధాన కారణం గ్రీనరీ లేకపోవడమే. అందువల్ల వర్షాలు రాకపోవడం, తద్వారా డ్రై స్పెల్స్ రావడం జరుగుతోంది.

అందుచేత చెట్లను ముమ్మరంగా పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలి. మనం ప్రతి సంవత్సరమూ కోట్లాది సంఖ్యలో చెట్లను పెంచుతున్నాము. చిన్న మొక్కలను ప్లాంట్ చేస్తున్నాము కాని, సక్సెస్ రేటు మాత్రం 10 % కూడా వుండడం లేదు. మన శాసన సభ్యులు చాలా మంది కొరియా, థాయ్‌లాండ్, చైనా వంటి దేశాలు తిరిగి వచ్చారు. అక్కడ ప్లాంటేషన్‌కు అనుసరించే పద్ధతి ప్రకారం ఫార్మ్స్‌లో 5 సంవత్సరాల పాటు పెరిగి పెద్దవైన మొక్కలను తీసుకొచ్చి వాటిని ప్రొక్లెయినర్లతో పిట్స్‌ని తీసి ప్లాంట్ చేస్తున్నారు. అక్కడ సక్సెస్ రేటు 100 % వుంది. ఇక్కడ కూడా అదే పద్ధతిలో కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

ప్రతి సంవత్సరం కోట్లాది చెట్లను నాటుతున్నాము కాని, దాని నిమిత్తం చేసే ఖర్చు వృధా అయిపోతోంది. కాబట్టి ఇక్కడ కూడా అటువంటి క్షేత్రాలను ఏర్పాటు చేసి హార్టికల్చర్ శాఖ ద్వారా 2, 3 సంవత్సరాల వయసు కలిగి, పెద్దవైన మొక్కలను తీసుకొచ్చి ప్లాంట్ చేసే విధంగా యాక్షన్ ప్లాన్ తీసుకోవాలని సూచిస్తున్నాను. 50 నుంచి 100 ఎకరాల ఆయకట్ట వున్న ట్యాంకులన్నింటినీ, అవి ఎం.ఐ. టాంక్యులు కాని, పి.ఆర్.ట్యాంకులు కాని, ఈ సమ్మర్‌లో పర్కొలేట్ చేయాలి. అవసరమైతే ఎవరివైనా ప్రైవేటు ట్యాంకులు వున్నా కూడా, వారు గ్రౌండ్ వాటర్ ఇంప్రూవ్ చేసుకోవడానికే నిర్మాణం చేసుకుంటున్నారు కనుక, పనికి ఆహారం పథకం ద్వారా కాని, వేరే ప్రత్యేక నిధుల ద్వారా కాని, ఆ చెరువులకు కూడా మరమ్మతులు చేపట్టడంలో తప్పులేదు.

50 % ఆ రైతులు కంట్రిబ్యూట్ చేసుకోగలిగితే, మిగిలిన 50 % ప్రభుత్వం అందించి, ఆ చెరువులకు మరమ్మతులను చేపట్టాలి. ఎందుకంటే, అందువల్ల వారికి ఒక్కరికే ప్రయోజనం కాకుండా చుట్టుప్రక్కల రైతులకు గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది, తద్వారా వారికి అందరికీ ఉపయోగకరంగా వుంటుంది.

అదే విధంగా ఇంతకు ముందు మనం ఏ ప్రాజక్టులనైతే చేపట్టి అవి పెండింగ్‌లో వున్నాయో, వాటిని త్వరగా పూర్తి చేయాలి. సుమారు 700 టి.ఎం.సి.ల గోదావరీ జలాలు వృధాగా సముద్ర జలాలలో కలిసిపోతున్నాయి. అందరి ఆందోళనా దానిపైనే వుంది. కృష్ణా నదీ జలాలు కూడా వృధాగా పోతున్నాయి కనుక మన రాష్ట్రానికి రావలసిన వాటాలో ఒక్క నీటి బొట్టును కూడా వృధా పోనీయకుండా రాష్ట్ర ంలో ఒక చైతన్యవంతమైన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల భాగస్వామ్యంతో, ప్రజల కంట్రిబ్యూషన్‌తోనైనా ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.

ఉదాహరణకు మా జిల్లాలో వరద కాలువ వుంది. 2.5 లక్షల ఎకరాలలో 2 స్టేజెస్‌లో సాగు చేయాలని అక్కడ రైతులు లక్ష్యంగా పెట్టుకున్నారు. కరువుతో చచ్చేకంటే, అప్పులు తెచ్చుకుని బావులు త్రవ్వుకొని ఇబ్బంది పడేకంటే అవసరమైతే ఎకరానికి వెయ్యో, రెండు వేలో కంట్రిబ్యూషన్ ఇవ్వమంటే ఇస్తాము, లోన్ ఇప్పించండి, మేము ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని చెబుతున్నారు. ఎలాగైనా ఆ ప్రాజక్ట్ మాకు కావాలని రైతులు అడుగుతున్నారు. అంతకంటే ప్రాముఖ్యత కలిగిన అంశం ప్రభుత్వానికి లేదు. కృష్ణా బేసిన్‌లో నాగార్జునసాగర్, శ్రీశైలంలలో నీటి చుక్క లేని పరిస్థితులు వున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ వద్ద

ఫ్లడ్ వచ్చింది, అంతా సముద్రంలో కలిసిపోయింది.  ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు అన్ని పర్మిషన్లూ వచ్చాయి కాబట్టి ఆ ప్రాజక్ట్‌ను వెంటనే టేకప్ చేయాలి.

ఇప్పటికే అన్ని పర్మిషన్లూ తీసుకురావడంలో మన ముఖ్యమంత్రి గారు చొరవ చూపెట్టి పర్మిషన్లు తీసుకొచ్చారు.  పర్మిషన్లు రావలసినవి ఎక్కడా పెండింగ్‌లో లేవు.  ల్యాండ్ అక్విజిషన్ చేసిన భూములకు సంబంధించిన నిజామాబాద్ రైతులకు చెక్కుల ద్వారా పేమెంట్స్ చేసారని మంత్రిగారు చెప్పడం జరిగింది.  నల్గొండ, కరీంనగర్, వరంగల్లు జిల్లాలలో కూడా ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేసి ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కోరుతున్నాను.  కరువు వచ్చినపుడు మట్టి పని చేయవలసిన అవసరం వుంది కనుక ఆ ప్రాంతంలో వుండే లేబర్ ఈ ప్రాజక్ట్ టేకప్ చేయడానికి ముందుకు వస్తారు కాబట్టి అవసరమైతే కేంద్రం దీనిని జాతీయ ప్రాజక్ట్ క్రింద తీసుకోకపోయినా, పనికి ఆహారం పథకం క్రింద లేబర్ కంపోనెంట్‌గా కొంత గ్రాంట్ తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మెట్ట ప్రాంతంలో వున్న రైతుల ఆందోళనను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.  దీనిని గురించి అన్ని రాజకీయ పార్టీలు ఆలోచిస్తున్నాయి కాబట్టి ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.  అదే విధంగా ఇటువంటి కలామిటీస్ వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు క్రింద ఈ అంశాలను గుర్తించి తగిన విధంగా స్పందించాలి.  అయితే వారి ఇబ్బందులు వారికి వున్నాయి.  కేంద్రమైనా, రాష్ట్రమైనా, ప్రభుత్వమంటే ప్రజలే.  ప్రజలు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బులనే వారు తిరిగి ఇవ్వవలసి వుంటుంది.  అవి సరిపోనపుడు అప్పులను తీసుకొచ్చి ఇవ్వాలి.  అంతే కాని, ప్రభుత్వం  అంటే, సొంత ముద్రణాలయంలో ప్రింట్ చేసి ఇచ్చే పరిస్థితి లేదు.

ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానాన్ని మనం ప్రజలకు తెలియజెప్పాలి.  ప్రభుత్వం అంటే ప్రజలే అనే ఆలోచన వారికి వుండడం లేదు.  ప్రభుత్వమంటే ఏదో ఒక వ్యక్తిగత సంస్థ, వారు ఏదైనా చేయాలని ఆలోచిస్తున్నారు కాని, మేము ఇచ్చినపుడే వారి దగ్గర వుంటుంది, వారి దగ్గర వున్నపుడే మనకు వస్తాయని ఆలోచించడం లేదు.  ఏదో రాజకీయ లబ్ధి కోసం వారిని మోటివేట్ చేయడంవల్ల రాను రాను వారికి రాజకీయాలన్నా, రాజకీయ పార్టీలన్నా నమ్మకం లేని పరిస్థితులు వున్నాయి, అది మంచి పరిణామం కాదని తెలియజేస్తున్నాను.  ఇప్పటికైనా ఈ అంశాన్ని రాజకీయపరంగా ఆలోచన చేయకుండా ఒక సామాజిక

దృక్పథంతో 35 సంవత్సరాల నుంచి ఏర్పడుతున్న కరువును దృష్టిలో పెట్టుకుని, కరువును రాజకీయం చేయకుండా, కరుణతో, ప్రజలపై దయతో ప్రజల ఆలోచనా విధానానికి అనుగుణంగా ముందుకు పోవాలని మనవి చేస్తున్నాను.

ప్రజలను ఆదుకోవాలని, ఆ విధంగా ఆదుకోవడంలో ప్రతి ప్రజాప్రతినిధి ముఖ్య పాత్ర వహించాలని, అందులో భాగస్వాములు కావాలని, ప్రభుత్వానికి తగిన విధంగా సూచనలను ఇవ్వాలని, ప్రభుత్వమే ఆ కార్యక్రమాన్ని తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు పోవాలని సూచన చేస్తూ, ఇందులో రాజకీయ అంశాల కంటే కూడా  వాస్తవిక అంశాలకు ప్రాధాన్యతనివ్వాలని మరొకసారి కోరుకుంటూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్.పాపారావు :  అధ్యక్షా, ఇప్పుడైనా మీరు నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వరుసగా రెండు సంవత్సరాల నుంచి వర్షాలు లేక, ముఖ్యంగా తెలంగాణాలోని 10 జిల్లాలలో కరువు ఏర్పడి ప్రజలు అల్లాడుతున్నారు.  ఈవిధమైన పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని, 'కరువు నిధులు బుట్ట దాఖలు, కరుణించని కేంద్రం' అని, 'కరువు తీరలేదు, 31 % భూములు ఖాళీ, నేటినుంచి కేంద్ర బృందం పర్యటన' అని, 'తీవ్రమవుతున్న

కరువు' అని, కరువు నిధులు రు.205 కోట్లు కేటాయింపులు చేసినట్లుగా ముఖ్యమంత్రి గారు చెప్పడం, ' సర్కార్ చెవికెక్కని హాహాకారాలని' పత్రికలలో పుంఖాను పుంఖాలుగా వార్తలు రావడం, అలాగే కేంద్ర కరువు బృందం వచ్చి 'ఆంధ్రప్రదేశ్‌లో కరువు అంతంత మాత్రమే'నని చెప్పడం వంటి వార్తలు చూస్తుంటే, ఇంత కంటే సిగ్గుచేటైన విషయం మరొకటి ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

ఇంత పెద్ద కరువు వచ్చిన తరువాత కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, 'కరువు సహాయంపై దోబూచులాట' అని అనేక రకాలుగా వార్తలు రావడం చాలా బాధాకరం. ఆంధ్ర ప్రదేశ్ కరువుతో అల్లాడుతోంది. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలు కరువు కోరలలో చిక్కుకుని సాగునీరు లేక, త్రాగునీరు లేక, కరెంటు బావుల క్రింద సాగుచేసుకుందామని కాస్తో, కూస్తో 2, 3 మళ్లలో నాట్లు నాటుకుంటే, వచ్చీ రాని కరెంట్‌తో, రోజుకు 9 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇస్తామని ప్రభుత్వం 4, 5 గంటలు కూడా ఇవ్వని పరిస్థితులలో, ఆ వేసిన మళ్లు కూడా ఎండిపోయి రైతులు అల్లాడుతున్న సంగతిని స్వయంగా మన రాష్ట్ర మంత్రి విజయరామారావు గారు తిలకించడం జరిగింది.

మంత్రిగారు నా నియోజక వర్గంలో పర్యటించినపుడు వేములవాడ మండలంలోని గౌరవనీయులు, పెద్దలు, నా గురువులు అయిన సి.నారాయణరెడ్డి గారి స్వగ్రామానికి తీసుకెళ్లి చూపెట్టడం జరిగింది. అక్కడ సబ్‌సర్‌ఫేస్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం వల్ల 1, 2 బావులలో ఊట కొంత పెరిగినప్పటికీ, ఆ పొలాల మళ్లలోంచి స్వయంగా మంత్రిగారు, నేను, కలెక్టర్ గారు నడచి వెళ్లడం జరిగింది, మంత్రిగారు అక్కడి పరిస్థితులను స్వయంగా చూడడం జరిగింది.

ము.3.20

కరెంటు రాకపోవడం వల్లనే పొలాలు ఎండిపోయాయని ప్రజలు చెప్పారు. ఈ విధంగా తెలంగాణా జిల్లాల్లో పరిస్థితి ఉంది. కోస్తా, రాయలసీమల్లో మొన్నీ మధ్య వర్షాలు పడడం వల్ల భూ గర్భ జలాలు కొంత వరకు పెరిగాయి. బోర్లలోకి నీరు రావడం జరిగింది. కొంత వరకు పరిస్థితి మెరుగైంది. తెలంగాణా ప్రాంతంలోని వర్షపాతం విషయంలో తప్పుడు లెక్కలు చెపుతున్నారు. వర్షపాతం నమోదు లెక్కించే విధంలో రెయిన్ గేజస్, మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నాయని చెపుతున్నారు. మండల హెడ్ క్వార్టర్స్ లేని దగ్గర ప్రక్క మండలంలో ఉన్న రెయిన్ గేజస్ నుండి లెఖ్ఖిస్తున్నారు. అగ్రికల్చర్ శాఖ, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, స్టాటిస్టికల్ ఆఫీస్ లెక్కలపై ఆధారపడి రెవెన్యూ మంత్రి గారు ఈ స్టాటిస్టిక్స్ మనకు ఇచ్చారు. గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు మాట్లాడుతూ, ఈ లెఖ్ఖలు కొంత వరకు న్యాయంగానే ఉన్నాయని అన్నారు. కానీ నేను ఈ లెఖ్ఖలు తప్పుల తడకలని తెలియజేస్తున్నాను. కరీంనగర్ జిల్లా, జిల్లాపరిషత్ సమావేశములో కలెక్టర్ దృష్టికి, మంత్రి గారిదృష్టికి ఈ లెఖ్ఖల్లో జరుగుతున్న తప్పుల గురించి మేము తెలియజేశాము. అగ్రికల్చర్ శాఖ, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, స్టాటిస్టికల్ ఆఫీస్ 70శాతం వర్షపాతం నమోదైనట్లు చెప్పింది. 70శాతం వర్షం నమోదైతే, కాస్తో, కూస్తో వాగులు, వంకలు పారి చెరువుల్లోకి నీరు వచ్చేది. కానీ ఒక్క బొట్టు కూడా నీరు పారలేదు. ఈ లెఖ్ఖలు తప్పుల తడకలు, కాకి లెక్కల మాదిరిగానే తయారైనాయి. ఈ విధంగా ప్రభుత్వం ఏదైతే అంచనాలు సేకరిస్తున్నదో, ఆవిధంగా కాకుండా, ఇంకా మెరుగైన, శాస్త్రీయమైన పద్ధతిలో చేయాలని కోరుతున్నాను. రెయిన్ గేజస్ నుండి మంచిగా వర్షపాతము నమోదయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

త్రాగు నీటి నిమిత్తం ఆర్.డబ్ల్యు.ఎస్. లో 1.4.02న రూ.270 కోట్లు రిలీజ్ చేసినట్లు చూపించారు. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క జిల్లాలో కూడ కోటి రూపాయలైనా కేటాయించలేదు. అది మీకు కూడా తెలుసు. వాస్తవంగా లెక్కలు చెపితే బాగుంటుంది. రెండు సంవత్సరాల నుండి ఒక్క బోర్‌వెల్ కూడా మంజూరు చేయలేదు. కానీ నేడు 2882 బోర్‌వెల్స్ వేసినట్లు చూపించారు. బోగస్ రిపోర్టులు ఇచ్చి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టకుండా అప్పులు, వడ్డీ మాఫీ చేస్తామని చెప్పి, కేవలం సెంట్రల్ బ్యాంక్ అప్పులపై వడ్డీని మాఫీ చేసే విధంగా సెంట్రల్ బ్యాంకు అధికారులకు లేఖను పంపించినట్లు తెలిసింది. కమర్షియల్ బ్యాంకుల్లో తీసుకొన్న రుణాలను, వడ్డీని మాఫీ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కమర్షియల్ బ్యాంకులు క్రాప్ లోన్స్ ఇస్తున్నాయి. వాటిపై ఇన్‌స్యూరెన్స్ వారు, మొదట ప్రీమియం డబ్బు రైతుల నుండి రాబట్టుకొని, దోమకాటు, కరువు, కరెంటు లేక పంటలు ఎండిపోయినప్పుడు, రైతులకు నష్టం వచ్చినప్పుడు సరైన లెక్కలు స్టాటిస్టిక్స్ , వ్యవసాయాధికారులు ఫీల్డ్స్‌కి వెళ్లి విలేజీని యూనిట్‌గా కాకుండా, సర్వే నెంబరుని యూనిట్‌గా తీసుకోని చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. నేడు ఉన్న వాతావరణ పరిస్థితుల్లో ఒక చేనులో వర్షం పడితే ప్రక్క చేనులో వర్షం పడడం లేదు. అందువల్ల సర్వే నెంబరుని యూనిట్‌గా తీసుకొని ఇన్‌స్యూరెన్స్ ఇవ్వాలి. రైతులకు సరైన అవగాహన కల్పించాలి. మండల వ్యవస్థలో ఒక అధికారికి, ఎమ్.ఆర్.ఓ.కి గానీ ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ శాఖ వారిని తీసుకువెళ్లి నష్టాన్ని అంచనా వేసి ఇన్‌స్యూరెన్స్ కంపెనీకి పంపిస్తే, వారు నష్ట పరిహారం ఇస్తారు. రైతులు ఇంత నష్టపోయినా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం క్రింద ఇవ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపించాలని కోరుతున్నాను.

కరంటు బావుల విషయానికి వస్తే, బావులు ఎండిపోతున్నాయి. రైతులు విద్యుత్ ఛార్జీలను చెల్లించలేకపోతున్నారు. విద్యుత్ శాఖాధికార్లు రైతులకు ఇబ్బంది పెడుతున్నారు. రైతులు నష్టపోయి కరువుతో అల్లల్లాడుతుంటే, అప్పుల వాళ్లు, బ్యాంకు అధికారులు, కరెంటు బిల్స్ కట్టమని పెట్టె వత్తిడికి రైతుల పరిస్థితి గోరుచుట్టుపై రోకలిపోటు చందంగా తయారైందని తెలియజేస్తున్నాను. దీనితో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. అప్పులను మొత్తం మాఫీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తీసుకురావాల్సినదిగా కోరుతున్నాను. వరుసగా రెండు సంవత్సరాల కరువు వచ్చినందున కమర్షియల్ బ్యాంకులు, కోఆపరేటివ్ బ్యాంకుల ఋణాలను రీ షెడ్యూలు చేస్తే రైతులకి ఒరిగేది ఏమీలేదని తెలియజేస్తున్నాను.

నేడు శాసనసభలో విత్తనాల సమస్యపై జరిగిన చర్చను చూస్తే చాలా బాధకరంగా ఉంది. మీరు(డెప్యూటీ స్పీకర్) కుడా వ్యవసాయ కుటుంబం నుండి వచ్చారు. సభలో ఉన్న 90శాతం మంది వ్యవసాయ కుటుంబాల నుండే వచ్చారు. విత్తనాల గురించి మనందరకు తెలిసిందే. విత్తనం మంచిదైతే చెట్టు మంచిదౌతుందన్న సామెత ఉంది. కాబట్టి మంచి విత్తనాల సరఫరాకి సత్వర చర్యలుతీసుకోవాలని గత సమావేశాల్లోనే చెప్పాను. రూ.20 కోట్లు విత్తన సిబ్సిడి ఇస్తున్నప్పుడు అది దుర్వినియోగం కావడానికి ఆస్కారం ఉంటుందని నేను ఆనాడే చెప్పడం జరిగింది. విత్తనాల సంగతికి వస్తే సర్టిఫైడ్ సీడ్ కాకుండా కృత్రిమ ట్రూట్‌ఫుల్ సీడ్ ఇవ్వడం పై నిర్ణయం తీసుకొన్నారు. అది తప్పుడు నిర్ణయమని ఆనాడే నేను చెప్పడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :-కానీయండి.

శ్రీ ఆర్.పాపారావు(సిరిసిల్ల):- తెలంగాణా ప్రాంతంలో జరుగుతున్న బాధల గురించి చెప్పుకోనీయండి. పశువులకు త్రాగు నీరు అందించుటకు గాను బోర్‌వెల్ వేసి, పశువులకు త్రాగు నీరు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా మీరు చర్యలు తీసుకోవాలి. పశుగ్రాసం గురించి చెపుతాను. గుంటూరు నుండి 13 టన్నుల గడ్డి అనంతపూర్‌కి సప్లయిచేశారు. ఈ విషయాన్ని పరిశీలిస్తే, నవ్వాలో ఏడ్వాలో కూడా అర్థం కావడం లేదు.
మ. 3.30

13 టన్నులు అంటే మూడు ట్రాక్టర్స్ లోడ్. అంటే ఎక్కువలో ఎక్కువ రెండు లారీలు. రెండు లారీల గడ్డిని గుంటూరు నుంచి అనంతపురం పంపించారు. దీన్ని గమనించినట్లైతే ప్రభుత్వం ఏ విధంగా పశుగ్రాసం గురించి చర్య తీసుకుందో అర్థం వుతుంది. అలాగే వ్యవసాయ కూలీలకు రోజువారీ బియ్యం దొరికే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే మూడు లక్షల టన్నులు అంటే దాదాపు 8 వేల టన్నుల హెచ్ఆర్పై కింద పనులు జరుగుతున్నట్లుగా ప్రభుత్వం వారు చెబుతున్నారు. కానీ నర్సింహయ్యగారు చెప్పినట్లుగా ఏ గ్రామంలో కూడా ఇంతవరకూ ఒక్క కె.జి బియ్యం కూడా ఈ స్కీములో పంపిణీ చేయలేదు. ఆ పనులు మొదలు కాలేదు.

రజకులకు ప్రత్యేకంగా చెరువుల వద్ద బట్టలు ఉతికేందుకు చెరువు నీటి అవసరం ఉంటుంది. ప్రస్తుతం చెరువులలో నీరు తక్కువగా ఉండటంతో వారు బట్టలు ఉతికేందుకుగాను చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి వారికి ప్రతి గ్రామానికి దోబీఘాట్ కోసం ప్రత్యేకంగా బోర్‌వెల్స్ ఏర్పాటు చేయమని కోరడం జరిగింది. ప్రతి గ్రామంలోనూ దీని కొరకు ఎమ్.ఎల్.ఏ.ల , ఎమ్.పి.ల చుట్టూ తిరగకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా మేము ప్రభుత్వానికి చెప్పాము.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి :– దోబీ ఘాటా? దోబీ ఖానానా?

శ్రీ ఆర్.పాపారావు :– తెలంగాణాలో మా భాషలో దోబీఘాట్ అంటారు. మీ రాయలసీమలో దోబీఖానా అంటారుకాబోలు. నేను మా ప్రాంతం భాషలో చెప్పాను. మేము గతంలో దోబీఘాట్‌ల కొరకు రజకులు ఇబ్బందులు పడుతున్నారు, కాబట్టి వారికి బోర్ వెల్స్‌ను ఏర్పాటు చేయమని అడిగాము. కానీ ఇంతవరకు ప్రభుత్వం ఆ విషయమై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

సాగర్ ఆయకట్టు ఎడమకాల్వ ద్వారా నల్గొండ, ఖమ్మం జిల్లాలలో పేటూరు, కల్లూరు తదితర మండలాలకు 50 వేల గ్రామాలకు నీరు అందక పోవడం మూలంగా పంటలు ఎండిపోతున్నాయి. 2 వేల క్యూసెక్కుల నీటికి బదులుగా 5 వేల క్యూసెక్స్ నీటిని ఇక్కడ ఇచ్చినట్లైతే ఈ ప్రాంతాలలో పంటలను ఆదుకోవచ్చు.

శ్రీ కడియం శ్రీహరిగారు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగా రావడంతో మేము చాలా సంతోషించాము. వారు మా గ్రామాలకు రావడం పరిస్థితులను గమనించడం జరిగింది. వారు ఆ గ్రామల రైతులకు అన్యాయం జరిగిందనీ, కాబట్టి నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. కానీ తర్వాత తెల్లారేసరికి ముఖ్యమంత్రి గారు నష్టపరిహారం ఇవ్వమని చెప్పడం జరిగింది. అది బాగాలేదు. వారు చదువుకున్న వారు, విద్యావంతులు , వారికి అవగాహన లేదని ముఖ్యమంత్రి గారు అనడం మాకు అందరికీ, తెలంగాణా వారందరికీ అవమానం జరిగినట్లుగా భావిస్తున్నాము. మంత్రి గారు అన్న మాటను నిలబెట్టుకోవాలి. వారి మాటను ముఖ్యమంత్రి ఆమోదించేలా చూడాలి. అలా వారు మాటను నిలబెట్టుకోలేకపోతే మంత్రి గారు రాజీనామా చేసి తెలంగాణా ప్రజలను ఆదుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

గిట్టుబాటు ధరల గురించి ప్రభుత్వం కేవలం కరువు నిధులు రూ. 20 పెంచినట్లు చెబుతున్నారు. శ్రీ సి.హెచ్. ముత్యం రెడ్డి గారు మొన్ననే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వారు రైతుబిడ్డగా మంచి చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఆశిస్తున్నాము. ప్రభుత్వం వద్ద ఇంకా రైతుల పట్ల స్పందన లేదు. రూ. 20 కాకుండా రూ. 100 సపోర్ట్ ధర ఇవ్వాలని మేము కోరుతున్నాము. కరీంనగర్ అప్పర్ మానేరు డ్యామ్ ఎండిపోయింది. సిరిసిల్లా ,దేవయ్యగారి నియోజక వర్గం నేరెళ్ల, అలాగే ఇందుర్తి నియోజక వర్గం ఈ మూడు నియోజక వర్గాలలో నీరు లేక పంటలు పండలేదు. ఈ 3 నియోజక వర్గాలు కరీం నగర్ జిల్లాలోనివి. అవి మానేరు డ్యాం కిందకు వస్తాయి. నీరు లేక అక్కడ పంటలు పండలేదు. మిగతా 10 నియోజక

వర్గాలలోనూ శ్రీరాంసాగర్ నీరు వస్తున్నది. కాబట్టి ఈ మూడు నియోజక వర్గాలకు ఎస్ఆర్ఎస్పి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అప్పర్ మానేరుకు 3 స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు ఇవ్వాలనీ, అప్పుడే కరువు తీరుతుందని తెలియజేస్తున్నాను.

అలాగే నెట్టంపాడు, దేవాదులు, కల్వకుర్తి మిగతా వాటికి ముఖ్యమంత్రి పునాది రాళ్లు వేయడం జరిగింది. ఆ పునాది రాళ్లు పునాది రాళ్లుగా మిగిలి పోతున్నాయి తప్ప మరొకటి కాదు. తెలంగాణాలో ఏర్పడిన కరువును తొలగించడానికి, అక్కడి ప్రజలను ఆదుకొనడానికి గాను ముఖ్యమంత్రి పునాది రాళ్లు వేసిన ప్రాంతాలకు అక్కడ నిధులు సమకూర్చకుండా '' గంగా-కావేరి'' అనడం ఎంతవరకు సమంజసం? '' ఉట్టికి ఎగురలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు''గా చిన్నచిన్న పథకాలకు నిధులు తేలేక ''గంగా-కావేరీ '' అంటూ వారు ఆ వైపు ప్రజల దృష్టి మరలించాలని అనుకుంటున్నారు. అది సాధ్యంకాదు. తెలంగాణాలో కరువు తీరడానికి ఎత్తిపోతల పథకాలకు మీరు పునాది రాళ్లు వేశారు. వాటిని ఆచరణలో పెట్టవలసిందిగా మేము డిమాండు చేస్తున్నాము.

నీరు-మీరు కార్యక్రమంలో డీసిల్టింగ్, ఇతర వాటర్షెడ్ వంటి కార్యక్రమాలకుగానీ, ఎన్నో కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. కానీ వాటికి రిటర్న్స్ ఎంత శాతం వస్తున్నాయి? ఎంత శాతం రావాలో అంత రావడం లేదు. అలాగే ఎన్నో కుంటలు, చెరువులు ఈ రోజు తెగిపోయి ఉన్నాయి. వాటిని పూడ్చడానికిగాను చర్యలు చేపట్టాల్సి వుంది. చెక్ డ్యామ్స్‌ను లక్షలాది రూపాయలతో కట్టడం జరుగుతోంది. కానీ తెగిన కుంటలను మాత్రం పూడ్చడం లేదు. కాబట్టి కరువు నిధులతో బ్రీచ్ అయిన ట్యాంక్స్‌ను పూడ్చవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణా జిల్లాలో సైన్స్ వింగ్‌లను ప్రత్యేకంగా తెరవాలి. జూనియర్ కాలేజీలను మంజూరు చేయడానికి_కార్పస్ ఫండ్ కట్టాలనీ , అందుకు జూనియర్ కాలేజీల వారు కాంట్రిబ్యూట్ చేయాలనీ నిబంధననలు ఉన్నాయి. ఐతే తెలంగాణా ప్రాంతంలోని పరిస్థితులను బట్టి అక్కడి వారు ఆ ఫండును కట్టలేరు కనుక కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వారికి ఆ నిబంధనలు లేకుండా కాలేజీల మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం అందుకు తగు విధంగా స్పందించాలని కోరుతున్నాను . ప్రత్యేకంగా అధికారుల మీద ఆధారపడి ప్రభుత్వం వ్యవహరించకుండా పరిస్థితులను చూసి తగు చర్యలను తీసుకోవాలి. ఎందుకంటే ప్రజా ఓట్ల ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులం మరల ఓటు కోసం ఆ నియోజక వర్గంలో ప్రజల వద్దకు వెళ్లవలసే ఉంటుంది. అది తప్పదు. కానీ అధికారులకు అలాంటిది ఏమీ ఉండదు. కాబట్టి వారు ఈ రోజు ఇక్కడ , అలాకాక పోతే మరో చోటుకు పోతామని చెబుతూ ఉంటారు. ఆ విధంగా వారు వ్యవహరిస్తూ ఉంటారు. కరువు పనులు, మిగతా అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, ఎమ్.ఎల్.ఏలు భాగం పంచుకున్నట్లైతేనే అనుకున్న విధంగా కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. కాబట్టి పార్టీలకు అతీతంగా అందరినీ భాగస్వామ్యులను చేయాలని కోరుతున్నాను. రూ. 650 కోట్లు ప్రపంచ బ్యాంకు నుండి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కోసం డబ్బు తెచ్చి వన సంరక్షణ సమితులను పెడుతున్నారు. కరువు పనులలో బోర్స్ అవీ తీసుకుంటున్నారు. ఆ సందర్భంలో ఆ నిధులు దుర్వినియోగం అయ్యే పరిస్థితి ఉంది. వాటన్నింటినీ కేవలం కాగితాలలో చూపి అరచేతిలో స్వర్గంలా చూపుతారు తప్ప వాస్తవంగా పేద వారికి కరువు నిధులను ఇచ్చి వారిని ఆదుకోవడం జరగడం లేదు. నిజానికి పేద వారికి రేషన్ కార్డులు లేవు. డబ్బు ఉన్న వారికే రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న వ్యవస్థను సవరించి వికలాంగులకు, వృద్ధులకు సోషల్ సెక్యూరిటీని క్రమబద్ధీకరించాలని , గ్రామ కమిటీల ద్వారా వాటిని చేయవలసిందిగా కోరుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు ః- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతటి ఘోరమైన కరువు పరిస్థితులు ఉండటం వల్ల 870 మండలాలలను రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇచ్చినటువంటి ఈ నిబంధనల ప్రకారం చూస్తే వర్షాభావానికి ఒక క్రైటీరియా ఉండాలి మిగిలిన మూడు క్రైటీరియాలలో

విత్తనాలు వేయకపోవడం, పంట దిగుబడి లేకపోవడం, డ్రైస్పెల్స్ అన్నవి. ఈ మూడింటిలో, రెండు నిబంధనలను ఖచ్చితంగా ఉండేలా చూడాలి. కాని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కరువు మండలాలను డిక్లేర్ చేయడంలో కూడా చాలా లిబరల్‌గా డిక్లేర్ చేసి రైతులకు కొంత ఊరట కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందుకు ముందుగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

కరువు మండలాలుగా నిర్ణయింపబడిన అనేక మండలాలు 4 సంవత్సరాలుగా వరుసగా కరువు పాల్పడిన మండలాలు చాలా ఉన్నాయి. గత 6 సంవత్సరాలుగా వరసగా 4 సంవత్సరాలు లేదా అప్పుడప్పుడు మూడు సంవత్సరాలపాటు కరువు మండలాలుగా డిక్లేర్ చేయబడిన మండలాలు చాలా ఉన్నాయి. ఇక్కడ ఉన్నటువంటి రైతులు పొలాలకు నీరు లేని పరిస్థితులు, త్రాగడానికి నీరు లేని పరిస్థితులు, తినడానికి పంటలేని పరిస్థితులు, పశువులకు మేత లేని పరిస్థితులు, రిజర్వాయరులో నీరు లేక విద్యుత్ లేని పరిస్థితులు ఉన్నాయి.
మ.3.40

ఇటువంటి పరిస్థితులలో చాలా అదృష్టవశాత్తు చివరి స్థాయిలో పడవలసినటువంటి టైములో వర్షం పడకపోయినా అక్కరలేని అటువంటి సమయంలో కొంత వర్షం కురవడంవల్ల మరింత ఘోర పరిస్థితుల నుంచి రాష్ట్రం తప్పించుకోవడం అనేది జరిగింది. నిజానికి ఈ సంవత్సరం ఆల్ ఇండియా డ్రౌట్ ఇయర్ క్రింద నిర్ణయించబడినటువంటి సంవత్సరం ఇది. భారతీయ వాతావరణ శాఖ వారు 2002 సంవత్సరాన్ని దేశ వ్యాప్త కరువు సంవత్సరంగా వారు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశంలో చాలా చోట్ల కరువు మరొకసారి రావడం జరిగింది. 1987వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా కరువు రావడంవల్ల ఆ సంవత్సరాన్ని దేశ వ్యాప్తంగా కరువు సంవత్సరంగా డిక్లేర్ చేయడం జరిగింది. మళ్లీ 2002 సంవత్సరాన్ని దేశ వ్యాప్తంగా కరువు సంవత్సరంగా వాళ్లు డిక్లేర్ చేయడం జరిగింది. దేశం మొత్తం మీద సుమారుగా 29 శాతం ప్రాంతంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. జూన్ నుంచి సెప్టెంబరు వర్షాకాలంలొ మామూలు కన్నా కూడా కనీసం 20 శాతం తక్కువగా వర్షాలు పడ్డటువంటి పరిస్థితులు ఉన్నాంటు. అదే కాకుండా జులై నెలలో 49 శాతం తక్కువగా వర్షపాతం పడ్డటువంటి పరిస్థితులు ఉన్నాయి. అందుచేతనే ఇటువంటి దానికి కారణం ఏమిటి, దేశంలో కాకుండా అంతర్జాతీయంగా ఆలోచనచేస్తే దక్షిణాఫ్రికాలో ప్రపంచ పర్యావరణ సదస్సు, అదే విధంగా ఇటీవల అంతర్జాతీయ పర్యావరణ సదస్సు ఢిల్లీలో జరిగినప్పుడు ఇటువంటి కరువుకాటకాలు ఏర్పడడానికి కారణం ఏమిటి అనేది చర్చకు రావడం జరిగింది. భూగోళం వేడి ఎక్కినప్పుడు సముద్ర మట్టం పెరిగిపోయి వాతావరణంలో పెనుమార్పులు సంభవించడంవల్ల సామాజిక, ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య, స్థితిగతులపై తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయి అనేటటువంటిది నిర్ణయించడం జరిగింది. ఇది కేవలం మనం రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన విషయం కాదు అంతర్జాతీయంగా కూడా వాతావరణ కాలుష్యంవల్ల ఏర్పడినటువంటి కరువు పరిస్థితులే ఇవాళ రాష్ట్రంలో సంభవించడం జరిగింది. నిజానికి 2025 సంవత్సరం నాటికి తీవ్రమైన సంక్షోభం వచ్చే టటువంటి పరిస్థితులు ఉన్నాయి చెప్పి అంతర్జాతీయ సంస్థలు అన్నీ కూడా హెచ్చరికలు చేస్తున్నాయి. ఇంటర్‌నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చి ఇన్‌స్టూట్, ఇంటర్‌నేషనల్ వాటర్ మేనేజ్‌మెంటు ఇన్‌స్టూట్ ఈ రెండు కూడా ఒక సమగ్రమైనటువంటి నివేదికను సమర్పించడం జరిగింది. ఇందులో ప్రపంచ ఆహారదినోత్సవం సందర్భంగా డా.ముక్రాచ్‌గ్రాంట్ అనేటటువంటి ఒక సైంటిస్టు ఒక నివేదకను సమర్పించారు. దాని మనం జాగ్రత్తగా చూడవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. గ్రామాల్లో 2025 నాటికి47 శాతానికి మాత్రమే మంచి నీరు ఇవ్వగల్గుతాము తప్ప మంచి నీరు ఇచ్చేపరిస్థిలో కూడా మనం ఉండము .డిమాండ్ ఫర్ వాటర్ చాలా ఎక్కువగా వుంటుంది అనేటటువంటిది వారు నిర్ణయం చేయడం జరిగింది. అదే విధంగా త్రాగే నీటికి 50 శాతం డిమాండ్ విపరీతంగా పెరగడం వల్ల స్కేర్‌సిటీ భవిష్యత్తులో రావడం జరుగుతుంది. మంచినీరే ఇవ్వలేని పరిస్థితిలో వ్యవసాయానికి నీరు ఇవ్వడం అనేది కల్లో అనేటటువంటిది కూడా వారి తాలుకా నివేదికలో పొందుపర్చడం జరిగింది. 2025 సంవత్సరానికి ప్రపంచంలో 350 మిలియన్ మెట్రిక్ టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి నష్టపోయే పరిస్థితి వస్తుందని క్యాలిక్లేట్ కూడా చేయడం జరిగింది. ఈ దేశాలు

అన్నీటిలో కూడా భారతదేశం చాలా ఎక్కువగా నష్టపోయే పరిస్థితి వస్తుందని చెప్పి ఈ నివేదికలు వెల్లడి చేయడం జరిగింది. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొన్నట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీనికి వేరుగా ఉండేటటువంటి పరిస్థితి మనకు ఏమి కనపడడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్నీ రాజకీయ పార్టీలు కలసి ఒక అవగాహనకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కూడా కరువుకాటకాలు బారి నుండి పడేటటువంటి పరిస్థితులు లేకుండా కొన్ని చర్యలు తీసుకోవడం కలసి పనిచేయడం అవసరం అయితే కనిపిస్తావుంది. మన వర్షపాతం చూసినట్లయితే సౌత్ ఈస్టు మాన్‌సూన్‌లో 34 శాతం తక్కువగా రావడం జరిగింది. నార్తు ఈస్టరన్ మాన్‌సూన్ 18 శాతం తక్కువగా వర్షపాతం కురవడం జరిగింది. పంటలుచూసినట్లయితే సుమారు సగం భూమిలో విత్తనాలు వేసేటటువంటి పరిస్థిలోలేని అటువంటి పరిస్థితిలో డ్రైక్రాప్ ఏరియాలో 17 శాతం వర్షం వచ్చి వరి, చెరకు, వేరుసెనగ అన్నీ కూడా పూర్తిగా పాడైపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. వేసినటువంటి పంటలు కూడా పూర్తిగా ఉత్పత్తికి రాని పరిస్థితులు ఉన్నాయి. దిగుబడి తగ్గిపోయే పరిస్థితి కూడా ఉండడం జరిగింది. చిత్తూరు జిల్లాలో 51 శాతం విత్తనాలు వేయలేని పరిస్థితిలో ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో 50 శాతం విత్తనాలు వేయలేని పరిస్థితిలు ఉన్నాయి , కడప జిల్లాలో 42 శాతం, నల్గొండ జిల్లాలో 41 శాతం విత్తనాలు వేయలేని పరిస్థితులు ఉన్నాయి. గతంలో 1987లో తప్ప ఎప్పుడు కూడా రాని అటువంటి పరిస్థితులు మనకు సంభవిస్తున్నాయి. ఆహారధాన్యాల ఉత్పత్తిని మనం క్యాలిక్లేట్ చేసినట్లయితే ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేసి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కాని ఉత్పత్తి 50 శాతానికి తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్ సీజన్‌లో 86 లక్షల టన్నులు ఉత్పతి అంచనా వేయడం జరిగింది. ఈ కరువు సీజన్‌లో 44 లక్షల టన్నులకు పడిపోయే పరిస్థితి ఏర్పడ్డది. మొత్తం ఆహారధాన్యాల ఉత్పతి దిగుబడి రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిన దాని ప్రకారంగా 108 లక్షల టన్నులు అంచనా వేయడం జరిగింది. ఇవాళ 63 లక్షల టన్నులకు దిగిపోయే పరిస్థితులు మనకు కనిపిస్తున్నాయి. దీనిని బట్టిచూస్తే భవిష్యత్తులో మనం తినడానికి తిండి లభిస్తుందా? లేదా? అనేటటువంటి ప్రమాదకరమైన పరిస్థితిలు మనకు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు తెలుగుదేశం ప్రభుత్వం జలసంరక్షణ విషయంలో గత రెండుసంవత్సరాలుగా అనేక రకాలుగా కృషి చేయడం జరిగింది. జల సంరక్షణ, నీరు, మీరు స్కీమ్ అనండి అనేక రకాలైన స్కీమ్‌లో చెరువులు తవ్వడం జరిగింది. మూసుకుపోయిన చెరువులు పునరుద్దరించడం జరిగింది. వాటర్ షెడ్సు నిర్మాణం చేసి వృధాగా పోయేటటువంటి నీటిని నిల్వచేసుకోవడం జరిగింది. చెక్‌డ్యామ్ నిర్మాణలు చేసి వృదాగాపోయే నీటిని తిరిగి పొలాలకు మళ్లించేటటువంటి చర్యలు తీసుకోవడం జరిగింది. ఇన్ని చర్యలు మనం తీసుకున్నాము కాబట్టే మనం ఎక్కువ కరువు వాతపడకుండా కొన్ని తీవ్రమైన పరిస్థితులు మనకు కనపడ్డాయని చాలా స్పష్టంగా చెప్పగలము. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయిన రాష్ట్ర ప్రభుత్వం 205 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. అలాగే చర్యలు తీసుకోవడం జరిగింది. అనంతపురం జిల్లాను మనం చూసినట్లయితే ఎక్కడ లేనటువంటి కరువు సంభవిస్తే ఎక్కువ ఇన్‌పుట్సు సబ్సిడీగా అనంతపురం జిల్లాకు 63 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. వారికి విత్తనాలు సబ్సిడి నిమిత్తం 20 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. పశుగ్రాసం నిమిత్తం 10 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. నిజానికి మంచినీటికి కటకటా వచ్చే పరిస్థితులు మనకు కనపడ్డాయి. తిండి మాట దేవుడు ఎరుగు అసలు మంచి నీటికి కూడా ఇక్కట్లు పడేటటువంటి పరిస్థితి మనకు చాలా స్పష్టంగా కనిపించాయి. అండర్‌గ్రౌండ్ వాటర్ క్రిందికిపోయేటటువంటి పరిస్థితులు మనకు కనిపించాయి. 50,60 అడుగుల లోతులో నీరు వచ్చే భూముల్లో కూడా 200 అడుగులు లోపలకు వెళితే తప్ప నీరు పడేటటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. అటువంటి పరిస్థితుల్లో మంచి నీటి నిమిత్తం 111 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. గ్రామీణ మంచినీటికి 71 కోట్ల రూపాయలు, పట్టణ మంచి నీటికి 35 కోట్ల రూపాయలు హైద్రాబాదుకు మంచి నీరు నిమిత్తం 5 కోట్ల రూపాయాలు విడుదల చేయడం జరిగింది. ఈ విధంగా 205 కోట్ల రూపాయలు కరువు నివారణ చర్యలుగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. రిస్క్యూ నుంచి కొంచెము బయటకు రావడం జరిగింది. అటువంటి చర్యలు తీసుకొన్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నా అభినందనలు తెలియపరుస్తున్నాను.

మ.3.50

ఇంటర్ చదివే పిల్లలున్న రైతులు ఫీజులు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. రైతు బ్రతకలేని పరిస్థితిలో ఉన్నాడు కాబట్టి ఇంటర్ వరకు పిల్లలకు ఫీజులు కూడా కట్టలేరని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం ఫీజులను మాఫీ చేయించేందుకు తగిన చర్యలను తీసుకుంటున్నది. సహకార ఋణాలను రీషెడ్యూల్ చేస్తేనే తప్ప రైతులు వాటిని చెల్లించలేరని, కనుక వాటిని రీషెడ్యూల్ చేయాలని, వడ్డీని మాఫీ చేయాలని కేంద్రప్రభుత్వానికి రికమెండ్ చేస్తూ కేంద్రం తగువిధంగా స్పందించాలని, తగినన్ని నిధులు చెల్లించాలని కోరటం జరిగింది. కేంద్రం తగువిధంగా స్పందించి ఉత్తర్వులు ఇస్తారని ఆశిస్తున్నాము. ఎలిమెంటరి మరియు అప్పర్ ప్రైమరి స్థాయిలలో 75 లక్షలమంది విద్యార్థులు ఉన్నారు. తినటానికి తిండి కూడా లేకపోవటంవలన వారు స్కూల్స్ మానివేసి కూలిపనులకు వెళ్లే పరిస్థితులు ఉన్నాయి. డిసెంబర్ 1వ తేదీనుండి మిడ్ డే మీల్స్ ప్రోగ్రాం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయటం జరుగుతుంది. ఈ ప్రోగ్రాం నిర్వహించటానికి తగిన నిధులు కావాలి కాబట్టి అంచనాలను రివైజ్ చేసి రూ.1210 కోట్లు ఆర్థిక సహాయం కేంద్రప్రభుత్వంనుండి మనం కోరటం జరిగింది. 25 లక్షల టన్నుల బియ్యాన్ని ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద ఇవ్వాలని కోరటం జరిగింది. అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలకు వందల, వేల కోట్ల రూపాయలను ఖర్చుపెడుతున్నాము. తత్ఫలితరగా వర్క్ జనరేట్ అవుతోంది, పని కల్పించటం జరుగుతోంది.

ఉదయం రాజశేఖరరెడ్డిగారు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఎస్యూరెన్సెస్, వారు వేసిన ఫౌండేషన్ స్టోన్స్‌గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు 4,260 హామీలు ఇవ్వటం జరిగింది. వాటిల్లో 2,852 హామీలు పూర్తిస్థాయిలో అమలుచేయటం జరిగింది, అనగా 66.95% హామీలు అమలుచేయబడ్డాయి. మిగిలిన హామీలు ఏవి కూడా నిర్లక్ష్యం చేయలేదు, అవి కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. అవి కూడా త్వరలో పూర్తి స్థాయిలో అమలుచేయబడతాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం వారు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తీసుకోవటం జరుగుతుంది. నిజానికి మనం చూస్తే కాంగ్రెస్‌పార్టీవారు ఇచ్చిన హామీలు, వారు వేసిన శిలాఫలకాలు ఇంకా ఎన్నో అలాగే ఉండిపోయాయి. సమయాభావం ఉన్నది కాబట్టి వాటిగురించి ఎక్కువ చెప్పను, ఒకటి రెండు ఉదాహరణలు చెబుతాను. 1976వ సంవత్సరంలో ఆదిలాబాద్ జిల్లాలో వట్టివాగు ప్రాజెక్ట్‌కు జలగం వెంగళరావుగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. అది 1996వ సంవత్సరం వరకు, అనగా సుమారు రెండు దశాబ్దాలవరకు మూలనపడి ఉన్నది. 1996లో చంద్రబాబునాయుడుగారు రూ.82 కోట్లు దానికి మంజూరుచేసి రెండు సంవత్సరాల కాలంలో పూర్తిచేసి 2,500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందివ్వటం జరిగింది. కాంగ్రెస్‌వారు పునాదులు వేసినప్పటికీ వారు పునాదులు వేశారని వాటిని ప్రక్కన పెట్టకుండా, వారు మొదలుపెట్టిన పనులు ఆగిపోకుండా వాటిని తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టి పూర్తిచేస్తోంది. విశాఖపట్టణం జిల్లాలోని రంగబోలుగడ్డ రిజర్వాయర్‌కు అంజయ్యగారు శంఖుస్థాపన చేసినప్పటికీ వారు పూర్తిచేయకపోతే ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం దానిని పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకోవటం జరిగింది. ఇచ్చిన హామీలగురించి కాకుండా, రాష్ట్ర ప్రజలకు, ప్రజాప్రయోజనాలకు ఏ కార్యక్రమం అవసరమో, ఆ కార్యక్రమం ఎవరు చేపట్టినప్పటికీ, కాంగ్రెస్‌వారుగాని లేక మరే ఇతర పార్టీవారుగాని ప్రారంభించినప్పటికీ వాటిని పూర్తిచేయటానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

పనికి ఆహార పథకం క్రింద మన రాష్ట్రానికి 31 లక్షల టన్నుల బియ్యం కేంద్రప్రభుత్వం మంజూరుచేసింది. భారతదేశం మొత్తం మీద చాలా ఎక్కువ స్థాయిలో ఈ బియ్యాన్ని తీసుకురావటం జరిగింది. దీనిమీద ఒక అల్లరి జరుగుతోంది. 31 లక్షల టన్నుల్లో 29 లక్షల టన్నులు ఇప్పటివరకు మనము వినియోగించాము. ఈ కార్యక్రమాలవల్ల 5.92 లక్షల పనులు చేపట్టబడ్డాయి. వీటిక్రింద చాలామటుకు శాశ్వతమైన పనులు చేపట్టబడ్డాయి. మ్యాచింగ్ గ్రాంట్ మ్యాచ్ చేసి, క్యాష్ కాంపొనెంట్ మ్యాచ్ చేసి, రైస్ ఇవ్వటంద్వారా గ్రామాలలో కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు శాశ్వత ప్రాతిపదికపై చేపట్టటం జరిగింది. దీనివల్ల 32 కోట్ల పనిదినాలను కల్పించటం జరిగింది. ఏ పని చేసినప్పటికీ లోపాలు సంభవించటం సహజం. ఏ పనీ చేయనివాడికి ఏ లోపమూ ఉండదు. ఏ పనీ చేయలేదు కాబట్టి ఫలానా లోపం జరిగిందని అడగరు. పని చేస్తే లోపాలు ఉంటాయి. ఏవైనా లోపాలు జరిగినట్లయితే వాటిపై ముఖ్యమంత్రిగారు విచారణ జరిపించటం జరుగుతోంది. ఎక్కడైనా లోపాలున్నట్లు వారికి కంప్లైంట్ చేస్తే వాటిని పరిగణనలోకి తీసుకుని వారు ఎంక్వయిరి ఆర్డర్ వేస్తున్నారు. తప్పు ప్రూవ్ అయినచోట్ల అనేకమందిని సస్పెండ్ చేశారు.

అధికారులను సస్పెండ్ చేయటమే కాకుండా అనేకమంది ప్రజాప్రతినిధుల మీద కూడా చర్యలు తీసుకుని ప్రాసిక్యూషన్ లాంచ్ చేస్తున్నారు. కొన్ని సివిల్ సప్లైస్ డిపోలు కూడా సీల్ చేశారు. ఈవిధంగా అనేక చర్యలు తీసుకున్నారు. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 3,000 కోట్ల రూపాయల విలువైన పనులను చేపట్టటం జరిగింది. ఈ పనులవల్ల తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రెస్టీజియస్ నేమ్ వస్తుందని, పాప్యులారిటీ వస్తుందనే అసూయతో ఈ పనులన్నీ ఆపుచేయించాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా కన్పిస్తోంది. ముఖ్యమంత్రిగారు అనేక విధాలుగా ప్రయత్నించి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద రైస్ తీసుకురావటం జరిగింది. ఇది జరగకూడదని, ఇవి ప్రజలకు అందకూడదని, పనులను ఆపుచేయించాలనే నిర్ణయానికి రావటం చాలా దురదృష్టకరమైన విషయం.

కరువును అబ్జర్వ్ చేయటం కోసం సెంటర్‌నుండి ఇటీవల ఒక టీమ్ వచ్చింది. వారిని కలిసి రాష్ట్రంలో ఈవిధంగా కరువు పరిస్థితులు ఉన్నాయి, ఇవి చూడండి, కేంద్రంలో ఉన్నటువంటి మీరందరూ ఈ కరువును ఎదుర్కోవటానికి తగినవిధంగా సహాయం అందించండి అని వారికి రిప్రజెంటేషన్ అందించవలసిన అవసరం అన్ని రాజకీయపార్టీలకు ఉంది. దురదృష్టవశాత్తు ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు పి.సి.సి. తరపున ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. మే 8, 2002 నాడు ఈ రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. ప్రధానమంత్రికి కూడా ఒక రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. ఫుడ్ ఫర్ ప్రోగ్రామ్ క్రింద ఆంధ్రప్రదేశ్‌లో కేటాయించిన నిధులలో ఎక్కువ వృథా అయిపోతున్నాయని, తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు వాటిని వినియోగించుకుంటున్నారని, కాబట్టి వాటన్నింటిపై సి.బి.ఐ. ఎంక్వయిరి వేయాలని, తగిన చర్యలు తీసుకోవాలని, సెంట్రల్ ఇంటలిజెన్స్ కోఆర్డినేషన్ కమిటీస్ మొదలైనవాటన్నింటికీ కూడా రైస్ రానీయకుండా చేయాలని రిప్రజెంటేషన్ పంపారు. పి.సి.సి. వారు ఈవిధమైన అభివృద్ధి నిరోధక కార్యక్రమాలు చేపట్టటం అనేది రాష్ట్రప్రజలకు దురదృష్టకరమైన విషయం. బాధ్యత కలిగిన మాజీ మంత్రిగారైన రోశయ్యగారు అనేక రకాలైన రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. ప్రధానమంత్రికి రిప్రజెంటేషన్ ఇచ్చారు, ప్రెస్‌లో కూడా వచ్చింది. తెలుగుదేశంపార్టీ కార్యకర్తల జేబుల్లోకి వెళ్లిపోతున్నాయి కాబట్టి దీనిపై చర్యలు తీసుకోమని చెప్పారు.

గతంలో రూ.3000 కోట్లు విలువైన బియ్యానికి టైమ్ లిమిట్ దాటిపోతే వెంకయ్యనాయుడుగారి ప్రమేయంతో దానిని రెన్యువల్ చేయించాము. ఎంతో శ్రమ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం దానిని రెన్యువల్ చేయిస్తే ఎట్లా రెన్యువల్ చేస్తారని, టైమ్ ఎక్స్‌టెన్షన్ ఎట్లా ఇస్తారని జూన్ 10వ తేదీన రోశయ్యగారు వ్రాయటం జరిగింది. అంతేగాక కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల్లోని ఇతర ముఖ్యమంత్రులకు కూడా ఇదేవిధంగా వ్రాసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బియ్యం బ్రహ్మాండంగా తెచ్చుకుంటోందని, రాష్ట్రం బాగుపడుతోందని, రాష్ట్రంలో ప్రభుత్వం రెప్యుటేషన్ పెరుగుతోందని చెబుతూ వారందరినీ దీన్ని అడ్డుకోమని, వారు తీసుకోకపోయినప్పటికీ మన రాష్ట్రానికి రానీయకుండా చేయండనే విధంగా వారందరినీ ప్రేరేపించే చర్యలు చేశారు.

సా. 4.00

దానితో చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి శ్రీ అజిత్ జోగి రెస్పాండై మీరీవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే బియ్యం ఇస్తే మా పరిస్థితి ఏమిటని కేంద్రాన్ని అడిగే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా వాళ్లు కేంద్రంతో పోరాడి మనకు బియ్యం రాకుండా చేయడం జరిగింది. ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా పరిపాలనా వ్యవస్థ? ఇదేనా రాజకీయం?ఈ విధంగా మన రాష్ట్రంలోని పేద ప్రజలకు కూడు పెడుతున్న బియ్యం సరఫరాను ఆపుజేయించి పేద ప్రజల పొట్టకొట్టడమన్నది ఎంతవరకు సమంజసమని నేను కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్నాను. పదవులు శాశ్వతం కాదు. ప్రజలకు సేవ చేయడం ముఖ్యం . ఈనాడు తెలుగుదేశం పార్టీకి తద్వారా ముఖ్యమంత్రికి ప్రజల్లో పెరుగుతున్న పట్టును చూడలేక పేద వారి పొట్టకొట్టే పరిస్థితికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారి ప్రజా వ్యతిరేక విధానాలు, అభివృద్ధి నిరోధకచర్యలు ప్రజలు గమనిస్తున్నారు. ఇదే విధానాలు వారు కొనసాగిస్తే ఏనాటికైనా వారు ఆ సీట్లలోనే కూర్చుంటారు తప్ప ఈ సీట్లలోకి ఎన్నటికీ రాలేరని కూడా తెలియజేస్తున్నాను.ఇక కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో తమ మొహాలు ప్రజలు ఎవరూ చూడడం లేదని ఇక్కడ చూపించలేక హనుమంత రావు లాంటి వాళ్లు ఢిల్లీకి కూడా వెళ్లి కేంద్ర ఆహార శాఖ మంత్రి ని కలిసి మీరు మా రాష్ట్రానికి అడిగినంత బియ్యం ఎందుకు పంపిస్తున్నారు. మీరు పంపిస్తున్న బియ్యమంతా

తెలుగుదేశం పార్టీ వారి జేబుల్లోకి పోతున్నది. కాబట్టి మీరు మా రాష్ట్రానికి బియ్యం పంపవద్దని మంత్రి గారి ఇంటి వద్ద దర్నా కూడా చేయడం జరిగింది. ఇది ఎంతో సిగ్గు చేటు. అధ్యక్షా, ఇక్కడ కాంగ్రెస్ వారికి ఒక అపోహ వుంది. తెలుగు దేశానికి సంబంధించిన ప్రతి వారు ఈ ఫుడ్ ఫార్ వర్క్‌కు సంబంధించిన పనులు చేస్తున్నారు. వారే రోడ్లు వేయిస్తున్నారు. వారే బిల్డింగులు కట్టిస్తున్నారు. వారే ప్రాజెక్ట్స్ కట్టిస్తున్నారు. వారే పనులన్నీ చేయిస్తున్నారు. వారే ప్రజల్లో పేరు తెచ్చుకుంటున్నారు. ఆ బియ్యమంతా వారి జేబుల్లోకి పోతున్నది. వారే బాగుపడుతున్నారు. అని అపోహపడుతున్నారు. కాని వారు ఆరోపణలు చేస్తున్నట్లు ఈ బియ్యాన్ని కేవలం తెలుగుదేశం శాసనసభ్యులు మాత్రమే ఎక్కువగా వినియోగిస్తున్నారన్నది వాస్తవం కానే కాదు. కాంగ్రెస్ వారు కూడా చాలా చోట్ల ఈ కార్యక్రమంలో పాలొంటున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఏ గ్రామంలో అయినా ఈ పనులను చేపట్టడానికి సర్పంచులకు అధికారం ఇవ్వడం జరిగింది. సర్పంచులు గ్రామసభలను నిర్వహించి వర్క్స్‌ను ఐడెంటిఫై చేసి ప్రయారిటీ ప్రకారం ఆ పనులను చేపట్టవలసివుంటుంది. పాప్యులేషన్ బట్టి ఆ గ్రామంలో చేపట్టిన పనులను బట్టి బియ్యం పంపిణీ చేయబడుతుంది. పనులు చేసిన ప్రజలకు ఆ బియ్యం వెళుతుందే కాని తెలుగుదేశం వారికో లేక కాంగ్రెస్ వారికో వెళ్లదు. ఉదాహరణకు చూసినట్లయితే కడప జిల్లాను తీసుకుంటే అక్కడ 11 నియోజకవర్గాలున్నాయి. అందులో పులివెందల నియోజకవర్గంలో హయ్యస్ట్ అమౌంట్ ఆఫ్ రైస్‌ను డ్రా చేశారు. అక్కడ తెలుగుదేశం అధికారంలో లేదు. కాంగ్రెస్ పార్టీ అధినేత నియోజకవర్గమైన పులివెందలలో 15,622 మెట్రిక్ టన్నుల రైస్‌ను అక్కడ డ్రా చేశారు. ఆ తరువాత అత్యధికంగా ఆ జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలో 10,045 మెట్రిక్ టన్నులు డ్రా చేయడం జరిగింది. అంటే కాంగ్రెస్ పార్టీ వారి నియోజకవర్గాల్లో కూడా ఈ ఫుడ్ ఫార్ వర్క్ ప్రోగ్రామ్‌ను ఎక్కువగా వినియోగించుకున్నారని చెప్పడానికే నేను ఇవి చెబుతున్నాను తప్ప విమర్శించడానికి కాదని మనవి చేస్తున్నాను.

( కాంగ్రెస్ సభ్యుల నుండి అభ్యంతరాలు)

అధ్యక్షా, నేను విమర్శించడం లేదు. హర్షిస్తున్నాను. కాంగ్రెస్ వారు కూడా ఈ పథకాన్ని ఎక్కువగా వినియోగించుకున్నందుకు సంతోషిస్తున్నానే తప్ప ఎటువంటి విమర్శా చేయడం లేదని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నిజాన్ని ఒప్పుకోవడానికి కూడా ఎవరికైనా ఓర్పు కావాలి. అదేవిధంగా కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్.వివేకానంద రెడ్డి గారు ఎమ్ పి ల్యాడ్స్ క్రింద కోటీ 44 లక్షల రూపాయల ఎస్టిమేట్స్‌తో వర్క్స్ మంజూరు చేయడం జరిగితే అందులో రు. 42 లక్షలు మాత్రమేక్యాష్ కాంపోనెంట్ కాగా మిగిలిన కోటి 42 లక్షల రూపాయలను రైస్ కాంపోనెంట్ కింద తీసుకోవడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, నేను హర్షిస్తున్నానే తప్ప ఎటువంటి విమర్శ చేయడం లేదు. కాని అంతా తెలుగుదేశం వారి జేబుల్లోకి పోతోంది. అంతా వారే తింటున్నారని చేస్తున్న ప్రచారం మాత్రం పూర్తిగా అబద్ధమని మనవి చేయడానికే ఈ నిజాలు చెబుతున్నాను.

(అంతరాయం)

అదేవిధంగా అధ్యక్షా,.......

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః స్పీకర్ సర్, కమలాపురం నియోజకవర్గం నా ప్రయివేట్ ఎస్టేట్ కాదు. అట్లాగే పులివెందల కూడా మా సి ఎల్ పి లీడర్ ప్రయివేట్ ఎస్టేట్ కాదు. కాంగ్రెస్ శాసనసభ్యులున్న నియోజకవర్గాల్లో తెలుగుదేశం నాయకులను ఇన్‌చార్జీల పేరుతో మా నెత్తి మీద రాజ్యాంగేతర శక్తులుగా నియమించిన సంగతి బహుశా వీరభద్ర రావు గారికి తెలియదేమో. కాబట్టి అక్కడ కూడా వారి భాగస్వామ్యం వుందన్న విషయం గమనించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఎవరు చేసినా ప్రజల కొరకే కదా.

శ్రీ దాడి వీరభద్ర రావుః అధ్యక్షా, వారు చేసిన స్కీమ్స్‌లోఅవినీతి జరిగిందని మాట్లాడడం లేదు. వారు కూడా ఈ ఫుడ్ ఫార్ వర్క్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటున్నారని చెప్పడం కోసం చెబుతున్నాను. అదేవిధంగా అదే జిల్లాలోని ప్రొద్దటూరు నియోజకవర్గంలో సుమారు 300 ఎకరాల స్థలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అక్కడ ఒక్క నర మానవుడు కూడా లేని వూరిలో చేపట్టారని 'నరమానవుడు కూడా లేని వూరిలో నిధులు మింగేసిన తీరు' అని కాంగ్రెస్ వారి నుద్దేశించి వార్తాపత్రికలలో కూడా రావడం జరిగింది.
సా.4.10

వీటన్నింటినీ కూడా మనం చూసినట్లయితే లోపాలు రావడం ఎక్కడైనా సహజం . వాటిని మనలో మనం సరిదిద్దుకుని ఈ రాష్ట్రం వరకే పరిమితమై నిధులను సద్వినియోగం చేసుకోవాలే తప్ప ఫిర్యాదులు చేస్తూ కేంద్రం నుంచి రావలసిన నిధులు, బియ్యం రాకుండా చేయడమన్నది ఏవిధంగా సముచితమని ప్రశ్నిస్తున్నాను. '' కరువు సహాయంపై ముఖ్యమంత్రుల కన్నెర్ర '' అని దినపత్రికలలో వచ్చింది. కన్నెర్ర అన్నది చంద్రబాబు నాయుడిగారి మీదా, లేక ఆంధ్రప్రదేశ్ మీదా అన్నది అర్థం కావడం లేదు. అధిక స్థాయిలో రాష్ట్రానికి నిధులు తీసుకరావడమన్నది అందరూ హర్షించదగిందే. ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక అసూయతో ఆవిధంగా కేంద్రానికి ఫిర్యాదు చేశారన్నది మనకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రికి ఫిర్యాదులు చేశారు. ఈ రాష్ట్రంలో పనికి ఆహార పథకానికి సంబంధించిన నిధులు, బియ్యం విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని, సిబిఐ ఎంక్వైరీని వేయమని ప్రధాన మంత్రికి చెప్పడం చూస్తే, ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి చేసిన దుశ్చర్యగా నేను భావిస్తున్నాను. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఆ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఒక్కదానికే ఎక్కువ మొత్తంలో నిధులు, బియ్యం ఎందుకు ఇస్తున్నారు? మిగతా రాష్ట్రాలకు ఎందుకు సక్రమంగా ఇవ్వడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ మొత్తంలో బియ్యం ఇస్తున్నందుకు ఆమె కేంద్రాన్ని అభినందించివుంటే బాగుండేది. అలా చేయకుండా ఆ ఒక్క రాష్ట్రానికే ఎందుకు ఎక్కువ ఇస్తున్నారు, ఇవ్వకూడదనే విధంగా మాట్లాడడం చాలా శోచనీయం . మీ అధినేత్రిని కన్‌విన్స్ చేసి ఆంధ్రప్రదేశ్‌కు ఇంకా రావలసిన బియ్యం వచ్చేలా చూడాలని మిమ్ములను ఈ సందర్భంగా కోరుతున్నాను. జాతీయ విపత్తు రాష్ట్రాలుగా ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక మరియు రాజస్థాన్ (ఆరు రాష్ట్రాలు)లను ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని కోరడం జరిగింది. మరి ఆంధ్రప్రదేశ్ విషయం ఏమైంది? ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల గురించి మీకందరికీ తెలుసు . మీ పార్టీకి ఆంధ్రప్రదేశ్ గుర్తు లేదా? ఆంధ్రప్రదేశ్‌ను కూడా జాతీయ విపత్తు రాష్ట్రంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ తరపున కేంద్రానికి మెమోరాండమ్ ఎందుకు ఇవ్వలేకపోయారు? దీన్ని బట్టి చూస్తే మీకు ఆంధ్రప్రదేశ్‌పై ఏమాత్రం అభిమానం లేదనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అధ్యక్షా, నా దగ్గర ఒక ముఖ్యమైన పేపర్ కటింగ్ వుంది. ఇందులో వున్న విషయాన్ని సభాదృష్టికి తీసుకరాదలిచాను. మొన్న జరిగిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల సదుస్సులో...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నేను మాట్లాడిన తర్వాత మీకు మాట్లాడడానికి అవకాశాలు చాలా వున్నాయి. మీ నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతున్నపుడు ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుంటే ఆయన ఎంతో కోపానికి వచ్చారు. మరి మేము మాట్లాడుతున్నపుడు మీరు ఈవిధంగా ఇంటరప్ట్ చేయడం ఏవిధంగా భావ్యమని అడుగుతున్నాను. అధ్యక్షా, ఇంటర్నెట్‌లో వచ్చిన సమాచారానికి సంబంధించిన పేపర్ కటింగ్ నాదగ్గర వుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

" To a query, she said " that the Centre is discriminating against other States. There is a clear difference between what they have done for the States like Andhra Pradesh and what they are doing for a State like Rajasthan." ఆంధ్రప్రదేశ్‌లో ఏమి చేస్తున్నారు, రాజస్థాన్‌లో ఏమి చేస్తున్నారన్నది సోనియాగాంధీగారు చెప్పారు.

ఇంకొక కటింగ్ కూడా వుంది. ' On Friday night, the Party's incharge for Gujurat, Mr. Kamalnadh and Chief Ministers of Karnataka, Maharastra, Madhya Pradesh, Chathisgarh, Delhi and Punjab, discussed Party's strategy for the elections ( assistance that other States could provide, also came up for discussion), sources said." అంటే వాళ్లు పైకి కరువు గురించి మాట్లాడుతున్నారు. కాని రేపు గుజరాతులో రాబోయే ఎన్నికలకు ఇతర రాష్ట్రాల నుంచి డబ్బును ఏవిధంగా మోబిలైజ్ చేయాలన్నది వాళ్లు కలిసి చర్చించుకున్నారనే విషయం దీనిద్వారా మనకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మూకుమ్మడిగా పోడియం వద్దకు వచ్చి డెప్యూటీ స్పీకర్‌తో వాగ్వివాదానికి దిగారు)

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే కరువు నివారణ చర్యలు తీసుకోవాలని నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలోని రైతులకు సంబంధించి పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో పెండింగులో వున్న మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులకు విత్తనాలకు సంబంధించి సబ్సిడీ ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో పనులను మంజూరు చేసి టేకప్ చేయాలని కోరుతున్నాను. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం పోలవరం ప్రాజెక్టు పనులకు మంజూరునిచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి మరియు కృష్ణా ఈ ఐదు జిల్లాలకు గోదావరి జలాలు ఉపయోగపడడానికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలను సత్వరమే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again tomorrow at 8-30 AM.

**( The House then adjourned at 4.18 PM**
**to meet again at 8-30 AM, on Wednesday**
**the 13th of November, 2002)**

---------